ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



: fb.com/vaartha

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

26-10-2022


బుధవారం సంపుటి : 28

సంచిక : 265, పేజీలు : 10+6 వెల : 6.50

epaper.vaartha.com WWW.VAARTHA.COM

PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

విశాఖపట్నం


టర్కీలో..



లండన్‌లో

## గ్రహణం నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఆలయాల మూసివేత

**హైదరాబాద్, అక్టోబరు25, ప్రభాత వార్త:** ఆకాశంలో అద్భుత ఘట్టం ఆవిష్కృత మయ్యింది. ప్రపంచవ్యాప్తంగా ఈ యేడాదిచివరి సూర్యగ్రహణం మంగళవారం ఏర్పడింది. భారత్‌సహా పలు దేశాల్లో పాక్షికంగాకనిపించింది. నార్వేసహా పలు యూరప్ ≫15




ఢిల్లీలో..



ఏలూరులో..

# ఆకాశంలో అద్భుతం

## పాక్షిక సూర్యగ్రహణం



మంగళవారం హైదరాబాద్‌లో సూర్యగ్రహణం దృశ్యం



మంగళవారం బ్రిటన్ రాజు చార్లెస్-3తో భేటీ అయిన కొత్త ప్రధాని రిషి సునాక్

# బ్రిటన్ గద్దెపై 'రిషి'

### ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడతానన్న కొత్త ప్రధాని సునాక్

### పూర్తి మద్దతు ప్రకటించిన మాజీ ప్రధాని లిజ్‌ట్రస్

### ప్రధాని మోడీ, 'ఇన్ఫోసిస్' నారాయణమూర్తి అభినందనలు

**లండన్ :** బ్రిటన్ ప్రధానిగా భారత సంతతికి చెందిన రిషి సునాక్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. బ్రిటన్ రాజు చార్లెస్ 3 అధికారికంగా రిషిని ప్రధానిగా ప్రకటించారు. రిషికి ప్రధానిగా బాధ్యతలు అప్పగించినవిషయాన్ని బకింగ్‌హామ్ ప్యాలెస్ వెల్లడించింది. దీంతో గత 200 యేళ్లలో బ్రిటన్‌ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన పిన్నవయస్కుడిగా రిషి రికార్డు సృష్టించారు. ≫2

# నాణ్యమైన 'గోరుముద్ద'

### మధ్యాహ్న భోజన పథకం మరింత సమర్థంగా నిర్వహించాలని సీఎం జగన్ ఆదేశం

### కార్యక్రమాన్ని హెడ్‌మాస్టర్లు పర్యవేక్షించాలి

### సచివాలయ ఉద్యోగి పరిశీలించాలి: సీఎం జగన్



**విజయవాడ,అక్టోబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమం మధ్యాహ్న భోజన పథకం. జగనన్న గోరుముద్ద పేరిట నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అత్యంత ప్రాధాన్యతను ఇస్తారు. ఇప్పుడు ఈ కార్యక్రమాన్ని మరింత సమర్ధవంతంగా నిర్వహిస్తోంది. ఈ పథకంపై వచ్చే ప్రతి విమర్శను సీరియస్‌గా తీసుకోవాలని అధికారులకు అందించారు. చిన్నారులకు అత్యంత శక్తివంతమైన పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని సీఎం జగన్ ఇప్పటికే అధికారులకు ఆదేశించారు. వారిలో ఎటువంటి అనారోగ్య సమస్య తలెత్తకుండా ఆహారంలో నాణ్యత, పౌష్టికత ఉండాలని సీఎం జగన్ ఆదేశించారు. ఈ క్రమంలో విద్యార్థులకు ప్రతి రోజు అన్ని రకాల కూరగాయలు, పౌష్టిక విలువలతో కూడిన సాంబారు/పులుసు కూరలను అందించాలనే ఆలోచనల్లో ప్రభుత్వం ఉంది. కార్యచరణకు రానున్న ఈ పథకానికి తోడుగా విద్యార్థులకు నాణ్యమైన కోడి గుడ్లు అందించాలని సీఎం జగన్ అధికారులకు ఆదేశించారు. విద్యార్థులకు గోరుముద్దను అందించే సందర్భంలో ఆ పరి సరాలు అత్యంత ఆరోగ్యకరంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ అధికారులకు మార్గనిర్దేశం చేసారు. ఆహారం అందించే సందర్భంలోను నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. ఆయా ఆహార పదార్థాలపై నాణ్యతా పరిశీలన ఉండాలన్నారు. ఇక రాష్ట్రంలో గోరుముద్ద కింద విద్యార్థులకు వారంలో ఆరు రోజులపాటు మధ్యాహ్న భోజనంలో కోడి గుడ్లను అందజేస్తున్నారు. ఈగుడ్లను ఆయా పాఠశాలలకు 10రోజులకు ఒకపర్యాయం అందజేస్తున్నారు. దీంతో గుడ్లు ఎక్కువ రోజులు నిల్వ ఉండటం వలన, వాటిని భద్రపరిచే చర్యలు లేకపోవడంతో కుళ్ళిపోతున్నాయనే అభియోగాలు ఎక్కువగా ఉన్నాయి. గుడ్లలో నాణ్యతలేని స్థితిలోను, పాడైపోయినప్పటికి విద్యార్థులకు పెడుతున్నారనే విమర్శలు బలపర్చేవిధంగా కొన్ని ఘటనలు చోటు చేసుకున్నాయి. ఈఘటనలపై సీఎంజగన్ తీవ్ర అసహనం ప్రకటించారు. గోరుముద్దలో నాణ్యత లేకపోతే అధికారు ≫2

## నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసమే మీటర్లు

● రైతులపై ఒక్క రూపాయి భారం పడదు ● రూ.1700 కోట్లతో ఫీడర్ల ఏర్పాటు ● ఎపిఎస్పీడిసిఎల్, ఇపిడిసిఎల్ చైర్మన్ సంతోష్‌రావు ≫15

## కొత్తగా చింతూరు రెవెన్యూ డివిజన్

**విజయవాడ,అక్టోబరు 25,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో కొత్తగా మరో రెవెన్యూ డివిజన్ ఏర్పడింది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో నాలుగు మండలాలను కలిపి చింతూరు రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేసారు. ఈ డివిజన్ ఏర్పాటుకు సంబంధించి జిల్లాప్రజలకు సీఎం జగన్ ఇటీవల వాగ్దానం చేసారు. ఆయన అన్నట్లుగానే చింతూరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అయ్యింది. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరంలోని నాలుగు మండలాలతో కలిసి చింతూరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేశారు. ఈ రెవిన్యూ డివిజన్‌లో ఏటిపాక, చింతూరు, కూనవరం, వరరామచంద్రాపురం మండలా ≫2



## 3 రాజధానుల కోసం రోడ్‌మ్యాప్: మంత్రి బొత్స

**విజయనగరం, ప్రభాతవార్త :** మూడు రాజధానుల ఏర్పాటు కోసం రోడ్‌మ్యాప్ తయారవుతోందని రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. ఆయన మంగళవారం కలెక్టరేట్‌లో మీడియాతో మాట్లాడుతూ ≫2





E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.
TEST DRIVE TODAY I CALL 1800 102 1800 I WWW. MARUTISUZUKI.COM/SWIFT

**AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN:** (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. **S.B. MOTORS:** (RAJAHMUNDRY) CALL: 0883-2442410. **SATTI BABU:** (KAKINADA) CALL: 0883-2442410. **JAYABHERI:** (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. **E-OUTLETS: VARUN:** (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. **JAYABHERI:** (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. **SATTI BABU:** (TUNI) CALL: 0883-2442410. **S. B. MOTORS:** (AMALAPURAM) CALL: 0883- 2442410.

^Offer includes consumer offer, retail support, exchange offer, and ISL/ Corporate offer (wherever applicable) on Swift (SCNG- variant only). *Terms & Conditions apply. The terms and conditions are subject to change without any prior notice. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. *Claim is subject to the JATO Dynamic Fuel Efficiency Data. #As certified by test agency under rule 115(G) of central motor vehicle rule, 1989. The black glass is the vehicle is due to the lightning effect. Images used are for illustration purposes only. Colors shown may vary from actual body colors due to printing on paper. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offer is valid till 31st October 2022.

26-10Pg2exHMNWJQE:Layout 1 10/26/22 12:15 AM Page 1





## 27న కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ రాక

**నరసాపురం- ప్రభాతవార్త :** కేంద్రఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పర్యటన ఖరారైంది. 27వ తేదీ గురువారం 6 గంటలకు న్యూఢిల్లీ విమానం ద్వారా ఉదయం 8-30ని॥లకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ నుండి మధ్యాహ్నం 12.30ని॥లకు నరసాపురం గెస్ట్‌హౌస్‌కు విచ్చేస్తారు. అక్కడ లంచ్ తీసుకుని మధ్యాహ్నం 2 గంటలకు పెదమైనవానిలంకలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. సాయంత్రం 4.30ని॥లకు నరసాపురంలో జరిగే వివిధ కార్యక్రమాల్లో పాల్గొని రాత్రి 7గంటలకు మత్స్యపురి చేరుతారు. మత్స్యపురి గ్రామంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని అక్కడ నుండి కాకినాడ వెళతారు. రాత్రి 10 గంటలకు కాకినాడ చేరుకుంటారు.

## రేపు నెల్లూరు జిల్లాలో సిఎం జగన్ పర్యటన

**విజయవాడ,అక్టోబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం జగన్ ఈ నెల 27న నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారు. ముత్తుకూరు మండలం నేలటూరు గ్రామంలో ఏపీజెన్‌కో ప్రాజెక్ట్ 800 మెగావాట్ల సామర్థ్యం గల మూడో యూనిట్‌ను ఆయన ఆ రోజున జాతికి అంకిత చేయబోతున్నారు. ఈ కార్యక్రమానికి విద్యుత్తుశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సహా ఇతర కీలక నేతలు హాజరు కాబోతున్నారు. ఈ కార్యక్రమానిక సంబంధించిన ఏర్పాట్లను జిల్లా అధికారులు ఇప్పటికే పర్యవేక్షించినట్లు రాష్ట్ర ఇంధనశాఖ అధికారులు తెలిపారు. నెల్లూరు జిల్లా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి జగన్ విజయవాడ(గన్నవరం) విమానాశ్రయం నుంచి సీఎం జగన్ ఉదయం 9.30గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరతారు. 10.55గంటలకు కృష్ణపట్నం వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్దకు చేరకుంటారు. 11.10 మధ్యాహ్నం 1.10గంటల వరకునేలటూరులో జరిగే కార్యక్రమంలో ఏపీజెన్‌కో ప్రాజెక్ట్ మూడో యునిట్‌ను జాతికి అంకితం చేస్తారు. సాయంత్రం 3.30 గంటలకు తాడేపల్లి నివాస గృహానికి చేరుకుంటారు.

# బ్రిటన్ గద్దెపై 'రిషి'

≫ బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రధానిగా రిషి తొలి ప్రసంగం చేశారు. ప్రస్తుతం దేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, అందువల్ల కఠిన నిర్ణయాలు తీసుకోక తప్పదని స్పష్టం చేశారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం అంతర్జా తీయంగా అన్ని మార్కెట్లపైనా ప్రభావం చూపుతోందన్నారు. దేశ ఆర్థిక లక్ష్యాల సాధన కోసం లిజ్‌ట్రస్ ప్రధానిగా పని చేయడం తప్పు కాదు. ఆమె గొప్ప వ్యక్తి. కానీ, కొన్ని పొరపాట్లు జరిగాయి. వాటిని సరి చేయడానికే తనకు బాధ్యతలు అప్ప జెప్పారని రిషి గుర్తు చేశారు. కన్జర్వేటివ్ పార్టీ ప్రతిదశలో పారదర్శకంగా పని చేస్తుంది. తాము ప్రతిస్థాయిలో జవాబుదారి తనంతో వ్యవహరిస్తున్నామని రిషి అన్నారు. బ్రిటన్ ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమిస్తాం. ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోక తప్పదన్నారు. మాటలతో కాకుండా చేతలతో దేశాన్ని ఏకతాటిపైకి తెస్తామని రిషి ధీమా వ్యక్తం చేశారు. దేశంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. యుకె ప్రజల ఉన్నతి కోసం రేయింబగలు శ్రమించి పని చేస్తాం. భవిష్యత్ తరాలను రుణ ఊబిలో కూరుకుపోకుండా చూస్తామని రిషి సునాక్ హామీ ఇచ్చారు.

ప్రధాని పదవికి రిషి ఎన్నికైనట్లు అధికార కన్జర్వేటివ్ పార్టీ సోమవారమే ప్రకటించింది. మెజార్టీ సభ్యులు ఆయనకు మద్దతుగా నిలవడంతో ప్రధాని పదవికి ఎన్నికైనట్లు ఆ పార్టీ ప్రకటించింది. కన్జర్వేటివ్ పార్టీ మొత్తం సభ్యుల సంఖ్య 357 కాగా, రిషికి 193మంది సభ్యులు మద్దతు తెలిపారు. రిషికి పోటీగా ఎవరూ నిలబడకపోవడంతో ఆయన ఎన్నికైనట్లు వెల్లడించారు. అంతకుముందు కన్జర్వేటివ్ పార్టీ అంతర్గత ఎన్నికల్లో ప్రధాని పదవికి తనతో పోటీపడ్డ లిజ్‌ట్రస్ చేతిలో రిషి ఓటమి పాలైన విషయం తెలిసిందే. కొన్ని వారాలకే ఆమె తీసుకున్న నిర్ణయాల పట్ల వ్యతిరేకత రావడంతో రాజీనామా చేశారు. దాంతో, రిషికి మరోసారి అవకాశం లభించింది. ఈసారి తనకు పోటీగా ఎవరూ నిలబడకపోవడంతో రిషి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం గమనార్హం.

**సంపూర్ణ మద్దతు ఉంటుంది : బ్రిటన్ మాజీప్రధాని లిజ్‌ట్రస్**

ప్రధానిగా ఎన్నికైన రిషి సునాక్‌కు ఆ దేశ మాజీప్రధాని లిజ్‌ట్రస్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. మీకు నా సంపూర్ణ మద్దతు ఉంటుంద్ధి అని లిజ్‌ట్రస్ ట్వీట్ చేశారు. దీపావళి సందర్భంగా భారతీయులందరికీ లిజ్‌ట్రస్ శుభాకాంక్షలు తెలిపారు.

**ప్రధాని మోడీ అభినందనలు**

రిషి సునాక్ బ్రిటన్ ప్రధానిగా ఎన్నికైన సందర్భంగా ట్విట్టర్ వేదికగా ప్రధాని మోడీ అభినందనలు తెలిపారు. రిషితో కలిసి ప్రపంచ సమస్యలపై సన్నిహితంగా పని చేయడానికి, రోడ్‌మ్యాప్ 2030ని అమలుచేయడానికి ఎదురుచూస్తున్నానని తెలిపారు. యుకెలోని భారతీయులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఇరు దేశాల మధ్య ఉన్న చారిత్రక బంధాన్ని ఆధునిక భాగస్వామ్యంగా మారుస్తామన్నారు.

**గర్వంగా ఉంది : నారాయణమూర్తి**

తన అల్లుడు బ్రిటన్ ప్రధానిగా ఎన్నికైన సందర్భంగా ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు ఎన్ఆర్ నారాయణమూర్తి స్పందించారు. బ్రిటన్ ప్రధానిగా ఎన్నికైన రిషికి నా శుభాకాంక్షలు. ఆయనను చూసి మేము ఎంతో గర్విస్తున్నాం. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నాం. యుకె ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆయన అత్యున్నత నిర్ణయాలు తీసుకుంటారని విశ్వసిస్తున్నాం అని నారాయణమూర్తి అన్నారు.

## కొత్తగా చింతూరు రెవెన్యూ డివిజన్

≫లు ఉంటాయి. చింతూరు రెవెన్యూ మండలం ఏర్పాటు చేస్తూ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసారు. రాష్ట్రంలో ప్రకాశం జిల్లా అతి పెద్ద జిల్లాగా మారింది. ఏపీకి పరిపాలనా రాజధాని కాబోతున్న విశాఖ రాష్ట్రంలోనే అతి చిన్న జిల్లా అయ్యింది. చింతూరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసిన సిఎం జగన్‌కు ఆ ప్రాంత ప్రజలు, ప్రజాప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు.

## 3 రాజధానుల కోసం రోడ్‌మ్యాప్: మంత్రి బొత్స

≫ విశాఖలో లక్షలాదిమందితో జరిగిన గర్జన సభను విజయవంతం చేయడం ద్వారా మూడురాజధానులపై ప్రజాభిప్రాయం తేటతెల్లమయ్యిందన్నారు. మూడు రాజధానుల ఏర్పాటు తథ్యమని, విశాఖపట్నం పరిపాలనా రాజధాని అవుతుందని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటివరకు ఫేక్ రైతులతో అమరావతి పాదయాత్ర జరిగిందని చెప్పారు. సుమారు 600మంది రైతులకి కోర్టు అనుమతి ఇచ్చినప్పటికీ వారిలో కనీసం 60 మందికి కూడా గుర్తింపు కార్డులు లేవన్నారు. అది రైతుల ముసుగులో టిడిపి నాయకులు చేసిన పాదయాత్రగా పేర్కొన్నారు. అందుకే ఆ ఫేక్ పాదయాత్ర ఆగిపోయిందన్నారు. విశాఖ రాజధాని అయితే ఉత్తరాంధ్ర బాగుపడుతుందని, దీనికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి, కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి వచ్చే నెలలో ప్రధానమంత్రి చేత శంకుస్థాపన చేయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి బొత్స వెల్లడించారు. మంత్రితో పాటు ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య కూడా ఉన్నారు.



కార్గిల్‌లో సైనికులతో కలిసి దీపావళి వేడుకలలో పాల్గొన్న ప్రధాని మోడీ

# నాణ్యమైన 'గోరుముద్ద'

≫ లపై తీవ్ర చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. దీంతో వారానికొక సారి గుడ్లు సరఫరా చేయాలని అధికారులు కోడిగుడ్ల సప్లయిదారులకు ఆదేశాలు జారీచేసారు. ప్రతి వారం వచ్చే గుడ్లకు నాలుగు రంగుల స్టాంప్ వేస్తారు. మొదటి వారం నీలం, రెండో వారం గులాబీ, మూడో వారం ఆకుపచ్చ, నాలుగవ వారం వంగపువ్వు రంగులతో గుడ్లపై స్టాంపింగ్ చేయనున్నారు. దీంతో పాటుగా మధ్యాహ్న భోజన పథకంపై పూర్తి దృష్టిపెట్టాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేసారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రుల కమిటీలు, గ్రామ/వార్డు సచివాలయ సంక్షేమ అధికారులు నిత్యం పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. కోడి గుడ్ల సరఫరాకు అనుమతి పొందిన కాంట్రాక్ట్ ఏజెన్సీ నుంచి వచ్చిన గుడ్ల సైజు, కలర్ స్టాంపింగ్ ఉన్న గుడ్లు, స్టాంపింగ్ లేని గుడ్లు తదితర వివరాలను ప్రధానోపాధ్యాయులు ఐఎంఎస్ యాప్‌లో నమోదు చేయాలన్న నిబంధన విధించారు. ఇదే సందర్భంలో సంక్షేమ హాస్టళ్ళకు కొత్తరూపు, సమగ్రకార్యచరణకు సీఎం జగన్ అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. సంక్షేమ హాసళ్ళపై తానుస్వయంగా పరిశీలన చేయించానన్నారు. హాస్టళ్ళ అభివృద్ధి పనులను అధికారులు తమ సొంత పనులు అనుకుని చేయాలన్నారు. రాష్ట్రంలో సాంఘిక, గిరిజన, బిసి, మైనారిటీ సంక్షేమశాఖలకు సంబంధించి 4,472 హాస్టళ్ళలో 4,84,862 మంది విద్యార్థులున్నారని సమావేశంలో అధికారులు సీఎం దృష్టికి తీసుకుని వచ్చారు. దాదాపు 4వేల హాస్టళ్ళకు స్వంత భవనాలు ఉన్నాయని తెలిపారు. నాడు-నేడు2వ దశకార్యక్రమంలో ఈహాస్టళ్ళ రూపురేఖలు మార్చాలని సీఎం ఆదేశించారు. ఆహారంలో అన్నిరకాల పోషకాలు ఉండాలి. జగనన్న విద్యాకానుకను హాస్టల్ విద్యార్థులకు కూడా అందజేయాలి. కాబట్టిహాస్టళ్ళలో కూడా స్థితిగతులు పూర్తిగా మారాలి. తల్లిదండ్రులు మనల్ని నమ్మి వారిని హాస్టళ్ళకు పంపిస్తున్నారన్నారు. వారి బాధ్యత మనదేనన్నారు. దీనిపై మనం ఏదిచెప్పినా తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. వీటన్నింటిపై పక్కాగా ప్రణాళికరూపొందించి త్వరగా ఆ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.



దీపావళి సందర్భంగా రాష్ట్రపతి ముర్ముకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ప్రధాని మోడీ

## వారం - వర్జ్యం

**26-10-2022 బుధవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
కార్తిక మాసం, శుక్ల పక్షం, కార్తి స్వాతి
పాడ్యమి మ.02-58; స్వాతి మ.02-34
వర్జ్యం ఉ.10-48 ల 01-09
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్మహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ఖర్చులధికం. సమన్వయంతో ప్రవర్తించండి. శుభ వార్తలు వింటారు.

**వృషభం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**కర్కాటకం:** ఊహించని వార్తలు వింటారు. బ్యాంకు రుణాలు మంజూరు.

**సింహం:** ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది. ఎదురు చూస్తున్న సమాచారం తెలుస్తుంది.

**కన్య:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. సంతానాభివృద్ధి సంతోషం కలిగిస్తుంది.

**తుల:** ప్రారంభించిన పనులు పూర్తవుతాయి. సోదరుల మధ్య ఐకమత్యం ఏర్పడుతుంది.

**వృశ్చికం:** విద్యా రంగంలో పని చేసేవారికి బాగుంటుంది. ఉత్సాహంగా గడుస్తుంది.

**ధనుస్సు:** మొండి బకాయిలు వసూలు. కుటుంబ వివాదాలు సమసిపోతాయి.

**మకరం:** చోర భయం పొంచి వుంది, విలువైన పత్రాల పట్ల జాగ్రత్తలు పాటించండి.

**కుంభం:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. ప్రయాణం లాభిస్తుంది.

**మీనం:** నూతన వస్త్రాభరణాలు కొనుగోలు. సోదరుల మధ్య ఐకమత్యం ఏర్పడుతుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:24/10/22

**DAY - SINGAM SERIES Dr No:158**
1st Prize Rs.100000/- 556699
2nd Prize Rs.7000/- 56867
3rd Prize Rs.3500/-
05053 22022 37521 46376 55953
76061 79447 93114 94387 98456
4th Prize Rs.200/-
0157 0269 0461 2817 5340 6615 8198
8496 8518 9944
5th Prize Rs.100/-
0160 4822 5647 5674 6110 7603 7890
8475 8851 9576
6th Prize Rs.50/-
0314 1292 3080 4491 6378 7658 9142
0350 1363 3131 4633 6442 7788 9250
0383 1381 3167 4680 6480 7798 9291
0598 1633 3426 4741 6569 7853 9314
0658 1638 3607 4836 6582 7909 9429
0766 1979 3611 4903 6736 7991 9526
0878 2180 3706 5240 6758 8076 9545
0880 2345 3773 5296 6833 8187 9561
0882 2380 3778 5487 7053 8570 9776
1128 2412 4055 5563 7134 8607 9825
1134 2582 4209 5622 7160 8695
1145 2733 4317 5869 7184 8728
1147 2774 4336 5940 7376 8941
1150 2780 4443 6166 7631 8950
1167 2895 4446 6244 7640 9000

**DAY - KUIL SERIES Dr No:158**
1st Prize Rs.100000/- 362337
2nd Prize Rs.7000/- 52858
3rd Prize Rs.3500/-
20043 22302 25461 35050 42654
49626 52972 85060 87258 92129
4th Prize Rs.200/-
1728 2229 5395 5422 5585 6004 6580
6843 7929 8976
5th Prize Rs.100/-
1699 1946 2436 3349 4727 5474 6437
7186 7350 8764
6th Prize Rs.50/-
0021 1779 3242 4616 5974 7973 9187
0039 2111 3277 4662 5982 8073 9262
0178 2217 3408 4858 6115 8265 9281
0444 2346 3491 5022 6312 8418 9406
0459 2401 3548 5043 6372 8536 9414
0581 2449 3600 5201 6460 8585 9442
0868 2501 3702 5240 6477 8638 9530
0889 2530 3750 5318 7045 8673 9563
0945 2582 3769 5418 7077 8810 9802
1235 2663 3950 5485 7079 8850 9963
1326 2672 4073 5521 7281 8911
1347 2740 4135 5537 7335 8915
1519 2791 4348 5715 7391 9093
1560 3006 4493 5878 7438 9123
1725 3164 4601 5954 7596 9183

### ROSA DEER ROYAL MONDAY
DrawDate on:24/10/22

**DAY - ROSA SERIES Dr No:158**
1st Prize Rs.100000/- 283885
2nd Prize Rs.7000/- 84511
3rd Prize Rs.3500/-
05229 07883 38592 49730 52741
61665 64644 78083 78380 90598
4th Prize Rs.200/-
0466 2257 2311 4294 5918 7640 8341
8710 8870 9003
5th Prize Rs.100/-
0401 0529 0701 1081 2048 2881 4790
4849 8542 9138
6th Prize Rs.50/-
0032 1072 3589 5325 6265 7318 9071
0103 1438 3750 5529 6376 7407 9106
0192 1445 3909 5557 6400 7461 9162
0275 1593 3932 5574 6549 7566 9428
0545 1699 4150 5628 6787 7794 9547
0561 1917 4198 5654 6808 7855 9599
0583 1961 4312 5708 6821 8050 9864
0632 2146 4319 5717 6825 8069 9866
0690 2183 4459 5861 6900 8074 9881
0743 2656 4495 5914 6934 8117 9959
0757 2863 4575 5993 7067 8120
0901 3133 4733 6045 7108 8234
0906 3149 4739 6055 7155 8251
0962 3200 4781 6148 7213 8638
1019 3209 4858 6263 7271 9021

**DAY - DEER SERIES Dr No:158**
1st Prize Rs.100000/- 722894
2nd Prize Rs.7000/- 11023
3rd Prize Rs.3500/-
25988 32093 36246 38467 38770
45195 47303 70952 78592 85559
4th Prize Rs.200/-
2247 2831 4957 5182 6506 7290 7680
7769 8652 8703
5th Prize Rs.100/-
0053 0217 0352 1588 3786 5228 7752
7799 9160 9571
6th Prize Rs.50/-
0029 1532 3628 4561 6402 8234 9092
0104 1618 3640 4926 6496 8374 9203
0192 1683 3653 5039 6712 8434 9341
0415 1762 3655 5269 6818 8444 9420
0552 1798 3710 5306 6949 8475 9472
0672 1964 3722 5558 6952 8546 9511
0739 2042 3756 5604 6995 8662 9541
0788 2244 3865 5856 7320 8706 9659
1011 2396 3933 6013 7330 8773 9774
1060 2649 3993 6118 7506 8782 9838
1131 2806 4009 6148 7553 8868
1142 3040 4023 6175 7565 8925
1253 3133 4067 6211 7812 9026
1260 3330 4193 6213 8037 9065
1286 3421 4345 6397 8073 9073

### THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:24/10/22

**DAY - THANGAM SERIES Dr No:158**
1st Prize Rs.100000/- 855476
2nd Prize Rs.7000/- 05766
3rd Prize Rs.3500/-
34362 35160 41827 49210 66723
74080 86652 89229 93784 98681
4th Prize Rs.200/-
0463 0819 1481 1953 4254 4291 4863
5936 7079 8435
5th Prize Rs.100/-
3061 3267 4975 5600 6904 7171 7412
8016 9239 9847
6th Prize Rs.50/-
0254 1695 3253 5251 6843 7940 9019
0258 1737 3270 5317 6888 8170 9106
0338 1743 3375 5432 6928 8183 9357
0695 2115 3907 5446 7227 8184 9464
0975 2178 3949 5458 7238 8185 9476
1078 2282 4027 5486 7267 8294 9496
1153 2365 4071 5858 7319 8325 9604
1225 2649 4232 5873 7330 8334 9823
1260 2705 4308 5931 7348 8403 9831
1275 2789 4470 5981 7408 8427 9871
1539 2901 4526 6177 7495 8468
1590 2928 4622 6241 7592 8530
1596 3083 4992 6749 7605 8601
1668 3160 5083 6756 7617 8668
1682 3247 5202 6765 7695 8805

**DAY - VAIRAM SERIES Dr No:17**
1st Prize Rs.50000/- 493658
2nd Prize Rs.7000/- 26973
3rd Prize Rs.3500/-
03441 15317 15871 27333 52707
67264 72025 75679 91954 99040
4th Prize Rs.200/-
1738 2321 2677 6223 6695 7360 7862
8530 8611 9990
5th Prize Rs.100/-
0159 0818 1174 2609 4721 5487 5509
6898 8543 9849
6th Prize Rs.50/-
0041 1591 3308 4723 5818 7419 8776
0231 1872 3422 4966 5915 7433 8860
0244 2212 3429 4979 5976 7474 9158
0276 2395 3460 5002 5987 7691 9297
0335 2413 3574 5080 6330 7730 9350
0491 2636 3580 5096 6370 7838 9513
0539 2805 3798 5157 6463 7898 9576
0603 2876 4033 5251 6527 7906 9632
0612 2900 4387 5275 6648 8034 9799
0620 2932 4429 5381 6668 8103 9978
0756 2950 4526 5444 6751 8260
0763 3048 4539 5573 6799 8292
1197 3118 4572 5610 6863 8346
1245 3119 4600 5622 7369 8446
1555 3227 4706 5633 7399 8642

### NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:24/10/22

**DAY - NALLANERAM SERIES Dr No:158**
1st Prize Rs.50000/- 312116
2nd Prize Rs.7000/- 66977
3rd Prize Rs.3500/-
10880 16469 34495 36868 48274
58577 66269 68932 79431 89598
4th Prize Rs.200/-
0679 2089 3062 3434 3914 4010 6617
7587 8529 9227
5th Prize Rs.100/-
0099 0856 3590 4438 5406 5790 7338
7551 8924 9196
6th Prize Rs.50/-
0012 1437 2819 4407 6037 7170 8745
0021 1540 2829 4452 6187 7329 8898
0225 1585 3064 4512 6246 7395 9039
0364 1617 3365 4566 6328 7496 9113
0395 1720 3463 4624 6352 7647 9413
0537 1763 3498 5255 6367 7743 9453
0560 1799 3544 5346 6368 7974 9553
0570 1873 3674 5414 6370 8186 9585
0715 1897 3678 5531 6453 8228 9647
1069 2028 3769 5717 6522 8235 9715
1113 2269 3776 5750 6758 8337
1135 2335 3905 5783 6776 8487
1143 2408 3994 5801 6878 8515
1346 2690 4061 5982 7005 8579
1384 2719 4279 6007 7120 8684

**DAY - MANI SERIES Dr No:17**
1st Prize Rs.50000/- 548827
2nd Prize Rs.7000/- 73526
3rd Prize Rs.3500/-
24505 26507 41338 52251 67246
69463 71751 72120 73615 94290
4th Prize Rs.200/-
0976 1101 1958 4967 5368 6247 7118
8490 9375 9391
5th Prize Rs.100/-
1628 3071 3081 5327 6173 7258 7486
8239 8763 9571
6th Prize Rs.50/-
0165 1459 2806 4127 5516 6793 8473
0317 1468 2838 4340 5582 6800 8856
0361 1663 2932 4424 5598 6834 8871
0416 1687 3095 4477 5759 7041 9267
0551 1850 3292 4540 5918 7108 9412
0717 1867 3393 4584 5957 7234 9415
0749 2108 3444 4669 6240 7248 9422
0883 2283 3514 4810 6241 7313 9899
0935 2420 3518 4973 6246 7567 9909
1020 2481 3519 5069 6412 7749 9935
1065 2492 3550 5127 6509 7966
1082 2671 3723 5222 6544 8086
1281 2672 3744 5323 6612 8281
1313 2718 3973 5448 6642 8285
1340 2724 4014 5483 6709 8436

### KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:24/10/22

**DAY - KUMARAN SERIES Dr No:158**
1st Prize Rs.50000/- 134527
2nd Prize Rs.7000/- 26335
3rd Prize Rs.3500/-
07313 36846 39668 52730 53521
76686 86438 87427 88480 98735
4th Prize Rs.200/-
0055 0398 1445 4829 4917 5744 6521
6762 7682 8921
5th Prize Rs.100/-
2753 4554 4856 4991 6384 7133 8295
8428 9210 9550
6th Prize Rs.50/-
0117 2045 3629 5217 5921 7577 9042
0177 2264 3635 5242 6134 7631 9124
0300 2419 3686 5258 6142 7636 9222
0355 2479 3723 5394 6155 7679 9233
0410 2777 3994 5418 6315 7688 9251
0465 2846 4100 5597 6983 7838 9487
0756 2892 4286 5610 7086 7894 9677
0951 2897 4510 5628 7198 7929 9742
0971 2922 4544 5639 7224 8003 9788
1086 2961 4740 5671 7270 8129 9991
1250 3174 4754 5687 7294 8132
1315 3208 4866 5708 7296 8321
1555 3301 4980 5782 7312 8437
2026 3309 5100 5911 7364 8572
2040 3424 5173 5917 7562 8831

**DAY - VISHNU SERIES Dr No:158**
1st Prize Rs.50000/- 963675
2nd Prize Rs.7000/- 45722
3rd Prize Rs.3500/-
00703 15849 32852 33566 54839
56157 57616 76993 84364 99424
4th Prize Rs.200/-
0437 0895 1112 1155 3362 4161 5690
6197 9031 9938
5th Prize Rs.100/-
1254 1466 1665 1699 3873 4705 4775
5001 5505 7290
6th Prize Rs.50/-
0062 1569 3393 5198 6665 7681 8892
0069 1730 3739 5204 6715 7685 9116
0190 2029 3756 5330 6770 7698 9140
0221 2128 4012 5374 6859 7810 9160
0323 2215 4039 5448 6893 7915 9216
0403 2259 4060 5494 6898 7983 9306
0414 2321 4221 5539 6943 8322 9345
0496 2471 4227 5723 6997 8575 9477
0628 2743 4234 5985 7121 8616 9517
0643 3037 4280 5997 7137 8663 9859
0977 3045 4665 6112 7194 8720
1037 3082 4741 6192 7214 8721
1328 3110 4884 6257 7233 8745
1397 3123 5116 6402 7499 8823
1452 3235 5156 6430 7640 8838

### SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:24/10/22

**DAY - SWARNALAXMI SERIES Dr No:158**
1st Prize Rs.50000/- 863120
2nd Prize Rs.7000/- 96627
3rd Prize Rs.3500/-
17369 17929 28735 39740 41506
52312 63827 74404 85121 85926
4th Prize Rs.200/-
0145 0768 1250 2270 5289 6684 7498
7995 8561 9929
5th Prize Rs.100/-
0495 1446 4560 4690 5612 6138 6350
6810 7728 8596
6th Prize Rs.50/-
0224 1355 2564 4637 6506 7695 9013
0227 1367 2691 4700 6601 7710 9057
0280 1372 2810 4784 6728 7774 9333
0497 1442 3055 4802 6784 7793 9551
0711 1519 3138 4901 6811 7863 9554
0795 1642 3170 5082 6820 7865 9558
0839 1846 3194 5094 6852 8163 9677
0891 1873 3285 5118 6858 8280 9714
0965 1894 3569 5151 6998 8404 9879
1015 1971 3586 5658 7159 8425 9978
1040 2113 3912 5839 7199 8463
1045 2213 3931 6177 7530 8511
1127 2326 3991 6194 7592 8589
1283 2359 4262 6220 7611 8628
1312 2517 4540 6326 7664 8804

**DAY - LION SERIES Dr No:17**
1st Prize Rs.50000/- 638227
2nd Prize Rs.7000/- 51927
3rd Prize Rs.3500/-
16185 27521 38358 49348 51267
62969 73540 73808 84575 95586
4th Prize Rs.200/-
0530 0766 2370 2402 4596 4809 5807
7358 8997 9905
5th Prize Rs.100/-
0841 1482 2548 3541 5462 5683 6854
7285 7854 9563
6th Prize Rs.50/-
0018 1943 3418 4303 5909 8146 8816
0049 1977 3457 4413 6066 8167 8924
0070 2016 3459 4607 6097 8324 9069
0236 2217 3497 4651 6114 8408 9166
0291 2563 3732 4849 6478 8473 9294
0452 2698 3788 5260 6494 8476 9342
0552 2847 3916 5285 6551 8481 9519
1179 2871 3947 5405 6602 8499 9533
1231 3014 3960 5503 6757 8501 9664
1242 3025 3997 5642 6794 8546 9949
1295 3152 4030 5686 6941 8548
1554 3233 4102 5778 7211 8557
1584 3242 4153 5785 7249 8604
1621 3269 4245 5818 7511 8628
1669 3393 4279 5844 7681 8746

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:25/10/22

**DAY - SINGAM SERIES Dr No:158**
1st Prize Rs.100000/- 465823
2nd Prize Rs.7000/- 75761
3rd Prize Rs.3500/-
00196 05045 09365 36498 49188
65277 70546 75415 89191 95431
4th Prize Rs.200/-
1060 3351 3781 4043 4166 4623 4853
5752 8011 8648
5th Prize Rs.100/-
1884 2450 3920 4490 4610 5137 5506
5547 7413 8756
6th Prize Rs.50/-
0475 2219 3565 4529 6651 7836 9122
0614 2273 3575 4593 6696 7840 9269
0635 2367 3658 4977 6710 8027 9273
0835 2406 3663 5097 6810 8059 9354
0923 2483 3736 5157 6996 8111 9371
1049 2536 3815 5346 7037 8223 9472
1260 2575 3891 5371 7049 8325 9500
1296 2673 3906 5680 7080 8381 9576
1298 2918 4031 5818 7105 8481 9610
1385 3102 4057 6136 7161 8513 9772
1646 3217 4078 6293 7184 8586
1723 3229 4141 6296 7245 8608
1813 3285 4426 6333 7314 8780
2024 3482 4446 6373 7335 8990
2192 3525 4498 6523 7426 9101

**DAY - KUIL SERIES Dr No:158**
1st Prize Rs.100000/- 869352
2nd Prize Rs.7000/- 30179
3rd Prize Rs.3500/-
20340 43030 52694 63358 63424
75343 80315 81906 86411 93936
4th Prize Rs.200/-
0280 0659 0759 1326 1826 4625 4807
5155 9057 9414
5th Prize Rs.100/-
1759 2114 2705 2948 3686 4277 5794
8385 8933 9187
6th Prize Rs.50/-
0018 1278 2384 3815 4996 6627 9006
0195 1301 2538 3884 4997 6760 9027
0246 1359 2540 3944 5091 6866 9039
0322 1445 2826 3986 5218 6999 9093
0441 1570 2897 4027 5329 7063 9131
0524 1582 2929 4045 5501 7072 9497
0545 1658 3004 4139 5585 7335 9586
0546 1773 3066 4151 5763 7363 9695
0808 1796 3087 4168 5785 7953 9836
1039 1883 3172 4215 5906 8333 9995
1049 1941 3262 4300 5932 8441
1131 1965 3420 4595 5956 8533
1186 2207 3431 4608 5993 8804
1195 2345 3625 4682 6558 8866
1254 2376 3794 4881 6566 8952

### ROSA DEER SUPER TUESDAY
DrawDate on:25/10/22

**DAY - ROSA SERIES Dr No:158**
1st Prize Rs.100000/- 952861
2nd Prize Rs.7000/- 42457
3rd Prize Rs.3500/-
11058 17021 24118 26364 57657
61104 76548 81880 89506 97416
4th Prize Rs.200/-
1420 1889 5091 6126 6725 7504 8759
9362 9495 9548
5th Prize Rs.100/-
0994 1835 2220 2700 2742 2744 3170
4769 6239 8233
6th Prize Rs.50/-
0040 1230 2809 4596 5843 7760 8936
0050 1281 2828 4695 6004 7765 8977
0297 1298 3018 4898 6014 7962 9025
0408 1319 3290 4915 6385 8003 9277
0433 1489 3295 4945 6489 8049 9383
0446 2034 3506 4966 6617 8082 9507
0462 2142 3584 5144 6935 8109 9534
0727 2327 3670 5174 6983 8249 9610
0730 2401 3747 5238 7007 8380 9800
0746 2426 3786 5297 7271 8384 9975
0773 2487 3806 5310 7438 8504
0908 2503 4003 5329 7543 8592
1103 2590 4105 5335 7560 8707
1164 2619 4150 5776 7649 8829
1223 2623 4224 5809 7660 8847

**DAY - DEER SERIES Dr No:158**
1st Prize Rs.100000/- 389167
2nd Prize Rs.7000/- 94110
3rd Prize Rs.3500/-
03008 12512 17682 25910 32133
32152 47488 53986 70848 90410
4th Prize Rs.200/-
0236 1208 1583 2477 3110 3634 4136
4695 9220 9236
5th Prize Rs.100/-
0647 1566 2087 3146 3821 4068 4979
7307 9383 9930
6th Prize Rs.50/-
0035 1627 3379 4365 5552 6731 8887
0036 1840 3452 4368 5567 6920 8906
0085 1842 3455 4405 5590 7190 8970
0378 1883 3523 4438 5701 7347 9211
0424 1949 3550 4618 5818 7385 9249
0501 1989 3630 4896 5870 7394 9541
0583 2084 3686 4933 6004 7465 9707
0627 2092 3737 5067 6052 7554 9850
0713 2179 3818 5082 6083 7592 9882
0736 2425 3867 5096 6289 7811 9907
0771 2794 3966 5298 6303 7833
0914 2817 4122 5319 6326 7952
1016 3096 4211 5419 6403 8085
1385 3106 4217 5451 6649 8263
1394 3113 4250 5526 6723 8545

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:25/10/22

**DAY - THANGAM SERIES Dr No:158**
1st Prize Rs.100000/- 832349
2nd Prize Rs.7000/- 31173
3rd Prize Rs.3500/-
00835 07991 40420 51950 55660
61546 76959 81503 85659 91404
4th Prize Rs.200/-
2340 2851 3858 4018 4110 4799 4982
8228 9603 9867
5th Prize Rs.100/-
0454 2508 3192 3270 3512 4735 5533
5637 5691 5854
6th Prize Rs.50/-
0079 1844 2888 3794 5632 6681 8618
0130 1864 2929 3804 5650 6986 8646
0444 1972 3033 3955 5789 7068 8931
0530 2074 3035 3987 5801 7139 9112
0565 2222 3060 4386 6055 7319 9311
0656 2386 3092 4438 6129 7633 9428
0684 2484 3102 4556 6174 7718 9666
0764 2605 3111 4565 6353 7722 9680
0810 2629 3169 4593 6408 7723 9792
0968 2679 3224 4633 6463 7779 9830
0977 2806 3361 4643 6482 7813
1026 2807 3367 4916 6504 7926
1140 2817 3472 5045 6517 8002
1382 2834 3641 5279 6582 8170
1517 2842 3781 5516 6637 8501

**DAY - VAIRAM SERIES Dr No:17**
1st Prize Rs.50000/- 693724
2nd Prize Rs.7000/- 17588
3rd Prize Rs.3500/-
03899 09218 13600 39367 55877
60529 62326 66039 83319 93466
4th Prize Rs.200/-
1437 2092 2838 4030 4038 4571 6611
8103 8317 8777
5th Prize Rs.100/-
0500 0574 1404 4149 4855 5418 6285
6575 6944 8354
6th Prize Rs.50/-
0090 2547 3356 4580 6079 7484 8318
0120 2560 3382 4766 6121 7563 8525
0353 2572 3413 4879 6289 7611 8575
0457 2598 3463 5060 6358 7765 8998
0467 2611 3615 5216 6521 7808 9438
0677 2767 3649 5261 6612 7922 9475
1239 2784 3758 5273 6786 7923 9678
1358 2828 3968 5364 6851 7976 9770
1371 2951 3996 5592 6939 8015 9801
1520 2966 4009 5605 6971 8090 9869
1582 2993 4169 5675 6993 8126
1588 3064 4184 5722 7021 8160
1765 3098 4324 5794 7221 8168
2244 3142 4510 5958 7325 8176
2365 3229 4512 6012 7388 8209

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:25/10/22

**DAY - NALLANERAM SERIES Dr No:158**
1st Prize Rs.50000/- 243105
2nd Prize Rs.7000/- 96002
3rd Prize Rs.3500/-
02312 15800 22941 50372 51277
63389 64396 64484 74254 97177
4th Prize Rs.200/-
0181 1612 1645 3577 4769 5032 5621
7347 7392 9133
5th Prize Rs.100/-
2188 3567 5173 5629 5866 6300 6447
7148 8497 9430
6th Prize Rs.50/-
0001 1419 3153 4624 5587 7174 8946
0171 1452 3185 4710 5807 7529 9059
0313 1520 3229 4834 5893 8033 9079
0326 1521 3281 4915 6041 8056 9243
0383 1589 3335 4917 6086 8086 9459
0464 1687 3348 4935 6116 8096 9483
0612 1895 3570 5091 6129 8200 9516
0626 1989 3585 5101 6206 8419 9759
0748 2078 3766 5108 6266 8491 9781
1015 2092 3960 5131 6343 8641 9854
1075 2653 3990 5284 6508 8710
1118 2801 4091 5465 6659 8747
1127 2878 4134 5466 6909 8798
1272 2916 4236 5469 7063 8809
1309 3082 4266 5471 7076 8895

**DAY - MANI SERIES Dr No:17**
1st Prize Rs.50000/- 497409
2nd Prize Rs.7000/- 76582
3rd Prize Rs.3500/-
18126 20683 25730 28961 52970
56056 72726 83220 89331 95415
4th Prize Rs.200/-
0904 2379 3637 4508 4831 6248 6746
6862 7016 9636
5th Prize Rs.100/-
0970 0975 2080 2553 4449 5452 5491
6253 6676 8666
6th Prize Rs.50/-
0105 2115 3411 4974 5956 7579 8902
0198 2328 3486 4975 6164 7582 8906
0287 2337 3518 4995 6241 7696 9021
0311 2339 3741 5043 6350 7731 9103
0319 2571 3877 5122 6438 7743 9381
0552 2622 4023 5127 6499 7889 9556
0647 2624 4040 5302 6621 7892 9583
0822 2678 4083 5423 6663 7930 9916
0879 2772 4372 5442 6735 8051 9922
1005 2776 4504 5520 6817 8113 9981
1245 2782 4647 5560 6896 8134
1531 2883 4694 5841 7186 8374
1647 2922 4716 5862 7231 8414
1810 3173 4777 5880 7406 8538
1811 3212 4964 5915 7565 8734

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:25/10/22

**DAY - KUMARAN SERIES Dr No:158**
1st Prize Rs.50000/- 823426
2nd Prize Rs.7000/- 36915
3rd Prize Rs.3500/-
09456 09936 12930 19038 20042
28258 37513 44713 64341 86644
4th Prize Rs.200/-
0630 0917 2729 2858 2916 5594 6792
7669 9266 9841
5th Prize Rs.100/-
1548 1939 2276 3087 3100 4031 5349
6538 7362 8527
6th Prize Rs.50/-
0049 1838 3016 4252 5078 7024 8784
0103 2021 3047 4282 5114 7136 8796
0149 2122 3138 4297 5383 7313 8807
0214 2247 3286 4314 5441 7383 8858
0341 2265 3338 4340 5484 7416 9071
0558 2482 3369 4379 5523 7617 9288
0566 2518 3427 4439 5561 7632 9295
1023 2532 3463 4462 5593 7755 9321
1056 2700 3630 4552 5735 7803 9353
1161 2830 3722 4655 5908 8125 9384
1281 2838 3805 4743 6008 8230
1342 2922 3873 4786 6265 8291
1343 2978 3901 4894 6491 8474
1522 2996 4068 5007 6862 8514
1612 3009 4078 5019 6909 8754

**DAY - VISHNU SERIES Dr No:158**
1st Prize Rs.50000/- 556154
2nd Prize Rs.7000/- 43247
3rd Prize Rs.3500/-
03713 21822 29791 29955 35218
35831 51528 60845 69812 99181
4th Prize Rs.200/-
0551 1980 2454 2623 2837 3367 3657
6097 7690 8663
5th Prize Rs.100/-
0175 0607 1961 2762 3438 3722 4086
4469 6505 9358
6th Prize Rs.50/-
0149 0789 2690 4293 5440 7120 9036
0192 1005 2793 4373 5633 7278 9174
0218 1406 2946 4457 5648 7462 9271
0221 1440 3269 4781 5703 7531 9373
0239 1486 3395 4856 5857 7541 9375
0311 1499 3422 4944 6123 7542 9455
0424 1503 3434 5004 6157 7646 9512
0445 1636 3476 5177 6284 7670 9603
0534 1719 3585 5184 6485 7821 9921
0544 1729 3729 5215 6506 8104 9935
0624 1767 3782 5274 6508 8303
0668 1939 3998 5276 6598 8403
0730 2052 4003 5280 6616 8420
0760 2193 4193 5387 6714 8749
0780 2370 4205 5408 6730 8866

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:25/10/22

**SWARNALAXMI SERIES Dr No:158**
1st Prize Rs.50000/- 475247
2nd Prize Rs.7000/- 97374
3rd Prize Rs.3500/-
18841 29130 29860 31226 42345
53440 64508 75612 86708 97854
4th Prize Rs.200/-
0706 1146 2217 2769 2772 3672 5907
6805 6887 8821
5th Prize Rs.100/-
0545 0978 1263 3182 4597 6075 7222
7259 7425 8008
6th Prize Rs.50/-
0116 1243 3346 4534 5871 7325 9111
0215 1514 3347 4614 5911 7468 9162
0275 1595 3451 4729 6008 7585 9203
0592 1861 3486 4837 6284 7658 9308
0634 1965 3773 4902 6287 7873 9331
0785 2059 3870 4913 6366 7933 9389
0818 2262 3966 5022 6383 7947 9568
0877 2274 4055 5342 6482 7984 9614
1013 2302 4108 5488 6621 8040 9871
1045 2331 4170 5585 6651 8050 9921
1076 2462 4284 5632 6847 8307
1111 2638 4415 5720 6855 8342
1134 2916 4420 5755 6953 8413
1194 3206 4452 5803 7082 8609
1195 3261 4510 5851 7279 8918

**DAY - LION SERIES Dr No:17**
1st Prize Rs.50000/- 139538
2nd Prize Rs.7000/- 74696
3rd Prize Rs.3500/-
17641 28388 28720 39162 41509
52643 63342 74248 85273 96401
4th Prize Rs.200/-
2162 3010 4900 5471 5601 5726 6013
6176 6744 8171
5th Prize Rs.100/-
0263 0269 0780 3235 4339 5930 7334
7816 7823 8132
6th Prize Rs.50/-
0124 1201 2802 4738 5972 7211 8613
0145 1293 2907 4751 6041 7241 8826
0152 1304 2965 4827 6170 7284 9192
0193 1324 3125 4925 6241 7421 9223
0209 1325 3420 5266 6304 7448 9407
0247 1346 3425 5346 6309 7572 9450
0402 1379 3502 5567 6310 8045 9529
0414 1423 3637 5656 6335 8079 9584
0561 1707 3727 5676 6342 8195 9791
0600 2099 3731 5729 6549 8347 9806
0641 2169 3826 5779 6595 8349
1107 2239 4164 5809 6708 8438
1120 2303 4461 5877 6757 8504
1163 2659 4499 5889 7003 8552
1175 2680 4671 5966 7112 8590

# దమ్ము, ధైర్యంలేని సిఎం జగన్: సోమిరెడ్డి


మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

**నెల్లూరు అక్టోబరు 25, ప్రభాతవార్త-వైద్యం:** జగన్‌కి దమ్ము, ధైర్యం లేదని అందుకు నిదర్శనం ఈనెల 27న జరగనున్న థర్మల్ పవర్ ప్లాంటు ప్రారంభానికి వస్తున్న తరుణంలో ఆయా ప్రాంతాల్లో బ్యారికేడ్లు, ఇనుపకంచెలు, రోప్ పార్టీలు, బుల్లెట్ ప్రూఫ్ వాహనాలను ఏర్పాటు చేయడమేనని అందుకు ప్రధాన కారణం జగన్ కొనసాగిస్తున్న నిరంకుశత్వ పాలనేనని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం ప్రజాస్వామ్య దేశమని, అందులో ఒక రాష్ట్రం అయిన ఆంధ్రప్రదేశ్‌లో సగటు మనిషి తన నిరసనను తెలిపే హక్కును జగన్ హరించివేస్తున్నాడని మండిపడ్డారు. నేలటూరులోని శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్ కోసం రైతులు భూములు త్యాగం చేశారన్నారు. నిర్వాసితులకు ఇప్పటి వరకు ఉద్యోగాలు ఇవ్వలేదని, కాలుష్య ప్రభావిత గ్రామాల తరలింపు జరగలేదని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు టీడీపీ హయాంలో దాదాపు 90శాతం పూర్తి అయిందని, మిగిలిన 10శాతం పనులు పూర్తి చేయడానికి వైకాపాకి మూడున్నరేళ్ళు పట్టిందని ఆరోపించారు. నిర్మాణం పూర్తయిన మూడో యూనిట్‌ను అదానికి అంటకట్టడం చేయడం దారుణమన్నారు. దేశంలోనే తొలిసారిగా కమిషన్ అయిన సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ స్టేషన్ అన్నారు. నూరు శాతం విజయవంతంగా నడిచిన ప్లాంటును అదానికి అప్పచెప్పేందుకు 6నెలల క్రితం ఈ జిల్లా మంత్రి అనుచరులు ఆ ప్లాంటును బూడిదతో నింపేసి ఉత్పత్తి నిలిచిపోయేలా చేశారని, అలా చేస్తే ప్రమాదమని ఇంజనీర్లు హెచ్చరించినా ఖాతరు చేయలేదన్నారు. అదంతా కుట్రలో భాగంగానే చేశారన్నారు. ఏపీ ఈఆర్సీ యూనిట్‌కు 70పైసలు మిగిలినప్పటికీ ఉత్పత్తి సామర్థ్యం తగ్గించడంతో మొత్తం యూనిట్లకు రూ.1.70 ఫిక్స్‌డ్ చార్జీలు పడుతున్నాయని సోమిరెడ్డి వెల్లడించారు. పాత టెక్నాలజీతో నడిచే విజయవాడ వీటిపిఎస్, కడప జిల్లా ముద్దనూరులోని ఆర్టీపీపీ ప్రభుత్వమే నిర్వహిస్తూ అన్ని వసతులు, అత్యాధునిక టెక్నాలజీ కలిగిన నేలటూరు ప్లాంటును ప్రైవేటు పరం చేయడం దుర్మార్గమన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ముురుగు కాలువలకు కూడా పోటీకి వచ్చే ధైర్యం కాంట్రాక్టు లేకుండా పోయిందని వివరించారు. ఇప్పటికే పోర్టును అదానికి అప్పచెప్పినారని, ఇప్పుడు థర్మల్ ప్లాంటును త్వరలోనే స్మార్ట్ మీటర్లను కూడా ఆయనకు అప్పగించబోతున్నారనే అనుమానాన్ని చంద్రమోహన్‌రెడ్డి వ్యక్తం చేశారు. వైసీపీ తప్ప మిగితా అన్ని పార్టీలు ప్రైవేటు పరం చేయకూడదని చెపుతున్నా ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా చేయడంసరికాదన్నారు. రాష్ట్రం వైసీపీ ప్రైవేటు లిమిటెడ్‌గా మారిపోయిందని ఆయన ధ్వజమెత్తారు. సీఎం బంధువులు, మిత్రులు హోల్‌సేల్ వ్యాపారంలో తరిస్తుంటే మంత్రులు, ఎమ్మెల్యేలు రిటైల్ వ్యాపారం చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. పవర్ ప్రాజెక్టు విషయంలో ప్రజలందరూ వచ్చే ఎన్నికల్లో జగన్‌కి బుద్ధి చెపుతారన్నారు. 278 రోజులుగా ఉద్యోగులు, కార్మికులు పోరాటం చేస్తుంటే నీడ కోసం షామియానా వేసుకోవడానికి పోలీసులు అనుమతించకపోవడం హేయమైన చర్యన్నారు. సీఎం వస్తున్నాడని గ్రామాల చుట్టూ వేలాదిమంది పోలీసులను మోహరింప చేయడం ఇంతకంటే రాక్షసపాలన మరోటి లేదన్నారు. ఎన్నికలకు ముందు నోటికొచ్చిన అబద్ధాలు చెప్పి పాదయాత్రలు చేసిన జగన్ ప్రజల్లోకి ధైర్యంగా వచ్చే దమ్ము లేకుండా పోయిందన్నారు. నిరంకుశ పాలనపై ప్రజలు తిరగబడతారనే భయంతోనే బ్యారికేడ్లు, ఇనుపకంచెలు, రోప్ పార్టీలు, బుల్లెట్ ప్రూఫ్ వాహనాలతో జగన్ పర్యటిస్తుండడం ఇంతకన్నా సిగ్గుచేటు ఏమైనా ఉందాని సోమిరెడ్డి హేళన చేశారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి.సురేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్.అమృల్లాలు పాల్గొన్నారు.


సముద్రపు కోతకుగురవుతున్న ప్రాంతాన్ని పరిశీలిస్తున్న చీఫ్‌విప్ ప్రసాదరాజు

## సముద్రపు కోతకు నిర్మలమ్మ కృషితో అడ్డుకట్ట: ప్రసాదరాజు

**నరసాపురం- ప్రభాతవార్త :** తీరగ్రామాలను మింగేస్తున్న బంగాళాఖాతం కోతకు అడ్డుకట్ట వేయడానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కృషి చేస్తున్నారని ఒక ప్రైవేటు కంపెనీ ద్వారా పెదమైనవానిలంక గ్రామానికి సముద్రపు ఒడ్డున గ్రాయిన్స్ నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నట్లు రాష్ట్రప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు తెలిపారు. ఆమె పర్యటన 27వ తేదీన మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు గ్రామంలో ఉంటారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నైపుణ్యాభివృద్ధికి సంబందించి జిల్లాస్థాయిలో స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను పెదమైనవానిలంక గ్రామంలో ప్రారంభిస్తున్నటులన తెలిపారు. రూ.2 కోట్లతో నిర్మిచిన డిజిటల్ భవనాన్ని ఆమె ప్రారంభిస్తారు. రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనం రూ.22 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం మంచినీటి ఓహెచ్ఆర్ పనులు పూర్తయినందున వాటిని ప్రారంభిస్తారు. సీతారామన్ కేంద్ర మంత్రి అవ్వగానే ఈ ప్రాంతంతో గల అనుబంధంతో పెదమైనవానిలంక గ్రామాన్ని దత్తత తీసుకున్నారు. అప్పటి నుండి ఆమె రక్షణమంత్రిగా ఆ తరువాత ఆర్థికమంత్రిగా ఈ గ్రామానికి పలు అభివృద్ధి పనులను మంజూరుచేసారు. అవి పూర్తికావడంతో ప్రారంభోత్సవాలు జరుపుతున్నట్లు తెలి పారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నరసాపురం నుండి పెదమైనవానిలంక బీచ్ వరకు రూ.20 కోట్లతో పటిష్టమైన రోడ్లు నిర్మించిననున్నట్లు దానికి ఆమె భూమిపూజ చేస్తారు. నిర్మలా సీతారామన్ పర్యటనను బహిరంగ సభను జయప్రదం చేయాలని ప్రసాదరాజు కోరారు. కార్యక్రమంలో ఆయన వెంట బర్రె శంకర్, జెడ్పీటిసి బొక్కా రాధాకృష్ణ, పేరాల రామ్మోహన్, పి.ఎం.లంకగ్రామ సర్పంచ్,ఎంపిటిసి తదితరులు పాల్గొన్నారు.



## పాక్షిక సూర్యగ్రహణం ఆదిత్యాలయం మూసివేత

**అరసవిల్లి, అక్టోబరు 25 ప్రభాతవార్త:** ఆరోగ్య ప్రధాత ప్రత్యక్ష దైవం అరసవిల్లి శ్రీసూర్యనారాయణస్వామి ఆలయాన్ని పాక్షిక సూర్య గ్రహణం సందర్భంగా మూసి వేశారు. మంగళవారం సాయంత్రం పాక్షిక సూర్యగ్రహణం ఏర్పడుతున్నందున మంగళవారం ఉదయం ఆదిత్యునికి నిత్యార్చన, నివేదన అనంతరం తొమ్మిది గంటలకు ఆదిత్యాలయాన్ని మూసి వేశామని ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ తెలిపారు. గ్రహణానంతరం సంప్రోక్షణ, అభిషేకం, నిత్యార్చన, పూజాధికాలు ముగిసిన తర్వాత అనగా మరుచటి రోజు బుధవారం ఉదయం 6.30 గంటలకు ఆలయాన్ని తెరిచి ఉంచి భక్తులకు స్వామి వారి సర్వదర్శనానికి అనుమతిస్తున్నామని ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆదిత్యాలయ ఇఒ వి.హరి, సూర్యప్రకాష్‌లు తెలిపారు.

## 10 మంది జిసిసి ఉద్యోగుల సస్పెన్షన్ రూ.2.89 కోట్ల అవకతవకలు విచారణ చేస్తున్నాం : డిఎం యూస్టస్

**రాజవొమ్మంగి, అక్టోబరు 25,ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజుజిల్లా రంపచోడవరం డివిజన్ అడ్డతీగల జిసిసి బ్రాంచ్ కార్యాలయం పరిధిలో జరిగిన రూ.2.89 కోట్లు అవకతవకలపై 10 మంది జిసిసి ఉద్యోగులను సస్పెన్షన్ చేస్తూ జిసిసి ఎం.డి ఆదేశాలు జారీచేసారని రంపచోడవరం జిసిసి డివిజనల్ మేనేజర్ యూస్టస్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా తెలిపారు. అడ్డతీగల బ్రాంచ్ పరిధిలో గ్యాస్, పెట్రోల్, మండల లెవిల్ సివిల్ సప్లయిస్ గోడౌన్, అటవీఫలసాయంకొనుగోలు, నిత్యావసర వస్తువులు అమ్మకాలుపై గత ఏడాది డిసెంబరు నెలలో విశాఖపట్టణ ప్రధాన కార్యాలయ జనరల్ మేనేజర్ విచారణ జరిపారు. ఈవిచారణలో సుమారు రూ.49 లక్షలు నగదు వ్యత్యాసం కన్పించినట్లుగా గుర్తించారు. అప్పుడు 51 ఎంక్వయిరీని 2022 ఫిబ్రవరి నెల నుండి జులై నెలాఖరు వరకూ ఐదుగురు బృందంగా విచారణ చేసారు. అప్పుడు లెక్కల్లో రూ.2కోట్లు వ్యత్యాసం కన్పించడంపై ఆసొమ్ములుపై 10 మందిని సస్పెన్షన్ చేయడం జరిగింది. ఈవిషయంపై యూస్టస్ మాట్లాడుతూ సస్పెన్షన్‌కు గురైన ఉద్యోగులు వారి వద్ద ఉన్న ఆధారాలుతో యండి వారికి తెలిపితే లెక్కలు సరిపోతే తిరిగి ఉద్యోగం ఇవ్వడం జరుగుతుందన్నారు. డిపార్టుమెంట్ విచారణ కూడా చేస్తామన్నారు. డబ్బులు అవకతవకలు నిరూపణ అయితే రికవరీ, క్రమశిక్షణ చర్యలు, చట్టపరంగా చర్యలను తీసుకుంటామని యూస్టస్ వెల్లడించారు.

## నేటి నుంచి రైళ్ల వేగ నిర్ధారణ పరీక్షలు

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 25 ప్రభాతవార్త:** జర్మనీదశపు అత్యాధునిక యాంత్రిక, సాంకేతిక పరిజ్ఞానంతో రైల్వే శాఖ రూపొందించిన ఎల్‌హెచ్‌డి బోగీలతోఏర్పాటు చేసిన ప్రత్యేక రైళ్లతో తెలుగు రాష్ట్రాలలోని వివిధ మార్గాలలో దక్షిణ మధ్యా రైల్లే వేగ నిర్ధారణ పరీక్షలను నిర్వహిస్తోంది. రైల్వే జోన్ పరిధిలోని సికింద్రాబాద్, విజయవాడ, గుంతకలుల డివిజన్లలో ఇప్పటికే గంటకు 130 కిలో మీటర్ల వేగంతో రైళ్లను ప్రతిష్టాత్మకంగా నడుపుతున్న విషయం విధితమే. సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో, సికింద్రాబాద్-బల్హార్షా-విజయవాడ, విజయవాడ డివిజన్‌పరిధిలో విజయవాడ- గూడూరు, విజయవాడ-సికింద్రాబాద్‌లమధ్య 130 కిలోమీటర్ల వేగ నిర్ధారణ పరీక్షలను విజయవంతంగా నిర్వహించారు. కాగా ఈనెల 26న సికింద్రాబాద్- గుంతకల్లు, 27న గుంతకల్లు- రేణిగుంట, 28న రేణిగుంట-గుంతకల్లు,29న గుంతకల్లు-సికింద్రాబాద్‌లమధ్య ఇప్పటికే నిర్ణయించిన షెడ్యూల్ మేరకు, ఆయా నిర్ణీతవేళల్లో రైలుకమ్మీల, వెంతనల పటిష్టత,విద్యుద్దీకరణ సామర్థ్యాలను పరీక్షించి రాబోయే రోజుల్లో పెరగనున్న రైళ్లకు అనుగుణంగా ఈ మార్గాలలో ఎల్‌హెచ్‌బిబోగీలతో తిరిగే సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లతోపాటు, ముఖ్యమైన మరికొన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లను గంటకు 130 కిలోమీటర్ల వేగంతో నడుపుతున్నామన్నారు.

### సీమ మీదుగా అహ్మదాబాద్- తిరుచిరాపల్లి మధ్య ప్రత్యేక రైళ్లు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాయలసీమ జిల్లాల



మీదుగా, ప్రముఖ వాణిజ్య , వ్యాపార నగరాలైన అహ్మదాబాద్-అహ్మదాబాద్‌ల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. అహ్మదాబాద్ నుంచి తిరుచిరాపల్లి వెళ్లే నెంబర్ 09419 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 27 నుంచి నవంబర్ 03, 10, 17, 24 తేదీల్లో గురువారం ఉదయం 9:30 గంటలకు అహ్మదాబాద్ నుంచి బయలుదేరి, శనివారాల్లో తెల్లవారు జామున 3:45 గంటలకు తిరుచిరాపల్లి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుచిరాపల్లి నుంచి అహ్మదాబాద్ వెళ్లే నెంబర్ 09420 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు ఈ నెల 30, నవంబర్ 06, 13, 20, 27 తేదీల్లో ప్రతి ఆదివారం తెల్లవారు జామున 5:45 గంటలకు తిరుచిరాపల్లి నుంచి బయల్దేరి, సోమవారం రాత్రి 9:15 గటలకు అహ్మదాబాద్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లుబరోడా, సూరత్, వాపి, వసాయిరోడ్, కళ్యాణ్, పూణే, షోలాపూర్, గుల్బర్గా, వాడీ, రాయచూరు, మంత్రాలయం, గుంతకల్లు, తాడిపత్రి, కడప, రేణిగుంట, ఆర్కోణం,పెరంబూరు, చెన్నై ఎగ్మోర్, తాంబరం,చెంగల్పట్టు,విల్లుపురం, కడలూరు, చిదంబరం,సర్గజీ,మైలాదుత్రాయి, కుంభకోణం, పాపనాశనం, తంజావూరురైల్వేస్టేషన్లలో నిలుస్తాయి.

## రూరల్ పోలీసులపై లొద్దపుట్టి గ్రామస్తుల దాడి

**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా), అక్టోబరు 25 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధి లొద్దపుట్టి గ్రామంలో పోలీసులపై దాడి చేసిన సంఘటన చోటు చేసుకుంది. దీపావళి రోజు ఈ సంఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరం.వివరాల్లోకి వెళితే లొద్దపుట్టి గ్రామం నీలాద్రిపేటకు చెందిన దుర్గాశి పుష్ప అనే ఆమె ఇంటి పక్కన జగన్నాథపురం గ్రామస్తులు పాత గొడవలు నేపథ్యంలో ఘర్షణకు దిగారు. ఈ విషయమై రూరల్‌పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. పుష్ప కుమార్తె గర్భవతి కావడంతో ఆమెపై దాడి చేసి గాయపర్చిన ఎందుకు నిలువరించలేకపోయారని వీధికి చెందిన పెద్దలు మేరుగు నవీన్, కారంగి బాలరాజులపై గ్రామస్తులు సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి గైర్హాజరు కావడంతో పాటు ఆలస్యంగా రావడంతో గ్రామపెద్దలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో అక్కడి ఘర్షణ వాతావరణం చెలరేగడంతో రూరల్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. రూరల్ ఎస్సై కె.రామకృష్ణ, హెచ్‌సి బి.రామారావు సంఘటనా స్థలానికి వెళ్లారు. ఇదే సమయంలో హెచ్‌సి రామారావు గ్రామస్తుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడంతో ఒక్కసారిగా గ్రామస్తులు మండిపడ్డారు. దీంతో రామారావుపై దాడికి దిగారు. అక్కడే ఉన్న ఎస్సై రామకృష్ణ తేరుకుని చెల్లాచెదురు చేసే లోపు ఎస్సైపై కూడా దాడికిపాల్పడ్డారు. దీంతో దాడికి పాల్పడిన ఆశి వీరాస్వామి అనే వ్యక్తిని పోలీసు వాహనంలోకి ఎక్కించి తీసుకు వెళ్తుండగా కార్తీక వనభోజనాలునిమిత్తం అక్కడే ఉన్న మహిళలు జీపు మందు బైఠాయించారు.విషయం తెలుసుకున్న సిఐ డి.వి.వి.సతీష్‌కుమార్, టౌన్ ఎస్సై కె.గోవిందరావు, ఇతర పోలీస్‌సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అధిగమించి అదుపులోకి తీసుకు వచ్చారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తిని విడిచిపెట్టారు. దీంతో శాంతియుత వాతావరణం నెలకొంది. ఈ విషయమై రూరల్ ఎస్సై కె.రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ చిన్న సంఘటన జరిగిందని దాన్ని పెద్దగా ఊహించుకోవద్దని రెండు వర్గాలు గొడవ పడడంతో బైండోవర్ కేసులు నమోదు చేశామని తెలిపారు.


రూరల్ ఎస్సై రామకృష్ణ, హెచ్‌సి రామారావులపై దాడి చేస్తున్న లొద్దపుట్టి గ్రామస్తులు



## శిలగాం రోడ్డులో వానరాల మృత్యువాత

**కవిటి (శ్రీకాకుళం), అక్టోబర్ 25 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా కవిటి మండలం శిలగాంకు వెళ్లే రోడ్డులో జగనన్న కాలనీ సమీపంలో సుమారు 60 వరకు కోతుల మృతదేహాలు సంచలనం రేకెత్తించాయి. మృతదేహాల చుట్టూ మరికొన్ని కోతులు గుమి గూడడంతో చాలా వరకు స్థానికులు వెళ్లలేకపోయారు. తర్వాత కోతులను గుర్తించి ఒడిశా రాష్ట్రానికి చెందిన వ్యక్తులు ఇక్కడ పడివేసి ఉంటారని భావిస్తున్నారు. అక్కడ ఉన్న అపస్మారకస్థితిలో ఉన్న కోతులకు స్థానికులు ఆహారమందించారు. విద్యుదాఘాతానికి గురయ్యాయా లేక ఎవరైనా విష ప్రయోగం చేశారా అన్న విషయం తెలియాల్సి ఉంది. అటవీశాఖ సిబ్బంది కోతుల మృతదేహాలను పరిశీలిస్తున్నారు.

### కేతుగ్రస్త పాక్షిక సూర్యగ్రహణం

# ఆలయాలు మూసివేత

### గ్రహణానంతరం సంప్రోక్షణ, సంప్రదాయక క్రతువుల అనంతరం తెరుచుకున్న ఆలయాలు

### శ్రీకాళహస్తిలో గ్రహణ సమయంలో తెరచివున్న శ్రీజ్ఞాన ప్రసునాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వరుని ఆలయం

**విజయవాడ,అక్టోబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మంగళవారం సాయంత్రం కేతుగ్రస్త పాక్షిక సూర్యగ్రహణం ఏర్పడింది.ఈ సందర్భంగా తెలుగురాష్ట్రాల్లో ప్రముఖ ఆలయాలన్ని మూసివేసారు. వాటితో పాటుగా అన్ని గుళ్ళు మూసివేసారు. గ్రహణం విడిచిన తరువాత ఆలయ సంప్రోక్షణ, ఆలయశుద్ధి కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు అనుమతినిచ్చారు.తిరుమల తిరుపతి శ్రీవెంకటేశ్వరాలయం,ద్వారక తిరుమల వెంకటేశ్వరాలయం,ఆం ధ్రా,తెలంగాణాల్లోని తిరుమలగిరి గ్రామాల్లో వెంకటేశ్వరస్వామి ఆలయం, విజయవాడ శ్రీకనకదుర్గమ్మ ఆలయం,శ్రీశైలం మల్లన్న, భద్రాచలం రామయ్య ఆలయాలను గ్రహణం సందర్భంగా మూసివేసి,అనంతరం సంప్రోక్షణ చేసి,భక్తులను ఆలయాల్లోకి అనుమతించారు. ఆంధ్రాలోని వేదాద్రి,సింహచలం,తెలంగాణలోని యాదాద్రిల్లో ప్రసిద్ధ శ్రీనరసింహస్వామివారి ఆలయాలను మూసివేసారు.గ్రహణానంతరం ఈ ఆలయాల్లో సంప్రదాయ క్రతువులు నిర్వహించారు. ఆయా ఆలయాల్లో గ్రహణం విడిచిన తరువాత ఆలయశుద్ధి, నిత్య, శాంతి కల్యాణాలు, శాంతి హోమాలు నిర్వహించారు.

అయితే గ్రహణ సమయంలో తెలుగురాష్ట్రాల్లో ఒకేఒక ప్రసిద్ధ పుణ్య క్షేత్రం శ్రీకాళహస్తిలోని స్వామివారి ఆలయం తెరచి ఉంచారు.అనేక క్రతువులు చేసారు.ఆలయం తెరచి ఉండటంతో పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.ఈ ఆలయంలో వాయులింగేశ్వర స్వామి వారి గ్రహణ కాలంలో అభిషేకాలు నిర్వహించారు.శ్రీజ్ఞాన ప్రసునాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వరునిగా ఇక్కడ శివుడు ప్రసిద్ధుడు, ఆయన గ్రహకాలాభిషేకాలు అందుకున్నారు.

# నేటి నుంచి కార్తీకమాసం ప్రారంభం

## శివకేశవులకు ప్రీతిపాత్రం

**శ్రీకాళహస్తి, అక్టోబరు 25 ప్రభాతవార్త:** కార్తీకమాసం..తెలుగు సంవత్సరంలో ఎనిమిదవ నెల పౌర్ణమిరోజున కృత్తికా నక్షత్రం అనగా చంద్రుడు కృత్తికా నక్ష త్రంతో కలసినరోజు కావున ఈనెల 26 నుంచి కార్తీకమాసం ప్రారంభం అవు తుంది. శివుడు, మరియు విష్ణువు లిద్దరి పూజకోసం చాలాపవిత్రమైనది. ఈ కార్తీకమాసం స్నానాలకు మరియు వివిధ వ్రతములకు శుభప్రదమైనది. కార్తీక మాసం గురించి స్కంధ పురాణంలో ఈవిధంగా పేర్కొనబడింది.

న కార్తీకసమో మాసోన కృతేన సమం యుగమ్,
న వేదసదృశం శాస్త్రం నతీర్థం గంగయా సమమ్.

కార్తీక మాసానికి సమానమైన మాసమేదీ లేదు. సత్యయుగంతో సమానమైన యుగమేదీ లేదు. వేదములతో సమానమైన శాస్త్రమేదీ లేదు. గంగానది వంటి పవిత్ర నదేదీ లేదు. ఈ మాసంలో భక్తులు ధార్మికత అలవరచుకుని ఏకభుక్తం, లేక నిరాహారాది వ్రతాలు చేస్తారు. రాత్రులలో దేవాలయాలందు లేదా తులసి మొక్క వద్ద దీపాలు వెలిగిస్తారు. స్వయంగా దీపదానాలు చేయనివారు ఆరిన దీపాలను వెలిగించుట వలన, గాలి మొదలైన వాటి వలన దీపాలు ఆరిపోకుండా చేసి దీపారాధన ఫలితాన్ని పొందవచ్చును.

**శివకేశవులకి కార్తీకమాసం ప్రీతిపాత్రం:** కార్తీకమాసం శివకేశవులకి ప్రీతిపాత్రం ఈమసంలో దేశంలో నలుమూలలా ఉన్న ఆలయాల్లో రుద్రాభిషేకాలు, లక్షబిల్వార్చనలు, రుద్రపూజలు విశేషంగా జరుపుతారు. విశేషార్చనలు జరిపే భక్తులకు సదాశివుడు అనుగ్రహించి వారి అభీష్టాలను నెరవేర్చుతాడని నమ్మకం. అందుకే స్వామికీ అశుతోషుడు' అన్న పేరు వచ్చింది.' అభిషేక ప్రియ శివః' శివునికి అలంకారాలతో రాజోపచారాలతో, నైవేద్యములతో పనిలేదు. మనస్సులో భక్తినుంచుకుని శివుడిని ధ్యానిస్తూ చేసే అభిషేకంతో శివుడు ప్రీతిపాత్రుడవుతాడు. శివాభిషేకం అన్ని దోషాలను పోగొట్టి సకల శుభాలను కలిగిస్తుంది. ఈ మాసంలో శివార్చన చేసే వారికి గ్రహదోషాలు, ఈతిబాధలు ఉం డవు.శివునిని బిల్వపత్రాలు(శ్రీవృక్ష పత్రములు)తో పూజించిన స్వర్గంలో లక్ష సం వత్సరాలు జీవించవచ్చును ప్రతీతి. ప్రదోషకాలంలో పరమేశ్వరుడు, ఏకకాలంలో రెండు రూపాలని ప్రద ర్శిస్తూ ఎడమభాగాన పా ర్వతీ, కుడిభాగాన పరమే శ్వర రూపంగా అర్ధ నారీశ్వ రునిగా దర్శన మిచ్చే సమ యమే ప్రదోషకాలంగా చెప్పబడుతుంది. తులసీ దళాలతో శ్రీమహా విష్ణు వుని కార్తీకమాసంలో పూజి స్తే ముక్తిదాయకం.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పంచాయతీరాజ్ విభాగము
నిట్ నెం.48-50, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన తేది: 18.10.2022
అనకాపల్లి జిల్లాలో ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాం క్రింద 1 రోడ్ పని మరియు 2 భవన పనులు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. అంచనా విలువ: 3 పనులకు రూ.30.50 లక్షలు. బిడ్ డౌన్‌లోడ్ 27.10.2022 ఉ.11.00 గం. నుండి 12.11.2022 సా.4.00 గం. వరకు. తదుపరి వివరాలు దిగువ సంతకందారుని నుండి పొందవచ్చును. ఫోన్ నం.9866889547.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, PRI డివిజన్, అనకాపల్లి
DIPR.No.6418/CL/Advt/1/1/2022-23, తేది: 25.10.2022

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ
నెం. 1079 నుండి 1087/2022-23 ఇ-ప్రొక్యూర్‌మెంట్ చిట్ టెండరు నోటీసు తేది: 20.10.2022
అల్లూరి సీతారామరాజు జిల్లా గ్రామీణ నీటి సరఫరా కార్యనిర్వాహక ఇంజనీరు, పాడేరు పరిధిలో 10 పనులకు అంచనా విలువ: రూ.84.00 లక్షలకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ షెడ్యూల్ లభ్యత : 25.10.2022, ఉ.11గం. నుండి 1.11.2022, మ.3గం. వరకు. వివరాలు: http://www.apeprocurement.gov.in
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, గ్రా.నీ.స & పారిశుధ్యం, పాడేరు.
DIPR.No. 6437/CL/Advt/1/1/2022-23 తేదీ: 25.10.2022

VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY
'e' Procurement Tender Notice
VMRDA invites the following Tender on 'e'-Procurement Platform

| Sl. No | Tender Notice Nos. | ECV in Rs. | Last Date & Time |
|---|---|---|---|
| 1. | 18/2022-23/SE/EE-IX/VMRDA,Dt.25-10-2022 (2nd call) | 8,70,418.00 | 31-10-2022 by 3.30 P.M. |
| 2 | 40/2022-23/EE-I/VMRDA,Dt.25-10-2022 (2nd call) | 20,10,440.00 | 31-10-2022 by 3.30 P.M. |

For details Logon to www.apeprocurement.gov.in
Sd/-Metropolitan Commissioner, VMRDA


# సూర్యగ్రహణం: స్వయంభువుకు శాంతి అభిషేకం


సూర్యగ్రహణం సందర్భంగా శాంతిఅభిషేకాలకు హాజరైన భక్తజనం

## అభిషేకాల్లో పాల్గొన్న మంత్రి దంపతులు

**శ్రీకాళహస్తి,అక్టోబరు 25 ప్రభాతవార్త:** సూర్యగ్రహణం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఓ వైపు భక్తులు మరోవైపు విఐపిల తాకిడి పెరిగింది. రాష్ట్రంలోని అన్ని ఆలయాలను మూసివేస్తే శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వయంభువుకు 'శాంతి అభిషేకాలు' నిర్వహించటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం ఆలయంలో స్వామి అమ్మవార్లకు శాస్త్రోక్తంగా శాంతి అభిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాల్లో రాష్ట్ర మంత్రి పెదిరెడ్డి రామచంద్రారెడ్డి,స్థానికశాసనసభ్యుడు మధుసూధనరెడ్డి, తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డిలు కుటుంబస మేతంగా పాల్గొన్నారు.

**విభిన్న సంప్రదాయం:** గ్రహణాల సందర్భంగా దేవాలయాలను మూసివేయటం గ్రహణం వీడిన తరువాత శుద్ధి చేయటం,పూజలు నిర్వహించటం ఆనవాయితి.అయితే శ్రీకాళహస్తీశ్వరాలయంలో భిన్నరీతిలో ఆచార వ్యవహారాలుంటాయి.మంగళవారం సాయంత్రం గ్రహణకాలంలో వీధులన్ని నిర్మానుష్యమయ్యాయి. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులు,విఐపిలతో కిట కిట లాడింది. దాంతో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. అధికా రులు ముందుగానే భక్తుల రద్దీని పరిగణలోకి తీసుకొని ఏర్పాట్లు చేపట్టారు. అంతరాలయం దర్శనాలను రద్దు చేసారు.సాధారణంగా మంగళవారం ఆలయానికి భక్తులతాకిడి పరిమితంగా ఉంటుంది. మధ్యాహ్నం రాహుకాల సమయంలో మాత్రం రద్దీ ఉంటుంది.అలాంటిది మంగళవారం గ్రహణం సందర్భంగా భక్తులు పోటేత్తారు.

**అర్చకులతో చర్చలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆచార వ్యవహారాలకు సంబంధించి గ్రహణ కాల పూజలకు సంబంధించి ఆలయ అర్చకులు డాక్టర్‌స్వామినాధన్ గురుకుల్, పౌరోహితులు అర్ధగిరి స్వామి ఉపప్రధానార్చకులు సంబంధం, కరుణాకర్ గురుకుల్‌తో చర్చించామని వివరించారు. ఇక్కడి సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు సంబంధించి సుదీర్ఘంగా చర్చించిన మీదట మంగళవారం సాయంత్రం గ్రహణ కాలంలో శాంతి అభిషేకాలు నిర్వహించినట్లు ఇఒ సాగర్‌బాబు వివరించారు.

**గ్రహణ కాల శాంతాభిషేకం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే గ్రహణ కాలాభిషేకంను శాంతి అభిషేకంగా నిర్వహించిన్నట్లు అందుకు సంబంధించిన వివరాలను ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వివరించారు.సాధారణంగా గ్రహణం సందర్భంగా ఆలయాలను మూసివేసి గ్రహణం వీడిన తరువాత ఆలయాన్ని తీసి శుద్ధి కార్యక్రమాలు నిర్వహించి తరువాత దర్శనాలకు అనుమతించటం జరుగుతుందన్నారు. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం సాయంత్రం 5గంటల 11 నిముషాల నుంచి 6.40గంటల వరకు గ్రహణంలో స్వామి అమ్మవార్లను శాంతిపజేయుటకు అభిషేకాలను నిర్వహించినట్లు తెలిపారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఐదుకాలాల్లో అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సాయంత్రం నిర్వహించే నాల్గవ కాలాభిషేకం సందర్భంగా శాంతి అభిషేకంగా నిర్వహించారు.కాగా నాల్గవ కాలాభిషేకంను సాయంత్రం 7గంటలకు నిర్వహించారు. శాంతి అభిషేకానికి భక్తులు తండోప తండాలుగా కదలి వచ్చారు. అయితే వచ్చిన భక్తులు అసంతృప్తి చెందకుండా చక్కటి ఏర్పాట్లను ఆలయ ఇఒ వికెసాగర్‌బాబు ఉదయం నుంచి ఆలయంలోనే తిష్టవేసి పర్యవేక్షించారు.


నేషనల్ లా యూనివర్సిటీ ఢిల్లీ
(ఢిల్లీ యొక్క 2008 చట్టం నం.1 చే 2008లో స్థాపించబడిన లా విశ్వవిద్యాలయం)
సెక్టార్ 14, ద్వారక, న్యూఢిల్లీ-110078
వెబ్‌సైట్: https://nationallawuniversitydelhi.in, https://www.nludelhi.ac.in
హెల్ప్ డెస్క్ సంప్రదించు నం: 011-40787555, Email: ailetsupport@nludelhi.ac.in

ప్రవేశానికి ప్రకటన 2023-24

దరఖాస్తులు దాఖలుకు చివరి తేది (ఆన్‌లైన్) : మంగళవారం, నవంబరు 15, 2022
అడ్మిట్ కార్డు జారీ (ఆన్‌లైన్) : మంగళవారం, నవంబరు 22, 2022
అఖిల భారత లా ప్రవేశ పరీక్షకు తేది : ఆదివారం, డిసెంబరు 11, 2022 (ఉ॥ 11.00 - మ॥ 12.30 గం.)

B.A. LL.B. (HONS.) (ఐదు-సంవత్సరాల ప్రోగ్రాం)
అర్హత: XII స్టాండర్డ్‌లో 45% మార్కులు (SC/ST/PwD వారైతే 40%) లేదా తత్సమాన పరీక్ష. 2023లో XII స్టాండర్డ్ వార్షిక పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు అర్హులు.

LL.M. (ఒక సంవత్సర ప్రోగ్రాం)
అర్హత: LL.B.లో 50% మార్కులు (SC/ST/PwD వారైతే 45%) లేదా తత్సమాన లా డిగ్రీ. 2023లో LL.B. ఫైనల్ సంవత్సర వార్షిక పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు అర్హులు.

Ph.D ప్రోగ్రాం
అర్హత: 55% మార్కులతో LL.M. లేదా తత్సమాన లా డిగ్రీ. (SC/ST/PwD వారైతే 50%)

పరీక్ష నగరాలు: బెంగళూరు, బిలాస్‌పూర్, భోపాల్, ఛండీఘర్, చెన్నై, కొచ్చిన్, కటక్, డెహ్రాడూన్, ఢిల్లీ, గాంధీనగర్, ఫరిదాబాద్, గ్రేటర్ నోయిడా, గురుగ్రామ్, గౌహతి, గోవా, హైదరాబాద్, ఇంఫాల్, జబల్పూర్, జైపూర్, జమ్ము, జోధ్‌పూర్, కాన్పూర్, కోల్‌కతా, కోట, లక్నో, మదురై, మంగళూర్, ముంబాయి, నాగపూర్, పాట్నా, పూణె, రాయ్‌పూర్, రాజ్‌కోట్, రాంచీ, తిరువనంతపురం, తిరుపతి, సిమ్లా, సిలిగురి, సిల్చార్, వారణాసి మరియు విశాఖపట్నం.

ఏ నగరంలో అయినా అభ్యర్థుల సంఖ్య 100కు తక్కువగా ఉంటే, ఆ నగరంలో పరీక్షా కేంద్రం నిర్వహించబడదు. అభ్యర్థులకు వారి దరఖాస్తు ఫారంలో సూచించిన 2వ/3వ నగర ప్రాధాన్యత ప్రకారం కేంద్రం కేటాయింపు ఉంటుంది.

ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు రుసుము రూ.3,500/- (మూడు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే) చెల్లింపుపై ఆన్‌లైన్ దరఖాస్తు చేయవలెను. SC/ST మరియు PwD లు అయినవారికి దరఖాస్తు రుసుము రూ.1500/- (ఒక వెయ్యి ఐదు వందల రూపాయలు మాత్రమే). దారిద్ర్యరేఖకు దిగువ ఉన్న (BPL) దరఖాస్తుదారులు SC/ST కేటగిరీ వారికి దరఖాస్తు రుసుము నుండి మినహాయింపు ఉంది.

కేటగిరీ ప్రకారం రిజర్వేషన్, సీట్ మేట్రిక్స్ మరియు ఆన్‌లైన్ దరఖాస్తు ఫారాలకు సంబంధించిన ఇతర వివరాలు, అడ్మిట్ కార్డులు, అర్హతా ప్రమాణాలు, పరీక్షా నమూనా విధానం వగైరాలకు దయచేసి https://nationallawuniversitydelhi.in. ను దర్శించండి.

ప్రొఫెసర్. (DR). హర్‌ప్రీత్ కౌర్
రిజిస్ట్రార్

26-10Pg4 :Layout 1 10/26/22 12:11 AM Page 1



వార్త

ప్రజాభిప్రాయం రూపొందే విధానంపై పర్యవేక్షణ చేసే పూర్తి అధికారం రాజ్యానికి ఉన్నది.

-జోసఫ్ గోబెల్స్


# రిషి సునాక్‌కే పట్టం

భారతదేశాన్ని రెండు శతాబ్దాలపాటు పాలించిన బ్రిటన్‌ను నేడు భారత సంతతికి చెందిన వ్యక్తి పరిపాలించబోతున్నారు. ఒక్క భారత్‌నే కాదు ఒకనాడు రవి అస్తమించని సామ్రాజ్యాన్ని ఏలిన యునైటెడ్ కింగ్‌డమ్‌కు భారతీయుడు ప్రధాని కాబోతుండడం ప్రపంచంలోని భారతీయులందరూ గర్వించదగ్గ పరిణామమే. ఒకటిన్నర నెల క్రితం జరిగిన ఎన్నికల్లో తృటిలో తప్పిపోయిన అవకాశాన్ని దక్కించుకొని విజయం సాధించిన ప్రతిష్టాకరమైన బ్రిటిష్ ప్రధానమంత్రి పీఠాన్ని భారతీయ సంతతికిచెందిన రిషి సునాక్ అధిష్టించబోతున్నారు. మంగళవారం రిషి సునాక్ బ్రిటన్ రాజు చార్లెస్‌ను కలిశారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా కింగ్ చార్లెస్ సునాక్‌ను ఆహ్వానించారు. వాస్తవంగా మొన్నటి ఎన్నికల్లో సునాక్‌కే అవకాశం లభిస్తుందని అంచనాలు వెలువడినా ఆయనకు నలభై మూడుశాతం, ఆయనపోటీ చేసిన లిజ్‌ట్రస్‌కు యాభైఏడుశాతం వచ్చాయి. ఆ ఎన్నికల్లో ఇద్దరూ సర్వశక్తులు ఒడ్డిపోరాడారు. అయితే ఏ దశలోనూ తాను నమ్ముకున్న, నమ్మిన సిద్ధాంతాలను ఆచరణ యోగ్యంకాని హామీలు రిషిసునాక్ ఇవ్వడానికి ఏమాత్రం ఇష్టపడలేదు. అందువల్ల తనకు నష్టం జరగబోతుందని, విజయానికి దూరమయ్యే అవకాశాలున్నాయని స్పష్టంగా తెలిసినా రాజీపడకుండా తాను నమ్మిన సిద్ధాంతాలకే కట్టుబడి ఉన్నారు. ఓటమిపాలైన తర్వాత కూడా ఏమాత్రం నిరాశ పడలేదు. మాటల్లో తొందరపడలేదు. గెలిచినవారిపై విమర్శనాస్త్రాలను సంధించలేదు. మౌనంగా ఉండిపోయారు. దాదాపు ఈ ఒకటిన్నర నెలపాటు ప్రభుత్వ విధానాలపైన కానీ, ఆప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై కానీ పెదవి విప్పలేదనే చెప్పొచ్చు. మౌనంగానే ఉండిపోయారు. రిషిసునాక్ అంచనాల ప్రకారమే ఆచరణ సాధ్యంకాని హామీలు అమలు చేయడంతో బ్రిటిష్ ఆర్థిక వ్యవస్థ ఒక్కసారిగా కూలిపోయింది. ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు పెల్లుబుకాయి. ఆర్థిక సంక్షోభాన్ని ఎలా ఎదుర్కోవాలనేది అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. ఆర్థికమంత్రి రాజీనామా తర్వాత పరిస్థితి మరింత దిగజారింది. చివరకు ప్రధానమంత్రి లిజ్‌ట్రస్ కూడా రాజీనామా చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. పొరపాట్లకు, తప్పులకు క్షమించమని ప్రధానిగా తన చివరి ఆవేదనాపూరితమైన ప్రసంగంలో బ్రిటిష్ ప్రజలను అభ్యర్థించి రాజీనామా చేసి హుందాగా పదవి నుంచి తప్పుకోబోతున్నట్లు ప్రకటించారు. దీంతో మళ్లీఎన్నికలు అనివార్యం అయ్యాయి. మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ మరో నాయకురాలు పెన్ని మోర్ఢంట్‌తోపాటు రిషి సునాక్‌కు కూడా పోటీకి రంగం సిద్ధం చేసుకున్నారు. ఈసారి త్రిముఖ పోటీ తప్పదని భావిస్తున్న సమయంలో జాన్సన్, పెన్నిమోర్ఢంట్ చివరి నిముషంలో పోటీ నుంచి తప్పుకోవడంతో రిషి సునాక్ ఎన్నిక లాంఛనప్రాయమైంది. సునాక్‌కు ఆదరణ అంతకంతకుపెరగడం, గతంలో ఆయనను వ్యతిరేకించి లిజ్‌ట్రస్‌కు మద్దతుతెలిపినవారు సైతం సునాక్‌పక్షంలో చేరడంతో పరిస్థితి రోజురోజుకు ఆయనకు అనుకూలంగా మారిపోయింది. సోమవారం నామినేషన్‌ల గడువు ముగిసే సమయానికి సునాక్ ఒక్కరేమిగలడంతో ఆయనఎన్నిక ఏకగ్రీవమైంది. బ్రిటన్ చరిత్రలో చిన్న వయసులో ప్రధానమంత్రిపదవి అలంకరించిన మొదటివ్యక్తిగా కూడా చరిత్ర సృష్టించారు. ఆయన ఏ పదవిలో ఉన్నా తాను హిందువునని చెప్పుకోవడానికి ఏమాత్రం వెనుకాడేవారు కాదు. బ్రిటిష్ పార్లమెంట్‌లో ఎంపీగా ఆయన భగవద్గీత పైనే ప్రమాణం చేశారు. ప్రపంచంలో ఎన్నోదేశాల్లోభారత సంతతికి చెందినవారు వివిధ ఉన్నతపదవుల్లో బాధ్యతలు నిర్వహించినా, ప్రస్తుతంనిర్వహిస్తున్నా ఇంతటి ప్రతిష్టాకరమైన బ్రిటిష్ ప్రధానమంత్రి పదవి అధిష్టించిన తొలి భారతీయుడిగా రిషిసునాక్ సుస్థిరస్థానం సంపాదించుకున్నారని చెప్పొచ్చు. రిషిసునాక్ 1980మే 12న ఇంగ్లాండ్‌లోని సౌథాంప్టన్‌లో జన్మించారు. ఆయన పూర్వీకులు పంజాబ్‌కు చెందినవారు. తూర్పుఆఫ్రికాకు వలసవెళ్లి అక్కడి నుంచి పిల్లలతోసహా యుకెకు వచ్చిస్థిర పడ్డారు. భారతీయ రెస్టారెంట్‌లో వెయిటర్‌గా జీవితం ప్రారంభించి అంచలంచెలుగా ఈ స్థాయికి ఎదిగారు. ఆక్స్‌ఫర్డ్, స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయాల్లో ఎంబిఎ చేసిన రిషితొలుత కొన్నిసంస్థల్లో చిన్నచిన్న ఉద్యోగాలుచేశారు. కాలిఫోర్నియాలో చదువుతున్న రోజుల్లో ఇన్ఫోసిస్‌సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి కుమార్తె అక్షితను వివాహం చేసుకున్నారు. చదువుకునే రోజుల్లోనే కన్జర్వే టివ్‌పార్టీలో కొంతకాలం ఇంటెన్షిప్ చేశారు. 2014లో రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. 2015లో మొట్టమొదటి సారిగా యార్క్‌షైర్‌లోనిరిచ్‌మెంట్‌నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత సహాయ మంత్రిగా ఎదిగి ఆర్థికమంత్రిగా కీలక స్థానాన్ని అందుకున్నారు. 'యుకె గొప్ప దేశమైనా తీవ్రమైన ఆర్థికసంక్షోభాన్ని ఎదుర్కొంటుంది. అందుకే కన్జర్వేటివ్ పార్టీ నాయకుడిగా తదుపరి ప్రధాని అభ్యర్థిగా నిలబడాలని అనుకుంటున్నా. కరోనా కష్టంలో మంత్రిగా ఆర్థికరంగాన్ని నిలబెట్టేలా పనిచేశానని, ఇప్పుడు ఉన్న ఇబ్బందులు ఇంకా క్లిష్టమైనవి, సరైనదిశలో అడుగులు వేస్తేనే దానిని నుంచి బయటపడే అవకాశాలున్నాయి, ఇచ్చిన హామీలను నెరవేరుస్తాను, ప్రభుత్వంలో ప్రతిస్థాయిలోను నైతిక నిష్ట, వృత్తి, నైపుణ్యం, జవాబుదారీతనం ఉండేందుకు తన శక్తిమేరకు శ్రమిస్తా, సమస్యలు తీర్చే అవకాశం ఇవ్వండని' కోరారు. ఆయన అభ్యర్థనకు ఆమోద ముద్ర లభించినట్లయింది. ఆయనపై అంతటి విశ్వాసం కలగడానికి, అంతకుముందు ఆయననిర్వహించినపదవుల్లో చూపినసామర్థ్యం, నైపుణ్యం, నిజాయితీలే కారణాలుగా చెప్పొచ్చు. ఏదిఏమైనా బ్రిటిష్ పాలనాపగ్గాలను అందుకున్న తొలిభారత సంతతి వ్యక్తిగా రిషి సునాక్ అరుదైన ఘనతను సాధించారనే దాంట్లో సందేహంలేదు.



రాజులకు చోటులేని ప్రజాస్వామ్యంలో నియంతలకన్నా ఎక్కువ ప్రమాదకరమైన అధికారాన్ని చెలాయిస్తూ పీడించే పాలకులు నేడు తయారయ్యారు.

**ముస్సోలిని**



ప్రభుత్వ పదవిని చేపట్టిన ప్రతి వ్యక్తి తనను తాను ప్రజల ఆస్తిగా భావించుకోవాలి.

**థామస్ జఫర్సన్**

# ప్రజావాక్కు



## ముఖ్యమంత్రికి తగదు!

అవనిగడ్డలో జరిగిన ఓ ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి అన్యాపదేశంగా పవన్ కళ్యాణ్ మూడు వివాహాలు చేసుకోమని సమాజానికి చెబుతున్నాడని వ్యాఖ్యానించడం పూర్తిగా అబద్ధం. అసలు పవన్ కళ్యాణ్ అలా చెప్పలేదు. ఏపరిస్థితుల్లో మూడు వివాహాలు చేసుకోవలసి వచ్చింది వివరించారు. తప్పితే ముఖ్యమంత్రి చెప్పినట్లు ఎక్కడా అనలేదు. ఒక అధికారికకార్యక్రమంలో ముఖ్యమంత్రి తన స్థాయిని మరిచి ఇలాఅసత్యపు, కించపరిచే వ్యాఖ్యలు చేయడం తగదు. ఇలా అసత్యాలు చెప్పుకుంటూ ప్రజలను తప్పుదారి పట్టించే కుయుక్తులు వలన ముందు ముందు నిజం చెప్పినా ప్రజలు నమ్మరు. అధికార కార్యక్రమాలలో ఇలా చౌకబారు, అబద్ధపు ప్రచారాలు చేయడం ఓ దుష్ట సంప్రదాయానికి తెరలేపడమే!

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్‌లను ఏర్పాటు చేయాలి

చాలావరకు బ్లడ్ బ్యాంకులు ప్రైవేట్ ఆధీనంలో ఉన్నాయి. రక్తం అవసరమైన రోగులు ప్రైవేట్ బ్లడ్ బ్యాంక్‌ను సంప్రదిస్తే విపరీతంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. రోగి తరపున ఎవరైనా రక్తదానం చేసినా విపరీతంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. ప్రైవేట్ బ్లడ్ బ్యాంక్‌లు కేవలం లాభార్జన కోసం పని చేస్తున్నాయి. ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గంలో ఒక బ్లడ్‌బ్యాంక్ ఏర్పాటు చేస్తే చాలా వరకు ప్రైవేట్ బ్లడ్ బ్యాంక్‌ల దోపిడీ అరికట్టవచ్చు. కొన్ని ప్రైవేట్ బ్లడ్ బ్యాంక్‌లు ప్రాణాపాయస్థితిలో ఉన్నవారికి వెంటనే బ్లడ్ ఎక్కించాల్సి వస్తుందనే పరిస్థితిని తమకు అనుకూలంగా మార్చుకొని అధిక ధరలను వసూలు చేస్తున్నారు.

-సాలీనా రామారావు, శ్రీకాకుళం జిల్లా

## మహిళా కమిషనా లేక వైకాపా కమిషనా?

రాజకీయ పార్టీల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలు సర్వసాధారణం. అయినా తగదునమ్మా అంటూ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ జనసేన నేతకు ఏదో మహిళలను కించపరిచారంటూ నోటీసు ఇవ్వడంహాస్యాస్పదంగా ఉంది. నిజానికి పవన్ కళ్యాణ్ మూడు వివాహాలు ఏ పరిస్థితుల్లో చేసుకోవల్సి వచ్చిందో వివరణ ఇచ్చినా వైకాపా నేతలు ముఖ్యమంత్రి నుంచి కార్యకర్తల వరకు చాలా అసభ్యంగా, వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేయడం, సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టడం కొనసాగుతోంది. గతంలో కూడా ప్రతిపక్ష నేతకు ఇలాగే నోటీసు ఇచ్చి అభాసులపాలయ్యారు. పదవులు శాశ్వతం కాదు. ఇంగితం ముఖ్యం.

-జి.భారతి, ఏలూరు, ఏలూరుజిల్లా

## సిపిఎస్‌పై మీనమేషాలు సరికాదు

ఎన్నికల ప్రచారంలో అధికారం చేపట్టిన వారంరోజుల్లో కంట్రిబ్యూటరీ పెన్షన్‌స్కీమ్ (సిపిఎస్)రద్దు చేస్తామన్న జగన్‌మోహన్ రెడ్డి పాలనా పగ్గాలు చేపట్టి నూటఎనభై వారాలు గడిచినా, సంబంధిత ఉద్యోగులుఆందోళన చేపట్టినా స్పందించడం లేదు. సరైన అవగాహనలేక హామీఇచ్చామని, అంతకంటే ఉద్యోగులకు మేలు చేసే జిపిఎస్ అమలుచేస్తామని మంత్రులు సలహాదారులుప్రకటించడం, ఎదురుదాడికి దిగడంవారిని మానసిక ఆందోళనకు గురిచేస్తోంది. ఎటువంటి హామీలు ఇవ్వకపోయినా రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, పంజాబ్ రాష్ట్రాలు సిపిఎస్‌రద్దు చేశాయి. ఇచ్చిన హామీ, ఉద్యోగుల ఆందోళనలు, నాలుగు రాష్ట్రాల్లో రద్దు చేయడం వంటివి పరిగణనలోకి తీసుకొని ఆంధ్రప్రదేశ్‌లో కూడా మీనమేషాలు లెక్కించకుండా సిపిఎస్‌రద్దు చేయాలి.

- యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

## జనసేన బిజెపిని వీడాలి!

రాష్ట్రంలో జనసేనతో కలిసి వెళతామని బిజెపి నేతలు చెబుతున్నా, వాస్తవానికి వారు చెలిమి చేస్తున్నది వేరే పక్షంతో. జనసేనప్రజాపోరాటంలో బిజెపి పాత్ర తప్పితే ఏ సందర్భంలోనూ కలిసి పోరాటం చేయలేదు. కనీసం జనసేనకు సంఘీభావం కూడా ప్రకటించలేదు. గతంలో తెలుగుదేశం పార్టీ మిత్రపక్షంగా ఉన్నాబిజెపి కుతంత్రంగానే వ్యవహరించింది. జాతీయస్థాయిలో కూడా అనేక పార్టీలకు బిజెపితో చేదు అనుభవాన్నే మిగిల్చాయి. ఈ పరిణామాలన్నింటినీ బేరీజు చేసుకొని, తన ఉనికి, మనుగడ కోసం జనసేన బిజెపితో వెంటనే తెగతెంపులు చేసుకుని ప్రజాస్వామ్య, లౌకిక శక్తులతో చేయి కలపాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## వంటగ్యాస్ సిలిండర్లు పక్కదారి

భోజన హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, మిఠాయి దుకాణాల నుంచి తోపుడు బండ్ల వరకు వ్యాపార వినియోగానికి యథేచ్ఛగా గృహవినియోగ గ్యాస్ సిలిండర్లను వినియోగిస్తున్నారు. ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న సిలిండర్లను పక్కదారి పట్టించి వాణిజ్యఅవసరాలకు వాడుతున్నా పట్టించుకునే నాథుడే లేడు. గృహ, వాణిజ్య గ్యాస్‌సిలిండర్ల తేడా రూ.వందల్లో ఉండడంతో పెద్ద హోటళ్ల నుంచి చిరువ్యాపారుల వరకు గృహ వినియోగగ్యాస్ సిలిండర్లే వినియోగిస్తున్నారు. పలు కళ్యాణ మండపాలు, ఫంక్షన్‌హాళ్లలో సైతం సాధారణ సిలిండర్లు వాడుతున్నారు. కొన్ని హోటళ్లలో పేరుకు ఒకటి రెండు వాణిజ్య సిలిండర్లు కనిపించేట్లు పెట్టి ఈ సిలిండర్లనే వాడుతున్నారు. అక్రమవాడ కాన్ని నియంత్రించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నాణ్యమైన చదువులకు నైపుణ్యాలే కీలకం

**ఎన్ని అర్హతలు, అనుభవాలు గడించినా కొత్త విషయాలను నేర్చుకోవాలనే తపన లేకపోతే మొదలు పెట్టిన చోటే ప్రయాణం నిలిచిపోతుంది. ఈ నైపుణ్యం ఉన్నవాళ్లు మాత్రమేఅడ్డంకులను అధిగమించి అవకాశాలను సృష్టించుకోగలుగుతారు. ప్రభుత్వాలు విద్యను, ఉపాధి రంగాలను వ్యాపారీకరణ చేస్తున్నందున ఉద్యోగార్థులు ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ రంగాల్లో ఉద్యోగాన్ని సాధించాలంటే అకడమిక్ అర్హత, వృత్తి విద్యనైపుణ్యాలతోపాటు అదనంగా మారుతున్న అవసరాలకు అనుగుణంగా సాంకేతికనైపుణ్యాలు, యంత్రాలకు కూడా అసాధ్యమైన సాఫ్ట్‌స్కిల్స్‌ను వృద్ధి చేసుకొని ఈ పోటీ ప్రపంచంలో నిలదొక్కుకునేలా ప్రభుత్వాలు శిక్షణలు, నైపుణ్యాలను అందిస్తూ నిరుద్యోగులకు అండగా నిలబడాలి.**

**మేకిరి దామోదర్**


ఆకాశమే హద్దుగా ప్రపంచ శాస్త్రసాంకేతిక నైపుణ్యాల అస్త్రాలతో అభివృద్ధిలో దూసుకుపోతుంది. డిజిటలీకరణ, యాంత్రీకరణ, కృత్రిమ మేధ విజృంభణలతో పాలనలో, ఉద్యోగ విపణిలో మార్పులు శరవేగంతో మునుముందుకు దూసుకుపోతున్నాయి. ఈ పరిణామ క్రమంలో పాతకాలపు విధానాలకు, కొన్ని కొలువులకు క్రమేణా నూకలు చెల్లిపోతున్నాయి. అంతకంటే వేగంగా మానవుల వ్యక్తిగత సృజనాత్మకత, వినూత్నతకు గుణాత్మక నైపుణ్యాలుజోడిస్తూ నవీన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు నేడు యువతరం చెంతకుచేరి, సమాజం అభివృద్ధికివారి జీవనోపాధికి ఆర్థిక ప్రగతికి తోడ్పడుతున్నాయి. ఇలాంటి అత్యున్నత నైపుణ్యాలు కలిగి ఉండటాన్ని సగటు భారతీయ విద్యార్థులు, యువత ఉద్యోగ, ఉపాధి, జీవనోపాధి వేటలో వెనుకబడిపోతున్నారు. మనదేశంలో స్థూలంగా 40రకాల విభిన్న సామర్థ్యరంగాల్లో ఐదువేల రకాల ఉద్యోగాలు ఉన్నాయి. కాని దేశవ్యాప్తంగా 93శాతం విద్యార్థులకు, యువతకు తెలిసినవి వృత్తిపరమైన ప్రత్యామ్నాయాలు కేవలం ఏడేనని (ఇంజినీరింగ్, మెడిసిన్, లాంటివి) ఒక సర్వేలో తేలింది. మనదేశంలో ప్రాథమికవిద్య నుండి విశ్వవిద్యాలయ విద్య వరకు మరోవైపువృత్తి విద్యాకోర్సుల్లో నైపుణ్యాల కొరతకు తోడుపాలకుల అంతర్జాతీయస్థాయి నైపుణ్యాల కల్పనలో చిత్తశుద్ధి లోపించడం వలన విద్యార్థులు, నిరుద్యోగుల పాలిట శాపంగా మారింది. వృత్తి విద్యపై నిర్లక్ష్యంతోపాటు పరిశ్రమలతో అనుసంధానంలో మందగమనం వలన విద్యార్థుల్లో నైపుణ్యాలు, అభివృద్ధిలో తగినకృషి జరగకపోవడం చూస్తున్నాం. మరోవైపు విద్యాలయాల్లో విద్యార్థులకు ఆధునిక సౌకర్యాల కల్పన, ల్యాబ్‌లు, కంప్యూటర్లు ఉన్న సంఖ్య సుమారు 40శాతం మాత్రమే. పాఠ్యప్రణాళిక, బోధన పద్ధతులలో పాత మూస విధానాలే కొనసాగుతున్నాయని ప్రపంచ ఆర్థిక నివేదిక, అలాగే నిరుటి జాతీయ సాధన సర్వేలు తెలిపాయి. మనదేశ విద్యాప్రమాణాలు, నైపుణ్యాల మీద జాతిజనుల విశ్వాసాలు క్రమేణా సన్నగిల్లుతున్నాయి. ప్రాథమిక, ఉన్నత, ఇంటర్, డిగ్రీ విశ్వవిద్యాలయాల్లో, కేంద్రీయ విద్యాలయాల్లో ఐఐటీలు, ట్రిబుల్ ఐటీలు, ఎన్ఐటీలు మొదలగు వాటిల్లో బోధన, బోధనేతర, వృత్తి విద్యాబోధనలు, పరిశోధనలో ఖాళీలు కొనసాగుతున్నాయి. ఇలాంటివేళ అంతర్జాతీయ నైపుణ్యాలు ఆశించడం విశ్వగురువు స్థాయిని పొందాలనుకోవడం అత్యాశేనని గమనించండి. మనదేశంలోని యువ మానవ వనరులకు నైపుణ్యాలు చేకూరేలా శిక్షణా కేంద్రాలను తీర్చిదిద్దాలి. పాఠశాలస్థాయి నుంచి అన్ని రకాలుగా అత్యున్నత విశ్వవిద్యాలయ, శాస్త్ర సాంకేతిక విద్యాలయాల వరకు పనిపోకడలు సంస్కరించబడాలి. నైపుణ్య శిక్షణలతోనిండిన యువభారతావనిని తయారు చేయాలి. దీనిని పాలకులు చిత్తశుద్ధితో అమలుచేయాలి. పర్యవేక్షణ, పారదర్శకత, నాణ్యతలకు ప్రాధాన్యతలను కల్పిస్తూ ముందుకుసాగాలి. రాబోవు 10ఏళ్లలో డిగ్రీ, పిజి, ఇంజినీరింగ్ వృత్తి విద్య పూర్తిచేసిన తర్వాత వెంటనే ఉద్యోగాలను సంపాదించాలనుకునేవారికి అసలు ఉద్యోగ నియామక సంస్థలు ఏయే నైపుణ్యాలు ఉన్నవారికోసం అన్వేషిస్తున్నాయి అనేది గ్రహించాలి. ఇలాంటి అంశంపై ఫోర్బ్స్ తాజా అధ్యయనం ప్రకారం ఆటోమేషన్ విస్తృతమవుతున్న ప్రస్తుతస్థితిలో ఉద్యోగాలు పొందడం కోసం సాంకేతిక నైపుణ్యాలతోపాటు మారుతున్న అవసరాలకు అనుగుణంగా యంత్రాలకు అసాధ్యమైన సాఫ్ట్‌స్కిల్స్‌ను నేర్చుకోవాలి. ఆ కీలక నైపుణ్యాలు మార్పునకు అనుకూలత చేస్తున్న సంస్థల్లో ఎప్పటికప్పుడు వస్తున్న మార్పులను స్వాగతించే వారిలో ముందుండగలగాలి. తమను తాము మార్పుకు గురవుతున్న పరిస్థితులను మెరుగుపరచుకునే వారిలో ప్రాధాన్యత ఎప్పటికీ చేయిదాటిపోదు. అంటే స్వీకరించే స్వభావం, విశాల దృక్పథం, కుతూహలం, కొత్త విషయాలపై ఆసక్తి గలవారు రాబోవు అడ్డంకులను దూరదృష్టితో ఛేదించగలరని ఉద్యోగాలు ఇచ్చే సంస్థలు భావిస్తున్నాయి. సమయపాలన కార్యాలయం నుండైనా ఇంటి నుంచైనా (ఆన్‌లైన్ ఆఫ్ లైన్)లోనైనా సొంతంగానైనా సొంత అంకుర సంస్థల్లోనైనా సమయపాలన ఎంతో అవసరం. విద్యార్థుల్లోనైనా వృత్తి ఉద్యోగ జీవితాల్లోనైనా దీనిని పాటించేవారికి అదనపు పనిగంటలు అవసరం ఉండదు. ఎందుకంటే నిర్ణీత గడువులోనే మొత్తం పనులను పూర్తి చేయగల నైపుణ్యం వీరికి మెండుగా ఉంటుంది. ప్రాధాన్యతల ఆధారంగా పనిని విభజించుకొని విజయవంతంగా పూర్తి చేస్తారు. వీరు మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు. ఎప్పటి పనిని అప్పుడే చేయడంలో స్పష్టమైన అవగాహనతో వ్యక్తిగత, ఉద్యోగ వృత్తిజీవితాల్లో సఫలీకృతం కాగలరని నియామక సంస్థలు విశ్వసిస్తున్నాయి. ఉద్యోగి రోజువారీ విధుల్లో భాగంగా వివిధ రకాల సాంకేతిక ఉపకరణాలు సాఫ్ట్‌వేర్ యాప్‌లను సురక్షితంగా నమ్మకంగా ఉపయోగించే నేర్పు, సామర్థ్యాల్ని పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి. వీరు సులువుగా భావవ్యక్తీకరణ చేస్తూ కొత్త సాంకేతికతను అందిపుచ్చుకొని సమర్థతో వేగంగా కచ్చితంగా పనులు చేయగలరని నియామక సంస్థలు భావిస్తున్నాయి. నియామక సంస్థలు ఇచ్చేపనులు బాధ్యతలు ప్రాజెక్టుల్లో భాగంగా బృందంలో గాని, సభ్యులు ఒకరికి ఒకరు కాని సహకరించుకుంటూ వేర్వేరు చోట్ల ఉంటూ కూడా ఒకే ప్రాజెక్టును నిర్ణీత గడువులోగా విజయవంతంగా నైపుణ్యాలు ప్రదర్శించాల్సి ఉంటుంది. కావున ఇలాంటి వేళ బృందాల్లో సహకార నైపుణ్యాలు అవసరం ఎంతో ఉంది. ఇలాంటి వారికి అవకాశాలు వస్తున్నాయి. ఓ సంస్థలోని ఉన్నత ఉద్యోగులకు మాత్రమే ఈ లక్షణాలు ఉంటే సరిపోదు. ఇది ప్రతి ఉద్యోగికి అవసరమైన నైపుణ్యం, బృందంలోనైనా భిన్న సంస్కృతుల వ్యక్తులు ఉన్నచోటనైనా ఇముడాలంటే విభిన్నంగా ఆలోచిస్తూ బహుళజాతి సంస్థల్లో ఒక ప్రాజెక్టును బృందం లేదా వివిధ విభాగాల్లోనైనా నిర్ణీత గడువులోపు ఆశించిన లక్ష్యాన్ని చేరేలా ప్రోత్సహించుకుంటూపోవడంలో నాయకత్వ లక్షణాలు, నైపుణ్యాలు గలవారి అవసరం ఆయా సంస్థలకు ఎంతోఉంది. కావున ఇలాంటి వారిని ఉద్యోగ నియామక సంస్థలు ఆకర్షిస్తున్నాయి. సృజనాత్మకత ఉద్యోగులు రోజువారీ పనులను యంత్రాల సహాయంతో సులభంగా వేగంగా చేయవచ్చు. కానీ సృజనాత్మకంగా ఆలోచించగలగడం ఒకమనిషికి మాత్రమే సాధ్యమవుతుంది. సమస్యలను విభిన్నంగా పరిష్కరించడం, మూస ధోరణికి భిన్నంగా ఆలోచించగలగడం లాంటివి ఈ సృజనాత్మక నైపుణ్యాల కిందకు వస్తాయి. ఇలా ఆలోచించగలిగే వారు ఏ రంగంలో ఉన్నా ఎంత మందిలో ఉన్నా తమప్రత్యేకతను, గుర్తింపును సొంతం చేసుకోగలుగుతారు. సృజనాత్మకంగా ఆలోచించే వారి ప్రతిభ కూడా సరిహద్దులు దాటి విస్తరిస్తుంది. కాబట్టి ఇలాంటి వాళ్లను ఉద్యోగనియామక సంస్థలు ఆశిస్తున్నాయి. వీటితోపాటు 'డేటా లిట్రసీ' ఏ ఉద్యోగసంస్థ అయినా సమాచారాన్ని తమ విలువైన ఆస్తిగా భావిస్తాయి. అలాంటి సమాచారాన్ని సేకరించి జాగ్రత్తగా భద్రపరిచి అవసరానికి సమర్థంగా వినియోగించాలి. ఈ నైపుణ్యాలు ఉన్న ఉద్యోగులను నియమించుకోవడానికి సంస్థలు ఆసక్తి చూపిస్తాయి. గోప్యతను పాటిస్తూ సమాచారాన్ని భద్రంగా నిక్షిప్తం చేయడం ముఖ్యమైన నైపుణ్యం. ఈ సామర్థ్యం ఉన్నవాళ్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించగలరని నమ్ముతున్నారు. ఈ దృక్పథంలో విజయానికి చేరువ చేసేదే. విమర్శనాత్మక నైపుణ్య దృక్పథం, సామర్థ్యం ఉన్నవాళ్లు వివిధ సంస్థలను, పరిస్థితులను వ్యక్తిగత అభిప్రాయాలు, పక్షపాతాల ఆధారంగా కాకుండా వాస్తవాల ఆధారంగా విశ్వసించగలరు. ఈ నైపుణ్యం ఉంటే ప్రశ్నించి నిజాన్ని వెలికి తీయగలిగే నేర్పు అలవడుతుంది. వివిధకోణాల్లో పరిశీలించి, విశ్లేషించి సమస్యలకు పరిష్కారాలకు కనుగొనగలుగు తారు. క్లిష్ట పరిస్థితులు ఎదురైనా నేర్పుగా బయటపడే మార్గాల గురించి ఆలోచించగలరని ఉద్యోగ సంస్థలు భావిస్తున్నాయి. నిరంతరం అభ్యాసనం, కుతూహలం వయస్సు, పనిచేసే రంగాలతో నిమిత్తం లేకుండా ప్రతిఒక్కరికి ఉండాల్సిందే. నేర్చుకోవాల్సిన తపన ఉంటే మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఎవరిని వారు తీర్చిదిద్దుకోగలుగుతారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ఉద్యోగాలను పదోన్నతులను సొంతం చేసుకోగలుగుతారు. ఎన్నిఅర్హతలు, అనుభవాలు గడించినా కొత్త విషయాలను నేర్చుకోవాలనే తపన లేకపోతే మొదలు పెట్టిన చోటే ప్రయాణం నిలిచిపోతుంది. ఈ నైపుణ్యం ఉన్నవాళ్లు మాత్రమేఅడ్డంకులను అధిగమించి అవకాశాలను సృష్టించుకోగలుగుతారు. ప్రభుత్వాలు విద్యను, ఉపాధి రంగాలను వ్యాపారీకరణ చేస్తున్నందున ఉద్యోగార్థులు ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ రంగాల్లో ఉద్యోగాన్ని సాధించాలంటే అకడమిక్ అర్హత, వృత్తి విద్యనైపుణ్యాలతోపాటు అదనంగా మారుతున్న అవసరాలకు అనుగుణంగా సాంకేతికనైపుణ్యాలు, యంత్రాలకు కూడా అసాధ్యమైన సాఫ్ట్‌స్కిల్స్‌ను వృద్ధి చేసుకొని ఈ పోటీ ప్రపంచంలో నిల దొక్కు కునేలా ప్రభుత్వాలు శిక్షణలు, నైపుణ్యాలను అందిస్తూ నిరుద్యోగులకు అండగా నిలబడాలి. ●



# గృహహింస నిరోధక చట్టంపై అవగాహన అవసరం

**రామకిష్టయ్య సంగన భట్ల**

భారతదేశంలో స్త్రీలపైన హింస రోజురోజుకీ పెరుగుతూనే ఉంది. ప్రభుత్వం ఎన్ని చట్టాలు చేసినా, న్యాయవ్యవస్థ బాధితులకు అండగా నిలబడుతున్నా, హింసకు గురయ్యే వారి సంఖ్య మాత్రం ఏమాత్రం తగ్గుముఖం పట్టడం లేదు. గృహహింస చట్టం చాలావరకు బాధితులకు న్యాయం చేకూరుస్తుంది. ఇది ఒక సివిల్ చట్టం. నేరం చేసిన వాళ్లను దండించడం కాకుండా బాధితులకు ఉపశమనం కల్పించే చట్టం. వేధింపులకు గురవుతున్న మహిళలకు రక్షణ కవచంగా ప్రభుత్వం మహిళలకు (43/2005 చట్టం)రక్షణ చట్టానికి 2005లో పార్లమెంట్ ఆమోదం తెలిపింది. గృహహింస నుండి మహిళల రక్షణచట్టం, 26 అక్టోబరు 2006 నుండి అమల్లోకి వచ్చింది. భార్యను వేధించే భర్తపైనే గృహహింస కేసు పెట్టడం కాదు, భర్తను వేధించే భార్యపై కూడా కేసు పెట్టవచ్చని సుప్రీంకోర్టు ఇటీవల తీర్పు ఇచ్చింది. ఒక వ్యక్తి శారీరక, మానసిక, ఆరోగ్యానికి హాని కలిగించే లేదా గాయపరిచే ప్రమాదానికి గురి చేసే ఎలాంటి చర్య అయినా గృహ హింస కిందకే వస్తుంది. అవతలి వ్యక్తి శారీరక, మానసిక, ఆర్థిక, లైంగిక, దాడుల్లో దేనికి గురి చేసినా అది గృహహింస కిందకే వస్తుంది. ఇలాంటి హింసకు గురవుతున్న వారు ముఖ్యంగా మహిళలకు చట్టం చాలా రక్షణ కల్పిస్తుంది. పురుషులకు కూడా ఈ చట్టం వర్తిస్తుందని చాలా మందికి తెలియనే తెలియదు. గృహ హింసకి గురైన మహిళ స్థానిక మహిళా కోర్టు, మహిళా పోలీసు స్టేషన్ లేదా ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వద్ద తనపై జరిగిన హింస గురించి వివరిస్తూ కేసు ఫైల్ చేయవచ్చు. నిందితులపై కేవలం క్రిమినల్ కేసులు మాత్రమే కాదు. సివిల్‌కేసుపెట్టే అవకాశం కూడా ఉంటుంది. గృహ హింస బాధితులు కేసు ఫైల్ చేయగానే ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎంక్వైరీ ప్రారంభిస్తారు. ఫిర్యాదు చేసిన వ్యక్తి దగ్గర సమాచారం సేకరించి ఆ తర్వాత జరిగిన సంఘటనల గురించి సాక్షులను ప్రశ్నించి రిపోర్ట్ తయారు చేస్తారు. ఈ రిపోర్ట్‌నే ఇన్సిడెంట్ రిపోర్ట్ అంటారు. గృహ హింస బారిన పడిన మహిళలకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం 2005లో గృహహింస నిరోధక



చట్టం తీసుకొచ్చింది. అంతేకాదు సెక్షన్ 498ఎ, 406,323, 354ల ప్రకారం గృహహింస కేసులో నిందితులకు శిక్షపడుతుంది. ఈ నిందితుల్లో ఆడవారు ఉంటే వారిపై కూడా ఈ చట్టం ద్వారా శిక్ష అమలు చేసే వీలుంటుంది. కేవలం వివాహం అయిన మహిళకే కాకుండా లివ్‌ఇన్ రిలేషన్ షిప్‌లో ఉండేవారికి కూడా గృహ హింస చట్టం రక్షణ కల్పిస్తోంది. పెళ్లయిన లేదా లివ్ ఇన్ రిలేషన్ షిప్‌లో ఉన్న స్త్రీని ఇల్లు వదిలి వెళ్లిపోవాలని హింసించడం కూడా గృహ హింస కిందకే వస్తుంది. ఈ చట్టం కింద ఎల్‌జిబిటీలకు కూడా రక్షణ ఉంటుంది. గృహ హింస జరిగిందని నిర్ధారించేందుకు దాన్ని ప్రత్యక్షంగా చూసిన వ్యక్తి వాంగ్మూలం, డాక్యుమెంటరీ, ప్రూఫ్, ఆడియో, వీడియో ప్రూఫ్ వంటివి సాక్ష్యాలుగా పనికొస్తాయి. గృహ హింస చట్టం అనేది కేవలం వరకట్నం కోసమే కాకుండా ఎలాంటి సందర్భాల్లో అయినా ఎందుకోసమైనా ఒక వ్యక్తి తన కుటుంబంలోని మరో వ్యక్తి ముఖ్యంగా స్త్రీలను హింసిస్తే వారికి వర్తించేచట్టం. మానసికంగా, శారీరకంగా ఆర్థికంగా, సామాజికంగా ఎలా హింసించినా అది గృహ హింస కిందకే వస్తుంది. ఒక స్త్రీ వరకట్నం తీసుకు రావాలని డిమాండ్ చేస్తూ అది తీసుకురానప్పుడు హింసిస్తే దానికి 498 ఎ కింద కేసు నమోదు చేస్తారు. న్యాయస్థానాన్ని ఆశ్రయించడానికంటే ముందు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ కార్యాలయంలో గృహహింస చట్టం కింద దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. అక్కడ దరఖాస్తు చేసుకున్న కేసులు న్యాయస్థానం వరకు వెళ్లకుండా కౌన్సిలింగ్‌లోనే పరిష్కారం అయ్యే అవకాశం ఉంది. మహిళలకు కొన్ని ప్రత్యేక హక్కులు ఉన్నాయి. 18ఏళ్లు నిండని బాలికను ప్రేమ పేరుతో తీసుకుని వెళ్లి వివాహం చేసుకుంటే సెక్షన్ 366 ప్రకారం యువకునికి 10 ఏళ్ల జైలు శిక్ష విధించవచ్చు. ఏ స్త్రీ అయినా భర్త బతికి ఉండగా మరో వ్యక్తిని వివాహం చేసుకోవడానికి వీల్లేదు. అలా వివాహం చేసుకుంటే నేరం. ముస్లిం మహిళల విషయంలో ఈ నిబంధన చెల్లదు. వివాహమైన ఏ మతానికి చెందిన మహిళ అయినా భర్తతోకాక మరో వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకోరాదు. మగవారిపై కూడా గృహ హింసజరగొచ్చు. అలాంటప్పుడు వారు వెంటనే ఈవిషయాన్ని స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసి ఎఫ్ఐఆర్ కాపీ తీసుకోవాల్సి ఉంటుంది. దీనికోసం మెడికల్ డాక్యుమెంట్స్ వంటి ఆధారాలు కూడా సమర్పించాల్సి ఉంటుంది. ●

# బిజెపి, బిఆర్ఎస్‌ల మధ్య కప్పదాట్లు ఎవరికి లాభం?

**శ్రీనివాస్ గుండోజు**

'రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరు' ఈ స్టేట్మెంట్‌ను మొదలు ఎవరు కనిపెట్టారో తెలియదుకానీ, ఈ స్టేట్మెంట్‌ను ఆసరాగా చేసుకొని తమ కప్పదాట్లను సమర్థించుకుంటూ ఊసరవెల్లి సైతం సిగ్గుపడేలా రంగు మారుస్తూ, విలువలకు, సిద్ధాంతాలకు తిలోదకాలు ఇస్తూ తమ స్వార్థం కోసం షర్ట్ మార్చినంత తేలికగా పార్టీలు మార్చేస్తున్నారు నేటి రాజకీయ నాయకులు. గత కొంతకాలంగా తెలంగాణ రాష్ట్రంలోని బిజెపి టిఆర్ఎస్ (నేటి బిఆర్ఎస్)ల నాయకుల కప్పదాట్లను గమనిస్తే ఒక పార్టీ నాయకుని నాయకత్వం, సిద్ధాంతాలు నచ్చి ఆ పార్టీకి ఆకర్షితులై పార్టీ మారినవాళ్లు లేరనే విషయం సుస్పష్టంగా అర్థమవుతుంది. అయినా రాజకీయాల్లో విలువలను వెతుక్కోవడం, విలువల గురించి, సిద్ధాంతాల గురించి చర్చించుకోవడం మూర్ఖత్వమే అవుతుంది. ఇక గత కొంతకాలంగా బిజెపి, బిఆర్ఎస్‌ల మధ్య చోటు చేసుకుంటున్న రాజకీయ నాయకుల కప్పదాట్లు ఎవరికి లాభం? అనే విషయాన్ని చర్చిద్దాం. ఏదైనా ఒక పార్టీ నాయకుని నాయకత్వం, సిద్ధాంతాలు నచ్చి, ఆ పార్టీకి ఆకర్షితులై పార్టీ మారితే ఆ నాయకుడి చేరికను ప్రజలు సమర్థించే అవకాశాలున్నాయి. అలా కాకుండా వేల కోట్ల కాంట్రాక్టు కోసం మరేదో స్వార్థపూరిత స్వలాభం కోసంప్రజల విశ్వాసాన్ని తాకట్టుపెట్టి పార్టీ మారితే ఆ నాయకులకు ప్రజామోదం లభించకపోగా ప్రజల్లో ఆ నాయకునిపై విశ్వాసం సన్నగిల్లి రాజకీయ భవిష్యత్ అంధకారంలోకి వెళ్లే ప్రమాదం ఉంది. ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యాలుగా పలుమార్లు పార్టీలు మారి ఫేడ్ అవుట్‌అయి ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉంటూ అంధకారంలోకి వెళ్లిపోయిన పలువురు సీనియర్ నేతలను మనం చూశాం. లెక్కకు మించి కప్పదాట్ల మూలంగా రాజకీయ నేతలకు అప్పటికప్పుడు ఒరిగే లబ్ది కన్నా దీర్ఘకాలంగా జరిగే నష్టమే ఎక్కువ అని చరిత్ర తెలుపుతోంది. ఇక ఒక పార్టీని బలహీనపర్చడం కోసం ఆ పార్టీనుండి నేతల వలసలను ప్రోత్సహించి ప్రత్యర్థి పార్టీ మనుగడలో లేకుండా చేయడం అనే వ్యూహం కెసిఆర్ అపర చాణక్యతతో తెలంగాణలో విజయవంతంగా అమలైంది. ఈ వ్యూహంతో టిడిపిని రాష్ట్రంలో ఖాళీ చేసేసి, 19 మంది శాసనసభ్యులు కలిగిన రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష హోదా ఉన్న కాంగ్రెస్ పార్టీని బలహీనపరిచి నామరూపాలు లేకుండా చేశారు గులాబీ దళపతి. అయితే నాయకులలైతే నయాన్నో భయాన్నో తమ పార్టీలో చేర్చుకోగలిగారు కానీ ఆయా పార్టీల ఓటు బ్యాంకును నామరూపాలు లేకుండా చేయలేకపోయారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకును మాత్రం నశింపచేయలేకపోయారనే చెప్పాలి. ఇందుకు కాంగ్రెస్ గళాన్ని భుజాన వేసుకొని ప్రజల్లో తిరిగే నాయకులకు లభించే ప్రజాదరణే ప్రత్యక్ష సాక్ష్యాలుగా చెప్పవచ్చు. అయితే కెసిఆర్ అమలు చేసిన వలసల వ్యూహానికి సమాధానం ఇచ్చే స్థితిలో కాంగ్రెస్‌పార్టీ లేకపోడంతో వార్ వన్ సైడ్‌గా మారింది. ఈ వార్ వన్‌సైడ్ కావడంతో తెలంగాణలో కాంగ్రెస్‌కు ప్రత్యర్థిహోదా సైతం పోవడం. ఈ పరిస్థితులు బిజెపి గమనించి రాష్ట్రంలో కెసిఆర్ నాయకత్వానికి సవాలుగా మారే విధంగా వ్యూహాత్మకంగా తమబలాన్ని నానాటికీ పెంచుకోవడం జరుగుతూ వస్తోంది. ఈ క్రమంలోనే నేటి బిఆర్ఎస్, బిజెపి మధ్య ఆధిపత్య పోరు మొదలై నాడు కెసిఆర్ మాత్రమే అమలు చేసిన వలసల వ్యూహాన్ని నేడు బిజెపి అమిత్ షా నేతృత్వంలో గులాబీ పార్టీ నుండి బిజెపిలోకి వలసలు మొదలు పెట్టి గులాబీ దళపతికి చుక్కలు చూపుతూ వస్తోంది. ఇందుకు ప్రతిగా కెసిఆర్ నేతృత్వంలో సైతం వలసల వ్యూహాన్ని అమలు చేసి బిజెపి నుండి గులాబీ పార్టీలోకి చేరికలు జరుపుతూ కమలానికి సైతం కంటిపై కనుకులేకుండా చేయడం జరుగుతోంది. అయితే ఎప్పుడైనా వలసలు అనేవి ఏకపక్షంగా జరిగినప్పుడే చేరికలతో ఆ పార్టీకి ప్రజల్లో లాభం, విశ్వాసం పెరిగి ప్రత్యర్థి పార్టీ బలహీనపడుతుంది. అలా కాకుండా బిజెపి నుండి బిఆర్ఎస్‌కు, బిఆర్ఎస్ నుండి బిజెపికి పోటాపోటీ వలసలు జరుగుతున్నప్పుడు ఆ రెండు పార్టీలపై ఆ రెండు పార్టీల మధ్య కప్పదాట్లు దాటిన నాయకులపై సిద్ధాంతాలకు తిలోదకాలు ఇస్తున్న పార్టీలు నాయకులుగా ప్రజల్లో చులకన భావం ఏర్పడి ప్రజల చూపు మూడో ప్రత్యామ్నాయంవైపు సాగే అవకాశాలు లేకపోలేదని బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గమనించాల్సిన అవసరం ఉంది. మునుగోడు ఉప ఎన్నికల జరుగుతున్న ప్రస్తుత తరుణంలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీల మధ్య చోటు చేసుకుంటున్న నాయకులు పోటాపోటీ కప్పదాట్లతో ఆ రెండు పార్టీలపై ప్రజల్లో చులకన భావం ఏర్పడి ఓటర్ చూపు కాంగ్రెస్ వైపు కొనసాగే అవకాశాలను కొట్టిపారేయలేం. అదే జరిగితే రేవంత్ నాయకత్వాన్ని బలహీనపరచాలనే కాంగ్రెస్‌లోని ఓ వర్గానికి చెందిన నాయకులకు చుక్కెదురు కావడం తథ్యం. అంతే కాకుండా బిజెపి, బిఆర్ఎస్‌లు కలిసి టిపిసిసిగా రేవంత్ రెడ్డి సమర్థతకు బహుమానంగా మునుగోడును అప్పగించినట్లే అవుతుంది. మొత్తం మీద బిజెపి, బిఆర్ఎస్‌ల మధ్య చోటు చేసుకుం టున్న మితిమీరిన కప్పదాట్లతో ఆ ఇరుపార్టీలకు లాభం కంటే నష్టమే అధికమని చెప్పవచ్చు. ●



కుటుంబంతో కలిసి దీపావళి పండుగ నిర్వహించుకున్న కాయల
వార్త 7వ పేజీలో


వైద్యోనారాయణహరి అనే పదాన్ని సీఎం నిజం చేశారు
డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు వెల్లడి
వార్త 7వ పేజీలో



# ఏపీ విద్యావిధానానికి దేశవ్యాప్తంగా ప్రశంసలు

## -ఏపీ బాటలో ఇతర రాష్ట్రాలు
## - ఫ్యామిలీ డాక్టర్ ట్రయల్ రన్ విజయవంతం
## : ట్వీట్టర్ వేదికగా వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, అక్టోబర్ 26, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాలల అభివృద్ధికి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలుచేస్తున్న పలు కార్యక్రమాలను అటు కేంద్ర ప్రభుత్వంతో పాటు పలు రాష్ట్ర ప్రభుత్వాలు స్ఫూర్తిగా తీసుకుని ఆయా రాష్ట్రాల్లో వాటి అమలుకు శ్రీకారం చుడుతున్నాయని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి వెల్లడించారు. మంగళవారం ట్వీట్టర్ వేదికగా ఆయన పలు అంశాలను వివరించారు. తాజాగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల్లో ఏపీ విద్యావిధానాన్ని అమలుచేయాలని అక్కడి ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ స్ఫూర్తితో ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 'నాడు-నేడు' పనులు చేపట్టిన ప్రభుత్వం పాఠశాలల రూపురేఖలు మారుస్తోందని వివరించారు. యూపీలో 75 జిల్లాల్లో 15 వేల పాఠశాలల్లో 'నాడు-నేడు' పనులు అమలుకు అక్కడి ప్రభుత్వం సిద్ధమవుతోందని విజయసాయిరెడ్డి వివరించారు.

### దూర ప్రాంత విద్యార్థులకు రవాణా చార్జీలు

విద్యార్థులు ఎవరూ కూడా చదువులకు దైరం కాకుండా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సహిస్తూ, జగనన్న అమ్మఒడి, గోరుముద్ద, విద్యాకానుక తదితర అనేక కార్యక్రమాలను అమలుచేసోత ందని విజయసాయిరెడ్డి వివరించారు. వీటన్నింటితో పాటు స్కూళ్ళు అందుబాటులో లేనివారు, దూర ప్రాంతాల్లో నివసించే పిల్లలు నడవాల్సిన లేకుండా రవాణా ఛార్జీలను సైతం చెల్లించనుందని తెలిపారు. ట్రాన్స్ పోర్టు చార్జీల కింద ఒక్కో విద్యార్థికి నెలకు రూ.600 చొప్పున పది నెలల పాటు చెల్లించడం జరుగుతుందన్నారు. 2022-23 సంవత్సరానికి ప్రభుత్వం రవాణా చార్జీలు చెల్లించనుందని వివరించారు. ఈ విధానం ద్వారా 40 వేల మందికి పైగా విద్యార్థులకు లబ్ది చేకూరుతుందని, రవాణా ఛార్జీలు కింద ప్రభుత్వం రూ.24.25 కోట్లు ఖర్చు చేయనుందని విజయసాయిరెడ్డి వివరించారు.

### ఫ్యామిలీ డాక్టర్ ట్రయల్ రన్ విజయవంతం

గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ చేయాలన్న సంకల్పంతో రూపొందించిన ఫ్యామిలీ డాక్టర్ విధానం ట్రయల్ రన్ విజయవంతమైందని విజయసాయిరెడ్డి అన్నారు.

ట్రయల్ రన్‌లో భాగంగా కేవలం రెండు రోజుల్లోనే 11505 మందికి చికిత్స అందించి ఫ్యామిలీ డాక్టర్ విధానం గ్రామీణ ప్రజల మన్ననలు అందుకుందన్నారు. నాణ్యమైన వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నదే జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం సంకల్పమని విజయసాయిరెడ్డి వివరించారు.



# సూర్యగ్రహణంతో ఆలయాలు మూసివేత

## సాయంత్రం ఆరు గంటల తరువాత సంప్రోక్షణ పూజలు.. భక్తులకు దర్శనాలు


విశాఖపట్నం, అక్టోబర్ 26, ప్రభాతవార్త


సూర్యగ్రహణం పురస్కరించుకుని మంగళవారం నగరంలోని ఆలయాలు మూతపడ్డాయి. సూర్య గ్రహణం పురస్కరించుకొని సింహాచలం వరహా నరసింహస్వామి దేవస్థానం, శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం, ఆశీలుమెట్ట సంపత్ వినాయగర్ దేవాలయంతో పాటు అనకాపల్లి నూకాలమ్మ అమ్మవారి దేవస్థానం, ఉపమాక వెంకటేశ్వరస్వామి ఆలయం, రుషికొండ వెంకటేశ్వరస్వామి ఆలయం, చినవాల్తేరు కరకచెట్టుపోలమాంబ ఆలయం పాలు పలు శివాలయాలు, అమ్మవారి ఆలయాలు, వైష్ణవాలయాలు మంగళవారం ఉదయం 8 గంటల వరకు భక్తులకు దర్శనం కల్పించి.. ఆ తరువాత ఆలయాలను మూసివేశారు. సాయంత్రం దాదాపు ఆరు గంటల వరకు సూర్యగ్రహణం వుండడంతో.. ఆ తరువాత ఆలయ సంప్రోక్షణ అనంతరం భక్తులకు ఆలయ వర్గాలు దర్శనం కల్పించాయి.













# చింతూరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు

## ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

విశాఖపట్నం, అక్టోబర్ 25, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలో కొత్తగా చింతూరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఏటిపాక, చింతూరు, కూనవరం, వర రామచంద్రాపురం మండలాతో కలిపి చింతూరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు ప్రభుత్వం చేసింది. ఇటీవ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వరద బాధితులను పరామర్శించేందుకు చింతూరు వెళ్లారు. ఈ సందర్భంలో స్థానికంగా డివిజన్ ఏర్పాటు ఆవశ్యకతను అక్కడి ప్రజలు సిఎం దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన సీఎం చింతూరులో రెవెన్యూ డివిజన్ కేంద్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. తాజాగా ఆ హామీని నెరవేరుస్తూ కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.





# ఘనంగా దీపావళి వేడుకలు



## నిర్మానుష్యంగా రోడ్లు

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

దీపావళి వేడుకను సోమవారం నగర ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. సాయంత్రం ఆరు గంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకూ బాణాసంచా ప్రేళళ్లు వినిపించాయి. అధికారులు, ప్రజాప్రతినిధులతో పాటు పలువురు నివాసాల వద్ద వెలుగులు విరజిమ్మాయి. ఆయా కుటుంబ సభ్యులతో సంతోషంగా దీపావళి వేడుకలను జరుపుకున్నారు. దీపావళి సందర్భంగా సాయంత్రం ఆరు గంటల నుంచి నిర్మానుష్యంగా మారాయి. బీచ్‌రోడ్డుతో పాటు పలు ప్రధాన జంక్షన్లు ఖాళీగా కనిపించాయి. విద్యుత్ లైట్ల వెలుగుల మధ్య.. రోడ్లన్నీ నిర్మానూష్యంగా దర్శనమిచ్చాయి.



# గ్రహణం కారణంగా ఉపమాక వెంకన్న ఆలయం మూసివేత

నక్కపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త



అనకావల్లిజిల్లా నక్కపల్లి మండలం ఉపమాకగ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తం గావేంచేసి ఉన్న శ్రీకల్కివేంకటేశ్వర స్వామివారి ఆలయం కేతుగ్రస్తగ్రస్తామయ పాక్షికసూర్యగ్రహణం కారణంగా మంగళవారం ఉదయం ఎనిమిదిన్నర గంటలకు ఆలయం మూసివేసారు. దీనికి సంభందించి గరుడాద్రి పర్వతంపై వేంచేసి ఉన్న శ్రీకల్కివేంకటేశ్వరస్వామి మూలవిరాట్‌కు తెల్లవారు జామున 5గంటలకు ఆలయ అర్చకులుసంకర్షణపల్లి కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలునిర్వహించారు. కొండదిగువున గల ఆలయంలో నిత్యకార్యక్రమాలు ప్రసాద నివేదనలు తీర్ధగోష్టి తదితర కార్యక్రమాలు పూర్తిచేసి ఉదయం 8.30 గంటలకు ఆలయం మూసివేసారు.గ్రహణం మోక్షకాలం అనంతరం రాత్రి 7.30 గంటలకు తిరిగి ఆలయం తెరవనున్నట్లు ఆలయ ప్రధానఅర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు తెలిపారు. గ్రహ ణం మోక్షకాలంఅనంతరం ఆలయ శుద్దిలో భాగంగా విష్వక్షేన పూజాపుణ్యాహవాచనం తిరుమంజన కార్యక్రమాలు ఆలయ శుద్దిఅనంతరం నిత్యకార్యక్రమాలు పవళింపుసేవ నిర్వహించిన తరువాత ఆలయ యధివిదిగా మూసివేయడం జరుగుతుందన్నారు. సాంకేతిక సూర్యగ్రహణం కారణంగా బుధవారం ఉదయం 8గంటల నుండి భక్తులకు తిరిగి దర్శనం కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అర్చకులు భాగవతం గోపాల ఆచార్యులు, సిబ్బంది కొర్లాపుమహేష్, రావూరిసురేష్, బాలమురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సద్గురు గ్రంథాలయాన్ని సందర్శించిన సిఐ నారాయణరావు

నక్కపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త



నక్కపల్లి రాజయ్యపేటగ్రామపంచాయితీలో ఉన్న సద్గురు గ్రంధాలయాన్ని నక్కపల్లి సిఐ నారాయణరావు సందర్శించారు. యువతీ యువకులకు కాంపిటేషన్ ఎగ్జామినేషన్‌కు ఉపయోగపడే స్టడీమెటీరియల్ అందచేసారు. రాజయ్యపేటలో ఉన్నటువంటి సద్గురుగ్రంధాలయం పరిసర ప్రాంతప్రజలందరికీ కూడా చాలా బాగా ఉపయోగపడుతుందని ఈగ్రంధాలయం రాజయ్యపేటలో ఉండటం ఎంతో ఉపయోగకరమన్నారు. కాంపిటేషన్ ఎగ్జామినేషన్‌కు ప్రిపేర్ అవుతున్నటువంటి ఆసక్తిఉన్న విద్యార్ధులకు తనవంతు సహాయసహకారాలు అంది స్థానని అన్నారు. అలాగే రాజయ్యపేట గ్రామ ప్రజలకు ఉపయోగపడే మంచిపనులు చేస్తున్నటువంటి పిక్కి కామేశ్వరరావును అభినం దించారు. మీసేవలు రాజయ్యపేట గ్రామ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. పిక్కికామేశ్వరరావు,గోసలకాశీ, అంగన్‌వాడీటీచర్ కాశీతల్లి పాల్గొన్నారు.

# నేడు జి.మాడుగుల మత్స్యరాస నాగులమ్మ సంస్మరణ సభ

పాడేరు, అక్టోబర్ 25,ప్రభాతవార్త



మాజీ మంత్రి మత్స్యరాసమణికుమారి అత్త, తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు మత్స్యరాస వరహాలురాజు తల్లి మత్స్యరాసనాగులమ్మ (103) మృతి చెందిన విషయం తెలిసిందే.స్వర్గీయ మత్స్యరాసనాగులమ్మ నివాళులు అర్పించేందుకు సంస్మరణ సభ కార్యక్రమం ఈనెల 26వ తేదీన జి.మాడుగుల మండల కేంద్రంలో ఉన్న మత్స్యరాస వరహాలురాజు స్వగృహం వద్ద ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు. కుటుంబ సభ్యులకు కుమారుడు మత్స్యరాస వరహాలురాజు ఆహ్వానించారు.

# అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో ఘనంగా దీపావళి వేడుకలు





పాడేరు, అక్టోబర్ 25,ప్రభాతవార్త

అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు పట్టణంలో సోమవారం దీపావళి పండుగ వేడుకలు ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు.ప్రతీ ఇంటి వద్ద మందుగుండు సామాగ్రి కాల్చుతూ కుటుంబ సభ్యులతో దీపావళిని సరదాగా జరుపుకున్నారు.పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు కుటుంబ సభ్యులతో తలారిసింగి ఇంటి వద్ద మందుగుండు సామాగ్రి కాల్చుతూ దీవావళిని జరుపుకున్నారు. పాడేరు పట్టణంలో ప్రజలంతా దీపావళిని సంతోషంగా నిర్వహించుకున్నారు.ప్రతీ ఒక్కరూటపాసులను పేల్చుతూ కుటుంబ సభ్యులతో ఆయా ఇంటి ప్రాంగణం అంతా సందడిగా మారింది.

# నిరుపేదలకు అపన్నహస్తం

పాయకరావుపేట, అక్టోబర్ 25 ప్రభాతవార్త



శ్రీసరస్వతీ విద్యా సేవా సమితి వ్యవ స్థాపక అధ్యక్షులు నిత్యాన్నదాత గొర్రెలశివ రామకృష్ణనిరుపేదలకు నిత్యావసరసరుకులతో పాటుగా వృద్ధ మహిళలకు చీరలు అందచేసారు. దాత పేట టిడి పి మండల పార్టీఅధ్యక్షుడు పెదిరెడ్డిచిట్టిబాబు తన జన్మదినవేడుకలనుపురస్కరించుకుని నిరుపేద నిర్భాగ్యులకు చేతనైనంత సహాయంగా బియ్యం, పప్పు లువంటి నిత్యావసరసరుకులతో పాటుగా నిరుపేద మహిళలకు చీరలు ఇచ్చారని వీటన్నింటినిపేదలకు అందచేసినట్లు శివరామకృష్ణ తెలిపారు. నిరుపేదలకు సహాయంచేసే ఔదార్యంఉన్న చిట్టిబాబుకు అభినందనలు తెలియచేస్తున్నట్లు శివరామకృష్ణ ఈసంధర్భంగా తెలియచేసారు.

# శ్రీపాండురంగ దేవస్థానం.. కవాటబంధనం

పాయకరావుపేట, అక్టోబర్ 25 ప్రభాతవార్త



పాయకరావుపేట శ్రీరాధారుక్మిణీసహితశ్రీపాండురంగదేవస్థానం వద్ద మంగళవారం సూర్యగ్రహణం సంధర్భంగా ఉదయం 8గంటలకు కవాటభందనం (తలుపులు మూయుట) కార్యక్రమం ఆచరిం చారు. దేవస్థానం ఇవో నరిశేవెంకటాద్రి ఆదేశాల మేరకు ఆలయఅర్చకులు ఇయ్యిన్ని కృష్ణస్వామిబాలభోగ, రాజభోగ కైంకర్యం అనంతరం దేవస్థానం కవాట భందనం చేసారు. సాయంకాలం గ్రహణం ముగింపు అనంతరం 7గంటలకు దేవస్థానం తలుపులు తెరచి గ్రహణ సంప్రోక్షణ ఇత్యాది కార్యక్రమాలు అనంతరం నిత్యఅర్చన కైంకర్యంతో కార్యక్రమాలకు ఉపక్రమించారు.

# వెంకటనగరం గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్

## కాన్సెప్ట్ క్లినిక్‌లో భాగంగా వైద్య పరీక్షలు

పాయకరావుపేట రూరల్, అక్టోబర్ 25 ప్రభాతవార్త



పాయకరా వుపేట మండలం శ్రీరామపురం పిహెచ్‌సి పరిధి వెంకటనగరం గ్రామం సచి వాలయం వద్ద ఫ్యామిలీ కాన్సెప్ట్ క్లినిక్‌నందు పిహెచ్‌సి వైద్యాదికారిణి కావ్య, 104 మెఢికల్‌ఆఫీసర్ బత్తులరత్నశేఖర్ సంయుక్తంగా ధీర్ఘకాలిక రోగులను గర్భిణీస్త్రీలు బాలింతలు చిన్న పిల్లలను పరీక్షించి రక్తపరీక్షలు చేసి మం దులు పంపిణీచేసారు. దానితోపాటు సూచనలు సలహాలు అందించారని ఆరోగ్య విస్తరణాధికారి కెబాలాజీసింగ్ తెలిపారు. కాంట్రాక్టు హెల్తుఅసిస్టెంట్ మలేరియా ఇంచార్జి నోడల్ అధికారి పిఎన్‌విఎస్ ప్రసాద్ తెలియచేస్తూఇంటింటికీ డాక్టర్లు ఆరోగ్యసిబ్బందిబృందం వెళ్ళి మంచంపై ఉండి ధీర్ఘకాలిక వ్యాదులు బారినపడిన వారిని గుర్తించి సూచనలు సలహాలు అందించి మందులు అందచేయడం జరిగిం దన్నారు. ఈకార్యక్రమంలో హెల్తుసూపర్‌వైజర్ డిసూర్యనారాయణ, ఎంఎల్‌హెచ్‌పి ఢిల్లీశ్వరి, సచి వాలయం హెల్తు సెక్రటరీ జిజ్యోతి, గ్రామసర్పంచ్ వంకారమణ, 104పైలెట్ కృష్ణంరాజు, గ్రామ పెద్దలు, వాలంటీర్లు, ఆశాకార్యకర్తలు, అంగన్వాడీటీచర్లు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాల విద్యార్థులకు పథకాల పంట

అరకులోయ, అక్టోబర్ 25 ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాలల విద్యార్థులు ముగ్గురు ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్ అసోసియేషన్ ఐజిఎంసీ స్టేడియం విజయవాడ ఏపీ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్-2022 ఈ నెల 21 అక్టోబర్ నుంచి 23 అక్టోబర్ వరకు జరిగిన పోటీల్లో పాల్గొన్నారు. కళాశాలల ప్రిన్సిపాల్ డా.కె.భరత్ కుమార్ నాయక్, డా.సిహెచ్ రామకృష్ణ మాట్లాడుతూ తమ విద్యార్థులు ఈ పథకాలు పొందడం ఆనందంగా ఉందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ కె. పద్మలత వీరిని అభినందించారు. కళాశాల పిడి ఎస్.అప్పారావు మాట్లాడుతూ విద్యార్థులు జాతీయ స్థాయిలో మరిన్ని పథకాలు సాధించాలన్నారు. ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డా.పి.కొండబాబు, ఎన్ఎస్ఎస్ పీఓలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి, అధ్యాపకులు డా.కె.పుష్పరాజు, పి.సుందరిరాణి, ఎన్.నాగేశ్వరరావు, బి.గురయ్య, ఎం.అనిత కుమారి, ఎస్.రాజు, వి. కామేశ్వరరావు గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.

# కార్తీక మాసం ఏర్పాట్లపై సమీక్ష

నక్కపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త



కార్తీక మాసం సందర్భంగా మండలంలోని ఉపమాక శివాలయం వద్ద పెద్ద ఎత్తున భక్తులు తాకిడి అధికంగా ఉంటాదనే నేపథ్యంలో ఎన్నడూ చూడని విధంగా ఈ ఏడాది భక్తులు సౌకర్యార్థం ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయానికి సమీపంగా ఉన్న ప్రదేశంలో వేలాదిగా పూజలు అభిషేకాలు కోసం భక్తులు వస్తారనే ఉద్దేశ్యంతో ప్రత్యేకమైన రీతిలో ఏర్పాట్లు చేస్తున్నారు. చైర్మన్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ ఏర్పాట్లుపై రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ ఎంపీటీసీ కొప్పిశెట్టి హరిబాబు, ఎంపీటీసీ కొల్నాటి పార్వతి, బుజ్జి, దుర్గాదేవి ఆలయ చైర్మన్ కొప్పిశెట్టి రమణలతో పాటు ఉపమాక దేవస్థానం ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యుల సమక్షంలో చర్చించారు. ఘనంగా ఏర్పాట్లు చేయాలని, భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని వీసం సూచించారు. వైకాపా నాయకులు సిద్ధాబత్తుల నూకతాత ఉన్నారు.

# ఘనంగా వ్యాసరచన పోటీలు





నక్కపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా మండలాలైన ఎస్.రాయవరం, నక్కపల్లి మండల కేంద్రాలున్న హైస్కూళ్లలో అమరవీరుల త్యాగాలపై వ్యాసరచన పోటీలు మంగళవారం నిర్వహించారు. ఎస్ఐలు, జి.శిరీషా, ప్రసాదుల సిఐ నారాయణరావు ఆధ్వర్యంలో బాలురు, బాలికల హైస్కూళ్లలో నిర్వహించగా విశేష స్పందన లభించింది. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు.

# చిన్న మధ్య తరహా కుటీర పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలు

## గంధం ఆగ్రో గ్రూప్ వ్యవస్థాపకురాలు సునీత గిరిధర్

కశింకోట,సెప్టెంబరు 25, ప్రభాతవార్త



చిన్న మధ్య తరహా కుటీర పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్టు గంధం ఆగ్రో గ్రూప్ వ్యవస్థాపకురాలు గందం సునీతా గిరిదర్ తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ డిల్లీలోని నోయిడా గల ఎంఎస్ ఎంఈ అనుబంధంతో మండలంలోని నర్సింగపల్లి గ్రామంలో చిన్న మధ్య తరహా కూటీర పరిశ్రమ స్థాపించినట్లు సునీతాగిరిధర్ తెలిపారు.ఈ పరిశ్రమ దా ్వరా ఇప్పటికే 20 మంది వరకు ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు.గ్రామలలో ఉన్న వాగి వదిలేసిన వస్తువులు,ప్రకృతి ద్వారా చెట్లు,గడ్డి,తాటికమ్మలు,తాటిగిలకలు,రెల్లి గడ్డి తదితర వస్తువులకు అ ందంగా రంగులు అద్ది అందంగా తయారు చేసి పంక్షన్లకు,సినీ పెట్టింగ్‌లకు ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నట్లు సునీత తెలిపారు.అలాగే మనదేశంలో పండించిన రాగులకు కూడా ఎగెమతి చేపున్నట్లు తెలిపారు.వీటికి పైదేశాలలో మంచి గిరాకీ ఉందని తెలియజేసారు. దీని ద్వారా ఉపాధి కల్పిస్తున్నట్లు చెప్పారు.ఈ చిన్న,మధ్య తరహా కుటీర పరిశ్రమలు నెలకొల్పదానికి కొన్ని బ్యాంకుల ద్వారా లక్ష రూపాయల నుండి కోటి రూపాయల వరకు ఋణాలు సబ్సిడి మీద పొందొచ్చు అన్నారు.అమ గందం ఆగ్రోగ్రూప్ ద్వారా బ్యాంకులకు చెప్పి ఋణాలు ఇప్పించేటట్లు చేస్తామని తెలిపారు.ఆశక్తి గలవారికి నర్సింగపల్లిలో తర్ఫీదు ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.వ్యవసాయంలో కూడా సేంద్రీయ వ్యవసాయం ద్వారా నూతన విదానంలో వ్యవసాయం చేసి రైతులకు గిట్టుబాటు ధరలు కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గిరిధర్ పాల్గొన్నారు.

# నేడు కశింకోట మండల సమావేశం

కశింకోట,అక్టోబరు 25, ప్రభాతవార్త

నేడు కశింకోట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుందని ఎంపీపీ కలగా గున్నయ్య నాయుడు, ఎంపిడిఓ కొంకి అప్పారావు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సమావేశం ఉదయం 10.30 గంటలకు ప్రారంభమవుతుందని,మండలంలోని ఎంపీటీసీలు,సర్పంచ్‌లు,వివిధ శాఖల అధికారులు పాల్గోవాలని తెలిపారు.

# కశింకోటలో పంచాయితీ స్థలంలో నిర్మించిన వ్యాపార భవనాలు కూల్చివేత

## హైకోర్టు ఆదేశాలతో దుకాణాలు కూల్చివేత - పంచాయితీ ఈఓ రమేష్

కశింకోట,అక్టోబరు 25, ప్రభాతవార్త



మండల కేంద్రమైన కశింకోట మేజర్ పంచాయితీలో బజారులో గ్రామ కంఠంలో నిర్మించిన వ్యాపార దుకాణాలు కోర్టు ఆదేశాలు,గట్టి పోలీపు బందోబస్తు మద్య దుకాణాలు పంచాయితీ అధికారులుమంగళవారం ఉదయం కూల్చివేసారు.పంచాయితీ స్థలంలో పూర్వం నుంచి కొంత మంది వ్యాపార దుకాణాలు నిర్మంచుకొని జీవనం గడుపుకుంటున్నారు.2020 సంవత్సరంలో వ్యాపారస్తులతో పంచాయితీ కార్యదర్శి సమావేవం నిర్వహించి, వ్యాపారసప్తులందరూ స్వచ్ఛందంగా ఈస్థలం ఖాళీ చేసి పంచాయితీకి అప్పగిస్తె తామే అందరికీ పక్కా భవనాలు కట్టిస్తామని సూచించారు.దీనకి వ్యాపారుస్తులు అంగీకరించి కొంత మంది స్వచ్ఛందంగా షాపులు ఖాళీ చేసి ఇచ్చారు.అక్కడ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేరు మీద వ్యాపార సముదాయాలు నిర్మించి ఖాళీ చేసిన వారికి అప్పగించారు.అప్పట్లో వేగి పాపారావు, బోయిన మహేష్,వీరి ఇద్దరూ షాపులు ఖాళీ చేయకుండా హైకోర్టును ఆశ్రయించారు.పంచాయితీ తరపు నుండి కూడా కోర్టు అప్పీల్‌కు వెళ్ళారు అయితే కోర్టుకు సంబందింత వ్యాపారస్తులు తగిన ఆధారాలు సమర్పించకపోవడంతో పంచాయితీ అనుకూలంగా కోర్టు ఆదేశాలు రావడంతో రెండు దుకాణాలు కూల్చివేసారు.దీనిపై పంచాయితీ కార్యదర్శి నల్లాన రమేష్‌ను వివరణ కోరగా మూడు వారాలు గడువు హైకోర్టు గడువు వ్యాపారులకు ఇచ్చిందని తమకు ఉన్న హక్కు పత్రాలను కోర్టుకు సమర్పించాలని కోర్టును ఆశ్రయించిన వ్యాపారులకు ఆదేశించిందని తెలిపారు.మూడు వారాలలోపు వ్యాపారస్తులు తమ హక్కు పత్రాలు సమర్పింకపోవడంతో కోర్టు పంచాయితీకి అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో పోలీసు బందోబస్తు మద్య 110బై1 సర్వేనెంబరులో గల వ్యాపార దుఖాణాలు కూల్చివేసినట్లు ఈఓ రమేష్ తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

కశింకోట, అక్టోబరు 25, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కశింకోట గ్రామనికి చెందిన ఇద్దరు యువకులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు కశింకోట ఎస్సై ఎ.ఆదినారాయణరెడ్డి తెలిపారు.కశింకోట పోలీసుల అందించిన వివరాలు ఇలా ఉన్నాయి.తాళ్లపాలెం సమీపంలో ఆదివారం రాత్రి 11 గంటలకు జరిగిన రోడ్డు ప్రమాదంలో కశింకోటకు చెందిన సంగంపల్లి వివేక్(18)బొర్రా నాగు(25)బైక్‌పై యలమంచిలి వైపు వెళ్తుండగా లారీడీకొనడంతో తలకి బలమైన గాయాలు అవ్వడంతో అక్కడిక్కడే మృతి చెందారు. మృతదేహాలను అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు, ఎస్సై ఆదినారాయణరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# సింహాద్రినాథుని నక్షత్రానికే సూర్యగ్రహణం

## దేవస్థానం ఆలయాలన్ని కవాటబంధనం -నేటి నుంచి యధావిధిగా దర్శనాలు

సింహచలంప్రబాతవార్త



సూర్యగ్రహణం సందర్భంగా సింహచలం శ్రీవరహాలక్ష్మి నృసింహస్వామి వారి దేవాలయంతో పాటు దేవస్థానం ఉపాలయాలన్ని మంగళవారం కవాటబంధనం చేశారు. సింహచలేశుడు ఆవిర్భవించిన స్వాతినక్షత్రంలోనే గ్రహనం సంభవిస్తున్న నేపథ్యంలో ఆలయ పెద్దలు సంప్రదాయాన్ని అనుసరించి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. తెల్లవారు జామున సుప్రభాతసేవ మొదలుకొని ఆరాధన, బాలభోగాది వైదాకాధి కాలన్ని సంప్రదాయం ప్రకారం నిర్వహించారు. ఉదయం ఆరున్నర నుండి 9 గంటల వరకు భక్తులకు దర్శనభాగ్యం కల్పించిన అనంతరం ఆలయాలను మూసివేశారు. సాయంత్రం గ్రహణం విడిచిన తరువాత ఆలయాలను తెరిచి సంప్రోక్షణ చేశారు. బుధవారం ఉదయం యధావిధిగా భక్తులకు దర్శనం భాగ్యం కల్పిస్తామని స్పష్టం చేశారు.

# ధర్మారాయుడుపేటలో ఫ్యామిలీ ఫిజిషియన్

పరవాడ,ఆక్టోబర్25, ప్రభాతవార్త



ఫ్యామిలీ ఫిజిషియన్ అమలు తీరును పరిశీలించడానికి తమ జిల్లాలోగల పిహెచ్‌సి పరిధిలో గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిభారాలను నిర్వహిస్తున్నామని జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి ఏ హేమంత్ అన్నారు. మంగళవారం రావాడ శివారు ధర్మారాయుడుపేటలో ఫ్యామిలీ ఫిజిషియన్ క్యాంపును నిర్వహించారు. ఈశిభిరం ద్వారా 67 రకాల మందులు, 14 రకాల పరీక్షలు ఉచితంగా చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో వాడచీపురుపల్లి వైద్యాధికారులు యస్ క్రాంతి కుమార్, షారోమ్, రావాడ సర్పంచ్ మోటూరి సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కాంతి తగ్గిన దీపావళి - రాజేంద్రపాలెంలో అపశృతి

కొయ్యూరు, అక్టోబర్25, ప్రభాతవార్త



మచ్చుకైనా సిచ్చుబుడ్డి వెలుతురులు కారరా లేదు. టపాసులు చప్పుడ్లు వినబడలేదు. కాకరపువ్వొత్తుల కాంతులు కానరాలేదు. ఇదీ దీపావళిపండగ తీరు. రానురాను సాంప్రదాయపండగలకు ఆదరణ బాగా తగ్గిపోయినట్టు కనబడుతోంది. దీనికి దీపావళి పండగకళ మండలంలోని గ్రామాల్లో ఏ మాత్రం కానరాకపోవడమే. గతంలో దీపావళికి నెలరోజులముందునుండే గ్రామాల్లో పండగసందడి కనిపించేది. కాని రానురాను క్రమంగా దీపావళికళ తగ్గుతూ వస్తోంది. గతరెండుమూడు సంవత్సరాల వరకు కనీసం ముందురోజునుండైనా పండగ వాతావరణం కనబడేది. కాని ఈ ఏడాది దీపావళి పండగరోజుకూడా పండగకళ కనిపించకపోవడంతో సాంప్ర దాయపండగల ప్రియులు విచారం వ్యక్తంచేస్తున్నారు. అలాగే పోలీసుశాఖ నియమనిబంధనలతో గ్రామా ల్లో మందుగుండుసామాగ్రి దుకాణాలు కూడా వెలవకపోవడంతో సామాన్యులు ఈ సామాగ్రికి నోచులేక పోయారు. అక్కడక్కడా ఈ సామాగ్రి విక్రయిస్తున్నట్టు తెలిసినా అధికధరలు ఉండటంతో సామాన్యులు వీటి జోలికివెళ్లలేకపోయారు. దీనికితోడు ప్రస్తుతయువత ఈ సాంప్రదాయపండగలపై కూడా పెద్ద ఆసక్తి చూపకపోవడం కూడా పండగకళ తగ్గడానికి మరోకారణంగా చెప్పుకోవచ్చు. ఇదిలా ఉండగా మండల కేంద్రమైన రాజేంద్రపాలెంలో దీపావళిపండగరోజు అపశృతిచోటుచేసుకుంది. తారాజువ్వ ఒక పూరింటి పై పడటంతో అకస్మాత్తుగా మంటలువ్యాపించడంతో చుట్టుప్రక్కలప్రజలు తేరుకుని మంటలను అదుపు చేసారు. లేదంటే పెద్దఅగ్నిప్రమాదం సంభవించి ఉండేది. మొత్తంమీద దీపావళిలాంటి సాంప్రదాయ పండగలకు ఆదరణ క్రమంగా తగ్గిపోతోందని చెప్పవచ్చు.

## పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల నేపథ్యంలో..

# 28న కొయ్యూరులో మెగా రక్తదాన శిబిరం

కొయ్యూరు, అక్టోబర్25, ప్రభాతవార్త



పోలీసుఅమరవీరుల సంస్మరణ వారోత్సవాల సంధర్భంగా ఈనెల28న మండలకేంద్రంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్టు కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు ఒకప్రకటనలో తెలిపారు. అన్ని దానాలకన్నా రక్తదానం ఎంతోగొప్పదని, మనం దానంచేసిన రక్తం మరొకరి నిండుజీవితాన్ని కాపాడుతుందని, దీనిని గుర్తించి ప్రతీఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకురావాలని ఆయన కోరారు. మండలంలోని యువత,విద్యార్ధులు, వ్యాపారులు, ఉద్యోగులు ఇలా అన్నివర్గాలప్రజలు ముందుకొచ్చి రక్తదానం చేసి శిబిరాన్ని విజయవంతం చేయాలని సిఐ స్వామినాయుడు కోరారు.

# జెర్రిగొంది అంగనవాడీ భవన నిర్మాణానికి భూమిపూజ

కొయ్యూరు, అక్టోబర్25, ప్రభాతవార్త



మంగళవారం మండలంలోని యు.చీడిపాలెం పంచాయితీ, జెర్రిగొంది గ్రామంలో అంగనవాడిభవన నిర్మాణానికి భూమిపూజ చేసారు. సర్పంచ్ దడాల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామస్థులతోపాటు ఎంపిటిసి మాధవరావు, వార్డుమెంబరు దామోదర్ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా సర్పంచ్ దడాలరమేష్ మాట్లాడుతూ మండలంలో మారుమూలగల యు.చీడిపాలెం పంచాయితీలోని జెర్రిగొంది గ్రామానికి అంగనవాడిభవనాన్ని మంజూరుచేసినందుకు ఎమ్మెల్యే కొట్ట గుల్లిభాగ్యలక్ష్మి, జిల్లాకలెక్టర్, అలాగే సిడిపిఓ విజయకుమారి, సూపర్‌వైజర్ లలిత ప్రత్యేకకృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఇంకా అంగనవాడికార్యకర్త రవణమ్మ, ఆశావర్కరు, వాలంటీర్ సత్తిబాబు, జలంధర్, గణపతి,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఓటు నమోదుపై టీడీపీ ప్రచారం

నక్కపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టభద్రులచే ఓటు నమోదు చేసుకునేందుకు అర్హులైన పట్టభద్రులను టీడీపీ శ్రేణులు కలుస్తూ ఓటు నమోదు చేయిస్తున్నారు. మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ సారథ్యంలో మంగళవారం పట్టభద్రులను కలిసి ఓటు నమోదు చేయించారు. ఇప్పటి వరకు టీడీపీ తరపున 2000 మంది పట్టభద్రులను కలిశామని 300 మంది వరకు నమోదు చేసుకున్నారని తెలిపారు. జిల్లా వాణిజ్య విభాగం నాయకులు నున్నా కాశీనాథ్, నియోజకవర్గపు కన్వీనర్ కొక్కిరాల సురేష్‌లు పట్టభద్రులచే ఓటుచేర్పించారు. కక్కిరాల అవినాష్, జి.నాగేంద్ర, డి.వెంకటకిషోర్, కె.వీరబాబు, టౌన్ అధ్యక్షులు అడ్డూరి లోవరాజు, సీనియర్ పార్టీ ఆయకులు అల్లాడ రాము, తాతారావు, సన్యాసిరావులు ఉన్నారు.



గడప గడప కార్యక్రమంలో భాగంగా మండలంలోని రాజయ్యపేట శివారు బోయపాడులో ఇంటింటికి వెళ్లిన ఎమ్మెల్యే గొల్లబాబూరావు, సమస్యలపై అధికారులతో మాట్లాడిన దృశ్యం. ఆయన వెంట జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, పార్టీ నాయకులు బొల్లంబాబ్జీ, లొడగల చంద్రరావు, శీరం నర్సింహామూర్తి, ఎరిపల్లి నగేష్, గొర్లబాబూరావు, యలమంచిలి తాతబాబులు ఉన్నారు. (ప్రభాతవార్త-నక్కపల్లి)

# గౌరీ పరమేశ్వరుల మహోత్సవాలు ప్రారంభం



గాజువాక, అక్టోబర్25, ప్రభాతవార్త

శ్రీ గౌరీ సేవా సంఘం హైస్కూల్ రోడ్డులో శ్రీ గౌరీ సేవా సంఘం నందు గౌరీ పరమేశ్వరుల మహోత్సవాల నిమిత్తం అమ్మవారిని, స్వామి వారిని నిలుపు ఉత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి, 67వ వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీనివాస్, సింహాచలం ట్రస్టు బోర్డు మెంబర్ దొడ్డి రమణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు

# దీపావళి సంబరాల్లో బీజెపి నేత కెఎన్ఆర్





గాజువాక, అక్టోబర్25, ప్రభాతవార్త.

గాజువాక పాతకర్ణవానిపాలెంలో ఘనంగా దీపావళి సంబరాలు జరిగాయి. బిజెపి గాజువాక నియోజకవర్గ కో-ఆర్డినేటర్, ఎయిర్‌పోర్టు అధారిటీ మెంబర్ కరణంరెడ్డి నర్సింగరావు కుటుంబ సమేతంగా మతాబులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ చెడు పై మంచి విజయానికి గుర్తుగా దీపావళి జరుపుకుంటామని యుగయుగాలుగా ఆనవాయితీ అని అన్నారు. ఇదే రోజున పాల సముద్రాన్ని రాక్షసులు దేవతలు చిలికినప్పుడు లక్ష్మీదేవి జన్మించడం వలన దీపావళి రోజున లక్ష్మీ దేవికి పూజ చేయడం వలన లక్ష్మీ కటాక్షం పొంది అందరూ సుఖ సంతోషాలతో ఉంటారని అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ దేశ సరిహద్దుల్లో సైనికులతో కలిసి దీపావళి జరుపుకోవడం గొప్ప విషయమని అన్నారు.

# మండలస్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు

లంకెలపాలెం, అక్టోబర్ 25, ప్రభాతవార్త



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అనకాపల్లి జిల్లా సారధ్యంలో పరవాడ మండల స్థాయి అథలటిక్స్ సెలక్షన్స్ లంకెలపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ పోటీల్లో మండలలో 15ఉన్నత పాఠశాలల నుంచి 250విద్యార్థులు పాల్గొని వారి సత్తా చాటారు. ఎంపికలో బాలురు, బాలికలు(అండర్17,14) విభాగాల్లో చేపట్టారు. వంద మీటర్లు, రెండు వదల మీటర్లు, 8వందల మీటర్లు, 1500మీటర్లు విభాగాల్లో నిర్వహించారు. అలాగే జావెలిన్ త్రో, డిస్కస్‌త్రో,హై జంప్, లాంగ్ జంప్, షాట్‌పుట్‌ల్లో ఎంపికలు జరిగాయి. ఎంపిక చేసిన విద్యార్థులు బుధవారం లంకెలపాలెంలో నిర్వహించనున్న నియోజకవర్గ స్థాయి ఎంపికలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ¯ తానామ్ జ్యోతిరావుపూలే,రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల అప్పలనాయుడు, పాఠశాల హెచ్ఎం రౌతు నాగేశ్వరరావు, నిర్వాహకులు ఫిజికల్ డైరక్టర్స్ పిల్ల రవిశంకర్, ఎంవీ నాగేశ్వరరావు, తులసి, అన్నాజీరావు, రమణ, జేమ్స్, లోవరాజు, అమ్మాజీ, శ్యామల, గౌరి, దేవి తదితరులు పాల్గొన్నారు.



విదేశాల ప్రయాణం ముగించుకొని తిరిగి విశాఖ చేరుకున్న గుడివాడ అప్పలరామ్మూర్తికి గుడివాడ అప్పన్న మెమోరియల్ ట్రస్టు సభ్యులు, ఆయన కుమారుడు గుడివాడ లతీష్ మంగళవారం విమానాశ్రయంలో ఘనస్వాగతం పలికారు. (గాజువాక, ప్రభాతవార్త)

# హోపేవే స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ



గాజువాక, అక్టోబర్25, ప్రభాతవార్త

హోపేవే స్వచ్ఛంద సేవా సంస్థ షీలానగర్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణి చేశారు. షీలానగర్‌లో జరిగిన కుట్టు మిషన్ల శిక్షణ పూర్తి చేసిన 11మంది మహిళలకు కుట్టు మిషన్లను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు ఎం.ప్రకాశ్ మాట్లాడుతూ శిక్షణ పొందిన మహిళలంతా నూతన జీవన విధానాన్ని ప్రారంభించబోతున్నారని అభినందించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# సీసీరోడ్లకు, డ్రైనేజీలకు శంకుస్థాపన

గాజువాక, అక్టోబర్ 25, ప్రభాతవార్త



జీవీఎంసీ 72వ వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా 20లక్షలు రోడ్లుకు, డ్రైనేజీల మరమ్మత్తుల కొరకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి హాజరయి ఆయన చేతుల మీదుగా శంకుస్థాపన నిర్వహించారు. వార్డు పర్యటనలో భాగంగా వార్డు ఇంచార్జి సిరట్ల శ్రీనివాస్ దృష్టికి ప్రజలు తీసుకొచ్చిన సమస్యలను నెల తిరగకుండానే పనులు మొదలు పెట్టించారని ఎమ్మెల్యే నాగిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ ఎజె స్టాలిన్, వైసీపీ నాయకులు రాజాన వెంకటరావు, ఉరుకూటి అప్పారావు, వాసవినాయుడు, మధు, సూధన్‌రెడ్డి, నిర్మల, ధనలక్ష్మీ, విజయ, సాయి, శత్రుఘ్నుడు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ నిధులు కేటాయించాలంటూ వినతి



గాజువాక, అక్టోబర్25, ప్రభాతవార్త

విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణను వైసీపీ రాష్ట్ర ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి మార్టుపూడి పరదేశి ఆధ్వర్యంలో కలిసి గాజువాక నియోజకవర్గం 75వ వార్డు సీతానగరం ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు ఎంపీ నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం ఇచ్చారు. ఎస్సీ కాలనీ అభివృద్ధి కొరకు, వైసీపీ గెలుపు కొరకు కృషి చేసిన గాజువాక నియోజకవర్గ ఎస్సీసెల్ నాయకులకు పార్లమెంట్ పరిధిలో ఉన్న నామినేటడ్ పోస్టులలో భర్తీ చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు డి.సంపూర్ణం, డాక్టర్ రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# కసిమి రెవెన్యూలో డ్రోన్ సర్వే

గొలుగొండ అక్టోబర్ 25, ప్రభాతవార్త



సమగ్ర సర్వే ద్వారా ప్రతీ రైతులకు భూ హక్కులు సరిచేసి పత్రాలు అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిదని అధికారులు తెలిపారు. కసిమి పంచాయితీ వడపర్తిలో సమగ్ర భూ సర్వేలో భాంగా డ్రోన్ సర్వే సర్పంచ్ ఈరే దేవి స్వరూపారాణి ప్రారంభించారు. రైతులు, ప్రభుత్వ, ఇతర భూములను గురించి తగిన చిత్రాలను డ్రోన్ ద్వారా తీయడం జరుగుతుందని అన్నారు ప్రతీ రైతు ఈ అవకాశాన్ని సద్వినియెగం చేసుకోని తమ భూసమస్యలను అధికారులకు తెలియజేయాలన్నారు. తద్వారా సమగ్ర సర్వేలో భూ హక్కు పత్రాలు, భూ హెచ్చు తగ్గులు పూర్తిగా సరిచేసి రైతులు అప్పగిస్తారని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఈరే శ్రీనివాస్,విఆర్ఓ మనోజ్,సర్వే సిబ్బంది, విఆర్ఏ నూకరాజు, వార్డుమెంబర్లు జోగులమ్మ, లక్ష్మణరావు, రైతులు, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

# కుటుంబంతో కలిసి దీపావళి పండుగ నిర్వహించుకున్న కాయల

అల్లిపురం, అక్టోబర్ 25, ప్రభాతవార్త

దీపావళి పండుగ సందర్భంగా కుటుంబంతో కలిసి దీపావళీ పండుగ మహోత్సవం ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ చైర్మన్ కాయల వెంకటరెడ్డి ఘనంగా జరుపుకున్నారు. ఆయనతో పాటు ఆయన కుటుంబ సభ్యులు కాయల సూరారెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో కాయల వెంకటరెడ్డి మాట్లాడుతూ జగనన్న పాలనలో ప్రతిరోజూ దీపావళి పండుగే అని మనందరి ప్రభుత్వంలో ఊరూర సంక్షేమ వెలుగులు, ఇంటింటా ఆనందాలు వెల్లవలు నిండుతున్నాయని పేర్కొన్నారు. మంచి పాలనను అందించడంలో జగనన్న కృతకృత్యులు అయ్యారని, ఇటువంటి ప్రభుత్వాన్ని ప్రజలు ఎట్టిపరిస్థితులలోను వదులుకోవద్దని కోరారు.

# వైద్యోనారాయణహారి అనే పదాన్ని సీఎం నిజం చేశారు

## డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు వెల్లడి

అల్లిపురం, అక్టోబర్ 25, ప్రభాతవార్త

గ్రామాల్లో అనారోగ్య సమస్యలకు ఈ నూతన విధానం ద్వారా వైద్యుల సహాయంతో పరిష్కరించి, ఫ్యామిలీ ఫిజీషియన్ విధానంతో గ్రామాల్లో ప్రతి ఒక్కరికి పూర్తిస్థాయిలో వైద్యసేవలు అందించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి లక్ష్యం అని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు కొనియాడారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు దేవరాపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఫ్యామిలీ ఫిజిషియన్ విధానాన్ని మంగళవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా ఆసుపత్రిలో వైద్యులు పరీక్షించిన విధానాన్ని రోగులకు అందిస్తున్న వైద్యాన్ని పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు ప్రత్యేక స్థలాన్ని కల్పించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, అధికారులు, డాక్టర్స్, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరికి పక్కా ఇళ్లు ఉండాలి.. ముఖ్యమంత్రి జగనన్న కోరిక - పేదవాళ్లు బాగుండాలి : గడప గడపకు ఎమ్మెల్యే బాబూరావు



నక్కపల్లి, అక్టోబర్25, ప్రభాతవార్త:

ప్రతీ ఒక్క పేదవాడికి పక్కా గృహం ఉండాలని అదే ముఖ్యమంత్రి జగనన్న ఏకైక లక్ష్యమని పాయకరావుపేట శాసన సభ్యులు ఎసీ¸్స,ఎస్టీ అసెంబ్లీవెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్లబాబూరావు అన్నారు. గడపగడపకు కార్యక్రమంలో భాగంగా మండలంలోని రాజయ్యపేట శివారు బోయపాడు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే గొల్లబాబూరావుకు జెడ్పిటిసి గోసల కాసులమ్మ, వైకాపా నాయకులు ఎరిపలి నగేష్‌తో పాటు పలువురు కార్యకర్తలు స్వాగతం పలికారు. చెల్లమ్మ, తమ్ముడు, అక్కా అంటూ మీ ఇంటికి వచ్చాను ఎలా ఉన్నారు. మన ప్రభుత్వ పధకాలు అందాయా లేదా అని పకలరిస్తూ, ప్రతీ గుమ్మానికి వెళ్లారు. వారి గుమ్మాల ఎదుట ఎమ్మెల్యే కూర్చొని వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. అన్ని పథకాలు సక్రమంగా అందుతున్నాయని, ముఖ్యమంత్రి జగనన్న లోటులేకుండా చూసుకుంటున్నారని చెప్పడంతో సంతోషం వ్యక్తం చేస్తూ, ముందుకు సాగారు. ఎక్కువ మందికి ఇళ్లు మంజూరుకాలేదని, త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని, డ్రైనేజీలు లేవని, వీధి రహదారులు లేక ఇబ్బందులు పడుతున్నామని సమస్యలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రతీ సమస్య పరిష్కారానికి ఈ గడప గడప కార యక్రమం అని, పేద వాడు అన్ని విధాలుగా బాగుండాలనే కోరిక ఈప్రభుత్వ లక్ష్యమని వారితో చెప్పారు. ఈఓపిఆర్‌డి వెంకట నారాయణ, ఈశ్వరరావు, రామకృష్ణ, వెలుగు ఏపీఎం ఆర్.ఐ ప్రసాద్ ఆయనతో పాటు వైకాపా నాయకులు మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు లొడగల చంద్రరావు, మాజీ ఎంపిపి బొల్లం బాబ్జీ, శీరం నర్సింహమూర్తి, యలమంచిలి తాతబాబు, సూరకాసుల గోవిందు, గొర్ల బాబూరావు, వెలగా బాబ్జీ, పంపన బోయిన శ్రీను(మిలట్రీ), ఎరిపల్లి ముసలయ్య, మేరుగ కొర్లయ్యలు ఉన్నారు.



# సమస్య పరిష్కరించండి . . మత్స్యకార గ్రామాలకు రండి

## ఎమ్మెల్యే బాబూరావుకు మత్స్యకార జేఏసి నాయకులు వినతి

నక్కపల్లి,అక్టోబర్25,ప్రభాతవార్త:

గడప గడపకు కార్యక్రమంలోభాంగా రాజయ్యపేట శివారు బోయపాడు గ్రామానికి వచ్చిన శాసన సభ్యులు గొల్ల బాబూరావుకు ఆంధ్రా మత్స్యకార జేఏసి నాయకులు వినతిపత్రం అందజేశారు. 330 రోజులుగా హెటిరో సముద్రంలోకి వ ్యర్ధ జలాలను విడిచిపెందుకు నూతనంగా నెలకొల్పే పపులైన్ల విషయమై శాంతియుత ధర్నాచేస్తుర్న విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు,బోయపాడు గ్రామానికి కాడంతో జిల్లా మతస్యకార .జేసి నాయకులు సపక్కిస్వామి, వాసుపల్లి నూకరాజు, గోసల స్వామి, కోడ కాశీరావు, బొంది గుర్రన్న, పిక్కి కొండలరావు, పిక్కి రమణ, వాసుపల్లి ఏసు, చేపల సోమేస్, అమలాపురం శినులు ఎదురపడి ఈ పైపులైన్ల విశాషయమై 330 రోజులువుతున్నా పట్టించుకోలేదని సాధించేత వరకు పోరాటం చేస్తామని, ఈ సమస్యపరిస్కారం చేసిన తరువాతనే గడపక గడపకు రావాలని, అప్పటి వరకు రావద్దని చెప్పడంతో కొంతసేపు స్వాల్ప వాగ్వావాదం చేసుకుంది. స్పందించిన గొల్లబాబూరావు, మీరు ఒక కమిటీగాగా వస్తే జిల్లా కలెక్టర్‌ను, మత్స్యకాశాఖ మంత్రితోని, జిల్లా కలెక్టర్, మశాఖాశాఖ మంత్రితో కలుస్తానని, అప్పుడు ఆమాటే చెప్పాను. ఇప్పుడు కూడా ఆ మాటే చెబుతున్నానని, మత్స్యకారులకు న్యాయం జరిగేంత వరకు మీకు అండగా ఉంటానని తెలిపారు. అనంతరం గడపగడప కార్యక్రమాన్ని కొనసాగించారు.

**మోహరించిన పోలీసులు :**

జనసేన పార్టీ నాయకుల నుంచి ఇబ్బందులు ఉన్నాయనే నేపద్యంలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు బోయపాడు వస్తారని తెలియడంతో ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీసులు మోహరించారు. సి.ఐ నారాయణరావు ఆద్వర్యంలో ఎస్. శిరీషా, ప్రసాద్‌లు ముందస్తు చర్యలు చేపట్టారు. జనసేన, మతస్యకార జేఏసి నాయకులు వినతిపత్రం ఇచ్చి వెళ్లిపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.



# కోన తాతారావుకు సంఘీభావం

గాజువాక, అక్టోబర్ 25, ప్రభాతవార్త

అక్రమ కేసులో అరెస్టు కాబడిన జనసేన రాష్ట్ర పీఏసీ సభ్యులు, గాజువాక ఇంచార్జి కోన తాతారావు జైలు నుండి బెయిల్ పై విడుదల అయిన సందర్భంగా బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరక్టర్ అందుకూరి కిరణ్‌కుమార్ శర్మ, ఇతర బ్రాహ్మణ నాయకులతో ఆయన ఇంటికి వెళ్లి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సమస్యల పై చేసే పోరాటంలో పార్టీలకు అతీతంగా పోరాడేందుకు తాను ఎల్లప్పుడూ సిద్దంగా ఉన్నానని కిరణ్‌కుమార్ తెలిపారు.

# అమ్మవారికి లడ్డూలతో ప్రత్యేక అలంకరణ



గాజువాక, అక్టోబర్ 25, ప్రభాతవార్త

శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవం సందర్భంగా శ్రీ గౌరీ సేవా సంఘం ప్రకాశ్‌నగర్ ఆలయం వద్ద దీపావళి సందర్భంగా అమ్మవారిని లడ్డూలతో ప్రత్యేకంగా అలంకరించారు. 61వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భీశెట్టి వెంకటఅప్పారావు, ఆడారి రమణబాబు, పెంటకోట శంకర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కోడిపందాల దాడి

నక్కపల్లి,అక్టోబర్25,ప్రభాతవార్త:

మండలంలోని కాగిత గ్రామశివార్లలో కోడిపందాలు ఆడుతున్న శిభిరంపై ఎస్.ఐ శిరీషా ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం దాడి చేశారు. ఈ దాడుల్లో ఏడుగురు వ్యక్తులను, వారి వద్దనున్న 8కోళ్లు, 2910రూపాయల నగదు స్వాధీన పరచుకున్నామని తెలిపారు.

# హైస్కూల్‌లో దీపావళి సంబరాలు

విశాఖపట్నం, అక్టోబర్ 25, ప్రభాతవార్త



దీపావళి సందర్భంగా మంగళవారం ద్వారకానగర్‌లోని టైనీ టాట్స్ హైస్కూల్ విద్యార్థులు చుట్టుపక్కల వున్న వీధి పిల్లలకు చాక్లెట్లు, బిస్కెట్లు, బొమ్మలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమం పాఠశాల యాజమాన్యం నరేంద్రకుమార్ కాంభోజ్, గీతా కంభోజ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా పేద పిల్లల కళ్ళల్లో కనిపించిన ఆనందం తమకు సంతృప్తిని ఇచ్చిందని పిల్లలు, యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో పాఠశాలకు చెందిన అన్ని తరగతులకు చెందిన సుమారు వంద మంది విద్యార్థులు, ఉపాధ్యాయురాలు జ్యోతిర్మయి టీచర్ పాల్గొన్నారు.

# నాడు - నేడు పనులకు శంకుస్థాపన

నక్కపల్లి,అక్టోబర్ 25,ప్రభాతవార్త:



మండలంలోని లింగరాజుపాలెం శివారు కర్రివానిపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు మంగళవారం సాయంత్రం నాడు, నేడు పనులకు పాయకరావుపేట శాసన సభ్యులు గొల్లబాబూరావు అదనపు పనులకు శంకుస్థాపన చేశారు. ప్రతిష్టాపన పనులకు వచ్చిన ఆయనకు గ్రామస్థులు స్వాగతం పలికారు. అనంతరం భూమి పూజ నిర్వహించారు. నాడు నేడు ద్వారా పాఠశాలలకు మహర్ధశపట్టిందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు సర్పంచ్, ఎంపిటిసిలు, జిల్లా మత్స యకార సొసైటీ అధ్యక్షులు, వైకాపా నాయకులు మాతా గురునాధరావు, శ్రీపతిరాజు, మామిడి చంటి, నాగరాజు తదితరులు ఉన్నారు.



**సందడి చేసిన ఎమ్మెల్యే బాబూరావు:**



నాడు నేడు కార్యక్రమంలో భాగంగా ఎస్.రాయవరం మండలం లింగరాజుపాలెం శివారు కర్రివానిపాలెం గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే గొల్లబాబూరావు అంగన్వాడీ సెంటర్‌లో ఉన్న చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టి, చిన్నారులతో ఫొటోలు దిగి సందడి చేశారు. ఎంఈఓ మూర్తి తదితరులు ఉన్నారు.

# నేడు పాడేరులో విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సు

## హాజరు కానున్న చైర్మన్ డాక్టర్ బి.సత్యనారాయణ

పాడేరు,అక్టోబర్ 25,ప్రభాతవార్త

ఈనెల 26వ తేదీన ఎపిఈపిడిసిఎల్ పాడేరు డివిజన్ పరిధిలో విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కారానికి పాడేరు డివిజన్ కార్యాలయంలో ఉదయం 11.30 నిమిషాలకు విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సునిర్వహించనున్నామని సిజిఆర్ఎఫ్ చైర్మన్ ,విశ్రాంతి న్యాయమూర్తి డాక్టర్ బి.సత్యనారారయణ,ఈఈ కె.మల్లిఖార్జునరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.విద్యుత్ వినియోగదారుల సదస్సులో వినియోగదారులు సరఫరాలో అంతరాయం,హెచ్చుతగ్గులు,జిల్లాలో సమస్యలు,కొత్త సర్వీసులు జారీలో జాప్యం,బిల్లులతో పేరు మార్పిడి,సరఫరా పునరుద్దరణలో ఇబ్బందులు,నియంత్రికరణలో మార్పిడి తదితరవాటిపై అవగాహన సదస్సులో వినియోగదారులు తెలియజేయవచ్చని చైర్మన్ డా.సత్యనారాయణ,ఈఈ మల్లిఖార్జునరావు తెలిపారు.ఈ సదస్సుకు చైర్మన్‌తో పాటు కమిటీ సభ్యులు హరిబాబు,పి.శ్రీనివాసరావు,ఆర్.సురేంద్రకుమార్ తదతరులు హాజరుకానున్నారని ఈఈ మల్లిఖార్జునరావు తెలిపారు.ఈ విద్యుత్ వినియోగదారులు సదస్సును వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపు నిచ్చారు.

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష



పియంపాలెం, అక్టోబర్ 25 ప్రభాతవార్త

జిల్లావైద్యశాఖాదికారి డా॥ కె.విజయలక్ష్మీ కణితి ప్రాధమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి జాతీయ ఆరోగ్య కార్యక్రమాలన్నింటీ మీద సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ముఖ్యంగా పూర్తి ఇమ్మ్యునైజేషన్, ఆర్‌సిహెచ్ స్దితి, ఎన్‌సీడీసీడి సర్వే, బయోమెట్రిక్ హాజరు, కోవిడ్ వాక్సినేషన్, హబ్ టెస్టింగ్ స్దితి కౌమార బాల బాలికల ఆరోగ్య సమస్యలపై సమీక్ష చేసి తగు సూచనలు చేసారు. తుఫాను, వరదలు సందర్భంగా సిబ్బంది అందరూ కూడా అందుబాటులో ఉండాలని, సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం కొత్త ప్రాధమిక ఆరోగ్య భవనం నాడు నేడు పనులు, జీ.ఓ 149 ప్రకారం సిబ్బంది కేడర్ స్ట్రెంగ్ద్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# త్రిఫ్టు సొసైటీని మరింత ప్రగతి పథంలో తీసుకెళ్లాం



గాజువాక, అక్టోబర్25, ప్రభాతవార్త

విశాక స్టీల్‌ప్లాంట్ త్రిఫ్ట్ సొసైటీని మరింత ప్రగతి పథంలోకి తీసుకెళ్తామని ఇంటక్ జాతీయ కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. ప్లాంట్‌లో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటక్ నుంచి విద్యావంతులను ప్యానల్‌గా నామినేషన్ వేశారని వీరి విజయంతో త్రిఫ్టు సొసైటీలో వినూత్న ఆవిష్కరణలతో ఉద్యోగులకు మెరుగైన సేవలందిస్తామన్నారు. కోట్లాది రుపాయలు టర్నోవర్ కలిగిన సొసైటీ ద్వారా ఉద్యోగులకు పలు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు కొరిబిల్లి అప్పారావు, బి.అరవింద్‌కుమార్, వంగలపూడి ఈశ్వరరావు, ఉరిటి యల్లారావు, కోరాడ వెంకటరావు, నాయకులు నీరుకొండ రామచంద్రరావు, కారురమణ, కొవిరి అవతారం, ఎస్ఏ నాయుడు, గొందేశి ప్రభాకర్‌రెడ్డి, కొమ్ము ప్రసాద్, డి.మోహన్, బీఎన్ రాజు, ఎల్‌వీ రమణయ్య, మంత్రి గోపినారాయణ, గంగవరం గోపి పాల్గొన్నారు.

# కారుషెడ్‌లో అగ్నిప్రమాదం... భారీ నష్టం



నక్కపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

మండలంలో నా ్యయంపూడి జాతీయ రహదారి ప్రక్కన ఉన్న కార్ గ్యారేజ్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల భారీ అగ్నిప్రమాదం సంభవించింది. షాపు మూసి వేసి వెళ్లిన సందర్భంలో ఒక్కసారిగా విద్యుత్ ఫైర్ అవడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో రెండుకార్లు ఒక బైక్ కాలిపోయింది. సుమారు 10 లక్షలు ఆస్తినష్టం ఉంటుందని అంచనా వేస్తున్నారు. అగ్ని ప్రమాదం సమాచారం అందిన వెంటనే ఎస్ఇ జి.శిరీషా అగ్నిమాపక సిబ్బంది వెళ్లి మంటలను ఆదుపు చేశారు. అప్పటికీ మంటలను అదుపు చేయకపోతే భారీ నష్టం చోటు చేసుకుని ఉండేది. యజమాని వీరబాబు, నిర్వాహకులు తహాశీల్దార్‌కు ఎస్ఐకు ఫిర్యాదు చేశారు.



# వృద్ధాశ్రమంలో దీపావళి



పాయకరావుపేట, అక్టోబర్ 25 ప్రభాతవార్త

ఎవరూ లేని ఆ వృద్ధులకు దీపావళి కాంఈతులతో వారి ముఖాల్లో ఆనందం నింపిన వెంకట్‌ను పలువురు అభినందిస్తున్నారు. దీపావళి సందర్భంగా పాయకరావుపేట ఆర్టీసీ కాంప్లెక్స్ పేద బాల బాలికలకు పెదరామభద్రపురం వద్ద ఉన్న సాయి వృద్ధుల ఆశ్రమంలో దీపావళి పండుగను వారి మధ్యన జరుపుకున్నారు. పలువురు వీరికి సహాయం అందజేయాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నాయకులు వెంకట్ కోరారు.

# తీరం ఒడ్డిన గుర్తు తెలియని మృతదేహం

ఆరిలోవ, అక్టోబర్ 25, ప్రభాతవార్త



సాగర్‌నగర్ తీరం వొడ్డిన గుర్తు తెలియని మృతదేహం లభ్యమయింది. ఆరిలోవ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. సాగర్‌నగర్ తీరం ఒడ్డిన ఉన్న గ్రీనరీలో మంగళవారం సాయంత్రం గుర్తు తెలియని మృతదేహం ఉండడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అనుమానస్పదంగా పడి ఉన్న మృతదేహాన్ని పరిశీలించారు. సుమారుగా 50 నుండి 55 వయస్సు ఉండవచ్చునని, మేడలో తాబేజు, పచ్చటి రంగుతో చుక్కలు లుంగీ, తెల్ల షర్ట్‌తో పడి ఉన్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కె.జి.హెచ్ ఆసుపత్రికి తరలించారు. ఈ కేసు ఆరిలోవ సీఐ ఇమ్మాన్యూయేల్‌రాజు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు. ఎవరైనా ఈ మృతదేహాన్ని గుర్తించినట్లయితే ఆరిలోవ పోలీసులకు సంప్రదించాలని కోరారు.

## షాపులో పూజాసామగ్రి, కూలర్, సౌండ్ బాక్స్ చోరీ

**భీమునిపట్నం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

తగరపువలస సంత దగ్గర పూజ సామగ్రి చోరీకి గురయినట్లు ఫిర్యాదు అందిందని భీమిలి పోలీసులు తెలిపారు. పోలీసులు ఇచ్చిన వివరాలు ప్రకారం భీమిలి బ్యాంకు కాలనీ, మహాలక్ష్మీ పురంకు చెందిన కంచెర్ల శ్రీరామ చంద్రమూర్తి తగరపువలస, మార్కెట్ వద్ద పూజాసామగ్రి తదితర వస్తువులు షాపు ఉంది. అయితే ఈనెల ఆదివారం రాత్రి 9 గం.లకు షాపు మూసివేసి సోమవారం ఉదయం తిరిగి తలుపు తీసి చూడగా లోపల ఉన్న సామానులు చిందరవందరగా ఉండడంతో సి.సి కెమెరాలు చూడగా అవి లాగి పడిపోయినట్టు ఉన్నాయనీ తెలిపారు. అయితే షాపులో కూలర్, సౌండ్ బాక్స్, పూజాసామగ్రి, 300రూపాయలు చోరీకి గురయ్యాయనీ గుర్తించి గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చారు. ఆయన ఫిర్యాదు మేరకు భీమిలి క్రైం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## వివాహిత అదృశ్యం

**భీమునిపట్నం, అక్టోబర్ 25 ప్రభాతవార్త**

మనస్తాపంతో వివాహిత అదృశ్యం అయినట్లు తన భర్త యతి రాజ్యం త్రినాథరావు ఫిర్యాదు ఇచ్చినట్లు భీమిలి పోలీసులు తెలిపారు. పోలీసులు ఇచ్చిన వివరాలు ప్రకారం భీమిలి మండలం, చిన ఉప్పాడ గ్రామానికి చెందిన యతిరాజ్యం తులసి రుషికొండ లో ఉన్న ప్రైవేట్ బాయ్స్ హాస్టల్‌లో స్వీపర్‌గా పనిచేస్తున్నారు. కాగా సోమవారం ఎప్పటిలాగే ఆమె విధులకు బయలుదేరి వెళ్ళి తిరిగి రాలేదనీ చెప్పారు. చుట్టుపక్కల బంధువులు ఇళ్ళల్లో ఎంత వెతి కిన కనబడలేదనీ, అయి తే తన చిన్న కూతురుని ముందురోజు వేరే గ్రామం రమ్మనీ అడిగితే తను వెళ్ళనని కాలేజ్‌కి వెళ్లిపోయిందనీ తెలిపారు. తనకు వచ్చిన జీతం గత రెండు రోజులుగా ఇంటికి ఇవ్వకుండా మొత్తం ఖర్చు పెట్టడంతో ఆమె మనస్తాపంతో వెలిపోయిందనీ త్రినాథరావు పోలీసులుకు చెప్పారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## టీచింగ్ ఎట్ రైట్ లెవెల్ అనే కార్యక్రమం

**పద్మనాభం అక్టోబర్ 25 ప్రభాతవార్త**

పద్మనాభం మండలం పద్మనాభం జెడ్పీహెచ్ స్కూల్లో మండలంలో పనిచేస్తున్న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు పదం సంస్థ వారు రూపొందించిన టీచింగ్ ఎట్ రైట్ లెవెల్ అనే కార్యక్రమం పైన సెకండ్ స్పెల్‌లో శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని మార్గదర్శకాలు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు పిల్లలకు చదవడం రాయడం లెక్కలు చేయడం వంటి అంశాలలో ముందుకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి ఈ కార్యక్రమాన్ని అన్ని పాఠశాలలో అమలు చేయవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ పూర్తయిన ఉపాధ్యాయులు వారి యొక్క పాఠశాలలో ప్రతిరోజు ఉదయం ఒక గంట మధ్యాహ్నం ఒక గంట తెలుగు, గణితంపై ప్రత్యేక బోధన చేయవలసి ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్ కే.సన్యాసినాయుడు మండల రిసోర్స్ కే.చిన్నారావు పి.శ్రావణి ఎం.ప్రశాంతి సిఆర్‌పి ఈ.జట్లయ్య పాల్గొన్నారు.

## హైస్కూల్ క్రీడా మైదానం బాగు చేయరూ....

**ఆనందపురం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానాన్ని బాగు చేయాలని విద్యార్థులతో పాటు స్థానిక యువకులు, పెద్దలు కోరుతున్నారు. ఆనందపురం హైస్కూలు కొండవాలు ప్రాంతంలో ఉండడంతో వర్షాలు వచ్చిన ఎటువంటి ఇబ్బందులు లేకుండా అనువుగా ఉంటుందని క్రీడా మైదానాన్ని పట్టించుకోవలసిన అధికారులు, నాయకులు అటువైపు చూడకపోవడంతో విద్యార్థులు, యువకులు పలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పాఠశాలలో సుమారు 1200 పైగా విద్యార్థులు చదువుతున్నారని బాలురు వసతిగృహం బాలికల వసతి గృహం హైస్కూల్ సమీపంలో ఉండడంతో ప్రతిరోజు విద్యార్థులు ఈ క్రీడా మైదానంలోనే పలు రకాల ఆటలు ఆడుకుంటున్నారు. కొండవాలు ప్రాంతం కావడంతో వర్షానికి కోతకు గురై, రాళ్ళు మైదానంలో పడుతున్నాయని ఎవరూ పట్టించుకోకపోవడంతో క్రీడా మైదానం చుట్టూ పిచ్చి మొక్కలతో నిండిపోయిందని సమీపంలోని బాలురు వసతి గృహంలో సుమారు 120 మంది వరకు విద్యార్థులు ప్రతిరోజు ఈ స్థలంలో వాకింగ్, కబాడ్డీ, వాలీబాల్, త్రోబాల్, క్రికెట్ తదితర ఆటలు ఆడుతుంటారని మైదానం సక్రమంగా లేకపోవడంతో విద్యార్థులు ప్రమాదవశాత్తు కిందపడి పలు ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. విద్యార్థులతో పాటు సమీపంలో ఉన్న యువకులు ఉద్యోగస్తులు ప్రతిరోజు ఉదయం పూట ఈ క్రీడా మైదానానికి మార్నింగ్ వాకింగ్‌కి వస్తుంటారని క్రీడా స్థలంలో ఉన్న బండరాళ్లు పిచ్చి మొక్కలతో పలు ఇబ్బందులు పడుతున్నారని క్రీడా ప్రాంగణంలో వాకింగ్ ట్రాక్‌తో పాటు పలు క్రీడా సామాగ్రిని ఏర్పాటు చేసినట్లయితే విద్యార్థులతో పాటు యువకులు ఉద్యోగస్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నారు. ఈ విషయమై విద్యార్థులు స్థానిక యువకులు పలు సార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన క్రీడామైదానాన్ని బాగుచేయడం లేదని ఇప్పటికైనా అధికారులు, నాయకులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

### క్రీడామైదానాన్ని బాగుపరిచలేదు

విద్యార్థి దశ నుండి శారీరిక శ్రమపై అభిరుచి పెంచుకోవడానికి క్రీడా మైదానాన్ని అభివృద్ధిపరిచి విద్యార్థులకు సహకరించాలని విద్యార్థి తల్లిదండ్రులు యువకులు కోరుతున్నారు. చేయవలసిన పనులు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని, కొండ ప్రాంతం వర్షానికి కోతకు గురి కావడంతో పెద్దపెద్ద రాళ్ళు క్రీడా మైదానంలో పడుతున్నాయని వీటి నివారణ కొరకు ప్రహరీ గోడను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

### క్రీడా సామాగ్రిని ఏర్పాటు చెయ్యాలి....

స్థానిక ప్రజా ప్రతినిధులు, భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ ముత్తంశెట్టి మహేష్ స్పందించి క్రీడా మైదానం, అభివృద్ధికి సహకరిస్తారని విద్యార్థులు తల్లిదండ్రులు యువకులు కోరుతున్నారు.

## మారుతున్న కాలంలో పోలీస్ పాత్రపై వ్యాసరచన పోటీలు

**భీమునిపట్నం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



ఈవెంట్స్ అండ్ ఆక్టివిటీస్‌లో భాగంగా స్థానిక పండిట్ నెహ్రూ జీవీఎంసీ మున్సిపల్ హైస్కూల్లో భీమిలి పోలీస్ స్టేషన్ సిఐ కె లక్ష్మణ్ మూర్తి ఆధ్వర్యంలో ఎస్సై జి హరీష్, సిబ్బంది పాల్గొనగా హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు తిరుమల శ్రీదేవి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు సమక్షంలో హైస్కూల్లో మారుతున్న కాలంలో పోలీస్ పాత్ర, మహిళా భద్రతలో పోలీస్ పాత్ర అంశం మీద ఎస్సే రైటింగ్ కాంపిటేషన్‌ను పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారుగా 70 మంది 9వ తరగతి, 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని వారి యొక్క ప్రతిభను వ్యాసరచన రూపంలో ప్రదర్శించడం జరిగింది. ఇందులో అత్యుత్తమ ప్రతిభ చూపించిన వారిని ఎంపిక చేయడం జరిగింది. మొదటిస్థానం వై.సాయిచందు, వై.భార్గవి, యశ్వంత్, కాన్‌సొలేషన్ కె.ధనుష్, కాన్‌సొలేషన్ గౌతంరాజు నిలిచారు.

## గ్రహణానంతరం తెరుచుకున్న ఉపమాక వెంకన్న ఆలయం

**నక్కపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరిడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసి యున్న శ్రీ కలికి వెంకటేశ్వర స్వామి వారి ఆలయం మంగళవారం రాత్రి గ్రహణానంతరం తిరిగి తెరిచారు. దీనిలో భాగంగా మంగళ వారం తెల్లవారుజామున కొండమీద దిగువన గల ఆలయాలలో నిత్య కార్యక్రమాలు పూర్తి చేసిన తర్వాత ఉదయం 8:30 గం.లకు ఆలయము మూసివేశారు. తిరిగి కేతుగ్రస్త పాక్షిక సూర్యాస్తమయ సూర్య గ్రహణం అనంతరం రాత్రి 7:30 గం.లకు స్వామివారి మహా ద్వారాలు తెరిచి ఆలయంలో ముందుగా విశ్వక్సేన ఆరాధన, పుణ్యా హావచనము ఆలయ శుద్ధి తిరుమంజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గరుడాద్రి పర్వతంపై వేంచేసి ఉన్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి మూలవిరాట్‌కు ఆలయ అర్చకులు సంకర్షణ పల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు సాయంకాలపు ప్రత్యేక అభిషేకం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కొండ దిగిన సాయంకాలపు ఆరాధనలు నివేదనలు పవలంపు సేవ పూర్తి చేసిన తర్వాత ఆలయాన్ని తిరిగి మూసివేశారు. ఈ కార్యక్రమంలో పూర్తయిన తర్వాత బుధ వారం ఉదయం నుండి కార్తీక మాస ఉత్సవాలలో భాగంగా భక్తుల సౌకర్యార్థం దర్శన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు తెలిపారు. ఈ కార్యక్రమం లో అర్చకులు భాగవతం గోపాల ఆచార్యులు నందూరి అప్పల రంగాచార్యులు టిటిడి సిబ్బంది విజయ్ యాదవ్ కొర్లాపు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాసిరకం మందు సామాగ్రి విక్రయాలు

### సామాన్యుడి నడ్డి విరిచిన దీపావళి -లక్షల్లో వ్యాపారం

**ఆనందపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త**



ఆనందపురం కూడలిలో ఏర్పాటు చేసిన మందు గుండు సామాగ్రి కావడంతో వెలగక తుస్సుమన్నాయని మండల ప్రజలు నిరాశ చెందారు. అధికరేట్లతో కొన్న సామాగ్రి తుస్సుమనడంతో పిల్లలు పెద్దలు అసహనం వ్యక్తం చేశారు. మండలంలో దీపావళి సందర్భంగా బంటుపల్లి వారి కల్లాల రోడ్లులో ఏడు స్టాల్‌కు అనుమతులు మంజూరయ్యాయి. వీటి ద్వారా సుమారు రూ.15 లక్షల ముందుగుండు సామాగ్రి చోడవరం తదితర ప్రాంతాల నుండి తీసు కొచ్చి విక్రయాలు జరిపారు. ఒక్కొక్క స్టాలు సుమారు రూ.60 వేలు అనుమతుల కొరకు వసూ లు చేసినట్లు వ్యాపారస్తులు తెలిపారు. స్టాల్ ఏర్పాటుకు టెంట్ హౌస్ కాకుండా పక్క రేకులు షెడ్డు ఏర్పాటు చేయాలని పోలీసులు తెలపడంతో అదనంగా రూ.12 వేలు అదనంగా ఖర్చయిం దన్నారు. గతంలో ఉన్న మందు సామాగ్రి రేట్లు 40 శాతం పెరిగాయని పెరిగిన రేట్లతో పాటు అనుమతులకు అయ్యే ఖర్చు, రేకుల షెడ్డుకు ఖర్చు మొత్తంగా మందు గుండు సామాగ్రిపై వేయడంతో దీపావళి పటాసులు కొనేవారికి పెను భారంగా మారింది. చిన్నపిల్లలకు టపాసులు కొనలేమని చెప్పలేని తల్లిదండ్రులు గత్యంతరం లేక వ్యాపారస్తులు చెప్పిన రేటుకే కొనవలసిన పరిస్థితి నెలకొంది. నలుగురు ఉన్న కుటుంబసభ్యులకు చిన్న చిన్న మందు సామాగ్రి కోసం కనీసం రూ.3వేల నుంచి 5వేలు ఖర్చు పెట్టవలసిన పరిస్థితి నెలకొంది. కొన్న సామాగ్రి నాసిరకం కావడంతో ఎక్కువ మందుగుడి సామాగ్రి తుస్ మన్నదని బాధితులు వాపోతున్నారు. భవిష్యత్తు లోనైనా నాణ్యమైన మందుగుండు సామగ్రిని సరసమైన ధరలకు అందించడానికి ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## నవంబర్ 8న రాధాకృష్ణ మహోత్సవాలు

**తగరపువలస, అక్టోబర్ 25 ప్రభాతవార్త**

శ్రీ రాధా కృష్ణా మహోత్సవాలు నవంబర్ 8న భీమిలి బీచ్ పార్క్‌లో నిర్వహించడం జరుగుతుందనీ వైఎస్సార్ సిపి నాయకులు అక్కరమాని వెంక ట్రావు తెలిపారు. తగరపువలస దగ్గర వలందపేటలో ఉన్న ఆయన నివాసంలో నాయ కులు, కులపెద్దలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 8న కార్తీకపౌర్ణమి పురస్కరించుకుని భీమిలి బీచ్ వద్ద రాధాకృష్ణ మహోత్సవాలు జరపనున్నట్లు చెప్పారు. అయితే ఆరోజు చంద్రగ్రహణం ఉంటుంది కనుక గ్రహణం రాకుండా ముందుగానే ఈ ఉత్సవం జరుపుతామని తెలిపారు. దీనికి సంబంధించి త్వరలో గోడపత్రికను విడుదల చేస్తామని అన్నారు. ఇంకా ఈ సమావేశంలో నాయకులు మొల్లి లక్ష్మణరావు, యలమంచలి సూర్యనారాయణ, అక్కరమాని రామునాయుడు, మన్యాల సోంబాబు, పిట్టా వెంకట రమణ, పిట్టా సురేష్, పల్లా వెంకటరావు పాల్గొన్నారు.

## స్వాములకు అన్నదాన కార్యక్రమం

**తగరపువలస,అక్టోబర్ 25ప్రభాతవార్త**



తగరపువలస బంగ్లామెట్ట శ్రీ దుర్గాలమ్మ తల్లి అయ్యప్ప సేవ పీఠం దగ్గర ఆరవ రోజు అన్న దాన కార్యక్రమానికి భీమునిపట్నం ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చిరంజీవి ఎర్రబాల అనిల్ కుమార్ హాజరయ్యారు. అన్న దాన కార్యక్రమానికి గొలుసు అప్పలనాయుడు అండ్ సన్స్ విరాళం ఇచ్చినట్లు అయ్యప్ప సేవాపీఠం సభ్యులు తెలిపారు.

## రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

**చింతపల్లి(నర్సీపట్నం) అక్టోబర్ 25 ప్రభాతవార్త**



చింతపల్లి-జిమాడుగుల మండలాలను కలిపే లింకు రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, తాజంగి పంచాయితీని అనుకోని ఉన్న గొందిమెలిక గ్రామానికి చెందిన వంతల పరుశురాం అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఈ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేసినప్పటికీ ఆ పనులు చేపట్టిన గుత్తేదారుడు అరకొరగా పనులు పూర్తిచేసి చేతులు దులుపుకోవడంతో వాహన చోదకులు, పాదాచారులు ప్రత్యక్ష నరకం అనుభవిస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వంలోనైనా కనెక్టివిటీ రహదారుల నిర్మాణంలో భాగంగా ఈ రహదారి నిర్మాణం పూర్తవుతుందని భావించిన తమకు నిరాశే మిగిలిందన్నారు. ఈ మధ్యకాలంలో కురిసిన వర్షాలు కారణంగా రహదారి కోతకు గురై మరింత అధ్వానంగా మారడంతో రాకపోకలకు తీవ్ర అవరోధం ఏర్పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పాలకులు, సంబంధిత శాఖ జిల్లాస్థాయి ఉన్నతాధికారులు స్పందించి సుమారు కిలోమీటర్ మాత్రమే గల ఈ లింకు రహదారి నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చెయ్యాలని పరశురాం కోరారు.

## కుమడలో ఆగని పక్షవాతం విజృంభణ

### వైద్య నిపుణులను పంపించని వైసీపీ ప్రభుత్వం -జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించాలి : దారెల సర్పంచ్ పాండురంగ స్వామి డిమాండ్

**పాడేరు, అక్టోబర్25, ప్రభాతవార్త**



ముంచంగిపుట్టు మండలం మారుమూల కుమాడా గ్రామంలో మటన్ రాములమ్మ అనే మహిళ పక్షవాతానికి గురైందని తెలిసి డివిజన్ నాయకులు దారుల సర్పంచ్ పాండురంగ స్వామి పాడేరు జిల్లా ఆస్పత్రికి వెళ్లి ఆమెను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా పాండురంగ స్వామి విలేకరులతో మాట్లాడుతూ ఇదే గ్రామంలో సుమారు 18 మందికి పక్షవాతం రాగా అందులో 10 మరణించినట్లుగా ఎనిమిది మంది ఈ వ్యాధితో బాధ పడుతున్నట్లుగా గ్రామాన్ని సందర్శించిన ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సుభద్ర పత్రికల ద్వారా తెలియజేయడం జరిగిందన్నారు. మతం రాములమ్మ(58) అనే మహిళ ఉదయం 6గం. లకు పక్షవాత వ్యాధి బారిన పడిందన్నారు. ఆమెకు కుడి చేయి కుడి కాలు నోటివెంట మాట రావడం లేదు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆ గ్రామాన్ని సందర్శించిన అక్కడ వైద్య బృందాన్ని గాని వైద్య నిపుణులు గాని నేటికీ ఆగ్రామానికి వెళ్లకపోవడం వలన ఈ వ్యాధికి మరో మహిళ గురి కావలసి వచ్చిందన్నారు. వ్యాధి ఎలా సంభవిస్తుందో కనిపెట్టడానికి ఆ గ్రామంలో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించాల్సి ఉందని, ఇప్పటికే ఇటువంటి వ్యాధితో ఎంత మంది చనిపోయారని, ఆ వ్యాధి ఎలా సోకిందని కనిపెట్టాల్సిన అవసరం ఈ ప్రభుత్వంపై ఉందని, ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఇంకా ఎంతో మంది ఈ వ్యాధికి గురి కావాల్సిన పరిస్థితులు ఏర్పడతాయో అనే ఆందోళనలో గ్రామస్తులు ఉన్నారని, కావున తక్షణమే అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి దేని ద్వారా వ్యాధి సంభవిస్తుందో తెలుసుకొని దాన్ని నివారించే చర్యలను తీసుకోవాలని, దీనిపై అల్లూరి జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఆ గ్రామాన్ని ఆరోగ్యపరంగా కాపాడాల్సిన బాధ్యత ఉందని పాండురంగ స్వామి డిమాండ్ చేశారు. లేని యెడల టిడిపి తరఫున ఉద్యమిస్తామన్నారు. ప్రజలు వ్యాధిన బారిన పడుతున్న వారిని కాపాడాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందన్నారు. గిరిజన ప్రాంతంలో, శిశు మరణాలు ఒకవైపు పక్షవాత రోగులు ఇంకోవైపు పెరుగుతున్న ఏం చర్యలు తీసుకున్నారో సమాధానం చెప్పాల్సిన అవసరం ఈ ప్రభుత్వంపై ప్రభుత్వ అధికారులపై ఉందని పాండురంగస్వామి అన్నారు.

## పవిత్ర కార్తీక మాసోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**పాడేరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా, కేంద్రం పాడేరు పట్నంలో కొలువై ఉన్న ఆదిదేవుని మహామందిరం శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి దేవాలయంలో 26 అక్టోబర్ నుండి జరుగు పవిత్ర కార్తీక మాసోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆలయంలో ఆలయకమిటీ చైర్‌పర్సన్, పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, డా.తమర్భ నరసింగరావు దంపతులు ఆవిష్కరించారు. ఆలయ ప్రధాన అర్చకులు రామాం పోస్టర్ ఆలయధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు, కొట్టగుల్లి సుబ్బారావు, వైస్ ఎంపీపీ గంగాపూజారి శివ కుమార్, వైస్ సర్పంచ్ బూరెడ్డి రామానాయుడు తహశీల్దార్ వంజంగి త్రినాథరావు, మినుములు ప్రసాదరావు, మతం వెంకటరమణ, సూర్యనారాయణపడాల్, కొట్టగుల్లి అప్పారావు నాయుడు, కొట్టగుల్లి చిట్టినాయుడు మలంనాయుడు, వర్తక సంఘం పెద్దలు శివరాత్రి నాగేశ్వరరావు, డోకుపర్తి నూకఅప్పలరాజు, మధుమతి రాము, అర్జునరావు, పేరూరి రామకృష్ణ, గిరిజన ఉద్యోగులసంఘం పెద్దలు కిల్లో గంగన్న పధాల్, కుర్తాడరామారావు, ఆధ్యాత్మిక సేవబృంద సభ్యులు ఉప్పల వెంకటరత్నం, కొట్టగుల్లి రామారావు, దేశిది బాబురావు, పాలసి బాలన్న మాస్టర్, కొట్టగుల్లి పోతురాజు, దాసరి నాగు, కొట్టగుల్లి నాగేంద్ర, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## హామీ ఇచ్చిన రెండు రోజుల్లోనే సమస్య పరిష్కారం..

### ఉప ముఖ్యమంత్రి ముత్యాలనాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కాలనీ ప్రజలు

**మాడుగుల అక్టోబర్ 25 ప్రభాతవార్త**



ఏళ్ళకాలంగా కొలిక్కిరాని మోదమాంబ కాలనీ సమస్యలు పరిష్కారం వేగవంతం అవడం పట్ల ఆ కాలనీ ప్రజలు తీవ్ర ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల క్రితం ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా స్థానిక మోదమాంబ కాలనీలో పర్యటించారు. దీంట్లో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు ఏ విధంగా అందుతున్నాయి అని ఆరా తీయడంతో పాటు కాలనీలో నెలకొన్న సమస్యలపై స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కాలనీలో విద్యుత్, సీసీ రోడ్లు కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీ సమస్య ఉందని ఆయనకు ఈ ప్రాంత ప్రజలు వివరించారు. దీంతో ప్రమాదాలు సంభవించకుండా ముందు విద్యుత్ సమస్య పరిష్కరించాలని, ఇళ్లపై వేలాడుతున్న విద్యుత్ వైర్లను మార్పు చేయాలని, అవసరమైన చోట విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని దీనికి పూర్తి బాధ్యత తీసుకొని దగ్గర ఉండి సమస్య పరిష్కరించే పూర్తి బాధ్యత తీసుకోవాలని అవార్డు సభ్యుడు జవ్వాది వరహాలుకి అప్పగించి, ఆ శాఖ అధికా రులకు వెనువెంటనే ఈ పనులు జరగాలని ఆదేశించారు. దీంతో సోమవారం కాలనీలో ఏడు విద్యుత్ స్తంభాలను మార్పు చేశారు. మరోవైపు విద్యుత్ స్తంభాలు లేక అవస్థలు పడుతున్న ఇళ్లకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. దీంతో ఏళ్ళ కాలంగా అవస్థలు పడుతున్న ప్రజల అభ్యర్థనను పరిగణంలోకి తీసుకొని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకోవడంతో ఆయనకు మోద మాంబ కాలనీ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సీసీ రోడ్డు పనులు కూడా చేపెడితే ఎంతో ఆనందిస్తానని ఈ సందర్భంగా కాలనీ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.

## పాడి పశువుల సంక్షేమం పట్ల అప్రమత్తంగా ఉండండి

**మాడుగుల అక్టోబర్ 25 ప్రభాతవార్త**



పాడి పశువుల సంక్షేమం పట్ల వైద్యాధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మాడుగుల ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ వి.చిట్టి నాయుడు ఆదేశించారు. మంగళవారం మాడుగుల పశు వైద్యశాల కార్యాలయ ప్రాంగణంలో చీడికాడ మాడుగుల మండలాల పశువైద్యాధికారులు సిబ్బంది గోపాల మిత్రులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. ముఖ్యంగా 60 శాతం సబ్సిడీపై ప్రభుత్వం ఇస్తున్న పసుధాన గురించి రైతులకు తెలియజేయులన్నారు. అలాగే లంపి స్కిన్ వ్యాధి నిరోధక చర్యల్లో భాగంగా పశువులకు వ్యాధి నిరోధిక రకాలు వేయించుకునేందుకు రైతులను అప్రమత్తం చేయాలని చెప్పారు. అలాగే రైతులకు ఉపయోగపడే పశు మత్స్యదర్శిని మ్యాగజైన్ గురించి కూడా రైతులకు వివరించాలన్నారు. అలాగే పశువులకు అత్యాసర వైద్యశాల అందించేందుకు ఉపయోగపడే 1962 నెంబర్‌తో గల పశు సంచార అంబులెన్స్ గురించి కూడా రైతులకు తెలియజేయాలని సూచించారు. అన్ని గ్రామాల్లోనూ పశువులపై సర్వే నిర్వహించి వాటిలో గర్భ కోస వ్యాధులతో ఉన్న పశువులను గుర్తించాలని, పొడుగు వాపు వ్యాధుల గురించి ప్రధాన పరీక్షలు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. పశు వైద్య అధికారులు డాక్టర్ ఏ అరుణ్ కిరణ్, పి మణి లక్ష్మణ్, గాయత్రి దేవి, ఏసిహెచ్ గణేష్, ఏఈఓలు సత్యం వర్జిన్య పశు సంవర్ధక శాఖ సహాయకులు పాల్గొన్నారు.

## ఆర్ భీమవరంలో గడపగడపకు మన ప్రభుత్వం

**చోడవరం అక్టోబర్ 25 ప్రభాతవార్త**



చోడవరం నియోజకవర్గం పరిధిలోగల బుచ్చయ్యపేట మండలం ఆర్ భీమవరం గ్రామంలో ప్రభుత్వ నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పాల్గొని గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు ఏమేర చేరుతున్నాయి వాటిపై ప్రజా స్పందన ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పక్షపాతం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ అభివృద్ధి పనులు అందించడమే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ధ్యేయమని అన్నారు. గత మూడేళ్ల కాలంలో ప్రభుత్వం ద్వారా ప్రతి కుటుంబానికి అందిన ఆర్థిక సాయం వివరించారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రజా సంక్షేమమే ముందుకు సాగుతున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. అలాగే విశాఖ రాజధానికి ప్రతి ఒక్కరు మద్దతు ప్రకటించి ఉత్తరాంధ్ర అభివృద్ధికి సహకరించాలని కోరారు. సందర్భంగా ధర్మశ్రీకి గ్రామస్తులు ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్టుమానును తొలగించరు...

**ముంచంగిపుట్టు, అక్టోబర్ 25 ప్రభాతవార్త**



కిలగాడ మలుపువద్ద గత రెండు నెలల క్రితం భారీ వర్షాల కారణంగా భారీ మామిడి వృక్షం నడి రోడ్డు మీద కూలిపోయిన సంగతి తెలిసిందే. మొదటి రోజు మాత్రమే అధికారులు స్పందించి వాహనాలకు రాకపోకలు స్తంభించాయనీ మధ్యస్థంగా చెట్టును సగం వరకు తొలగించి ఆ తరువాత చెట్టును తొలగించటం మరచిన దాఖలున్నాయని దీనితో నిత్యం పాడేరు వైపు నుండి అటు జొలాపుట్టు ఒడిషా వరకు ప్రభుత్వ, ప్రైవేట్ వాహనాలు సర్వీస్ రద్దీగా ఉండడంతో రోడ్లుపై అడ్డంగా చెట్టుతో ద్విచక్ర వాహనం నలుగు చక్రాల బండ్లకు అంతరాయం ఏర్పడుతుందని ఎదుట వచ్చే వాహనాలకు ఏ మాత్రం దారి ఇచ్చే అవకాశం లేక వాహనదార్లు ఇబ్బందులకు గురివుతున్నారు. కనుక సంబంధిత అధికారులు స్పందించి వెంటనే రోడ్లుపై అడ్డంగా పడి ఉన్న చెట్టును తొలగించి వాహనాలు రాకపోకల సౌకర్యం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

## మెడికల్ క్యాంపుకు విశేష స్పందన

**నక్కపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త**



విశాఖపట్నం మెడికవర్ ఆసుపత్రి సారధ్యంలో మంగళవారం మండలంలోని గొడిచెర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపుకు విశేష స్పందన లభించింది. ఈ శిబిరాన్ని సర్పంచ్ అల్లు పార్వతి, ఎంపీటీసీ నీల్లుదేవిలు ప్రారంభించారు. అనంతరం రోగులకు అవసరమైన వైద్య పరీక్షలను వైద్యులు లక్ష్మీ గాయత్రి, తేజశ్వినిలు, గుండెకు సంబంధించిన వ్యాధులపై షుగర్, బీపీ, ఇసీజీ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరంలో వైకాపా నాయకులు అల్లు రమణ, నీట్ల గోవిందు, నల్లల రామకృష్ణలతో పాటు బొండా జ్యోతిబాబు, గొర్ల గణేష్, కొర్ని సూర్యారావు, గెడ్డమూరి రమణ, కుంచా చిన అప్పారావులు పాల్గొన్నారు.





**గడప గడపకు కార్యక్రమంలో మండలంలోని రాజయ్యపేట శివారు బోయపాడు గ్రామంలో మత్స్యకారుల మహిళలను కలుస్తూ వారి సమస్యలపై పరిష్కారానికి హామీ ఇస్తున్న ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఉన్న దృశ్యం.. చిన్నారులను, వికలాంగులను పలకరిస్తూ మనకి జగనన్న ఉన్నారు అని ధైర్యంగా ఉండండని అంటూ ఆనందంగా వారితో మాట్లాడారు. (నక్కపల్లి -ప్రభాతవార్త)**

# రూరల్ పోలీసులపై లొద్దపుట్టి గ్రామస్తుల దాడి

ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా), అక్టోబర్ 25 ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి లొద్దపుట్టి గ్రామంలో పోలీసులపై దాడి చేసిన సంఘటన చోటు చేసుకుంది. దీపావళి రోజు ఈ సంఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరం. వివరాల్లోకి వెళితే లొద్దపుట్టి గ్రామం నీలాద్రిపేటకు చెందిన దుర్గాశి పుష్ప అనే ఆమె ఇంటి పక్కన జగన్నాథపురం గ్రామస్తులు పాత గొడవలు నేపథ్యంలో ఘర్షణకు దిగారు. ఈ విషయమై రూరల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. పుష్ప కుమార్తె గర్భవతి కావడంతో ఆమెపై దాడి చేసి గాయపర్చిన ఎందుకు నిలువరించలేకపోయారని వీధికి చెందిన పెద్దలు మేరుగు నవీన్, కారంగి బాలరాజులపై గ్రామస్తులు సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి గైర్హాజరు కావడంతో పాటు ఆలస్యంగా రావడంతో గ్రామపెద్దలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో అక్కడి ఘర్షణ వాతావరణం చెలరేగడంతో రూరల్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. రూరల్ ఎస్సై కె.రామకృష్ణ, హెచ్‌సి బి.రామారావు సంఘటనా స్థలానికి వెళ్లారు. ఇదే సమయంలో హెచ్‌సి రామారావు గ్రామస్తుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడంతో ఒక్కసారిగా గ్రామస్తులు మండిపడ్డారు. దీంతోరామారావుపై దాడికి దిగారు. అక్కడే ఉన్న ఎస్సై రామకృష్ణ తేరుకుని చెల్లా చెదురు చేసే లోపు ఎస్సైపై కూడా దాడికి పాల్పడ్డారు. దీంతో దాడికి పాల్పడిన ఆశి వీరాస్వామి అనే వ్యక్తిని పోలీసు వాహనంలోకి ఎక్కించి తీసుకు వెళ్తుండగా కార్తీక వనభోజనాలునిమిత్తం అక్కడే ఉన్న మహిళలు జీపు మందు బైఠాయించారు. విషయం తెలుసుకున్న సిఐ డి.వి.వి.సతీష్‌కుమార్, టౌన్ ఎస్సై కె.గోవిందరావు, ఇతర పోలీస్‌సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అధిగమించి అదుపులోకి తీసుకు వచ్చారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తిని విడిచిపెట్టారు. దీంతో శాంతియుత వాతావరణం నెలకొంది. ఈ విషయమై రూరల్ ఎస్సై కె.రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ చిన్న సంఘటన జరిగిందని దాన్ని పెద్దగా ఊహించుకోవద్దని రెండు వర్గాలు గొడవ పడడంతో బైండోవర్ కేసులు నమోదు చేశామని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వైసీపీ కార్యకర్తకు గాయాలు

సంతబొమ్మాళి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం పలికలపేట గ్రామానికి చెందిన గణేష్‌కు రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయాలు తగిలాయి. ఈ ప్రమాదంలో గాయపడిన గణేష్‌కు హుటాహుటిన టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించి ప్రథమచికిత్స అందించారు. ఈ విషయం తెలుసుకున్న సంతబొమ్మాళి జెడ్పీటిసి పాల వసంతరెడ్డి ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రున్ని పరామర్శించి పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం మెడికవర్‌కు తరలించాలని వైద్యులకు ఆయన సూచించారు.

# పిల్లలకు సుచి రుచికరమైన భోజనం అందించాలి

సంతబొమ్మాళి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

పాఠశాలలో పిల్లలకు అందించే మధ్యాహ్న భోజనం సుచిగా రుచిగాకరమైన భోజనం అందించాలని ఎంపిడిఓ ఉమాసుందరి అన్నారు. మండలంలోని హెచ్ఎస్.పాఠశాలను ఆమె మంగళవారం తనిఖీ చేశారు. ముందుగా విద్యార్థుల హాజరు, వారి విద్యాప్రమాణాలను పరిశీలించారు. మంగళవారం మెనూ ప్రకారం వంట నిర్వాహకులు వంట చేశారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వండిన ఆహార పదార్థాల రుచులను పరిశీలించారు. పాఠశాల పరిసరాలను కూడా శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని హెచ్ఎంకు ఆదేశించారు. అలాగే స్థానిక సచివాలయంను ఎంపిడిఓ తనిఖీ చేశారు.

# ఘనంగా దీపావళి పండుగ

కంచిలి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

కంచిలి మండలంలో దీపావళి పండుగ ఘనంగా జరుపుకున్నారు. ఈ మండలంలో నివశిస్తున్న ఉత్తర భారతదేశానికి చెందిన వారు పలు దేవాలయాల్లో లక్ష్మిదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే కంచిలి మండల ప్రజలు కూడా లక్ష్మిదేవికి పూజలు చేస్తూ సాయంత్రం సమయాన దీపాలంకరణ చేసి మందుగుండు సామాగ్రి కాల్చి దీపావళి పండుగను ఘనంగా జరుపుకున్నారు.

# రాజపురంలో గడప గడపకు మన ప్రభుత్వం

కవిటి, అక్టోబర్ 25 ప్రభాతవార్త



కవిటి మండలం రాజపురం పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, వైఎస్సార్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్‌లు ప్రభుత్వ పథకాలను వివరించారు. కార్యక్రమంలో రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపిపిలు బోర పుష్ప, పైల దేవ దాసురెడ్డి, కడియాల ప్రకాష్, జెడ్పీటిసి ఉప్పాడ నారాయణమ్మ, సనపల జానకిరావు, సనపల కృష్ణా రావు, ఉప్పాడ రాజారెడ్డి, గిన్ని అశోక్, ఎస్.ఎన్.పాడి, ఆర్.చిట్టిబాబు, ఇసురు తులసీరాం, యలమం చిలి నీలయ్య, బెందాళం ఢిల్లీబాబు, తదితరులు పాల్గొన్నారు.

# శిలగాం రోడ్డులో వానరాల మృత్యువాత

కవిటి, అక్టోబర్ 25 ప్రభాతవార్త



కవిటి మండలం శిలగాంకు వెళ్లే రోడ్డులో జగనన్న కాలనీ సమీపంలో సుమారు 60 వరకు కోతుల మృతదేహాలు సంచలనం రేకెత్తించాయి. మృతదేహాల చుట్టూ మరికొన్ని కోతులు గుమి గూడడంతో చాలా వరకు స్థానికులు వెళ్లలేకపోయారు. తర్వాత కోతులను గుర్తించి ఒడిశా రాష్ట్రానికి చెందిన వ్యక్తులు ఇక్కడ పడివేసి ఉంటారని భావిస్తున్నారు. అక్కడ ఉన్న అపస్మారకస్థితిలో ఉన్న కోతులకు స్థానికులు ఆహారమందించారు. విద్యుదాఘాతానికి గురయ్యాయా లేక ఎవరైనా విషప్రయోగం చేశారా అన్న విషయం తెలియాల్సి ఉంది. అటవీశాఖ సిబ్బంది కోతుల మృతదేహాలను పరిశీలిస్తున్నారు.

# పాలకొండ మనం మోటార్స్‌లో ఘోర అగ్నిప్రమాదం




## సుమారు 50 లక్షల వరకు ఆస్తినష్టం

పాలకొండ, అక్టోబర్ 25 ప్రభాతవార్త

పాలకొండ పట్టణంలోని స్థానిక ఏలాం జంక్షన్ దరిలో వున్న ఎంపీరియర్ బై గ్రీవ్స్ మనం మోటార్ షోరూంలో సోమవారం అర్ధరాత్రి 2 గంటల సమయంలో ఘోర అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. దీపావళి సందర్భంగా ద్విచక్రవాహనాల అమ్మకాల కోసం భారీగా బ్యాటరీ బైక్‌లను కొనుగోలు చేసి షోరూంలో వుంచారు. అయితే అర్ధరాత్రి సమయంలో అకస్మాత్తుగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో బైక్‌లన్నీ అగ్నికి ఆహుతయ్యాయి. సమాచారం అందుకున్న పాలకొండ అగ్నిమాపక శాఖ సిబ్బంది మంటలను అదుపుచేసినా అప్పటికే జరగాల్సి న నష్టం జరిగిపోయింది. సుమారు 50 లక్షల రూపాయలు ఆస్తినష్టం వుంటుందని యాజమాన్యం చెబుతోంది. ప్రమాద సంఘటన తెలుసుకున్న పార్వతీపురం డిఎస్‌పి(ఇన్‌చార్జి డిఎస్‌పి) సుభాస్ షోరూం వద్దకు వచ్చి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు క్షుణ్ణంగా చేయాలని పాలకొండ పోలీస్ అధికారులను ఆదేశించారు. అయితే విద్యుత్ షార్ట్ సర్క్యూట్, లేక బ్యాటరీ హీట్ కారణంగా ప్రమాదం సంభవించవచ్చునన్న కోణంలో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. డిఎస్‌పి వెంట సిఐ కె.మురళీధర్, ఎస్ఐ బి.శివప్రసాద్‌లతో పాటు పోలీస్ సిబ్బంది వున్నారు. పాలకొండ పట్టణంలో ఇటువంటి భారీ అగ్నిప్రమాదం, భారీ నష్టం సంభవించడం ప్రప్రథమం కావడం విశేషం.

# రాష్ట్ర స్థాయి క్రీడల్లో రాణిస్తున్న గురుబిల్లి నిఖిల్

పాలకొండ, అక్టోబర్ 25 ప్రభాతవార్త



ఈనెల 21 నుండి 23వరకు జరిగిన ఆంధ్రప్రదేశ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో పాలకొండ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థి గురుబల్లి నిఖిల్ మరలా రాణించాడు. ఎన్‌కె.రాజపురం గ్రామానికి చెందిన నిఖిల్ 2 కిలోమీటర్ల పరుగుపందెలంలో మూడో స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ, ఎన్‌కెరాజపురం కౌన్సిలర్ ప్రతినిధి నీలాపు శ్రీనివాసరావు, ఐటిడిఎ డిపిఒ యమ్మల సతీష్‌కుమార్, విద్యాకమిటీ చైర్మన్ గురుబల్లి రవికుమార్‌ల చేతుల మీదుగా సర్టిఫికేట్, మెడల్‌ను అందజేసి అభినందించారు. అయితే నిఖిల్‌కు ఇదే రెండోసారి తృతీయ స్థానం రావడంపై ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ రాష్ట్రస్థాయింలో రాణిస్తున్న నిఖిల్ రాష్ట్రస్థాయిలో కాకుండా జాతీయ స్థాయిలో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. వ్యాయామ ఉపాధ్యాయురాలు ఎం.నిరీక్షణ, డి.లక్ష్మినారాయణ మంచి తర్ఫీదునిచ్చి ప్రోత్సహించడం పట్ల వారిని పలువురు అభినందించారు. అలాగే పాలకొండ దళిత సంఘ నేతలు బత్తిన మోహన్, భోగి విశ్వేశ్వరరావు, నల్లబారికి సురేష్, తందర వెంకటరమణలు నిఖిల్‌కు అభినందనలతో ముంచెత్తారు.

# గ్రహణం సందర్భంగా పలు ఆలయాలు మూసివేత

పాలకొండ, అక్టోబర్ 25 ప్రభాతవార్త

సంపూర్ణ సూర్యగ్రహణం కారణంగా పాలకొండ పట్టణంలోని పలు ఆలయాల తలుపులను దేవాదాయశాఖ అధికారులు, ఆలయ అర్చకులు మూసివేశారు. పాలకొండ ఆరాధ్యదైవం శ్రీ కోటదుర్గమ్మ ఆలయ తలు పులు ఆలయ అర్చకులు దార్లపూడి లక్ష్మీప్రసాద్‌శర్మ మూసిన అనం తరం మాట్లాడుతూ సుర్యగ్రహణం మంగళవారం సాయంత్రం 5.03 గంటల నుండి 6.33 గంటల వరకు సమయం వుంటుందన్నారు. స్వాతి నక్షత్రం, తులారాశివారు ఈ గ్రహణాన్ని చూడరాదని, గ్రహణ సమయం ముగిశాక శాంతి జరిపించుకుంటే మంచిదని లక్ష్మీప్రసాద్‌శర్మ వెల్లడించారు. గ్రహణ అనంతరం ఆలయ శుద్ధి కార్యక్రమం నిర్వహించి బుధవారం ఉదయం నుండి అమ్మవారి దర్శనాలకు అనుమతినిస్తామని ఆలయ ఇఒ వి.రాధాక్రిష్ణ తెలిపారు. అలాగే పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర ఆలయం, ఆంజనేయనగర్ కాశీవిశ్వేశ్వర ఆలయం సమూహంలో వున్న మూడు ఆలయాలు, ముధునూరు వారి వీధిలో వున్న శివాలయం, షిర్డీ సాయి మందిరాలు కూడా మూసి వేస్తున్నట్టు ఆయా ఆలయ అర్చకులు పేర్కొన్నారు.

# మన్యంలో మెరుగైన వైద్యసేవలు : డిఎంఅండ్‌హెచ్ఓ జగన్నాధరావు

సీతంపేట,అక్టోబర్ 25 ప్రభాతవార్త



ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫేమిలీ ఫిజిషియన్ పదఃకం ద్వారా మన్యంలో గిరిజనులకు మెరుగైన వైద్య సేవలందుతాయని పార్వతీపురం మన్యం జిల్లా వైద్యాశాఖాధికారి బి జగన్నాధరావు అన్నారు. మంగళ వారం సీతంపేట ఏజెన్సీలో పర్యటించిన ఆయన కుసిమి పిహెచ్‌సి పరిధిలోని కుడ్డపల్లి పంచాయతీ నిర్వహిస్తున్న ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమంపై పరిశీలించారు.ఈ సందర్భంగా మందులు అన్ని అందుబాటులో ఉంచుకోవాలన్నారు.ఈ పదఃకం ద్వారా మారుమూల గిరిజనులకు సైతం ఇంటి వద్దకే వైద్యసేవలు అందుబాటులోకి రానున్నట్లు పేర్కొన్నారు.ఈ పరిశీలనలో ఆయనతో పాటు వైద్య సిబ్బంది ఉన్నారు.

# సాయం కోసం అభ్యర్థన

మందస, అక్టోబర్ 25 ప్రభాతవార్త

ఆ తల్లి కష్టం పగవాడికి కూడా రాకూడదు. చక్కగా పెళ్లయి ఇద్దరు పిల్లలతో సంతోషంగా గడుస్తుంటే క్యాన్సర్ మహమ్మారి తన భర్తను దూరం చేసింది. వివరాల్లోకి వెళితే మందస మండలం సొండిపూడి గ్రామానికి చెందిన దడ్డ ప్రశాంత్‌ది నిరుపేద దళిత కుటుంబం. తల్లి విజయ రోజు వారి కూలి పనులు చేసుకుంటూ కుమారుడిని పీజీ వరకు చదివించింది. ఈ తరుణంలో అబ్బాయి ప్రశాంత్ హైదరాబాద్‌లో ఇండియన్ బిజినెస్ కళాశాలలో ఉద్యోగం సంపాదించాడు. సుఖసంతోషాలతో ఉన్న ఈ కుటుంబంలో ప్రశాంత్‌కి రెండు కిడ్నీలు పాడయ్యాయని ఇటీవల వైద్య పరీక్షలో తేలింది. తల్లి మనసు తల్లడిల్లిపోయి సాయం కోసం అభ్యర్థన చేస్తుంది. కొన్ని అనివార్య కారణాల వల్ల ఆరోగ్యశ్రీ వర్తించదు విషయం తెలుసుకున్న ప్రముఖ సామాజికవేత్త మన్యాల శ్రీను విజయ కుటుంబానికి 25వేల రూపాయల ఆర్థిక సాయం చేశారు.ప్రశాంత్ పరిస్థితిని చూసి ప్రతి ఒక్కరి మనసు తల్లడిల్లిపోతుంది. ఈ తరుణంలో తన మేనత్త గేదెల సుశీల ఒక కిడ్నీ దానం చేయడానికి ముందుకు వచ్చారు. కిడ్నీ మార్పిడి ఆపరేషన్ కొరకు సుమారు 13లక్షలు ఖర్చు అవుతుందని డాక్టర్లు వెల్లడించారు. ఏం చేయాలోతెలియని పరిస్థితుల్లో తల్లి విజయ తల్లడిల్లిపోతుంది.

# అనుమతులు లేని మందుగుండు సామగ్రిని పట్టుకున్న ఎస్సై

కొత్తూరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త

దీపావళి పండగ రోజున ఎటువంటి అనుమతులు లేకుండా వేలాది రూపాయల విలువ కలిగిన మందుగుండు సామాగ్రిని కొత్తూరు ఎస్సై మురపాక గోవింద తన సిబ్బంది సాయంతో పట్టుకున్న ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. కొత్తూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలానికి చెందిన పారాపురం, కొత్తూరు గ్రామాలకు చెందిన ఇరువురు సొంత అన్నదమ్ములైన పొట్నూరు నాగభూషణరావు, దుర్గారావులు కలిసి రూ.13,390ల విలువ గల అనుముతులు లేని మందుగుండు సామాగ్రిని సరిహద్దు రాష్ట్రం ఒడిశా హద్దుబంగి ప్రాంతం నుంచి కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయిస్తుండగా రహస్య సమాచారంతో తన సిబ్బందిని తోడుగా తీసుకు వెళ్లి ఆర్టీసీ కాంప్లెక్స్ పక్కనే ఉన్న నాగభూషణరావు పాన్‌షాపును ఎస్సై తనిఖీలు చేపట్టగా మందుగుండు సామాగ్రి పట్టుబడినట్లు ఎస్సై ఎం.గోవింద విలేకర్లకు తెలిపారు. మానవ ప్రాణాలకు హానితో పాటు నిత్యం రద్దీగా ఉంటూ ప్రజల నివాస యోగ్యమైన ప్రాంతాల్లో పేలుడు పదార్థాల నిల్వలు ఉంచడం చట్టరీత్యా నేరం కావడంతో ఇరువురిపై చర్యలు తప్పవన్నారు. అనంతరం పట్టుబడిన మందుగుండు సామాగ్రిని అదుపులోకి తీసుకుని సీజ్ చేసి అన్నదమ్ముల్దిరిపై ఎస్సై ఎం.గోవింద కేసు నమోదు చేశారు. ఎస్సై వెంట కానిస్టేబుళ్లు రాంప్రసాద్, తిరుపతిరావులు కూడా ఉన్నారు.

# 31న బియ్యం వేలం



పాతపట్నం, అక్టోబర్ 25 ప్రభాతవార్త

2021 డిసెంబర్ 29న కొరసవాడ గ్రామానికి చెందిన కర్రి వెంకటరావు తండ్రి గవరయ్య ఇంటి వద్ద అక్రమంగా నిల్వ చేసిన 5,925 కిలోల పిడిఎస్ బియ్యాన్ని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ సీజ్ చేసిన సంగతి పాఠకులకు తెల్సిందే. అయితే సీజ్ చేసిన పీడిఎస్ బియ్యా న్ని ఈ నెల 31వ తేదీన మండలంలోని కొరసవాడ గ్రామంలో గల శ్రీవరలక్ష్మి మోడ్రన్ రైస్ మిల్లు ప్రాంగణంలో బహిరంగ వేలం వేస్తున్నట్లు పాతపట్నం తహశీల్దార్ కె.రవిచంద్ర పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు జరగబోయే ఈ బహిరంగ వేలం పాటలో పాల్గొనదలచినవారు ఈ నెల 31వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు కొరసవాడలో గల శ్రీవరలక్ష్మి మోడరన్ రైస్ మిల్ ప్రాంగణానికి చేరుకోవాలన్నారు. మండలంలో ఏ గ్రామ ప్రజలైనా వేలం పాటలో పాల్గొనవచ్చునని అన్నారు.

# మండలంలో ఉపాధ్యాయులకు శిక్షణ



మెళియాపుట్టి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

సమగ్రశిక్ష శ్రీకాకుళం మరియు జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల ప్రాప్తికి మెళియాపుట్టి మండలంలో ప్రాథమిక తరగతులు (మూడు నుంచి ఐదు తరగతులు) బోధిస్తున్న ఉపాధ్యాయులకు నాలుగురోజులు టిఎఆర్ఎల్ (టీచింగ్ ఎట్ రైట్ లెవల్) శిక్షణ కార్యక్రమంను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మెళియాపుట్టిలో ప్రారంభమైంది. ఈ కార్య క్రమంలోకోర్సు డైరెక్టర్‌గా మండల విద్యాశాఖ అధికారి దేవేంద్రరావు, కోర్సు కోఆర్డినేటర్‌గా స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యు.గణపతిరావు, డిఆర్‌పిలుగా ఎన్.వి.ఎల్.నరసింహం, టి.సీతారామస్వామి ఆచారి, యల్ల జయరాం, ఎన్.సవరయ్యలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలో గల మూడు నుంచి ఐదు తరగతులు బోధిస్తున్న ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ఈ నెల 28వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు జరుగుతుంది.

# శిథిల భవనంలో విధులు

గార, అక్టోబర్ 25 ప్రభాతవార్త

మండల వ్యవస్థ ఏర్పాటు అయిన నుంచి గార మండల ప్రధాన కేంద్రంలో అప్పట్లో తహశీల్దార్ కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ఈ కార్యాలయం చాలీ చాలని వసతి తోనే పరిపాలన జరుగుతుంది. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2 కోట్లు రూపాయల వ్యయంతో తహశీల్దార్ మండల అభివృద్ధి కార్యాలయం నిర్మించడం జరిగింది. అయితే అప్పటి నుంచి ఈ భవనాల పని ఆగిపోయింది. ఇటీవల ఆ పనులు పూర్తి చేసి గత నెలలో రెవెన్యూమంత్రి ధర్మాన ప్రసాదరావు చేతుల మీదుగా ప్రారంభమైంది. కాని ఇప్పటి వరకు అవి ఉపయోగానికి నోచుకోలేదు. దీంతో నిత్యం ఇరుకు ప్రదేశంలో ఉన్న తహ శీల్దార్ కార్యాలయానికి వచ్చే అర్జీదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఈ కార్యాలయాలు ఉపయోగానికి తీసుకు రావాలని ప్రజలు కోరుతున్నారు.

# నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్‌లో సత్తా చాటిన శ్రీచైతన్య విద్యార్థులు

రాజాం, అక్టోబర్ 25 ప్రభాతవార్త



స్థానిక శ్రీచైతన్య పాఠశాలలో క్యాట్ ఒలింపియాడ్ పరీక్షలో 225 మంది విద్యార్థులు పాల్గొనగా 99 మంది విద్యార్థులు మొదటి లెవెల్లో ఉత్తీర్ణులై సెకండ్ లెవల్ పరీక్షకు అర్హత సాధించారు. మ్యాథ్స్ అసెస్మెంట్ టెస్‌లో 45 మంది, ఫిజిక్స్ అసెస్మెంట్ టెస్ట్‌లో 26 మంది, కెమిస్ట్రీ అసెస్మెంట్ టెస్ట్‌లో 28 మంది విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. శ్రీచైతన్య కరికుల అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన ఈ విజయానికి కారణ మని విజయనగరం జిల్లా రీజనల్ అధికారి వి.శ్రీనివాస్ తెలిపారు.పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ మాట్లా డుతూ అబ్జెక్టివ్ టెస్ట్ సాధన వీటికి దోహదపడిందన్నారు. అర్హులైన విద్యార్థులను కోఆర్డినేటర్ బాలరాజు, డీన్‌లు హరి, శ్రీనివాస్,సురేంద్ర, ఎఓ ఎల్లంనాయుడు, వైస్ ప్రిన్సిపాల్ మాలతీ రాజు, ఉపాధ్యాయులు అభినందించారు.

# గోవిందపురంలో ఉచిత వైద్యశిబిరం



సంతబొమ్మాళి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం, గోవిందపురం గ్రామసచివాలయంలో మంగళవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో దండుగోపాలపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ అజయ్‌కుమార్, 104 డాక్టర్ అలేఖ్య ఆధ్వర్యంలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ప్రోగ్రామ్‌లో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ రెయ్యి రామిరెడ్డి, వడ్డివాడ సర్పంచ్ గూట్ల మల్లేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ఎస్.ఢిల్లేశ్వరరావు,వైసిపి నాయకులు రెయ్యి ప్రసాదరావు, ఎంఎల్‌హెచ్ పి.శాంతి, పిహెచ్‌ఎన్ అన్నపూర్ణ, ఇఓ ప్రసాద్, హెచ్ఎస్ గణేష్, ఎఎన్ఎం హేమలత, ఆశ జయలక్ష్మి, మానస, లక్ష్మి పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years

# టీచింగ్ ఎట్‌ది రైట్ లెవెల్ మండలస్థాయి శిక్షణ కార్యక్రమం

సోంపేట, అక్టోబర్ 25 ప్రభాతవార్త



సోంపేట ఎపి మోడల్ స్కూల్‌లో టిఎఆర్ఎల్ మండలస్థాయి నాలుగురోజుల శిక్షణ కార్యక్రమంలో మొదట రోజులో భాగంగా సోంపేట మండలంలో 3, 4, 5 తరగతుల ప్రాథమిక పాఠశాలల నుంచి తెలుగు, గణితం బోధిస్తున్న ఒక ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయురాలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి, కోర్సు డైరెక్టర్ ఎస్.జోరాడు పేర్కొన్నారు. రిసోర్సు పర్సన్‌లుగా ఎం.సునీత, బి.వెంకటేష్, కె.శోభారాణి వ్యవహరించారు. స్థానిక ఎపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చిన్నాజీవర్మ పాల్గొన్నారు.

# సూర్యగ్రహణంపై ప్రజల్లో ఉన్న అపోహలు తొలగాలి



సోంపేట, అక్టోబర్ 25 ప్రభాతవార్త

సోంపేట మండలంలోని ఎర్రముక్కాం గ్రామానికి చెందిన మత్స్యకారులు, చదువుకు దూరమై చేపల వేటను నమ్ముకున్న మత్స్యకారులు సూర్యగ్రహణంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగిస్తూ సూర్యగ్రహణం ప్రారంభమైన మరుక్షణమే సముద్రం ఒడ్డున ఆహార పానీయాలు సేవించి సైన్స్‌పైన నమ్మకాన్ని ఉంచాలని, అలాగే భారతదేశ శాస్త్రవేత్తలు యొక్క కృషిని ప్రజలందరూ గుర్తించాలని, మూఢనమ్మకాలతో అంధకారంలోకి వెళ్లకూడదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వరచండిమాత ఫీషరీస్ అసోసియేషన్ సభ్యులు రట్టి కూర్మారావు, చీకటి పాపారావు, గోవింద మేఘనాథం, కోనేటి జగన్, బైపల్లి బాబూరావు, సూరాడ మురళి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి కళ్లల్లో ఆనందం నింపిన పూర్వ విద్యార్థులు

కంచిలి, అక్టోబర్ 25 ప్రభాతవార్త



కంచిలి మండలం ఎంఎస్‌పల్లి గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థులు ఓ చిన్నారికి ఆర్థికసాయం చేస్తూ దీపావళి పండగ రోజున ఆనందాన్ని నింపారు. దీంతో ఆ విద్యార్థులను ప్రతి ఒక్కరు అభినందించారు. కంచిలి మండలం బొగాబెణి గ్రామానికి చెందిన గుడియా పద్మినికి ఇసకలపాలెం గ్రామానికి చెందిన భువనేశ్వర్‌తో వివాహం జరిగింది. వారిద్దరికి బిడ్డ పుట్టిన తర్వాత తల్లి అనారోగ్యంతో మృతి చెందింది. అప్పటికే చిన్నారి జ్యోతి సంవత్సరం నిండకుండానే తండ్రికి వేరే అమ్మాయితో వివాహం జరగడంతో పిల్ల బాధ్యతలను వారి అమ్మమ్మ, మేనమామలు తీసుకున్నారు. ఈ విషయాన్ని ఎంఎస్‌పల్లి పూర్వవిద్యార్థులు ఆనోటా, ఈనోటా విని దీపావళి పండగ రోజున చిన్నారి జ్యోతి మేనమామకు 20వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. అంతేగాక ఇప్పటికే పూర్వవిద్యార్థులు ఎన్నో సేవా కార్యక్రమాలతో అందరినోటా ప్రశంసలు అందుకుంటున్నారు. చిన్నారి జ్యోతికి గ్రామంలో చాలా మంది కూడా ఆర్థికసాయం అందజేసి ఉన్నారు.

# నాడు-నేడు పనులు పరిశీలించిన ఎంపిపి



కంచిలి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

కంచిలి మండలం జూనియర్ కాలేజీ వద్ద నాడు-నేడు పనులను ఎంపిపి పైల దేవదాసురెడ్డి పరిశీలించారు. నాడునేడులో భాగంగా జూనియర్ కళాశాలకు ప్రహారీగోడతో పాటు అదనపు గదులను మంజూరు చేశారు. ఈ పనులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

# స్థిరాస్తుల్లో కుటుంబ కలహాలు పెట్టొద్దు

కోటబొమ్మాళి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

ఎవరి స్వాధీనంలో పూర్తి పత్రాలు కలిగి ఉన్న ఆస్తులపై వారికే పూర్తి హక్కు కలిగి ఉంటారని అటువంటి స్థిరాస్తులకు కుటుంబ కలహాలు సృష్టించవద్దని కొత్తపేట పంచాయతీకి చెందిన దాట్ల పేరనాయుడు, దాట్ల జోగారావులు అన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు విలేకర్లతో మాట్లాడుతూ కొత్తపేట పరిధిలోని సర్వే నెంబరు 75/1లో ఎకరా 8 సెంట్లు, 100/1ఎలో 0.40 సెంట్లు, 275/16ఎలో 275/18ఎలో 1.83 సెంట్లు, కిష్టిపురం పంచాయతీ పరిధిలోసర్వే నెంబరు 275/18ఎలో 0.09 సెంట్లు భూమి ఉమ్మడి ఆస్తిగా మాకు 2005 సంవత్సరంలో మా తండ్రి ఎర్రన్నాయుడు నుంచి దాఖలు పడిరరని తెలిపారు. ఈ ఆస్తులపై కుటుంబ కలహాలు సృష్టిస్తున్నారని, రెవెన్యూ పరంగా అన్ని హక్కులు తమకు ఉన్నాయని ఈ ఆస్తులు క్రయ విక్రయాల విషయంలో ఎవరు తలదూర్చినా తాము చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

# ఆధార్ మొబైల్‌క్యాంపులు వినియోగించుకోండి

కంచిలి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

కంచిలి మండలంలో నేటి నుంచి ప్రారంభమవుతున్న ఆధార్ మొబైల్ కేంద్రాలను ఉపయోగించుకోవాలని ఎంపిపి పైల దేవదాసురెడ్డి కోరారు. ఎస్ఆర్‌సిపురం, పురుషోత్తపురం, కొక్కిలిపుట్టుగ పంచాయతీల్లో ఆధార్ కేంద్రాలు ప్రారంభబడతాయని గత పది సంవత్సరాల్లో ఆధార్ అప్‌డేట్ చేయని వారు ప్రతిఒక్కరు తప్పకుండా ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలకు ఈ ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి అన్నారు. ఎంఇఓ శివరాంప్రసాద్, జెడ్పీటిసి ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు పాల్గొన్నారు.

# జగనన్న పథకాలతో పేదరికం నిర్మూలన : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ఎల్ఎన్‌పేట,అక్టోబర్ 25,ప్రభాతవార్త



పేదరికం నిర్మూలనే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికీ చేరాయని, దళారులు లేకుండా నేరుగా లబ్ధిదారునికే అందుతున్నాయని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని మంగళవారం కోవిలాం పంచాయితీ బొర్రమాంబపురం గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల ముఖాల్లో చిరునవ్వు చూడాలన్నదే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారరని గత పాలకుల హయాంలో ప్రభుత్వ పథకాలు మంజూరు కావాలంటే మండల కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడా పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో ఎంపీపి రెడ్డి జ్యోతిలక్ష్మి, ప్రతినిధి రామారావు, జడ్పీటీసీ కిలారి త్రినాధులు,మండల కన్వీనర్ పెనుమజ్జి విష్ణు, తహశీల్దార్ సత్యన్నారాయణ, సర్పంచ్‌లు జి.యోగేశ్వరరావు, బలగ గోవిందరావు, ముద్దాడ లక్ష్మణరావు, జి.కోటేశ్వరరావు, ఎపిటిసి ప్రతినిధులు లోచర్ల మల్లేశ్వరరావు, టి.శోభన్, కొల్లరాము, ద్రోనాద్రి అర్జునరావు, జగదీష్ పాల్గొన్నారు.


## షార్టు టెండర్ నోటీసు

**విషయం:** ఇచ్ఛాపురం పురపాలక సంఘములో జనరల్ నిధుల, 14వ ఆర్థిక సంఘ మరియు GGMP పనుల గూర్చి టెండర్లు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ఈ క్రింది విధముగా పిలువబడుచున్నవి.

**టెండర్ నోటీసు నెంబర్ 58/2017-18/ఇ 1 తేదీ 25.10.2022**

| | |
|---|---|
| మొత్తం పనులు సంఖ్య | : **14 (సాధారణ నిధులు) (రెండవ పిలుపు)** |
| అంచనా విలువ రూ. | : **4.93 లక్షలు** |
| మొత్తం పనులు సంఖ్య | : **2** (14th FC) **(నాల్గవ పిలుపు)** |
| అంచనా విలువ రూ. | : **40.00 లక్షలు** |
| మొత్తం పనులు సంఖ్య | : **1** (GGMP) |
| అంచనా విలువ రూ. | : **10.00 లక్షలు** |
| బిడ్ డౌన్ లోడింగ్ ప్రారంభం: | **తేదీ 26-10-2022 ది సాయంత్రం 5 గంటలకు** |
| బిడ్ క్లోజింగ్ | : **తేదీ 02-11-2022 దీ సాయంత్రం 3 గంటలకు వరకు** |
| బిడ్ రీసేవ్ ఆఖరు | : **తేదీ 02-11-2022 దీ సాయంత్రం 4 గంటలకు వరకు.** |
| బిడ్ ప్రైస్ ఓపెనింగ్ | : **తేదీ 02-11-2022 దీ సాయంత్రం 5 గంటలకు వరకు** |

మిగిలిన వివరములకు **https: www.e-procurement.gov.in** నందు చూడగలరు. మరియు ఫోను నెంబర్ **08947-231176** మరియు సెల్ నెం.**9640574201.**

సం/- కమీషనర్
ఇచ్ఛాపురం పురపాలక సంఘము

## 43 కోట్లుతో ఉపాధి పనులు గుర్తించండి

బొబ్బిలి, అక్టోబర్ 25 ప్రభాతవార్త



రూ 43కోట్లుతో పనులు గుర్తించాలని ఎంపిడిఓ అల్లు బాస్కరరావు ఆదేశించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 43 కోట్లు రూపాయులుతో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులు గుర్తించాలని బొబ్బిలి ఎంపిడిఓ ఉపాధి హామీ ఎపిఓలు జనార్ధన .ఇంజనీరింగ్ అసిస్టెంట్ శ్రీకాంత్‌లతో పాటు బలిజిపేట ఎపిఒ క్రిరి కేశవరావును పనులు నిర్వహణ తదితర అంశాలపై తెలియజేసారు. 23-24 సంవత్సరాలకు ఈ పనులు చేయాలని అన్నారు. బొబ్బిలి మండలం మొదటగా పనులపై సోషల్‌ఆడిట్ జరుగుతుందని. అనంతరం బలిజిపేట మండలంకు సోషల్ ఆడిట్ నిర్వహిస్తారని అన్నారు. దీనిపై రికార్డులు అన్ని సక్రమంగా నిర్వహించాలని అన్నారు. ఆడిట్‌వారు అడిగిన ప్రతీ రికార్డు పరిశీలించాలని అన్నారు. పనులు గుర్తించడంలో స్థానిక సర్పంచ్‌లతో గ్రామ సభలు నిర్వాహించాలని అన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజావిష్కరణకు నడుంబిగించిన పశువైద్య విద్యార్థులు

గరివిడి, అక్టోబర్ 25 ప్రభాతవార్త



ప్లాస్టిక్ రహిత సమాజమే ధ్యేయంగా, పర్యావరణ పరిరక్షణే ఆశయంగా గరివిడి పశువైద్య విద్యార్థులు పురోగమిస్త ప్లాస్టిక్ వస్తువులు ప్లాస్టిక్ సంచులు ఏరివేతకు నడుంబిగించారు. ప్లాస్టిక్ రహిత సమాజావిష్కరణను ఒక ఉద్యమంలా ఆ విద్యార్థులు చేపట్టి చూపరులను ప్రభావితం చేస్తున్నారు. ప్రతీ విద్యార్థి పర్యావరణ సమతుల్యతకు తమవంతు కృషిలో భాగంగా పశువైద్య కళాకళాల ప్రాంగణంలో ప్లాస్టిక్ నిర్మూలనకు శ్రీకారం చుట్టారు. క్లీన్ ఇండియా -2.0 కార్యక్రమానికి కొత్తరూఉ తీసుకొచ్చే విధంగా అరవై కిలోల పైబడి ప్లాస్టిక్ వస్తువులు, సంచులు, పరికరాలు ఏరి ఇతర విద్యార్థిలోకానికి స్ఫూర్తి నింపారు. దేశ ప్రదాని నరేంద్రమోడి ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 1 నుంచ 30 వరకు సాగే ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గరివిడి పశువైద్య విద్యార్థులు ఒక ఉద్యమంలా ఈ కార్యక్రమాన్ని చేపట్టి శభాష్ అనిపించుకుంటున్నారు. వైద్యవిద్యార్థులో విద్యకే పరిమితం అవుతారన్న ప్రచారాన్ని తిప్పికొట్టే విధంగా విద్యార్థులు చేయి చేయి కలిపి ప్లాస్టిక్ శతశాతం నిర్మూలనకు పాటుపడటం ఎంతైనా అబినందనీయం. ప్రశంసనీయం. కళాశాల అసోసియేషట్ డీన్ చంగల్వ రాయలు నేతృత్వంలో కళాశాల అదిపతి డాక్టర్ డి.శ్రీనివాసకుమార్ పర్యవేక్షణలో ఎన్.ఎస్.ఎస్.పి.ఒ డాక్టర్ బి.ప్రకాష్ అకడమిక్ అధికారి ఎం.మురళీధర్, విద్యార్థి వ్యవహారాల అధికారి టి. ప్రసాదరావుల ఆధ్వర య్యంలో విద్యార్థులు ఈ కార్యక్రమం చేపట్టి అధికారులు మన్ననలను పొందారు.

## పిల్లల రక్షణ కోసం స్కూల్‌లో ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు

శృంగవరపుకోట, అక్టోబర్ 25 ప్రభాతవార్త




మహిళల రక్షణ కోసం ఇప్పటికే అనేక చట్టాలు అమలు చేశారు. అయినప్పటికీ మహిళలు పట్ల వేదింపులు, అత్యాచారాలు, అఘాయిత్యాలు ఆగడం లేదు. అంతేకాకుండా అభం శుభం ఎరుగని చిన్ని పిల్లలు సైతం అత్యాచారాలకు గురవుతున్నారు. ఈ మేరకు స్కూల్‌లో పిల్లలపై లైంగిక వేదింపులు నివారణకు ఇటీవలే సుప్రీంకోర్టు, హైకోర్టు జువెనైల్ జస్టిస్ కమిటీ నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. స్కూల్‌లో లైంగిక వేదింపులు, ఫోక్స్ చట్టంపై పిల్లల్లో అవగాహన కల్పించాలని విద్యాశాఖ కఠిన చర్యలు చేపట్టింది. ఈ మేరకు ప్రాంతీయ జాయిటంట్ డైరెక్టర్లు, జిల్లా విద్యాశాఖాధికారులను ఆదేశించింది. రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ఇందుకు సంబంధించి పోస్టర్లు, ఫిర్యాదుల బాక్స్‌లను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ముఖ్యంగా విద్యార్థులందరికీ కనిపించేలా పోస్టర్లు ఏర్పాటు చేయాలని అలాగే ఫిర్యాదుల బాక్స్‌ను పాఠశాల ప్రదానోపాధ్యాయులు గది వెలుపల ఉంచాలని సూచించారు.

### సూచనలు, నిబంధనలు

పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫిర్యాదు బాక్స్‌ను మండల విద్యాధికారి, ఇతరశాఖలు అధికారులు సమక్షంలో పోలీస్ మహిళా సిబ్బంది, ఎ.ఎన్.ఎంలు ప్రతీ 15 రోజులకు ఒకసారి ఫిర్యాదు పెట్టెను తెరచి అందులో ఉన్న ఫిర్యాదులను చదవాలి. అయితే ఫిర్యాదులను మాత్రం ఫిర్యాదుదారుల వివరాలను ఏ విధంగాను బహిర్గతం చేయకూడదు. అంతా గోప్యంగా ఉంచాలి. ఫిర్యాదుకు సంబందించి ఎంఇఒలు, డిఇఒలకు రెగ్యులర్‌గా రిపోర్ట్ పంపించాలి. డిఇఒ ప్రతీ నెల 1,15వ తేదీల్లో ఎస్,సిఇ ఆర్టీ డైరెక్టర్‌కు నివేదిక అందించాలి. ఇప్పటికే ప్రతీ పాఠశాలలో ఫిర్యాదుల బాక్స్‌లను ఏర్పాటు చేశారు. పిల్లల రక్షణ, లైంగిక వేదింపులు నివారణకు చాలా వరకు అరికట్టవచ్చు.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి

బొండపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త



మండలంలోని అంబటివలస గ్రామం వద్ద జాతీయ రహదారిపై మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి లారీ ఢీ కొనగా అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. సంఘటనకు సంబందించి ఎస్.ఐ ఎస్.రవి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నెల్లిమర్ల మండలం అదే గ్రామానికి చెందిన కాటగాని రాము (22) బందువులు ఇంటికింకి తన ద్విచక్ర వాహనంపై వెళ్ళి తిరిగి స్వగ్రామం వెళుతుండగా ఎదురుగా విజయనగరం వైపు నుంచి వస్తున్న లారీ బలంగా ఢీ కొట్టిందన్నారు. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలై రక్తస్రావం అయిన రాము అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య ఆరు నెలలు వయస్సు ఉన్న కుమారుడు ఉన్నట్లు చెప్పారు. కుటుంబానికి ఆధారమైన వ్యక్తి మృతి చెందడంతో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. శవాన్ని పంచనామా నిమిత్తం గజపతినగరంలోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించి పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి కృషి

**'ప్రసాదం' పథకంలో రామతీర్థం అభివృద్ధి - రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన**

నెల్లిమర్ల, అక్టోబరు 25 ప్రభాతవార్త



రాష్ట్రంలో ప్రధాన పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి వైసిపి ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు వెల్లడించారు. టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్గా ప్రమాణం చేసి ఏడాది పూర్తయిన సందర్భంగా నెల్లిమర్లలో డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకట రమణ స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రేగాన కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం కేకును డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ రేగాన కు తినిపించారు. ఈ సందర్భంగా రేగాన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ప్రధానంగా విజయనగరం జిల్లాలోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతాలైన రామతీర్థం, తాటిపూడి, సాలూరు, గోవిందపురం తదితర ప్రాంతాల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ప్రసిద్ధ పుణ్య క్షేత్రం, పర్యాటక కేంద్రం రామతీర్థం కేంద్ర ప్రభుత్వ 'ప్రసాదం' పథకంలోను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు నిధుల కోసం ఇప్పటికే కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డికి అందజేసినట్లు తెలిపారు. త్వరలో వాటికి సంబంధించిన నిధుల మంజూరు ఉత్తర్వులు విడుదల అవుతాయని అన్నారు. తనకు కార్పొరేషన్ డైరెక్టర్‌గా అవకాశం ఇచ్చిన సిఎం జగన్‌మోహనరెడ్డికి, ప్రస్తుత విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ, జెడ్పిచైర్మన్ చిన్న శ్రీను,ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు, ఎంఎల్సి డాక్టర్ సురేష్ బాబులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వెల్లడించారు. డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, వైసిపి నాయకులు పతివాడ రమణ, సంచాన శ్రీనివాసరావు, గొల్ల సూర్యారావు పాల్గొన్నారు.

## నియోజకవర్గానికి దేశం నేత ఎవరు

గజపతినగరం, అక్టోబర్ 25 ప్రభాతవార్త



గజపతినగరం నియోజక వర్గంలో తెలుగుదేశంపార్టీకి నేత ఎవరంటూ కార్యకర్తలందరూ అయోమయానికి గురవుతున్నారని పార్టీ సీనియర్ నేత పి.వి.వి.గోపాలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక కళ్యాణమండపంలో మంగళవారం జరిగిన పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పార్టీ ఇన్‌ఛార్జిగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కె.ఎ.నాయుడు ఒకవైపు, రాష్ట్ర పార్టీనేతగా కరణం శివరామకృష్ణ మరోవైపు నియోజకవర్గంలో కార్యక్రమాలు నిర్వహించడం శోచనీయమని అన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షుడికి సైతం తెలియని పార్టీ నేతకు ఈ సంగతి తెలియదా? కార్యకర్తలను అయోమయానికి గురి చేయడం వారికి న్యాయమా? అని ఆయన ప్రశ్నించారు. ఎవరికి వారు చూసీచూడనట్లు వ్యవహరించి తగాదాలు సృష్టించడం బాధ్యమా అని ప్రశ్నించారు. ఈ సమావేశానికి మండల పార్టీ అధ్యక్షులు ఎ.లక్ష్మున్నాయుడు అధ్యక్షత వహించగా, మాజీ ఎంపిపి గంట్యాడ శ్రీదేవి, సర్పంచ్ రంభాల అరుణ, మైథిలీ ప్రియాంక, గుండ్రోతు గోవిందతో పాటు పలువురు నేతలు పాల్గొని పార్టీ అభ్యర్థిని గెలిపించడానికి కృషి చేయాలని కోరారు.

## 17వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విజయనగరం (ప్రభాతవార్త)



నగరంలోని 17వ డివిజన్‌లో వివిధ అభివృద్ధి పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి శంకుస్థాపన చేశారు. మేదర వీధిలో ప్రహరీ గోడకు, సంతపేట గొల్ల వీధిలో రోడ్లు, డ్రైన్లకు, కాళ్ల నాయుడు మందిరం వద్ద రహదారి నిర్మాణం పనులకు శ్రీకారం చుట్టారు. సుమారు 16 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులను గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించినవి కావడం విశేషం. ఇంటింటి పర్యటనలో భాగంగా స్థానికులు ఎదుర్కొనే సమస్యలను డిప్యూటీ స్పీకర్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే ఆయా పనుల నిర్మానానికై అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసేవిధంగా కృషి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నగర మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రజావసరాలన తీర్చడమే ధ్యేయంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి కృషి చేస్తున్నారన్నారు. ఇప్పటికే అనేక ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ప్రజా మనన్ననలను పొందుతున్నారన్నారు. అలాగే మరమ్మతులకు గురైన పార్కులను, క్రీడా ప్రాంగణాలను, వ్యాయామశాలలను ఆధునీకరిస్తున్నారని చెప్పారు. వైసీపీ నగర అధ్యక్షులు ఆశపు వేణు మాట్లాడుతూ తమ డివిజన్‌లో వివిధ అభివృద్ధి పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి శంకుస్థాపనలు చేయడం ఆనందంగా ఉందన్నారు. నగరంలో మరమ్మతులకు గురైనిరాదరణలో ఉన్న రాజీవ్ స్టేడియంను ప్రత్యేక దృష్టితో పునరుద్ధరించారన్నారు. ప్రకాశం పార్కులను మహిళా పార్కుగా త్వరలోనే ప్రారంభించేందుకు సిద్ధం చేస్తున్నామన్నారు. కోడి రామమూర్తి వ్యాయామశాలను ఆధునీకరించి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ ఆశపు సుజాత, వైసీపీ నాయకులు కాళ్ల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## బిల్లుల చెల్లింపుల్లో జాప్యం

**- మందకొడిగా అభివృద్ధి పనులు**

విజయనగరం కార్పొరేషన్ (ప్రభాతవార్త)



విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలో కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపుల్లో జరుగుతున్న జాప్యం వలన అభివృద్ధి పనులు మందకొడిగా జరుగుతున్నాయి. ప్రతినిత్యం జనం మధ్యే తిరుగుతున్నామని, మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయమని చెబుతున్న డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి ప్రాతినిధ్యం వహిస్తున్న విజయనగరంలో కోట్లాది రూపాయల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనులు ముందుకు కదలడం లేదు. ముఖ్యంగా బిల్లుల చెల్లింపులు ఎప్పుడు జరుగుతాయో తెలియక కాంట్రాక్టర్లు పనులు చేసేందుకు వెనుకంజ వేస్తున్నట్లు తెలిసింది. సుమారు 10.39 కోట్ల రూపాయల మేరకు బిల్లుల చెల్లించాల్సి ఉంది. నగరంలోని 50.79 కోట్ల రూపాయల వ్యయంతో 362 అభివృద్ధి పనులు చేసేందుకు ప్రతిపాదనలు తయారుచేయగా ఇందులో కేవలం 14.72 కోట్ల రూపాయల విలువైన 142 పనులు మాత్రమే పూర్తయ్యాయి. 6.17 కోట్ల రూపాయల విలువైన 53 పనులు ఇంకా ప్రారంభం కాలేదు. 5.94 కోట్ల రూపాయల విలువైన 77 పనులు టెండర్ దశలో ఉండగా, 2.98 కోట్ల రూపాయల విలువైన 14 పనులను రద్దు చేశారు. సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లోపం వలన అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదని విమర్శలు వస్తున్నాయి. అలాగే కమిషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.శ్రీనివాసరావు కూడా దృష్టిసారించడం లేదని ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. చాలా మంది కాంట్రాక్టర్లు రాజకీయ నాయకుల పేరు చెప్పుకుని పబ్బం గడపడంతో ఇంజనీరింగ్ అధికారులు మిన్నకుండిపోతున్నారు. ఈ పనులపై డిప్యూటీ స్పీకర్ వీరభద్రస్వామి ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నా ఏమాత్రం ప్రయోజనం కనిపించడం లేదు. 15వ ఆర్థిక సంఘం ద్వారా 18.03 కోట్ల రూపాయలతో 42 పనులు ప్రతిపాదించగా కేవలం ఏడు పనులు మాత్రమే పూర్తయ్యాయి. జనరల్ ఫండ్ ద్వారా 22.33 కోట్లతో 233 పనులు ప్రతిపాదించగా 12.35 కోట్ల రూపాయల విలువైన 131 పనులు పూర్తయ్యాయి. 5.70 కోట్ల రూపాయల విలువైన 50 పనులు వివిధ దశల్లో ఉండగా, 2.52 కోట్ల రూపాయల విలువైన 36 పనులు ఇంకా ప్రారంభం కాలేదు. అభివృద్ధి పనుల ప్రగతిపై నగరపాలక సంస్థ పాలకవర్గం కూడా నోరుమెదపకపోవడంతో ప్రజల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అనేక చోట్ల రోడ్లు, కాలువలు, కల్వర్టుల నిర్మాణం పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో నగర ప్రజలు నరకయాతన పడుతున్నారు. ముఖ్యంగా కొంతమంది కాంట్రాక్టర్లు రాజకీయ నాయకుల పేరు చెప్పుకుని పెత్తనం చెలాయించడంతో ఇంజనీరింగ్ విభాగంలోని దిగువస్థాయి ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అభివృద్ధి పనులు పూర్తి చేయాలని నగర ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## గ్రహణాలు ఖగోళంలో జరిగే ఒక అద్భుత ప్రక్రియ

విజయనగరం (ప్రభాతవార్త)



సూర్య, చంద్ర గ్రహణాలు ఖగోళంలో జరిగే ఒక అద్భుత ప్రక్రియ తప్ప గ్రహణాలు ఏర్పడే సమయంలో సూర్యుడు లేదా చంద్రుడిని రాహువు, కేతువు మింగడం అనేది ఒక కట్టుకథని, భూమికి, సూర్యునికి మధ్య చంద్రుడు అడ్డు రావడం వలన గ్రహణం ఏర్పడుతుందని జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు, పట్టణ అధ్యక్షుడు ఎరుకొండ ఆనంద్, శివాజీ తెలిపారు. సూర్య గ్రహణాన్ని పురస్కరించుకొని మంగళవారం సాయంత్రం స్థానిక ఆర్ అండ్ బి కూడలి వద్ద జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సూర్య గ్రహణాన్ని తిలకించడంతో పాటు అల్పాహారాన్ని స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆనంద్, శివాజీ మట్లాడుతూ గ్రహణాల పట్ల ప్రజల్లో రకరకాల అపోహలు ఉన్నాయని, ఈ అపోహలను తొలగించి ప్రజలను చైతన్యపరిచేందుకు జన విజ్ఞానవేదిక గ్రహణాలు ఏర్పడే ప్రతిసారి అవగాహన కార్యక్రమాలు చేపడుతుందని పేర్కొన్నారు. ప్రధానంగా గ్రహణం సమయంలో ఏమీ తినకూడదు, త్రాగకూడదన్న అపోహ ప్రజల్లో గట్టిగా ఉందని, గ్రహణం ఏర్పడే సమయంలో ఏమి తిన్నా, త్రాగినా ఎటువంటి అనారోగ్య సమస్యలు రావని ప్రజలకు తెలియజేసేందుకు గ్రహణం సమయంలో తినడం, త్రాగడం చేశామని స్పష్టం చేశారు. గర్భిణీలు కూడా గ్రహణాల సమయంలో తమ పనులను యధావిధిగా చేసుకోవచ్చని చెప్పారు. అదేవిధంగా గ్రహణాన్ని నేరుగా తిలకిస్తే కంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉన్నందున ఫోటోలు తీసేందుకు వాఏడ నెగిటివ్‌లు లేదా ఎక్స్‌రే ఫిల్మ్స్ సహకారంతో చూడాలని సూచించారు. జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు ప్రొఫెసర్ డాక్టర్ కణం నాయుడు, డాక్టర్ ఎ.వి.రాజశేఖర్, ఎస్.సూర్యనారాయణ, ఎస్.శ్రీనివాసరావు, గెద్ద చిరంజీవి, పి.షణ్ముఖరావు, డప్పు శ్రీను, జనార్ధనరావు, బోర అప్పలరాజు, కంది త్రినాధరావు, కళాశాల విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుకు రెడ్‌క్రాస్ అవార్డు

విజయనగరం (ప్రభాతవార్త)



జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావుకు అరుదైన గౌరవం దక్కింది. ప్రతిష్టాత్మక ఇండియన్ రెడ్‌క్రాస్ అవార్డుకు ఎంపికయ్యారు. చీపురుపల్లిలో సుమారు రూ.80 లక్షలతో నిర్మితమవుతున్న బ్లడ్ బ్యాంకు ఏర్పాటుకు జెడ్పి చైర్మన్ ఎంతగానో కృషి చేశారు. ఈ బ్లడ్ బ్యాంకు ఏర్పాటుకు పెద్ద మొత్తంలో విరాళాలను సమకూర్చడానికి కృషి చేయడమే కాకుండా, రక్తదానాన్ని ప్రోత్సహించినందుకు, లైఫ్ మెంబర్లను పెద్ద సంఖ్యలో చేర్పించినందుకు 2020-21 సంవత్సరానికిగాను ఆయన ఈ గౌరవాన్ని పొందారు. ఈనెల 28న విజయవాడలోని లబ్బీపేట, ఎస్.కన్వన్సన్ హాలులో జరిగే కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ చేతులమీదుగా అవార్డును అందుకోనున్నారు. ఈ అరుదైన పురస్కారాన్ని పొందిన శ్రీనివాసరావును ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు అభినందించారు.

## రూ. 900 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి

కురుపాం, అక్టోబర్ 25 ప్రభాతవార్త



కురుపాం నియోజకవర్గంలో 900 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధి చేసే సంక్షేమంలో నడిపించినట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి అన్నారు. మంగళవారం కురుపాం మండల పరిషత్ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అర్హత తప్ప పార్టీలతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నది ఒక వైఎస్సార్ పార్టీ ప్రభుత్వం అని అన్నారు. మూడున్నర సంవత్సరాలలో అభివృద్ధి, గడపగడప, రాజకీయ పరిస్థితులపై విలేకర్లతో ఎమ్మెల్యే మాట్లాడారు. కురుపాం నియోజకవర్గ పరిధిలో ఇప్పటికి 33 పంచాయతీలలో గడపగడప కార్యక్రమం చేపట్టాం. ప్రతి దగ్గర ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఆమె అన్నారు. రాజకీయాలకు అతీతంగా పథకాలు అందజేస్తున్నాం టిడిపి, జనసేన, బిజెపి వాళ్ళ ఇళ్లకు కూడా వెళుతున్నాను. వారికి వచ్చిన పథకాలు వివరిస్తున్నానన్నారు. టిడిపి జనసేన, బిజెపి వాళ్ల ఇళ్లకు కూడా వెళుతున్నానన్నారు. వారికి వచ్చిన పథకాలు వివరిస్తున్నామన్నారు. నియోజకవర్గ పరిధిలో 800 కోట్లతో సంక్షేమ పథకాలు అందజేశామన్నారు. రెండు లక్ష 27 వేల మందికి లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. జియ్యమ్మవలసలో కుదమ పంచాయతీలో టిడిపి నాయకులు పంటల బీమా కింద రెండు కోట్ల వరకు అందజేశామన్నారు. జియ్యమ్మవలస కుదమ పంచాయతీలో టిడిపి నాయకులకు పంటల బీమా కింద రెండు కోట్ల వరకు అందజేశామన్నారు. జియ్యమ్మవలస మండల టిడిపి మండల కన్వీనర్ కుటుంబానికి ఆరోగ్యశ్రీ ద్వారా రెండు లక్షలు వరకు ఇచ్చామని నియోజకవర్గంలో పథకాలు పంపిణీలో సంక్షేమంలో పార్టీలతో సంబందం లేకుండా ఇవ్వటంలో నిదర్శనం అని ఆమె అన్నారు. ఇప్పటికైనా బురద జల్లే రాజకీయాలు మానుకోవాలని టిడిపి వారికి చెప్పే మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరున్నారు. ఏనుగులు కోసం ఐదు కోట్లతో ఎలిఫెంట్ జోన్ ఏర్పాటుచేస్తున్నామన్నారు.

విజయనగరం వార్త
25 Glorious years

## సచివాలయంలో దీపావళి సామాగ్రి కాల్చివేతపై పోలీసులకు ఫిర్యాదు

విజయనగరం కార్పొరేషన్ (ప్రభాతవార్త)



నగరంలోని 35వ డివిజన్ పరిధిలో 42వ సచివాలయంలో సోమవారం రాత్రి గుర్తు తెలి యని వ్యక్తులు దీపావళి సామాగ్రిని కాల్చారని సచివాలయం ఎడ్మిన్ కార్యదర్శి అర్షద్ విజయ నగరం రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే నగరపాలక సంస్థ కమిషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు, అసిస్టెంట్ కమిషనర్ పి.వి.వి.డి.ప్రసాదరావు, వార్డు కార్పొరేటర్ చందక శ్రీను దృష్టికి తీసుకువెళ్లారు. కార్యాలయం తలు పులు, ఇతర వస్తువులు పాక్షికంగా దెబ్బతిన్నాయని అడ్మిన్ కార్యదర్శి అర్షద్ తెలిపారు.

## నరసయ్యపేటలో ఇంటింటికి కొళాయిలు ప్రారంభం

మెరకముడిదాం, అక్టోబర్ 25 ప్రభాతవార్త



మండలంలో నరసయ్యపేట పంచాయతీలో సర్పంచ్ పెనుమజ్జి అప్పలనారాయణ ఇంటింటి కొళాయిలు వేసేందుకు ప్రారంభోత్సవం చేశారు. ఎప్పుటి నుంచో తాగునీటి ఎద్దడితో సతమతమవుతున్న గ్రామస్తులకు ఇన్నేళ్ళకు ఊరట కలగడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులు పరిరక్షణకు మహాసభలు

సాలూరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త



కార్మిక హక్కుల పరిరక్షణ కోసం పార్వతీపురంలో సిఐటియు 10వ మహాసభలు డిసెంబర్ 4,5 తేదీలలో జరుగుతాయని జిల్లా పరిధిలో ఉన్న కార్మిక, కర్షక ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్‌లు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాద్యక్షుడు ఎన్.వై.నాయుడు ఆధ్వర్యంలో గోడపత్రిక విడుదల చేస్తూ కోరారు. మంగళవారం ఉదయం ఆయన మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో కార్మికుల, కర్షకుల ఉపాధ్యాయులపై దాడులు జరుగుతున్నప్పుడు, ఆయా వర్గాలకు సిఐటియు అండగా నిలుస్తుందన్నారు. భవిష్యత్‌లో మరింత సంఘీబావంగా పోరాటలు నడపాలని ఈ మహాసభలు వేదికగా నిలుస్తుందని అందరూ సహకరించాలని విజ్ఞపిత చేశారు. సాలూరు మండల కమిటీ అద్యక్షుడు టి.వెంకటరావు, పాపారావు, జగన్, రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వ్యాయామ చికిత్సను వినియోగించుకోండి

బాడంగి, అక్టోబర్ 25 ప్రభాతవార్త



మండల కేంద్రంలో గల దివ్యాంగుల భవితలో ప్రతీ మంగళవారం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వ్యాయామ చికిత్స విదానాన్ని పరిశీలిం చిన అనంతరం మండలంలో 18 ఏళ్ల వయస్సులోపు వ్యాయామ చికిత్స అవసరం ఉన్న వారు వినియోగించు కోవాలని ఎంపిడిఒ కె.అక్కారావు అన్నారు. జిల్లాపరిషత్ పాఠశాల హెచ్.ఎం త్రినాథరావు, ప్రత్యేక ఉపాధ్యా యుడు కొల్లి ఈశ్వరరావు, ఫిజియోతెరిపిస్టు డాక్టర్ బి.యామిని, ఇఒపిఆర్‌డి ప్రసాద్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఎయిర్‌పోర్టు, గిరిజన విశ్వవిద్యాలయాలకు భూసేకరణ త్వరగా పూర్తి చేయండి

**-నవంబర్‌లో ప్రధానమంత్రి చేతులమీదుగా శంకుస్థాపనకు ఏర్పాట్లు**

**-అధికారులతో సమీక్షలో మంత్రి బొత్స సత్యనారాయణ ఆదేశాలు**

విజయనగరం (ప్రభాతవార్త)



వచ్చే నవంబర్ నెలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయాలకు శంకుస్థాపన చేయించాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉందని, వీటి ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియ, నిర్వాసితుల పునరావాసం త్వరలో పూర్తి చేసి శంకుస్థాపనకు సిద్ధం చేయాలని రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. ఈ రెండు ప్రాజెక్టుల భూసేక రణలో ఎదురవుతున్న సమస్యలపై చర్చించి, వాటి పరిష్కారానికి ప్రభుత్వపరంగా చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు మంత్రి ఆదేశాలిచ్చారు. కలెక్టర్ కార్యాలయంలో మంత్రి మంగళవారం జిల్లా కలెక్టర్, ఎస్పీ, జేసీ, ఆర్‌డిఓలు, భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లు, జిఎంఆర్ ఎయిర్ పోర్టు ప్రాజెక్టు సిఇఒ మనోమయ్ రాయ్, ప్రాజెక్టు హెడ్ రామరాజు తదితరులతో ఈ రెండు ప్రాజెక్టులపై సమీక్షించారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, శాసన సభ్యులు బొత్స అప్పలనరసయ్య, కడుబండి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్న ఈ సమావేశంలో ముందుగా భోగాపురం ఎయిర్‌పోర్టు భూసేకరణ అంశంపై న్యాయస్థానాల్లో వున్న కేసులు, వాటిపై ప్రభుత్వపరంగా చేపట్టిన చర్యలు గురించి జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి, జేసీ మయూర్ అశోక్ ద్వారా తెలుసుకున్నారు. జిఎంఆర్ సంస్థ ప్రతినిధులతో కూడా ఈ అంశంపై మాట్లాడారు. ఎయిర్ పోర్టు టెర్మి నల్ భవనాలు, అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూములు ముందుగా జి.ఎం.ఆర్.సంస్థకు ఇచ్చే విషయంపై దృష్టిసారించాలని మంత్రి ఈ సందర్భంగా చెప్పారు. ఈ సంస్థకు ఇచ్చిన కమిట్మెంట్ మేరకు భూములు ముందుగా అందజేయాలని పేర్కొన్నారు. నిర్వాసిత కాలనీల్లో ఇళ్ల నిర్మాణం, రోడ్లు, సామాజిక భవనాల నిర్మాణంపై రోడ్లు, భవనాల శాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్వా సిత కాలనీల నిర్మాణంలో నిధుల విడుదల సమస్య ఏర్పడకుండా చర్యలు చేపడతామని మంత్రి స్పష్టం చేశారు. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను ఉచితంగా అందించే ఏర్పాట్లు చేస్తామన్నారు. నిర్వాసితుల ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. కాలనీల నిర్మాణంలో ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామన్నారు. కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం భూసేకరణపై బొబ్బిలి ఆర్‌డిఓ శేషశైలజ ప్రస్తుత పరిస్థితిని మంత్రికి వివరించారు. డి.పట్టా భూములు, జిరాయితీ భూములు, ఎలాంటి పట్టా లేకుండా ఇతరుల స్వాధీనంలో ఉన్న భూములకు సంబంధించి వచ్చే సమావేశం నాటికి పూర్తి సమాచారంతో రావాలని, గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసే ప్రాంతానికి చెందిన గ్రామ సర్పంచ్‌తో మంత్రి మాట్లాడారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యా సంస్థ ఏర్పాటవుతున్నందున ఆ ప్రాంత రైతులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు భూసేకరణలో ప్రభుత్వానికి సహకరిం చాలని మంత్రి కోరారు. గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తే ఆ ప్రాంత అభివృద్ధికి దోహదం చేస్తుందని ఈ అవకాశం విడిచిపెట్టకుండా ఆలోచించాలని సూచించారు. గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు కోసం ప్రతి పాదించిన స్థలంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు కోసం వెంటనే ప్రతిపాదనలు రూపొందించాలని ఇపిడిసిఎల్ అధికారులను మంత్రి ఆదేశించారు. జాతీయ రహదారి నుంచి గిరిజన విశ్వవిద్యాలయం వరకు నాలుగు వరసల రహదారి నిర్మించేందుకు ప్రతిపాదనలు రూపొందించి అందజేయాలని రోడ్లు భవనాల శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు.

### చెరకు రైతులకు సరైన ధర చెల్లిస్తేనే చెరకు తరలింపు : మంత్రి స్పష్టీకరణ

చెరకు రైతులకు నష్టం లేకుండా తగిన ధర చెల్లిస్తేనే సంకిలి చక్కెర కర్మాగారానికి భీమసింగి, సీతానగరం చక్కెర ఫ్యాక్టరీల పరిధిలో ఈ సీజన్‌లో పండించే చెరకు తరలించే అంశాన్ని పరిశీలిస్తామని మంత్రి సంకిలి పారిస్ కర్మాగారం ప్రతినిధులకు స్పష్టం చేశారు. సంకిలి కర్మాగారంకు ఎప్పటి నుంచి చెరకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎంత ధర చెల్లిస్తున్నారనే అంశాలపై మంత్రి చక్కెర కర్మాగారం ప్రతినిధులు, షుగర్ కెన్ అధికారులతో సమీక్షించారు. సీతానగరం పరిధిలో నవంబర్ 15న, భీమసింగి పరిధిలో నవంబర్ 16 నుంచి చెరకు తరలింపునకు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. చోడవరం చక్కెర కర్మాగారం రూ.2821 చెల్లించి రైతు పొలం వద్ద నుంచే తీసుకువెళ్లేందుకు సిద్ధంగా వున్నారని, ఆ స్థాయిలో ధర చెల్లిస్తేనే సంకిలి ఫ్యాక్టరీకి ఈ ఏడాది తరలించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా పోలీసు సూపరింటెండెంట్ దీపిక, రెవిన్యూ డివిజనల్ అధికారులు ఎం.వి.సూర్యకళ, అప్పారావు, శేష శైలజ, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లు సుదర్శనదొర, పద్మలీల, రోడ్లు భవనాల శాఖ ఎస్ఇ విజయశ్రీ, పంచాయతీరాజ్ ఎస్ఇ గుప్తా, విద్యుత్ పంపిణీ సంస్థ ఎస్ఇ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక మరుగుదొడ్ల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

**కమిషనర్ ఆర్.శ్రీరాములునాయుడు**

విజయనగరం (ప్రభాతవార్త)

నగరంలో సామాజిక మరుగుదొడ్ల నిర్వహణలో నిర్లక్ష్యాన్ని సహించబోమని కమిషనర్ ఆర్.శ్రీరాములు నాయుడు హెచ్చరించారు. ప్రజల నుండి ఫిర్యాదులు వచ్చినట్లయితే సామాజిక మరుగుదొడ్ల నిర్వాహకులను తప్పించి వేస్తామని స్పష్టం చేశారు. ఈమేరకు మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో సామాజిక మరుగుదొడ్ల నిర్వాహకుల సంఘాలు, సంబంధిత కార్యదర్శులు, పారిశుద్ధ్య పర్యవేక్షకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో 52 సామాజిక మరుగుదొడ్లు ఉన్నాయని అయితే వాటిలో 14 నిరుపయోగంగా ఉండగా, మూడు మాత్రం త్వరలో ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. సామాజిక మరుగుదొడ్ల నిర్వహణ విషయంలో నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఇకనుండి సామాజిక మరుగుదొడ్ల నిర్వహణలో ఆయా సంఘాలు, నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. మరమ్మతులకు గురైన వెంటనే సంబంధిత కార్యదర్శికిగాని, పారిశుద్ధ్య పర్యవేక్షకులగాని తెలియజేయాలన్నారు.ఈ సమావేశంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ సత్య నారాయణ, పారిశుద్ధ్య పర్యవేక్షకులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## దీపావళి వేడుకలో పాల్గొన్న దామా సుబ్బారావు



**అల్లిపురం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

దీపావళి పండుగ సందర్భంగా సోమవారం గాజువాక రాష్ట్ర అదనపు కార్యదర్శి, 86వ వార్డు ఇంచార్జ్ దామా సుబ్బారావు దీపావళి వేడుకలు ఘనంగా కుటుంబ సభ్యులతో జరుపుకున్నారు. ఈ నేపధ్యంలో ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలు నుంచి నగర ప్రజలు దీపావళి వేడుకలకు దూరంగా వుండటం వల్ల ఈ సంవత్సరం పిల్లలు పెద్దలు తేడ లేకుండా దీపావళి వేడుకలు ఆనందంగా జరుపుకున్నారని తెలిపారు.

## పూజారిని పరామర్శించిన ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్, మొల్లి అప్పారావు



**అల్లిపురం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

ఇసుకతోట శివాలయం పూజారి కమలాకర్ శాస్త్రిని గాయపడి మెడికవర్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న ఆయనను మంగళవారం విశాఖ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్, ఏపీఐఐసీ డైరెక్టర్ మొల్లి అప్పారావులు పరామర్శించారు. కమలాకర్‌శాస్త్రి ఆరోగ్య పరిస్థితులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సంబంధిత వైద్య సిబ్బందిని మరింత మెరుగైన వైద్యం సిబ్బందిని మరింత మెరుగైన వైద్యం అందించాలని కోరారు. నిందితులు ఎలాంటి వారైనా వారికి కఠినమైన శిక్షకు గురికాక తప్పదని పూర్తిగా న్యాయం జరిగేటట్టు తమవంతు సహకారం ఉంటుందని శాస్త్రికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎబిలిటీ రీహాబిలిటేషన్ సెంటర్‌ను ప్రారంభించిన నగర మేయర్ గొలగాని



**అల్లిపురం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

వెన్నెముక గాయాలు ఉన్నవారు ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలు, ఆర్థోపెడిక్ పరిస్థితులు వృద్ధుల కోసం జీవీఎంసీ విశాఖపట్నం సహకారంతో ఎబిలిటీ రీహాబిలిటేషన్ సెంటర్ను విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి మంగళవారం ప్రారంభించారు. ప్రత్యేక అతిధులుగా 31వ వార్డు కార్పొరేటర్ జె.బిపిన్‌కుమార్‌జైన్, డైరెక్టర్ శ్రీవిజయశంకర్‌బోర్డు సభ్యుడు దిలీప్‌పాత్రో సమక్షంలో ప్రారంభించారు. వైకల్యాలున్న వ్యక్తుల కోసం నైపుణ్య అభివృద్ధి పునరావాసం, సాధికారిత కోసం విశాఖపట్నం నుంచి సాయికిరణ్ బెహెరాతో సహా పదిమంది వికలాంగులకు పరికరముఉ అందజేయడం జరిగింది. ఐఐటి మద్రాసులో అభివృద్ధి చేయబడిన మొబిలిటీ పరకరంతో వెన్నుపాము గాయం బెనిఫిషియరీకి మద్దతు ఉంది. నియో ఫ్లై నియోబోల్ట్ డిజైన్ ఇంపాక్ట్ అవార్డు 2018 కింద టాటా ట్రస్టు టైటాన్ నుంచి గ్రాంట్ ద్వారా నిధులు సమకూర్చబడ్డాయి. దిలీప్‌కుమార్ పాత్రో పీర్ కౌన్సెలర్ యాక్టివ్ రిహాబ్ కన్సల్టెంట్ వెన్నుపాము గాయపడిన వ్యక్తులు, వైకల్యాలున్న వ్యక్తులు కోసం ఏర్పరచారన్నారు.

## 39వ వార్డులో 'గడప గడపకూ' వైసీపీ



**విశాఖపట్నం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

విశాఖ దక్షిణ నియోజకవర్గం, 39వ వార్డు, అంబుసరింగ్‌వీధి సచివాలయం పరిధి ప్రాంతాల్లో మంగళవారం ఉదయం 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం ఛైర్మన్, 39వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కొల్లి సింహాచలం, కార్పొరేటర్ సాధిక్, వైఎస్సార్‌సీపీ సౌత్ మైనార్టీసెల్ అధ్యక్షులు ముజుఫ్‌ఖాన్ తదితరులు పాల్గొని... అంబుసరింగ్‌వీధి, ఫెర్రిరోడ్డు తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు తాతారావు, తిత్తి కృష్ణ, ఆదినారాయణ, ధనరాజు, ఇబ్రహిం, సచివాలయం కార్యదర్శులు, వాలంటీర్లు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో ఎమ్మెల్యే వెలగపూడి పర్యటన



**ఆరిలోవ, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

జీవీయంసీ 13వ వార్డు రామకృష్ణాపురంలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పర్యటించారు. ప్రతి ఇంటి వెళ్ళి సమస్యలను అడిగితెలుసుకున్నారు. వెలగని వీధి లైట్లు, పూర్తిగా గుంతలమయమైన వీధి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, కాలువలు, యూజీడీ వర్క్స్ తదితర సమస్యలను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రామకృష్ణాపురం ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలను వచ్చే సోమవారం జరిగే స్పందన కార్యక్రమంలో జీవీయంసీ కమిషనర్ దృష్టికి తీసుకొని వెళ్ళి సమస్యలను పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పాత్రికొండ ధర్మరావు, తెలుగు యువత అధ్యక్షులు తురకపూడి బాలస్వామి, గ్రామ అధ్యక్షులు బైరవుడు, పార్టీ నాయకులు సోనానురం సుధాబాబు, సూరిబాబు, సంపంగి కాశీ, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడ్ని అక్కరమాని వెంకటరావు పరామర్శ



**ఆరిలోవ, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

ఈనెల 22వ తేదీ రాత్రి ఆదర్శనగర్ కొండపై నివాసముంటున్న స్వామి రెడ్డి శ్రీను అనే వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు గొంతు కోసి పరారయ్యారు. దీంతో కె.జి.హెచ్ ఆసుపత్రిలో సామిరెడ్డి శ్రీను చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న వైఎస్సాఆర్ పార్టీ సీనియర్ నాయకులు అక్కరమాని వెంకటరావు సోమవారం ఆసుపత్రికి వెళ్ళి బాధితున్ని పరామర్శించారు. ఇంతటి అగాయిత్యానికి పాల్పడిన వారిపై పోలీసులు తగిన చర్యలు తీసుకుంటారన్నారు. వెంకటరావుతో పాటు వార్డు ఇంచార్జ జగుపల్లి అప్పలరాజు, వైదా నారాయణరావు, కంట్రెడ్డి కన్నబాబు బాధితున్ని పరామర్శించారు.

## భారతీయ విశ్వవిద్యాలయాలపై ఇండోనేషియా ఆసక్తి

### అవగాహన ఒప్పందం చేసుకునే దిశగా ఏయూతో చర్చలు



**ఏయూ, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

భారతదేశంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలతో కలిసి పనిచేసే దిశగా ఇండోనేషియాలోని విశ్వవిద్యాలయాలు ఆసక్తి వ్యక్తం చేస్తున్నాయి. దీనిలో భాగంగా ఆంధ్ర విశ్వవిద్యాలయంతో అవగాహన ఒప్పందం చేసుకునే దిశగా చర్చలు జరిపారు. భారత్‌లోని ఇండోనేషియా దేశ దౌత్య కార్యాలయం విద్య సాంస్కృతిక శాఖ అధికారి ఆల్డిన హిర్వానే మంగళవారం ఏయూ అధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. కల్చరల్ ఎక్స్చేంజ్‌లో భాగంగా స్టూడెంట్ ఎక్స్చేంజ్ ఫ్యాకల్టీ ఎక్స్చేంజ్ సంయుక్త పరిశోధనలు జరిపే దిశగా అవగాహన ఒప్పందం చేసుకోవాలని, ప్రాధమికంగా నిర్ణయించారు. భారత్ ఇండోనేషియాల సంస్కృతుల మధ్య సారూప్యత అధిక ఉంటుందని అన్నారు. ఏయూలో ఎంఏ, సంగీతం నృత్యం బిఎఫ్ఏ, ఎంఎఫ్ఏ, ఎంఏ హిస్టరీ, ఆర్కియాలజీ కోర్సులను అభ్యసించే విధంగా ఇండోనేషియా విద్యార్థులను పంపాలని నిర్ణయించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రత్యేకతలు, కళలు, చరిత్ర, సాంస్కృతిక రంగాలలో ఏయూ సాధిస్తున్న ప్రగతిని రిజిస్ట్రార్ ఆచార్య వి కృష్ణమోహన్ వివరించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో కలిసి పనిచేయడానికి అనువైన విభాగాలు, అంశాలను చక్కగా వివరించారు. అనంతరం ఇండోనేషియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిచ్చారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత పాల్గొన్నారు.

## పోలియోను అంతం చేయాలని ప్లకార్డులతో ప్రదర్శన



**విశాఖపట్నం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

ప్రపంచ పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖపట్నం జిల్లాలోని అన్ని రోటరీ క్లబ్‌లు బీచ్ రోడ్డుకు తరలివచ్చి పోలియోను అంతం చేయాలనే సందేశాలతో కూడిన ప్లకార్డులు, బ్యానర్లతో కాళీమాత దేవాలయం నుంచి వైఎంసీఏ వరకు ముగింపు పోలియో నడకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీ జిల్లా 3020 జిల్లా నిధుల సేకరణ ఛైర్మన్ డా.కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా పోలియో ప్రమోషన్ ఛైర్మన్ రోటేరియన్ డా.శివ కుమార్, ఇతర 250 రోటేరియన్లు, రోటరాక్ట్‌లు పాల్గొన్నారు. ఈ పాదయాత్రకు ముఖ్యఅతిధిగా విచ్చేసిన డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్‌కి రోటేరియన్ కెప్టెన్ కాళీ ప్రసాద్, రోటేరియన్ ఉషా రెడ్డి స్వాగతం పలికి, పాదయాత్రను జెండా ఊపి ఉత్సాహంగా పూర్తి చేశారు. ప్రపంచ వ్యాప్తంగా పోలియో వ్యాధిని తరిమికొట్టడంలో రోటరీ సంస్థ ప్రధాన పాత్ర పోషిస్తోందని, ప్రతీ ఒక్కరూ అభినందించి ఆదుకోవాలని, తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. నిర్వాహకులు రోటేరియన్ రాంబాబు, రోటేరియన్ సుబోధ్, మురళి, ధర్మసాయి, సునీత, పెర్ల శ్రీనివాస్, సామ్, జాన్ ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు. మేయర్, మహిళలు, పెద్దలు, పిల్లలు పాల్గొన్నారు.



## నేడు అనుకోని ప్రయాణం చిత్రం ప్రీమియర్ షో

### - బీచ్ రోడ్డులో మెగా ఈవెంట్ - సూపర్ హిట్‌ను ఆకాంక్షించిన మాతృక కల్చరల్ అసోసియేషన్ సభ్యులు



**అల్లిపురం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

ఈనెల 28వ తేదీన విడుదలకు సిద్ధంగా వున్న అనుకోని ప్రయాణం చిత్రం విడుదల సందర్భంగా విశాఖ మాతృక కల్చరల్ అసోసియేషన్ సభ్యులు చిత్ర విజయాన్ని కోరుతూ హీరో నటకిరీటి డాక్టర్ రాజేంద్రప్రసాద్, తోటి నటుడు నరసింహరాజు, నటి ప్రేమ, తులసి, శుభలేక సుధాకర్, నారాయణరావు, రవిబాబు, కామిడియన్స్ అనంత్, తాగుబోతు రమేష్, రవిబాబు, ప్రభాష్ శ్రీను, ధనరాజు నటించిన ఒక కొత్త వెరైటీ సబ్జెక్టుతో నిర్మించిన ఈ అనుకోని ప్రయాణం చిత్రం. ఈ చిత్రం విజయవంతం కావాలని ఈ చిత్రం రాజేంద్రప్రసాద్‌కు మంచి పేరును తెచ్చిపెడుతుందని, ఈ చిత్రం ఇద్దరు స్నేహితులపైన, ఇద్దరు వర్కర్స్ పైన అనేకమంది ఆర్టిస్టులతో ఒక అద్భుతమైన కొత్త సినిమా అని ఈ అనుకోని ప్రయాణం చిత్రం అని అన్నారు. సినిమాలో కామెడీతో పాటు ఎమోషన్స్‌తో కూడు కుందన్నారు. పిల్లలతో కలిసి, చూడదగ్గ చక్కని చిత్రం అని తెలిపారు. బుధవారం లీలామహాల్ థియేటర్‌లో ప్రీమియర్ షోని తిలకించుటకు అనుకోని ప్రయాణం సినిమా హీరో డాక్టర్ రాజేంద్రప్రసాద్, నటుడు నరసింహరాజు పాల్గొనున్నారు. అదేరోజు సాయంత్రం బీచ్ రోడ్డులో జరిగే మెగా ఈవెంట్‌లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాతృక కల్చరల్ అసోసియేషన్ సభ్యులు గురువు (మాతృక) పిళ్ళా సన్యాసిరావు, అధ్యక్షులు వర్రె నాంచారయ్య, సంస్థ జనరల్ సెక్రటరీ మాతృక దేవి జనరల్ సెక్రటరీ మాతృక ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రభ వెంకటరామకృష్ణ జాయింట్ సెక్రటరీ ప్రభ వెంకటలక్ష్మణ కృష్ణ, ముఖ్య సలహాదారులు వంకాయల మారుతి ప్రసాద్, కురిటి సత్యంనాయుడు, సుషర్ణ శేషమణి, అల్లాడ వెంకప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యగ్రహణం సందర్భంగా శ్రీ అమ్మవారి దర్శనం నిలిపివేత



**అల్లిపురం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

బురుజుపేటలో వేంచేసిన శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి ఆలయం మంగళవారం సూర్యగ్రహణం కారణంగా ఉదయం 9 గంటల నుంచి రాత్రి 8.30 వరకు మూసి వేయబడుతుందని శ్రీకనక మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం కార్యనిర్వహణాధికారిణి కె.శిరిషా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేవాలయం తిరిగి గ్రహణానంతరం సంప్రోక్షణాధి కార్యక్రమాలు నిర్వహించి తిరిగి రాత్రి 8.30 నిమిషాల నుంచి దర్శనాలకు అనుమతించబడునని ఆమె అన్నారు. కనుక భక్తులు ఈ సూర్యగ్రహణం కారణంగా కలుగుతున్న శ్రీ అమ్మవారి దర్శనం వుండదని ఇది గమనించగలరని తెలిపారు.

## ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయం బ్యానర్లనే వాడండి

### జీవీఎంసీ అదనపు కమిషనర్ డాక్టర్ సన్యాసిరావు



**విశాఖపట్నం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు నగరంలో ప్లాస్టిక్ బ్యానర్లకు ప్రత్యామ్నాయంగా క్లాత్ బ్యానర్లనే వాడాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ డాక్టర్ సన్యాసిరావు పేర్కొన్నారు. మంగళవారం జీవీఎంసీ సమావేశమందిరంలో ఫెక్సీ ప్రింటర్ల యాజమానులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సన్యాసిరావు మాట్లాడుతూ కమిషనర్ రాజాబాబు ఆదేశాల మేరకు ప్లాస్టిక్ బ్యానర్లు ముద్రణ నిలిపివేసి, ప్రత్యామ్నాయంగా క్లాత్ బ్యానర్లను ముద్రించి నగర పరిశుభ్రతతో పాటు పర్యావరణానికి సహకరించాలని ఆదేశించారు. ప్లాస్టిక్ బ్యానర్లను ముద్రిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామనాట్నరు. క్లాత్ బ్యానర్ల వ్యయం అధికమైనప్పటికీ నగర పరిశుభ్రత, పర్యావరణాన్ని దృష్టిలో వుంచుకొని క్లాత్ బ్యానర్లనే వాడాలని తెలిపారు. ఇప్పటికే సింగల్ యూజ్ ప్లాస్టిక్‌ను నగరం నుంచి నిషేధించాలని, ప్రత్యామ్నాయంగా క్లాత్ బ్యాగులు ప్రజలు వాడుతున్నారన్నారు. ప్లాస్టిక్‌తో కలిగే అనర్థాలపై ఇప్పటికే ప్రజల్లో అవగాహన వచ్చిందన్నారు. అందరూ సహకరించి మన విశాఖ నగరాన్ని దేశంలోనే ప్లాస్టిక్ ఫ్రీ సిటీగా ముందంజలో వుంచుదామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ సిఎంహెచ్‌ఓ డాక్టర్ కెఎస్ఎల్‌జి శాస్త్రి తదితరులు పాల్గొన్నారు,

## అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



**అగనంపూడి, ప్రభాతవార్త**

జీవీఎంసీ 85వ వార్డు పరిధి అగనంపూడి నిర్వాసిత కాలనీ దిబ్బపాలెం (తలారివానిపాలెం)లో గడప గడపకు మన ప్రభుత్వ నిధులు 20 లక్షలతో సిసి రోడ్డు సీసీ కాలువ నిర్మాణానికి, పెదమడక జగదాంబ కూడలిలో గడప గడపకు మన ప్రభుత్వ నిధులు 20 లక్షలతో సిసి రోడ్లు, సీసీ కాలువ కల్వర్టు నిర్మాణానికి గాను గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. స్టాండింగ్ కమిటీ మెంబర్, వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలో ప్రతి వార్డులోనూ మౌలిక సదపాయాలు కల్పనే ధ్యేయంగా అడుగులు వేయడం జరుగుతుందని అన్నారు. గడప గడపకు మాన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి సచివాలయానికి 20 లక్షల చొప్పున ప్రభుత్వం నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు సమస్య ప్రాధ్యాన్నతను బట్టి పరిష్కారానికి తక్షణమే నిధులు కేటాయించడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా స్టాండింగ్ కమిటీ మెంబర్ వరలక్ష్మికి జీవీఎంసీ నిధులు కేటాయించడం జరిగిందని, వాటిని కూడా ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులకై ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావించి పాలన అందిస్తున్న తీరుకు ప్రతిపక్షాలు ఓర్వలేక ప్రభుత్వంపై బురద జల్లేందుకు యత్నించడం మానుకోవాలని హితవు పలికారు. స్టాండింగ్ కమిటీ మెంబర్ వరలక్ష్మి మాట్లాడుతూ వార్డు పరిధిలో సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే నాగిరెడ్డి సహకారం మరువలేనిదన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి ఇల్లపు ప్రసాదు, సీనియర్ నాయకులు యలమంచిలి అప్పారావు, నక్క రమణబాబు, బోరసోమి నాయడు, గెద్దాడ సత్యవతి, ఏదిరి రాజేశ్, గెద్దాడ అప్పలరాజు, పెద్దిరెడ్డి హరీష్, పిల్లా కొండలరావు, గొల్లవిల్లి పైడి రాజు, ఇళ్లపు వాసు, సాలాపు అచ్చిబాబు దాము రోతు అప్పారావు, జీవీఎంసీ కమిషనర్ పొందూరు సింహాచలం, దిబ్బపాలెం, పెదమడక సచివాలయ అడ్మిన్లు దిలీప్, సమీరు, జీవీఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 53వ వసంతంలోకి... అడుగుపెట్టిన జగదాంబ థియేటర్

### జగదాంబ థియేటర్ వలన ఆ జంక్షన్‌కు జగదాంబ జంక్షన్ అని పేరు





**అల్లిపురం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

రాష్ట్రంలో విశాఖపట్నం తెలియని వాళ్ళు ఉంటారు ఏమో కాని జగదాంబ జంక్షన్ తెలియని వాళ్ళు ఉండరని, విశాఖపట్నంలో నానుడి.. ఈ జంక్షన్‌లో జగదాంబ థియేటర్ ఉండటం వలన జగదాంబ జంక్షన్ పేరు వచ్చింది 53వ వసంతంలోకి అడుగుపెట్టిన జగదాంబ థియేటర్ అని థియేటర్ యాజమాన్యం తెలిపింది. రాష్ట్రంలో ఈ థియేటర్కు ఉన్నంత పేరు ఏ థియేటర్కు ఉన్నంత పేరు ఏ థియేటర్కు లేదు అంటే అతిశయోక్తికాదు అని, రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో ఈ థియేటర్ కంటే ముందే థియేటర్లు ఉన్నా ... జగదాంబ థియేటర్ ప్రత్యేకత వేరు... ఈ థియేటర్ అక్టోబర్ 25వ తేదీన 1970లో ప్రారంభించారు. మొదటి సినిమాగా వేర్ ఈగల్స్ డేర్ వచ్చిందన్నారు. సుమారు 20 సంవత్సరాలు వరకు హిందీ, ఇంగ్లిష్ సినిమాలు మాత్రమే ఆడాయి. తరువాత కాలంలో తెలుగు సినిమాలు ఆడటం మొదలు అయ్యాయి. విశాఖ నగరంలో తిరిగే సిటీ బస్సుల్లో నేమ్ బోర్డులో కూడా జగదాంబ అనే పేరు ఉంటుంది. ఎవరైనా కలుసుకోవాలి అన్నా... అందరికి తెలిసిన ప్రాంతమైన జగదాంబ జంక్షన్ ల్యాండ్ మార్క్‌గా మారింది. ఈ థియేటర్‌లో 1989లో విడుదలైన శివ సినిమా 156 రోజులు ఆడింది.. ఈ సినిమా థియేటర్ రికార్డ్ ఇదే... అని సినిమా రంగంలో ఏదైనా కొత్త టెక్నాలజీ (థియేటర్‌కి సంబంధించిన) వస్తే ఈ థియేటర్‌కి రావలసిందే సుమా ఈ థియేటర్ మొత్తం సిట్టింగ్ కెపాసిటీ 1016 సీట్లు, అత్యంత టెక్నాలజీతో ఉన్న థియేటర్ జగదాంబ. ప్రత్యేక మైన సౌండ్ సిస్టమ్‌తో కూడిన. వీక్షించే తెర కూడా చాలా ప్రత్యేకంగా వుంటుంది. అత్యంత శుభ్రతతో కూడిన టాయిలెట్స్, ప్రతీ విషయంలో ఆడియన్స్‌కు ఎటువంటి అసౌర్యం కలుగకుండా వుండేందుకు చక్కటి యాజమాన్యం, ఎంతో సౌమ్యంగా వుంటే ఎండీ వేగి జగదీష్‌కుమార్, థియేటర్ వ్యవస్థాపకులు వేగి భద్రాచలం (రామ్‌బాబు).

## పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీకి దిగిన చిన్ని లక్ష్మీకుమారిని కార్యకర్తలకు పరిచయం చేసిన గండి బాబ్జీ





**అల్లిపురం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో దక్షిణ నియోజకవర్గం టీడీపీ తరపున గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీలోకి దిగిన చిన్ని లక్ష్మీకుమారిని దక్షిణ నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి గండి బాబ్జీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జిల్లా తెలుగుదేశం కార్యాలయంలో పార్టీ నాయకులకు కార్యకర్తలకు పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ నేపధ్యంలో గండి బాబ్జీ మాట్లాడుతూ ఈ ఎన్నిక మనకు అత్యంత కీలకమైనదని అన్నారు. ఇది రాబోయే ఎన్నికల్లో మన విజయానికి తొలి అడుగు అని, ముఖ్యంగా ప్రతి ఒక్కరూ కూడా నియోజకవర్గంలో ఉన్న గ్రాడ్యుయేట్ అందర్నీ ఓటర్ నమోదు కార్యక్రమం త్వరగా పూర్తిచేసి తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసికున్న ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించడానికి మన నియోజకవర్గం నుంచి అత్యధిక సంఖ్యలో గ్రాడ్యుయేట్స్ ఓట్లను నమోదు చేయించమని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్ని కుమారి మాట్లాడుతూ ఈ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటని ఇక్కడి నుంచి ఎక్కువ సంఖ్యలో గ్రాడ్యుయేట్స్ ఓట్లు నమోదు అవుతాయని ఆశిస్తున్నానని నా విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు, పోటీ చేసిన అభ్యర్థులు, క్లస్టర్ ఇంచార్జిలు, రాష్ట్ర కమిటీ నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు



**పియంపాలెం అక్టోబర్ 25 ప్రభాతవార్త**

శిల్పారామం విశాఖపట్నం నందు దీపావళి పర్వదిన సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాల్లో బాగంగా సోమవారం సాయంత్రం శ్రీ సిద్దేంద్రయోగి నాట్యాలయం విశాఖపట్నం వారిచే ప్రత్యేక జానపద నృత్యాలు ప్రదర్శించారని శిల్పారామం పరిపాలనాధికారి తెలిపారు.

## తోటగరువు హైస్కూల్‌లో ఎస్‌జిఎఫ్ ఎంపికలు

**ఆరిలోవ, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

తూర్పు నియోజకవర్గం ఎస్‌జిఎఫ్ ఎంపిక ట్రైల్స్ అండర్ 14, అండర్ 17 బాలికలు, బాలురులకు స్థానిక తోటగరువు జెడ్పీ హై స్కూల్ మైదానంలో కబడ్డీ, వాలీబాల్, త్రోబాల్, షటిల్, బ్యాడ్మింటన్, కోకో, టెన్నిస్‌మరియు అథెలిటిక్స్ బుధవారం నుంచి శుక్రవారం వరకు ఎంపికలు జరుగనున్నట్టు తోటగరువు ప్రధానోపాధ్యాయులు జీ.కె.డి భవాని తెలిపారు. కనుక ప్రతి వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు 26వ తేదీ ఉదయం 9 గంటలకు హాజరు కావల్సిందిగా కోరారు.


**ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్**
APGVB
రిటైల్ అస్సెట్స్, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ సెంట్రలైజ్డ్ క్రెడిట్ సెంటర్, విశాఖపట్నం. ఫోన్ : 8331019298.
ఇ-మెయిల్ : rasmec9906@apgvbank.in

**స్వాధీనత ప్రకటన** రూల్ 8(1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, రిటైల్ అస్సెట్స్ అండ్ స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ సెంట్రలైజ్డ్ క్రెడిట్ సెంటర్ (RASMECCC), విశాఖపట్నం** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3 తో చదివే సదరు సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (12) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీతలు : 1) శ్రీ చార్లెస్ రిక్సన్ జోసెఫ్, తండ్రి. జోసెఫ్,** డోర్ నెం.54-11-33/7, ఫ్లాట్ నెం.401, హిమగిరి హెవెన్, ఇసుకతోట, గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీ, విశాఖపట్నం-530022. **మరియు :** డోర్ నెం.45-02-14/1, ఎమ్.టి.సి.పాలెం, అక్కయ్యపాలెం, విశాఖపట్నం- 530016. **2) శ్రీమతి సంధ్య కౌర్, భర్త. చార్లెస్ రిక్సన్ జోసెఫ్,** డోర్ నెం. 54-11-33/7, ఫ్లాట్ నెం.401, హిమగిరి హెవెన్, ఇసుకతోట, గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీ, విశాఖపట్నం-530022. **మరియు :** డోర్ నెం.45-02-14/1, ఎమ్.టి.సి.పాలెం, అక్కయ్యపాలెం, విశాఖపట్నం-530016. **హామీదారు : శ్రీ పన్నీరు వెంకట శివ, తండ్రి. వన్నీరు వెంకటేశ్వర రావు,** డోర్ నెం.19-48/2, చంద్ర నగర్, సాయిబాబా గుడి దగ్గర, గోపాలపట్నం, విశాఖపట్నం-530027 **(సుజాతనగర్ బ్రాంచి - హెచ్.ఎల్ ఖాతా నెం.73160846106)** వారి బకాయి సొమ్ము **తేది.04.07.2022** నాటికి చెల్లించవలసిన బకాయిలు **రూ.20,11,353/- (అక్షరాల ఇరవై లక్షల పదకొండు వేల మూడు వందల యాభై మూడు రూపాయలు మాత్రమే) + 05.07.2022** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్యవడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా వారిని కోరుతూ **తేది.04.07.2022 న డిమాండ్ నోటీసును** జారీ చేసినారు.

ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. కావున ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్ 8 తో చదివే సదరు చట్టం లోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని **తేది.20.10.2022 న స్వాధీనం** చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైనను **తేది.04.07.2022** నాటికి చెల్లించవలసిన బకాయిలు **రూ.20,11,353/- (అక్షరాల ఇరవై లక్షల పదకొండు వేల మూడు వందల యాభై మూడు రూపాయలు మాత్రమే) + 05.07.2022** నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవితో సహా **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, రిటైల్ అస్సెట్స్ అండ్ స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ సెంట్రలైజ్డ్ క్రెడిట్ సెంటర్ (RASMECCC), విశాఖపట్నం** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి. ఇందుమూలముగా ప్రత్యేకంగా ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) నిబంధనలు ప్రకారం తమ తనఖా ఆస్తిని విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**శ్రీ చార్లెస్ రిక్సన్ జోసెఫ్ గారి చే తనఖా ఉంచబడిన స్థిరాస్తి**

**స్థిరాస్తి వివరములు**

విశాఖపట్నం జిల్లా, పెందుర్తి ఎస్.ఆర్.ఓ పరిధిలోని, విశాఖపట్నం, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ వారి పరిధిలోని, చినముషిడివాడ గ్రామం యొక్క పాత సర్వే నెం.165 (సర్వే నెం.165/6 మినహా) మరియు కొత్త సర్వే నెం.161 ప్రకారం, పట్టా నెం.532, ఫ్లాట్ నెం.2, 2ఎ మరియు 3 తో ఉన్న "క్రాంతి నగర్" వద్ద గల మొత్తం విస్తీర్ణం 588 చ॥గ॥లులోని 74.24 చ॥గ॥లు లేదా 62.074 చ॥మీ॥లు విస్తీర్ణం గల అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో గల **"బాలాజీ ఎన్‌క్లేవ్"** నందు క్రింది అంతస్తులోని నివాసయోగ్యమైన ఫ్లాట్ నెం.జి-1 తో ఉన్న ఫ్లింత్ ఏరియా 1250 చ॥అ॥ల నందు (కామన్ ఏరియాలతో కలిపి) మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లోని 80 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో కలదు. **మొత్తం స్థలం హద్దులు : తూర్పు** : 20 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం** : గోసుల వెంకట కృష్ణం నాయుడు కొనుగోలు చేసిన ఇంటితో కూడిన స్థలం, **పడమర** : బ్రిక్స్ ఫ్యాక్టరీ గోడ, **ఉత్తరం** : ఇతరుల స్థలం. **కొలతలు : తూర్పు వైపున** : 97'6" లేదా 29.71 మీ॥లు, **దక్షిణం వైపున** : 54' లేదా 16.45 మీ॥లు, **పడమర వైపున** : 97'6" లేదా 29.71 మీ॥లు, **ఉత్తరం వైపున** : 54' లేదా 16.45 మీ॥లు. **"బాలాజీ ఎన్‌క్లేవ్" యొక్క క్రింది అంతస్తులోని నివాసయోగ్యమైన ఫ్లాట్ నెం.జి-1 యొక్క హద్దులు : తూర్పు** : ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్, **దక్షిణం** : ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్, **పడమర** : ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్, **ఉత్తరం** : కామన్ కారిడార్, మెట్లు & లిఫ్ట్.

తేది : **20.10.2022** — సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : విశాఖపట్నం — ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్

## ఘనంగా పంచరాత్రుల మహోత్సవాలు

**యలమంచిలి, అక్టోబర్ 25 ప్రభాతవార్త**



యలమంచిలి పట్టణంలో సోమవారం భూలోకంమాంబ అమ్మవారి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి పంచరాత్రుల మహోత్సవాలను విశాఖ డైరీ చైర్మన్ ఆడారి తులసీరావు, విశాఖడెయిరీ వైస్ చైర్మన్, వైఎస్ఆర్పిపి తూర్పు నియోజకవర్గం ఇన్చార్జ్ ఉత్సవ కమిటీ చైర్మన్ ఆడారి ఆనంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆడారి ఆనంద్ కుమార్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆడారి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ యలమంచిలిలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ ఉత్సవాలను ఎన్నో సంవత్సరాల నుంచి అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని ఉత్సవాల చివరి రోజైన నాగుల చవితి నాడు కార్యక్రమాలు చేపడుతున్నామని తెలియజేశారు. స్థానిక సుబ్రహ్మణ్యేశ్వర స్వామి భూలోకమాంబ అమ్మవారులను మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, ఇతర నాయకులు దర్శించుకున్నారు. పట్టణంలోని మెయిన్ రోడ్డు నుండి ఆలయం వరకు ప్రత్యేక దీపాలంకరణ, భారీ స్థాయిలో మెయిన్ రోడ్డుపై ప్రత్యేక కటౌట్లను ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవాల్లో ప్రత్యేకంగా భారీ స్థాయిలో విద్యుత్ వైపాలంకరణ ఒక ప్రత్యేక స్థానం ఉత్తరాంధ్రలోనే ఉందని తెలిపారు. ఈ వారం రోజులు జరిగే అమ్మవారి ఉత్సవాలు దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సర్కిల్ ఇన్స్పెక్టర్ గఫూర్ ఆదేశాల మేరకు పట్టణ ఎస్సై పాపి నాయుడు, రూరల్ ఎస్సై సన్నిబాబుల ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.

## వ్యవసాయ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన సత్యశ్యామల

**యలమంచిలి, అక్టోబర్ 25 ప్రభాతవార్త**



యలమంచిలి డివిజన్లో గల వ్యవసాయశాఖ కార్యాలయంలో యలమంచిలి వ్యవసాయ అధికారిగా బి.సత్యశ్యామల బాధ్యతలను స్వీకరించారు. అనకాపల్లి భూసంరక్షణ విభాగంలో వ్యవసాయ అధికారిగా చేస్తున్న శ్యామల యలమంచిలి వ్యవసాయ అధికారి డిప్యూటేషన్ బాధ్యతలను స్వీకరించిన అనంతరం ఆమె క్షేత్రస్థాయి పర్యటన చేసి పొలాలను పరిశీలించారు. అనంతరం ప్రస్తుత సీజన్లో రైతులు పొలాల్లో పొడి తెగులు అక్కడక్కడ దోమ ఆకు మడత వంటి తెగుళ్లను గుర్తించడం జరిగిందని వాటికి నివారణ మందుగా కొన్ని సూచనలను రైతులకు తెలియజేశారు. ప్రధానంగా గట్లు దగ్గర గడ్డి లేకుండా చూడాలని, బ్యూప్రోజిన్, లేదా ఏసీ పేట్ ఇమిడా క్లోప్రిడ్, ఇదిప్రోల్, ఏక్స కోన్ జోల్, మోనో క్రోటోపాస్, కంటి మందులను సిఫార్సు మేరకు పిచికారి చేస్తే నివారించవచ్చునని తెలిపారు. రైతులకు వ్యవసాయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.



## నేడు నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్

**యలమంచిలి, అక్టోబర్ 25 ప్రభాతవార్త**

యలమంచిలి పట్టణంలో కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా కారుల ఆధ్వర్యంలో బుధవారం 26న జరగనున్నాయని ఫిజికల్ డైరె క్టర్ ఏఏ ఎన్.మూర్తి తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు, డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ ప్రారంభిస్తారని, నియోజకవర్గంలో ఉన్న రాంబిల్లి, అచ్యుతాపురం, మునగపాక, మండలాల సంబంధించిన క్రీడాకారులు పాల్గొంటారని తెలియజేశారు. ఎంపికైన క్రీడాకారులు నియోజకవర్గ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

## నేటి నుంచి దీక్షా పరులకు నిత్యాన్నదానం

**భీమునిపట్నం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

భీమునిపట్నం మండలం, లక్ష్మీపురం గ్రామంలో గల శ్రీ అయ్యప్పస్వామి సేవాపీఠంలో 26న కార్తీక శుద్ధ పాడ్యమి బుధవారం నుండి 5 డిసెంబర్ మార్గశిర మాసం బహుళ ద్వాదశి సోమవారం వరకు అనగా 41 రోజులు శ్రీ అయ్యప్పస్వామి దీక్షాపరులు, భవానీలకు, శివస్వాములకు, ఇతర దీక్షా పరులకు నిత్యాన్నదానం (మహానారాయణసేవా) కార్యక్రమం జరుగుతుంది. శ్రీ అయ్యప్పస్వామి సేవాపీఠం ధరకర్త గాడు తాతినాయుడు గురుస్వామి పర్యవేక్షణలో పీఠం గురుస్వాములు గాడు శ్రీను, కరుభుక్త అప్పలనారాయణ, కంఠుభుక్త వెంకన్న, కనకల అప్పలరాజు ఆధ్వర్యంలో అన్నదాతలు, భక్తులు సహాయ సహకారాలతో జరుగుతున్నదనీ, కావున అయ్యప్పస్వామి దీక్షపరులు, భవానీలు, శివస్వాములు, ఇతర దీక్షాపరులు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని శ్రీ అయ్యప్పస్వామితీర్థప్రసాదాలు స్వీకరించవలసినదిగా శ్రీ అయ్యప్పస్వామి సేవాపీఠం ధరకర్త గాడు తాతినాయుడు తెలిపారు.

## గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే యువి





**యలమంచిలి, అక్టోబర్ 25 ప్రభాతవార్త**

మండలంలో రాజకోడూరు గ్రామంలో మంగళవారం యల మంచిలి నియోజకవర్గ శాసన సభ్యులు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ప్రజాలంతా గమనించి రానున్న ఎన్నికల్లో కూడా వైసీపీ ప్రభుత్వానికే పట్టం గట్టాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని ఉద్దేశంతో గడపగడపకి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ, జెడ్పిటిసి నాగరాజు, ఎంపిపి జి.శిరీషా శ్రీను బాబు, వైస్ ఎంపిపి కశిరెడ్డి నర్సింహారావు, యలమంచిలి మండలం ఎంపిపి బోధపు గోవింద్, సర్పంచ్లు ఎంపిటిసి, ప్రజాప్రతినిధులు, ఎంపిడిఓ కె.ఎస్. కొండలరావు, ప్రభుత్వ అధికారులు, వైసీపీ పార్టీ నాయకులు ఉప్పులూరి కిరణ్ కుమార్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ ఫిజియన్ కాన్సెప్ట్ ప్రారంభం

**భీమునిపట్నం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



ఫ్యామిలీ ఫిజియన్ కాన్సెప్ట్ మద్ది సచివాలయం నందు మంగళవారం ఎంపీపీ కంటుబోతు రాంబాబు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఓపి నిర్వహించారు. మధ్యాహ్నం రెండు అంగన్వాడీలను విజిట్ చేసి వారికి అవసరమైన మందులను ఇవ్వడమైనది. మంచంపై నుండి లేవలేని కేసులను పరీక్షించి వారికి అవసరమైన టెస్టులను చేసి మందులను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మొత్తం 65 మంది రోగులకు అవసరమైన టెస్టులను చేసి మందులను ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ కే.స్వప్న, ఎంపిహెచ్ఓ రాము ఎంపిహెచ్ ఎస్.గోపాలకృష్ణ, ఎం.పి.హెచ్.పి., అనురాధ, ఏ.ఎన్.ఎం. పుష్ప, ఎం.పి.హెచ్.పి.హెచ్.ఏ.(ఎం.) లక్కిరావు, ఆశాలు పాల్గొన్నారు.

## దివీస్ సంస్థ ఆధ్వర్యంలో బీచ్ క్లీనింగ్

**తగరపువలస, అక్టోబర్ 25 ప్రభాతవార్త**




జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సాగర తీర స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా ఎడాప్ట ఎ పార్టన్ ద్వారా భీమిలి బీచ్ దివీస్ లేబరేటరీస్ లిమిటెడ్ దత్తత తీసు కుని ప్లాస్టిక్ రహిత బీచ్గా తీర్చి దిద్దినట్లు దివీస్ డైరెక్టర్ మధు సూధనరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిలి బీచ్లో సాగర మిత్రుని ఏర్పాటు చేసి ప్లాస్టిక్, గాజు వస్తువులను జివిఎంసికు చెందిన పారిశుద్ధ్య వాహనాలకు అందించి నట్లు తెలిపారు. గత 5 రోజుల నుంచి స్వీకరించిన ప్లాస్టిక్ 6కేజీలు, వేస్ట్ 12 కేజీలు, గాజు 8 కేజీలు సేకరించి జివిఎంసి వాహనానికి అందించినట్లు చెప్పారు. దివీస్ అధికారులు ఆధ్వర్యంలో రీసైక్లింగ్ ప్లాంట్కు పంపినట్లు చెప్పారు. భీమిలి బీచ్ పరిశుభ్రంగా ఉంచేందుకు అనేక ప్రణాళి కలు రూపొందిస్తామని జిల్లా యంత్రాంగం సహకారంతో సాగర తీర స్వచ్ఛత కార్యక్రమాన్ని అమలు పరిచే భీమిలి బ్లీచ్ను పరిశుభ్రంగా ఉంచేందుకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. జివిఎంశ్రీసి సిబ్బంది, దివీస్ ప్రతినిధులు శేఖర్బాబు, ఫణీంద్ర, పైడినాయుడు పాల్గొన్నారు.

## అన్నల అడ్డాలో ఎఎస్పి బృందం దీపావళి సంబరాలు

### మారుముల ప్రాంతాల్లో పర్యటిస్తూ సమస్యలపై నిఘా
### -గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సహకరిస్తాం : బీఎఎస్పి ప్రతాప్ శివకిషోర్

**గూడెంకొత్తవీధి అక్టోబర్ 25 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండలంలో ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లో మావోయిస్టులకు కంచుకోటగా అన్నలకు అడ్డాగా పేరుగాంచిన గాలికొండ పంచాయితీలో చింతపల్లి ఎఎస్పీ కొమ్ము ప్రతాప్ శివ కిశోర్ సోమవారం పర్యటించారు. దశాబ్దాలుగా మారుమూల ప్రాంతాల్లో అభివృద్ధి లేకుండా ఉన్న రహదారి సమస్య పరిష్కరించి వారితో దీపావళి సంబరాల్లో పాల్గొన్నారు. వివరాల్లోకి వెళితే అల్లూరి జిల్లా గూడెంకొత్తవీధి మండలం గాలికొండ పంచాయతీ మావోయిస్టులకు అడ్డాగా పేరు గాంచిన ప్రాంతం అయితే గతంలో చింతపల్లి ఎఎస్పీ ప్రతాప్ శివ కిశోర్ గ్రామ సందర్శనకు వెళ్లినప్పుడు తమ గ్రామంలో రహదారి లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని, ముఖ్యంగా అనారోగ్యసమస్యలు ఎదురైనప్పుడు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, శ్రమదానంతో రహదారి నిర్మాణం చేద్దామనుకుంటే పెద్ద పెద్ద బండరాళ్లు అడ్డుగా ఉన్నాయని దీనికి పరిష్కారం చూపాలని కోరారు. గాలికొండ పంచాయితీలో చిలకగొంది నుంచి పాత్రునిగుంట వరకూ రహదారి లేక మా బాధలు వర్ణాతీతంగా ఉన్నాయని గతంలో ఈ రహదారి నిర్మాణం కోసం పలు మార్లు టెండర్లు నిర్వహించినప్పటికీ గుత్తేదారులు ముందుకు రాని పరిస్థితి ఉందని దీంతో వారికి రహదారికి నిర్మాణం కలగానే మిగిలిపోయిందని వాపోయారు. దీనిపై స్పందించిన చింతపల్లి ఎఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఈ సమస్యకు పరిష్కారం చూపించడానికి నడుంబిగించారు. వాస్తవానికి ఈ ప్రాంతమంతా మావోయిస్టు ప్రాబల్య ప్రాంతం. అడుగుతీసి అడుగు వేయాలంటే భయం. అయినప్పటికీ ఎఎస్పీ వ్యక్తిగత అంగరక్షకులతో పెద్ద బూసికొండ గ్రామాన్ని సోమవారం మధ్యాహ్నం సందర్శించారు. గ్రామస్తులతో సమావేశమయ్యారు. మీరు చేయి చేయి కలిపితే మేము సహకరిస్తామన్నారు. దీనికి గ్రామస్తులంతా సై అంటూ ముందుకు వచ్చారు. చింతపల్లి నుంచి తీసుకువచ్చిన ప్రొక్లెయిన్ సహాయంతో రహదారి ప్రాంతంలో ఉన్న బండరాళ్లను తొలగించి రహదారి నిర్మాణం చేపట్టారు. ఈసందర్భంగా పెద్ద బూసికొండ, గడ్డిబంద, చిలకలగొంది, పాత్రునిగుంట గ్రామస్తులతో ఎఎస్పీ దీపావళి సంబరాలు ఆ ప్రాంతీయులతో, చిన్నపిల్లలతో నిర్వహించారు. ఈ దీపావళితో మీ గ్రామానికి ఉన్న రహదారి కష్టాలు తొలిగిపోవాలని, ఇందుకు అవసరమయ్యే సహాయ సహకారాలు పోలీసుశాఖ నుంచి అందిస్తామని ఎఎస్పి ప్రతాప్ శివ కిషోర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జీకేవీధి సీఐ అశోక్కుమార్, సర్పంచి బుజ్జిబాబు, ఎంపీటీసీ బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కోటవురట్ల పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ గౌతమి శాలి

**కోటవురట్ల (నర్సీపట్నం) అక్టోబర్25, ప్రభాతవార్త**



కోటవురట్ల పోలీస్ స్టేషన్ను మంగళవారం జిల్లా ఎస్పీ గౌతమి శాలి ఆకస్మికంగా సందర్శించారు. రికార్డులు పరిశీలించారు. కేసులు పెండింగ్ లేకుండా చూడాలని ఎస్సై నారాయణరావుకు సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తరుచూ వాహనాలు తనిఖీ చేయాలన్నారు. అక్రమ మద్యం రవాణా, నాటుసారా, గంజాయి, గుట్కా, ఖైనీ మొదలైన వాటిన్నింటిపైనా ఉక్కుపాదం మోపాలన్నారు. సరిహద్దుల్లో నిరంతర నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలని సూచించారు.

## ఏకలవ్య మోడల్ రెసిడెన్సీ నియమాలు రద్దు చేయాలి

### పిఓకు జెఏసి ఉద్యోగ, విద్యార్థి సంఘాల వినతి



**పాడేరు, అక్టోబర్25, ప్రభాతవార్త**

షెడ్యూల్డ్ ప్రాంత ఆదివాసీలతోనే ఏకలవ్య మోడల్ రెసిడెన్సీ (ఈఎంఆర్ఎస్) నియామకాలు చేపట్టాలని, ధృవపత్రాల పరిశీలన రద్దు చేయాలనీ, అలాగే జనరల్ నోటిఫికేషన్ ద్వారా జరుగుచున్న సిబ్బంది భర్తీ ప్రక్రియ వలన స్థానిక ఎస్టీ నిరుద్యోగ అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతున్నందున ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా అర్హత కలిగిన ఎస్టీ అభ్యర్థులతో భర్తీ చేయాలనీ డిమాండ్ చేస్తూ పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి గోపాలకృష్ణకు వినతి పత్రం జేఏసీ జిల్లా కన్వీనర్ రామారావు దొర, అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి, బీఎస్పీ అధ్యక్షుడు సుర్ల అప్పారావు, జిఎస్యు జిల్లా అధ్యక్షులు బి.సుమన్, ఎబివిపి ఆనంద్, సచివాలయం కార్యదర్శుల సంఘం ప్రతినిధి లకె నానిబాబు, బి.మాధవ రావు, కళ్యాణ్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం ఎమ్మెల్సీ ఓటరు నమోదు

**పాడేరు, అక్టోబర్25, ప్రభాతవార్త**

పాడేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, ఇన్చార్జి ఈశ్వరి ఆదేశాల మేరకు మంగళవారం పాడేరు మండలం వణుగు పల్లి, కుజ్జెలి, తుంపాడ పంచాయితీలలోని ఉత్తరాంధ్ర పట్టభద్రుల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ జాబితను నమోదు కార్యక్రమం బూత్ లెవెల్ ఏజెంట్లు ద్వారా చేయటం జరిగింది. నవంబర్ 7 తేదీ వరకు నమోదు చేసుకుని, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్సీ అభ్యర్థిగా గాడు చిన్న కుమారి లక్ష్మీని నియమించారని కావునా పార్టీ కేడర్ అభ్యర్థి గాడు చిన్న కుమారి లక్ష్మిని అత్యధిక మెజారిటీతో గెలిపించి వలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎస్.టీ.సెల్ రాష్ట్ర కార్యదర్శి గబ్బాడ సింహాచలం, మండల క్లస్టర్ ఇన్చార్జ్ డప్పొడి వెంకటరమణ (బుజ్జి), నాయకులు సుధాకర్, తుడుము శ్యాం, సేవమిత్రలు, విద్యావంతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## చింతూరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు.. ప్రభుత్వం ఉత్తర్వులు

**పాడేరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లాలో కొత్తగా చింతూరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏటిపాక, చింతూరు, కూనవరం, వరరామచంద్రాపురం మండలాలతో కలిపి చింతూరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసింది ప్రభుత్వం. ఇటీవల సీఎం వైఎస్.జగన్ మోహన్రెడ్డి వరద బాధితులను పరామర్శించేందుకు చింతూరు వెళ్లారు. ఈ సందర్భంలో స్థానికంగా డివిజన్ ఏర్పాటు ఆవశ్యకతను అక్కడి ప్రజలు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన సీఎం చింతూరులో రెవెన్యూ డివిజన్ కేంద్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. తాజాగా ఆ హామీని నెరవేరుస్తూ కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## వృద్ధాశ్రమంలో దీపావళి సంబరాలు

**మాడుగుల అక్టోబర్ 25 ప్రభాతవార్త**



10 ఏళ్ల నుండి మాడుగులలో భారత నిర్మాణ సేవా ట్రస్ట్ సభ్యులు దీపావళి వ్యాపారులు దగ్గర నుండి ఉచితంగా సేకరించిన దీపావళి సామగ్రిని, దంగేటి మోహన్ ఇచ్చిన మిఠాయిలను వృద్ధాశ్రమంలో గల వృద్ధులకు ట్రస్ట్ సభ్యులు అందజేసి వారిచేత మందు గుండు సామాగ్రిని కాల్పించారు. గత 10 సంవత్సరాల నుండి ఉచితంగా దీపావళి సామగ్రిని అందిస్తున్న దీపావళి వ్యాపారులుకు దంగేటి మోహన్కు వృద్ధాశ్రమం. నిర్వాహకులు, వృద్ధులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## శివ పూజకు వేళాయరా.. కార్తీక మాసం ప్రారంభం

**మాధవధార, అక్టోబర్ 25 ప్రభాతవార్త**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన సింహాచలం శ్రీ వరలక్ష్మి నరసింహ దేవస్థానంకి ఉప ఆలయమైన మాధవధారలో వెలసిన శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ఆలయంలో బుధవారం నుంచి కార్తీకమాసం పూజలు ప్రారంభం అవుతున్నట్లు ఆలయ అర్చకులు శ్రీని వాస్ శర్మ తెలిపారు. మంగళవారం ఆలయ ఆవరణలో మాట్లాడుతూ ఈనెల 26 నుంచి పూజలు ప్రారంభమవుతాయని తెలియ జేశారు. ఆయన మాట్లాడుతూ కార్తీక మాస పర్వదినములు కోసం చెప్పారు. 29వ తారీఖున నాగల చవితి, 31న మొదటి కార్తీక సోమవారం, నాలుగో తారీఖున ఏకాదశి, ఏడో తారీఖున రెండో కార్తీక సోమవారం, కార్తీక పౌర్ణమి. 14న మూడో కార్తీక సోమవారం, 21వ తారీఖున నాలుగో కార్తీక్ సోమవారం, 24వ తారీఖున పోలి పాడ్యమి అని తెలిపారు. భక్తులం దరూ విచ్చేసి ఆ శివుని ఆశీస్సులు పొందుతారని అర్చకులు శ్రీనివాస శర్మ కోరుతున్నారు.

## సీఎం జగన్ పాలనకు దేశమంతా ప్రశంసలు : ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

**పాడేరు, అక్టోబర్25, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా పాలనకు దేశమంతటా ప్రశంసలు లభిస్తున్నాయని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్లో అమలు చేస్తున్నటువంటి ప్రజా సంక్షేమ పథకాలు దేశంలోని మిగిలిన రాష్ట్రాలు కూడా అమలు చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేయడం సంతోషదాయకమని భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. పాడేరు మండలం గుత్తులపుట్టు గ్రామ సచివాలయం పరిధిలోని పనసపల్లి, గోమంగి, నేరడవలస గ్రామాల్లో పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. మొత్తం 92 గడపలను ఆమె సందర్శించారు. గడపగడపకు తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసు కునే ప్రయత్నం చేశారు. దానిలో భాగంగా ఈ మూడేళ్లపాటు వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి ఆరా తీశారు. ప్రభుత్వం పనితీరు గురించి అడిగి తెలు సుకున్నారు. అర్హత ఉండి ఇప్పటికీ సంక్షేమ పథకాలు అందినటువంటి వారి జాబితాను సేక రించి వాళ్ళు ఏ విధంగా ఈ పథకాలను పొందగలరో అన్న విషయాలపై అవగాహన కల్పించారు. అటువంటి వారికి గ్రామ సచివాలయ సిబ్బంది సహాయ సహకారాలు అందించాలని ఆదేశిం చారు. ఈ సందర్భంగా పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గడపగడపకు వెళుతున్న తరుణంలో వివిధ పార్టీలకు చెందినటువంటి వ్యక్తులు కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల రూపంలో లబ్ది పొందడం, ఆ విషయం తనకు తెలియజేయడం చూస్తుంటే జగన్మోహన్ రెడ్డి విజన్, సంక్షేమ పాలన ఎంత ఉత్తమంగా ఉందో అర్థం అవుతుందని ఆమె పేర్కొన్నారు. చెప్పడమే కాదు చేసి నిరూపించారని ప్రతిపక్ష పార్టీలకు చెందినటువంటి వ్యక్తులే తమకు ఈ ప్రభుత్వంలోని మాత్రమే సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పడం చూస్తుంటే నిజంగా సంతోషమేసిందని ఆమె పేర్కొన్నారు. ఇటువంటి ఉత్తమ ప్రభుత్వాన్ని కొనసాగించవలసిన అవసరం ఎంతైనా ఉందని మరోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలే స్వయంగా చెబుతున్నారని భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రతనకుమారి, సర్పంచ్లు గొల్లూరి నీలకంఠం, దోసూరి సన్యాసిరావు, ఎం.దొర, రాంబాబు, చిట్టిబాబు, సన్ని బాబు, ఎంపిటిసిలు రాజేశ్వరి, సత్యవతి, చిట్టెమ్మ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూరిబాబు, కన్నాపాత్రుడు, సత్య నారాయణ, కొండబాబు, రాజారావు, కోటి, ఎస్వి రమణ తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్ళు పూర్తైతే ఆధార్ కార్డులు అప్డేట్ చేయించుకోండి

### 44 కేంద్రాలలో ప్రత్యేక ఆధార్ అప్డేషన్ ప్రారంభం : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**పాడేరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

జిల్లాలో ఆధార్ కార్డు తీసుకొని పది సంవత్సరాలు పూర్తి ఐన ప్పటికీ ఇంతవరకూ ఒక సారి కూడా అప్డేట్ చేయించుకొని వారందరూ తప్పనిసరిగా ఆధార్ నమోదు కేంద్రాలకు వెళ్లి ఆధార్ అప్డేట్ చేయించుకోవాలని అల్లూ రి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. జిల్లాలో గల 22 మం డలాల పరిధిలో 44 సచివాలయాలలో ఆధార్ అప్డేట్ జరుగుతోందని, ఆధార్ అప్డేట్ చేయించు కోదలచినవారు వారికి దగ్గరలో ఉన్న ఆధార్ కేంద్రానికి వెళ్లి అప్డేట్ చేయించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ నెల 25వ తేదీ నుండి 31 వరకు ఈ ప్రత్యేక అప్డేషన్ జరుగుతుందని, తిరిగి నవంబర్ రెండో వారంలో నిర్వహిస్తామని తెలిపారు. అదేవిధంగా మొబైల్ ఆధార్ అప్డేట్ క్యాంపుల నిర్వహణకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో అనేక మందికి సంబంధించిన పాత డాటాయే ఆన్లైన్లో ఉన్నందున, బ్యాంకులు, ఇతర ఆర్థిక లావాదేవీలు, ఇతర ప్రభుత్వ పథకాల విషయంలో తలెత్తే సమస్యలను అధిగమించటానికి అప్డేట్ చేయించుకోవలన్నారు. రాష్ట్రంలో వీలైనంత ఎక్కువ మంది ఆదార్ వివరాలను అప్డేట్ చేయాలన్న ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా జిల్లాలోని ప్రజలు వారి ఆధార్ వివరాలను అప్డేట్ చేయిం చుకొని సహకరించాలని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## అభ్యర్థుల సర్టిఫికేట్లు వెరిఫికేషన్

**పాడేరు అక్టోబర్ 25 ప్రభాతవార్త**



ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో పీజిటి, టిజిటి ఉపాధ్యాయ ఉద్యోగాలకు దరఖాస్తు చేసిన అభ్యర్థుల సర్టిఫికేట్ల వెరిఫికేషన్ మంగళవారం కలెక్టర్ కార్యాలయపు సమావేశ మందిరంలో ప్రారంభమైంది. మొదటి రోజు 25మంది అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తి చేశారు. పిజిటి ఆంగ్లం రెండు, హిస్టరీ రెండు, బయోలాజికల్ సైన్సు నలుగురు అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేశారు. టిజిటి తెలుగు ఐదు, ఆంగ్లం రెండు, గణితం నాలుగు, సైన్స్ ఆరు, సోషల్ ఒకటి అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేశారు. ఈ వెరిఫికేషన్లో గురుకులం కన్వీనర్ ప్రిన్సిపాల్ పిఎస్ఎన్ మూర్తి, ఇఎంఆర్ఎస్ కన్వీనర్ ప్రిన్సిపాల్ రమణా రావు, ప్రిన్సిపాల్స్ గణేష్, భాస్కర్రావు, బి.అన్నామణి, సిహెచ్ ప్రభాకర్, రెవెన్యూ అధికారి నాగజ్యోతి పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులపై దాడికి పాల్పడిన వ్యక్తిపై కఠినంగా చర్యలు తీసుకోవాలి



### జిల్లా ఎస్పికి ఫిర్యాదు చేసిన బీజేపీ నాయకులు

**పాడేరు, అక్టోబర్25, ప్రభాతవార్త**

23న బీజేపీ అరకు పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షులు సరభ వేమన బాబుపై దాడి చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా ఎస్.పి సతీష్ కుమార్కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు కురుస ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు శరభ వేమనబాబుపై దాడిని తాము ఖండిస్తున్నామన్నారు. ఫిర్యాదుపై జిల్లా ఎస్పీ సానుకూలంగా స్పందించినట్టు బిజెపి నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూడ కృష్ణరావు, సెంట్రల్ సెన్సార్ బోర్డు సభ్యులు సల్ల రామకృష్ణ, గిరిజన మోర్చా ఉత్తరాంధ్ర జోనల్ ఇన్చార్జి కురుస రాజారావు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు తాంగుల సత్యవతి, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మినుముల గోపాల పాత్రుడు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు లకే భాస్కర్రావు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి మత్స్య కొండబాబు, హుకుంపేట బీజేపీ మండల అధ్యక్షులు వంతల గాసన్న, బీజేపీ నేతలు కొర్ర ఆనంద్, రమణ, రామలింగం, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లప్పుడూ తదుపరి స్థాయి లక్ష్యంగా పెట్టుకోండి : సీతం డైరెక్టర్

**మాధవధార, అక్టోబర్ 25 ప్రభాతవార్త**

ఆత్మసందేహాలను అధిగమించడం ద్వారా తదుపరి స్థాయికి చేరుకోవాలనే ఆకాంక్షను ఎల్లప్పుడూ కలిగి ఉండాలని సత్య గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు నొక్కి చెప్పారు. ప్రస్తుతం కోరుకొండలోని సైనిక్ స్కూల్లో 18-25 అక్టోబర్ వరకు జరుగుతున్న కంబైన్డ్ వార్షిక శిక్షణ శిబిరం (సిఎటిసి)లో పాల్గొంటున్న 15 కళాశాలల నుండి 500 మంది ఎన్సీసీ క్యాడెట్లను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. 2-ఎ గర్ల్స్ బెటాలియన్ కింద ఈ శిబిరం ప్రధానంగా ఉద్దేశించబడింది. తిరుపతిలో షెడ్యూల్ చేయబడిన రిపబ్లిక్ డే 2023 క్యాంప్ (ఆర్డిసి) ఎంపికల తదుపరి స్థాయి కోసం ఎన్సిసిక్యాడెట్లను ఎంచుకోండని విద్యార్థులు తమ పరిమిత విశ్వాసాలను అధిగమించాలని, వారిని కించపరిచే వ్యక్తులను పట్టించుకోవద్దని ఆయన విద్యార్థులకు సూచించారు. జీవితం ఎల్లప్పుడూ మనందరికీ సవాళ్లను అందిస్తుందని, సవాళ్లను అధిగమించడానికి నైపుణ్యాలను సిద్ధం చేయాలని అభివృద్ధి చేయాలని, ఐక్యత, క్రమశిక్షణ యొక్క ఎన్సీసీ సూత్రాలను గ్రహించి దేశానికి సేవను ప్రోత్సహించాలి అన్నారు. సాధారణ డెమో ప్రాక్టికల్ వ్యాయామాలతో డాక్టర్ రావు జీవితంలో విజయం సాధించడానికి సామర్థ్యాలను ప్రదర్శించారు. అనంతరం క్యాడెట్లు మరియు ఎన్సిసి సిబ్బంది అందరూ మిఠాయిలు పంచి, దీపాలు వెలిగించి, క్రాకర్లు పంచుకుంటూ దీపావళిని జరుపుకున్నారు. శిబిరం కమాండెంట్ కోల్. నోటిషియల్, ప్రసంగించి విద్యార్థులను ఉత్తేజపరిచినందుకు డాక్టర్ మజ్జి శశిభూషణరావుకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్సిసి క్యాడెట్ల తరపున డాక్టర్ రావుకు జ్ఞాపికను అందజేశారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీమతి. శివాలిక్, ఏఎన్ఓలు లెఫ్టినెంట్ వర లక్ష్మి తదితరులు, పీఏ సిబ్బంది పాల్గొన్నారు.



26-10Pg5:Layout 1 10/26/22 12:29 AM Page 1





# అప్పటి కుర్రాడే ఇప్పుడీ మేజర్

## 21 యేళ్ల తర్వాత మోడీని కలుసుకున్న యువకుడు

**గాంధీనగర్, అక్టోబరు 25:** స్కూలులో అందుకున్న బహుమతులను అపురూపంగా దాచుకుంటాం, ఆ బహుమతిని కలెక్టర్ నుంచో, ఎమ్మెల్యే నుంచోచ ముఖ్యమంత్రి చేతుల మీదుగానో అందుకుంటే ఆ ఆనందమే వేరు. ఆ ఫోటోను ఫ్రేం కటించి జాగ్రత్తగా దాచుకుంటాం. అలాంటి చిన్నప్పటి ఫోటోను పెద్దయ్యాక అందులోని ప్రముఖుడితో కలిసి చూస్తే సైన్యంలో విధులు నిర్వహిస్తున్న ఓ మేజర్‌కు సరిగ్గా ఇలాంటి అనుభవమే ఎదురైంది. అప్పట్లో గుజరాత్ సిఎం, ఇప్పుడు దేశ ప్రధాని నరేంద్ర మోడీతో తన పాత జ్ఞాపకాన్ని పంచుకునే అవకాశం వచ్చింది. ఈ అరుదైన సంఘటనకు ప్రధాని మోడీ కార్గిల్ పర్యటన వేదికగా మారింది. గుజరాత్‌కు చెందిన అమిత్ బాలాచాడిలోని సైనిక్ స్కూలులో చదువుకున్నారు. 2001 సంవత్సరంలో బాలాచాడి స్కూలులో జరిగిన ఓ కార్యక్రమానికి అప్పటి ముఖ్యమంత్రి నరేంద్ర మోడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా అమిత్ ఓ షీల్డ్ అందుకున్నారు. తర్వాత చదువు పూర్తిచేసుకున్న అమిత్, భారత సైన్యంలో చేరి మేజర్ అయ్యారు. ప్రస్తుతం కార్గిల్‌లో విధులు నిర్వహిస్తున్నారు. దీపావళి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ కార్గిల్‌లో పర్యటిస్తారని తెలియడంతో అమిత్ సంతోషం పట్టలేకపోయారు. వెంటనే తన చిన్ననాటి ఫోటో ఫ్రేంను తెప్పించుకుని, ప్రధానికి ఆ ఫోటో చూపించే క్షణాల కోసం ఆతృతగా ఎదురుచూశారు. ప్రధాని పదవి చేపట్టిన నాటి నుంచి నరేంద్రమోడీ యేటా దీపావళి పండుగను సైనికులతో జరుపుకుంటూ వస్తున్నారు. ఈ యేడాది కార్గిల్‌లో పర్యటించారు. అక్కడి సైనికులతో వేడుకలు జరుపుకుంటుండగా, అమిత్ ఆయన దగ్గరికి వచ్చిన చిన్నప్పటి సంగతిని గుర్తుచేశాడు. అప్పటి ఫోటోను మోడీకి చూపించారు. ఇద్దరూ అప్పటి విశేషాలను గుర్తుకుతెచ్చుకున్నారు. అమిత్‌తో పాటు ప్రధాని కూడా ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. ఆనాటి ఫోటోను పట్టుకుని ప్రధాని మోడీ, మేజర్ అమిత్ మళ్లీ ఫోటో దిగారు.


## ఒక్కరోజులో కరోనా కేసులు 860, మృతులు 1
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,44,938

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్25:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 860 కేసులు నమోదయ్యాయి. ఒక్కరు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,44,938కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,93,409 మంది కోలుకోగా 22,549మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,980కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,29,894కి చేరగా,79,79,019మంది వరకు కోలుకున్నారు.1,48,379మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,20,068కి చేరింది.అందులో 67,44,977మంది కోలుకున్నారు.71,356మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,68,035కి చేరింది.అందులో 40,25,410మంది కోలుకున్నారు.40,296మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,90,856కి చేరింది.అందులో 35,49,869మంది కోలుకున్నారు.38,048మంది మరణించారు.

# అంతరిక్షంలో మనమూ ఘనమే

## - ఒక్క రాకెట్ వెయ్యి కోట్ల రాబడి - ఇక ఇస్రోకు అన్నీ మంచిరోజులే - శ్రీహరికోటకు శుభసూచనలే






**పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి / శ్రీహరికోట**

ఒక్క రాకెట్ వెయ్యి కోట్ల రాబడికి దారి చూపించింది. శ్రీహరికోట నుంచి ఆదివారం తెల్లవారుజామున ప్రయోగించిన ఎల్‌వీఎం3-ఎం2 రాకెట్ ప్రయోగ విజయం ఇస్రోకు డాలర్ల పంట పండిస్తోంది. ఈ రాకెట్ విజయవంతం కావడంతో మన సత్తా ప్రపంచానికి చాటిచెప్పడమే కాకుండా ఎన్నో దేశాల ఉపగ్రహాల ప్రయోగానికి భారత్ వైపు అక్కడి శాస్త్రవేత్తలు దృష్టి సారించేలా చేసింది. రష్యావంటి అగ్రదేశం యూకే ఉపగ్రహాలను ప్రయోగించలేకపోవడం ఇస్రోకు కలిసొచ్చింది. ఇటీవల రష్యా, ఉక్రెయిన్ యుద్ధం మన ఇస్రోకు ఎంతో మేలు చేసింది. వాస్తవానికి యూకేకి చెందిన వన్‌వెబ్ కంపెనీ వారు రష్యా అంతరిక్ష కేంద్రం నుంచి ఉపగ్రహాలను పంపించడానికి సిద్ధమయ్యారు. అయితే ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం, నాటో దేశాలతో ఉక్రెయిన్ కలవడం, ఇది రష్యాకు గిట్టకపోవడం, నాటోలో యునైటెడ్ కింగ్‌డమ్ భాగస్వామి కావడం వంటి కారణాలు భారత్ వైపు యూకే దృష్టి పెట్టేలా చేసింది. ఒక విధంగా చెప్పాలంటే రష్యాతో సంబంధాలు చెడిన కారణంగానే మన ఇస్రో వాణిజ్య భాగస్వామి ఎన్‌ఎస్ఐఎల్ సహకారంతో మన రాకెట్ ద్వారా ఈ ఉపగ్రహాలను ప్రయోగించుకునేలా చేసింది. దీనితో అటు వన్‌వెబ్‌కు, ఇటు ఇండియాకు ఎంతో మేలు సమకూరింది. రెండు రాకెట్ల ప్రయోగాలకు వెయ్యి కోట్ల వరకు వన్‌వెబ్ ఇస్రోకు చెల్లించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం 72 ఉపగ్రహాలను మన రాకెట్ల ద్వారా ప్రయోగించుకునేలా ఒప్పందం కుదిరింది. వన్‌వెబ్ కంపెనీ 648 ఉపగ్రహాలను అంతరిక్షంలోని కక్ష్యకు చేర్చనున్నట్లు ఇదివరకే ప్రకటించి ఉంది. అన్నీ అనుకూలిస్తే ఆ ఉపగ్రహాలన్నింటినీ మన భారీ బాహుబలి రాకెట్ల ద్వారా గగనయానం చేయించవచ్చు. ఇప్పటికే అమెరికాకు చెందిన స్టార్‌లింక్‌తో ఉపగ్రహాల తయారీ ప్రయోగాలలో పోటీపడుతున్న వన్‌వెబ్ వారు మొత్తం రెండువేల శాటిలైట్లను తాము రూపొందించుకున్నట్లు ప్రకటించి ఉన్నారు. వాటిలో మెజారిటీ ఉపగ్రహాలు మన రాకెట్ల ద్వారా ప్రయోగిస్తే లక్షల కోట్ల రూపాయలు ఇస్రో లాభాలు ఆర్జించుకునే అవకాశం ఉంది. వీటికితోడు ఉపగ్రహాలను ప్రయోగించుకునే సామర్థ్యం లేని చిన్న చిన్న దేశాల వారు మన దేశీయ రాకెట్లపై ఆధారపడవచ్చని అంటున్నారు. ఇప్పటికే పీఎస్ఎల్‌వీల ద్వారా మనం ఎన్నో దేశాలకు చెందిన ఉపగ్రహాలు అంతరిక్షంలోకి చేర్చి ఉన్నాం. ప్రస్తుతం ఏకంగా ఆరు టన్నుల బరువు ఉన్న ఉపగ్రహాలను కూడా ఒకే రాకెట్ ద్వారా ప్రయోగించే సామర్థ్యాన్ని ఎల్‌వీఎం3 నిరూపించడంతో భారత్ వాణిజ్యపరంగా మరింత ముందుకు దూసుకుపోతుందని వేరే చెప్పక్కర్లేదు. అప్పుడు సైకిల్‌పై.. ఇప్పుడు కంటైనర్‌పై 1963లో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ బుడిబుడి అడుగులు వేస్తున్న సమయాన సైకిళ్లు, ఎడ్లబండ్ల మీద ఉపగ్రహాలు, రాకెట్ల పరికరాలను తీసుకెళ్లి ఉన్నారు. 60 ఏళ్ల తర్వాత ప్రస్తుతం అతిపెద్ద బరువైన ఉపగ్రహాలను ఒక భారీ కంటైనర్‌లో ఉష్ణకవచం మధ్యన ఉంచుకొని లాంచ్‌ప్యాడ్‌కు తరలించే స్థాయికి ఇస్రో ఎదిగింది. ఈ దృశ్యాలను ఒకవైపు సైకిల్ మరో వైపు కంటైనర్ ఫోటోలను జత చేసి మన అంతరిక్ష ప్రగతి ఇది అంటూ సామాజిక మాధ్యమాలలో వైరల్ చేస్తున్నారు. నిజంగా ఈ అంతరిక్ష విజ్ఞానం ఇంతింతై వటుడింతై అన్నట్లుగా అభివృద్ధి సాధించింది.

ఇదే సంఘటనను మన సామాజిక మాధ్యమాలు ఇలా ప్రచారం చేస్తుంటే ఎల్‌వీఎం3 రాకెట్ యూకే కమ్యూనికేషన్ ఉపగ్రహాలను ఏకంగా 36 శ్రేణి శాటిలైట్లను ఒకేసారి అంతరిక్షానికి మోసుకెళ్లడం కాకుండా అక్కడ క్షేమంగా ఉపగ్రహాల ట్రాఫిక్ జామ్ కాకుండా విడిచిపెట్టడాన్ని యూకే ప్రసార మాధ్యమాలు విపరీతంగా పొగిడినట్లు సమాచారం. మన అంతరిక్ష శాస్త్రవేత్తల విజ్ఞానాన్ని వారు ఆకాశానికెత్తుతూ పలు కథనాలు ప్రచురించారు. సాహో ఇస్రో. శభాష్ ఎన్ఎస్ఐఎల్.

## సీమ మీదుగా అహ్మదాబాద్-తిరుచిరాపల్లి మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాయలసీమ జిల్లాల మీదుగా, ప్రముఖ వాణిజ్య , వ్యాపార నగరాలైన అహ్మదాబాద్-అహ్మదాబాద్‌ల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైలే ్వ వర్గాలు తెలిపాయి. అహ్మదాబాద్ నుంచి తిరుచిరాపల్లి వెళ్లే నెంబర్ 09419 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 27 నుంచి నవంబర్ 03, 10, 17, 24 తేదీల్లో గురువారం ఉదయం 9:30 గుంటలకు అహ్మదాబాద్ నుంచి బయలుదేరి, శనివారాల్లో తెల్లవారుజామున 3:45 గంటలకు తిరుచిరాపల్లి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుచిరాపల్లి నుంచి అహ్మదాబాద్ వెళ్లే నెంబర్ 09420 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు ఈ నెల 30, నవంబర్ 06, 13, 20, 27 తేదీల్లో ప్రతి ఆదివారం తెల్లవారు జామున 5:45 గంటలకు తిరుచిరాపల్లి నుంచి బయల్దేరి, సోమవారం రాత్రి 9:15 గటలకు అహ్మదాబాద్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు బరోడా, సూరత్, వాపి, వసాయిరోడ్, కళ్యాణ్, పూణే, షోలాపూర్, గుల్బర్గా, వాడీ, రాయచూరు, మంత్రాలయం, గుంతకల్లు, తాడిపత్రి, కడప, రేణిగుంట, ఆర్కోణం, పెరంబూరు, చెన్నై ఎగ్మోర్, తాంబరం, చెంగల్పట్టు, విల్లుపురం, కడలూరు, చిదంబరం, సర్ఖజీ, మైలాదుత్రాయి, కుంభ కోణం, పాపనాశనం, తంజావూరు రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.



## భారతీయ మూలాలున్న కుటుంబంలోంచి సునాక్
### ఇన్ఫోసిస్ నారాయణమూర్తి కుమార్తెతో వివాహం

**లండన్, అక్టోబరు25:** 1980, మే 12న ఇంగ్లాండ్‌లోని సౌతాంప్టన్‌లో రిషి సునాక్ జన్మించారు. ప్రస్తుతం ఆయన వయసు 42 ఏళ్లు. ఆయన తండ్రి యశ్‌వీర్ కెన్యాలో పుట్టి పెరిగారు. తల్లి ఉష టాంజానియాలో పుట్టి పెరిగారు. యశ్‌వీర్ వైద్యులు కాగా, ఉష మెడికల్ షాప్ నిర్వహించేవారు. వీరిద్దరి పూర్వీకులు పంజాబ్‌కు చెందినవారు. రిషి.. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో ఫిలాసఫీ, ఎకనామిక్స్ చదివారు. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ నుంచి ఎంబిఎ పూర్తి చేశారు. విద్యార్థిగా ఉన్న సమయంలో సౌతాంప్టన్‌లోని ఓ భారతీయ రెస్టారెంట్‌లో రిషి వెయిటర్‌గా పని చేశారు. వేసవి సెలవుల్లో పాకెట్ మనీ కోసం ఆ పని చేశానని తెలిపారు. అదే ఆయన తొలి ఉద్యోగం. రెస్టారెంట్‌లోని టేబుళ్లను అమర్చడం, వాటిని తుడవడం, బిల్లులను సేకరించడం, రెస్టారెంట్‌ను మూసివేయడం, మరుసటి రోజు అన్నీ సిద్ధం చేయడంలాంటి పనులు చేశానని ఆయన ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఆర్థిక రంగాన్ని కెరీర్‌గా ఎంచుకున్న రిషి..ఆ తర్వాత కొంతకాలం సిలికాన్ వ్యాలీలోనూ పని చేశారు. రిషి సునాక్ సతీమణి అక్షతామూర్తి..ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు ఎన్ఆర్ నారాయణమూర్తి కుమార్తె. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో ఎంబిఎ చదివేరోజుల్లో ఆమెకు రిషితో పరిచయమైంది. ఆ తర్వాత వారిద్దరి మనసులు కలిశాయి. నాలుగేళ్ల పరిచయం తర్వాత కలిసి జీవించాలన్న నిర్ణయం తీసుకున్నారు. పెద్దల అంగీకారంతో 2009లో వారి వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమార్తెలు.

## కొరడా దెబ్బలు తిన్న ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి



**రాయ్‌పుర్, అక్టోబరు 25:** ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేశ్ కొరడా దెబ్బలు తిన్నారు. సిఎంకు కొరడా దెబ్బలా అని ఆశ్చర్యపోకండి. ఇది నిజం. రాష్ట్రంలో జజన్‌గిరి, కుమ్హారి గ్రామాల్లోని ఈ జానపద సంప్రదాయాన్ని సిఎం ప్రతి యేడాది పాటిస్తారు. ఈ సారి కూడా ఈ వేడుకల్లో పాల్గొని దీనికి సంబంధించిన విడియోను ట్విట్టర్‌లో షేర్ చేశారు. దీపావళి మరుసటి రోజు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో గౌరి-గౌర పూజ నిర్వహిస్తారు. దానిలో భాగంగా చెడును తరిమికొట్టేందుకు కొరడా దెబ్బలు కొడతారు. అన్ని విఘ్నాలు తొలగేందుకు రాష్ట్ర ప్రజల కోసం భూపేశ్ ఈ పూజల్లో పాల్గొని, మణికట్టుపై కొరడా దెబ్బలు తిన్నారు.

## పాక్ హైకోర్టులో ఇమ్రాన్‌ఖాన్‌కు చుక్కెదురు

**ఇస్లామాబాద్, అక్టోబరు25:** పాకిస్థాన్ మాజీప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు ఆ దేశ హైకోర్టులోనూ చుక్కెదురైంది. ఖాన్‌పై పాక్ ఎన్నికల సంఘం ఐదేళ్లపాటు రాజకీయ పదవులు చేపట్టకుండా అనర్హత విధించిన విషయం తెలిసిందే. దానిని సవాల్ చేస్తూ ఖాన్ ఇస్లామాబాద్ హైకోర్టును ఆశ్రయించగా, ఆయన పిటిషన్‌ను తిరస్కరించింది. అయితే, పూర్తి డాక్యుమెంట్లతో మూడు రోజుల్లో మరో పిటిషన్ వేసేందుకు ఖాన్‌కు అనుమతి ఇచ్చింది. అనర్హత ప్రస్తుత పార్లమెంట్ కాలానికే వర్తిస్తుందని పేర్కొంది. ఖాన్ ఆ దేశ ప్రధానిగా ఉన్న సమయంలో విదేశీయుల నుంచి స్వీకరించిన బహుమతులను విక్రయించారని, ఆ వివరాలను దాచి పెట్టారని ఆరోపణలున్నాయి. వాటిపై విచారించిన పాక్ ఎన్నికల సంఘం ఖాన్‌పై ఐదేళ్లపాటు అనర్హత విధించింది.

అనర్హత ప్రస్తుత కాలానికే అని ఖాన్ నేతృత్వంలోని పిటిఐ పార్టీ అంటోంది. కానీ, ఇసి ఆదేశాలు ఇచ్చినప్పటి నుంచి ఐదేళ్ల పాటు అని అధికార పార్టీ చెబుతోంది. ఇంకా ఇసి ఆదేశాలు తమకు అందలేదని పిటిఐ పార్టీ తెలిపింది.

## డేటా సైన్స్ నానో టెక్నాలజీలతో విఐటి, ఎపి విశ్వవిద్యాలయం అవగాహన ఒప్పందం

**చెన్నై, అక్టోబరు 25 ప్రభాతవార్త :** విఐటి-ఎపి విశ్వవిద్యాలయం బెంగుళూరుకు చెందిన క్యాంటమ్ కంప్యూటింగ్, మెషీన్ లెర్నింగ్, డేటా సైన్స్, కార్బన్ నానోటూ ్యబ్‌లు మరియు మిశ్రమాల నానో టెక్నాలజీలతో అవగాహనా ఒప్పందం వర్చువల్ విధానంలో ఇటీవల జరిగింది. మానవులకు మెరుగైన జీవితాన్ని అందించడానికి సామాజిక సవాళ్లను పరిష్కరించడానికి, విద్యావేత్తలు మరియు పరిశ్రమల మధ్య బలమైన సహకారాన్ని అందించడానికి ఈ అవగాహన ఒప్పందం ఉపయోగపడుతుంది. ఈ సందర్భంగా క్యాంటమ్ థియరిటికల్ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ నెహ్రావత్ మాట్లాడుతూ లైఫ్ సైన్సెస్, హెల్త్‌కేర్, ట్రాన్స్‌పోర్టేషన్, ఫైనాన్స్, ఇండస్ట్రియల్ మరియు స్పేస్ టెక్నాలజీలో అత్యంత అనుకూలమైన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ మరియు క్వాంటమ్ సిస్టమ్‌ల ప్రాముఖ్యత గురించి వివరించారు. అంతేకాకుండా క్వాంటమ్ కంప్యూటింగ్‌పై పరిశోధనలలో భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కార్బన్ నానోట్యూబ్‌లు మరియు మిశ్రమాల నానో టెక్నాలజీస్ సీఈఓ గదాధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచాన్ని మెరుగైన ప్రదేశంగా మార్చడంలో కార్బన్ నానోట్యూబ్ టెక్నాలజీ ప్రభావం అధికంగా ఉందని తెలిపారు.

అధిక నాణ్యత గల కార్బన్ నానోట్యూబ్‌ల తయారీలో నోవో నానాఓ టెక్నాలజీస్ అగ్రగామిగా ఉందని, స్వచ్ఛమైన నీటిని సేకరించేందుకు కార్బన్ నానోట్యూబ్ ఆధారిత పొరలను అభివృద్ధి చేయడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఈ ఒప్పందం పరిశ్రమతో అకడమిక్ సహకారం సాంకేతిక సమస్యలను పరిష్కరించడంలో మరియు లక్ష్యాలను చాలా వేగంగా సాధించడంలో సహాయపడుతుందని మరియు సాంకేతికతలో పురోగతికి కొత్త మార్గాలను తెరవగలదని ఆయన అన్నారు. విఐటి-ఎపి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.వి.కోటారెడ్డి మాట్లాడుతూ కొత్త సాంకేతికతలను అభివృద్ధి చేయడంలో మరియు సంక్లిష్ట సమస్యలకు సులభమైన పరిష్కారాలను కనుగొనడంలో అకాడమియా-పరిశ్రమల సహకారం యొక్క ప్రాముఖ్యతను ఆయన తెలిపారు. ఫిజిక్స్, డేటా సైన్స్ మరియు ఇంజనీరింగ్‌లోని ఇతర బ్రాంచ్‌లలో మాస్టర్స్ విద్యార్థులకు కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టించడంలో ఈ సహకారం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఐటి-ఎపి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ ముదిగంటి, స్కూల్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ సైన్సెస్ డీన్ డాక్టర్ సంతను మండల్, హెచ్ఓడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైట్‌హౌస్‌లో ఘనంగా దీపావళి వేడుకలు
### భారతీయ సంప్రదాయ దుస్తులతో 200 మంది అతిథుల సందడి

**వాషింగ్టన్, అక్టోబరు 25:** దీపావళి పర్వదినాన అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్‌లో దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. జార్జ్ బుష్ పరిపాలనలో పీపుల్స్ హౌస్ పండుగను



జరుపుకోవడం ప్రారంభించినప్పటికీ వైట్‌హౌస్‌చరిత్రలోనే భారీస్థాయిలో దీపావళి వేడుకలను నిర్వహించారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ప్రథమ మహిళ డాక్టర్ జిల్ బైడెన్ వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్ సమక్షంలో వైట్ హౌస్‌లో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జో బైడెన్ తన సతీమణి జిల్ బైడెన్‌తో కలిసి వైట్‌హౌస్‌లో దీపావళి విందు ఏర్పాటు చేశారు. మీకు ఆతిథ్యమివ్వడాన్ని గౌరవంగా భావిస్తాను. వైట్‌హౌస్‌లో ఈ స్థాయిలో నిర్వహిస్తున్న తొలి దీపావళి ఇదే. మా వద్ద గతంలో కంటే ఇప్పుడు చాలా మంది ఆసియా-అమెరికన్లు ఉన్నారు. దీపావళిని అమెరికా సంస్కృతిలో సంతోషకరమైన వేడుకలుగా మార్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. నా కార్యనిర్వాహక వర్గం సమక్షంలో దీపాలను వెలిగించడం గౌరవంగా భావిస్తున్నానని బైడెన్ తెలిపారు. యుఎస్‌లోని భారతీయులు, భారత సంతతికి చెందినవారితో పాటు పలువురు అమెరికన్లు కూడా ఈ దీపాల పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. బాణసంచా పేలుస్తూ, స్వీట్లు పంచుతూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.' ఈ వైట్ హౌస్ అందరిదీ అని, ఇక్కడ అన్ని జాతుల వారు, అధ్యక్షుడి కుటుంబంతో కలిసి వారి వారి పండుగలను నిర్వహించుకోవచ్చన్నారు ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్. 100 కోట్ల మంది ప్రజలతో కలిసి బైడెన్ కార్యవర్గం దీపం వెలిగించి చెడుపై మంచి అజ్ఞానంపై విజ్ఞానం, చీకటిపై వెలుతురు జరిపే పోరాటంలో భాగమైందన్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించారు. అతిథులు చీరలు, లెహంగాలు, షెర్వాణీలు వంటి భారతీయ సంప్రదాయ దుస్తులను ధరించి సందడి చేశారు.

## స్థానిక ప్రజాప్రతినిధులకు విలువైన బహుమతులు పంపిన కర్ణాటక మంత్రి
### రూ.లక్ష నగదు, బంగారం, కిలో వెండి

**బెంగళూర్, అక్టోబరు 25:** దీపావళి సందర్భంగా కర్నాటక పర్యాటకశాఖమంత్రి ఆనంద్‌సింగ్ తన నియోజకవర్గం హోస్పేటలోని స్థానిక రాజకీయ నేతలకు విలువైన బహు మతులు పంపించడం వివాదాస్పదంగా మారింది. నియో జకవర్గంలో కొత్తగా ఎన్నికైన మున్సిపల్ కార్పొరేషన్ సభ్యులు, గ్రామ పంచాయతీ సభ్యులకు ఖరీదైన కానుకల్ని ఆనంద్‌సింగ్ పంపించారు. ఒక్కో సభ్యుడికి రెండు సెట్ల బాక్సులు పంపించారు. మున్సిపల్ కార్పొరేషన్ సభ్యులకు పంపిన బాక్సుల్లో రూ.లక్ష నగదు, 144 గ్రాముల బంగారం, కెజి వెండి, ఒక పట్టు చీర, దోతితోపాటు డ్రైఫ్రూట్స్ ఉన్నాయి. గ్రామ పంచాయతీ సభ్యులకు పంపిన బాక్సుల్లో నగదు కాస్త తక్కువగా ఉంది. బంగారం లేదు. మిగతా కాను కలన్నీ ఉన్నాయి. దీపావళి సందర్భంగా తన ఇంట్లో జరిగే లక్ష్మీ పూజకు హాజరు కావాలని ఆహ్వాన పత్రికలతోపాటు ఈ కానుకలను మంత్రి ఆనంద్‌సింగ్ పంపించారు. త్వరలో కర్నాటక అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నందునే మంత్రి ఈ




కానుకలు పంపారని కొందరు విమర్శిస్తున్నారు. ఆయన మద్దతుదారులు మాత్రం ప్రతిఏటా తన సన్నిహితులకు బహుమతులు పంపడం ఆనవాయితీగా వస్తోందని సమర్థిస్తున్నారు. మంత్రి పంపిన బహుమతుల్ని తీసుకునేందుకు కొందరు మన్సిపల్ సభ్యులు నిరాకరించారు.

## రిషి సునాక్ ఎన్నిక కీలకమైన మైలు రాయి:
### అమెరికా అధ్యక్షుడు జో బైడెన్

**వాషింగ్టన్, అక్టోబరు 25:** అమెరికాకు అత్యంత సన్నిహితమైన దేశం బ్రిటన్. ఈ నేపథ్యంలో బ్రిటన్ ప్రధానిగా భారతీయ మూలాలున్న రిషి సునాక్‌ను కన్జర్వేటివ్ పార్టీ ఎన్నుకోవడంపై అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ స్పందించారు. ఇండో-అమెరికన్లతో నిర్వహించిన దీపావళి వేడుకల్లో ఆయన మాట్లాడుతూ,' ఈ రోజు ఈ వార్త తెలిసింది..రిషి సునాక్ బ్రిటన్ ప్రధానిగా ఎన్నికయ్యారు' అని అన్నారు. ఈ మాటలతో దాదాపు 200 మంది అతిథులు హర్షధ్వానాలు చేశారు. రిషి ఎంపికపై బైడెన్ మాట్లాడుతూ, అది ఒక ఎంపిక. మన నిత్యజీవితంలో, దేశం ప్రస్థానంలో అటువంటి ఎంపికలు చేస్తుంటాం. ముఖ్యంగా అమెరికా, భారత్, యుకే వంటి ప్రజ్వాస్వామ్య దేశాల ప్రస్థానంలో జరుగు తుంటాయి. ఈ రోజు ఇప్పుడే ఓ వార్త విన్నాను. బ్రిటన్ ప్రధానిగా రిషి సునాక్ ఎన్నికయ్యారు. ఒక సోదరుడిగా చెబుతున్నాను.. అద్భుతంగా ఉంది. రేపు రాజును కలవ నున్నారు. ఇది కీలకమైన మైలురాయి అని బైడెన్ హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికే రిషి సునాక్‌కు భారత ప్రధాని మోడీ సహా ప్రపంచ దేశాధినేతల నుంచి అభినందనల సందేశాలు వెల్లువెత్తు తున్నాయి. రిషి బ్రిటన్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక ఆయనతో కలిసి ప్రపంచ సమస్యలపై సన్నిహితంగా కలిసి పనిచేసేందుకు, రోడ్‌మ్యాప్ 2030ని అమలుచేసేందుకు ఎదురుచూస్తున్నట్లు మోడీ ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

## ప్రభుత్వ ఆదేశాలు ఉన్నా ఢిల్లీలో ఆగని టపాసుల మోత

**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** ఈ దీపావళికి టపాసులు తయారు చేసినా, నిల్వ చేసినా, కాల్చినా ఫెనాల్టీతో పాటు జైలు శిక్ష తప్పదని ఢిల్లీ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసినప్పటికీ, అక్కడ వాటి మోత మాత్రం ఆగలేదు. దాంతో మంగళవారం ఉదయం అక్కడ వాయు నాణ్యత దారుణంగా పడిపోయింది. గాలి తీవ్రస్థాయిలో కలుషితమైంది. సోమవారం సాయంత్రం నుంచి మొదలైన టపాసుల మోత రాత్రి మరింత ఎక్కువైంది. దాంతో మంగళవారం ఉదయం ఆరు గంటల సమయంలో వాయు నాణ్యత సూచి 323 వద్ద ఉంది. ఈ వివరాలను' ది సిస్టమ్ ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్‌కాస్టింగ్ అండ్ రిసెర్చ్' వెల్లడించింది. గాలి నాణ్యత పలు ప్రాంతాల్లో వెరీ పూర్ కేటగిరీకి పడిపోయిందని పేర్కొంది. లోధి రోడ్డులో 310, ఆర్కే పురంలో 359, ఓక్లాలో 344గా వాయు నాణ్యత రికార్డయింది. గాలి కాలుష్యం తీవ్రంగానే ఉన్నప్పటికీ, గత నాలుగు సంవత్సరాలతో పోలిస్తే ఈ సూచి మెరుగ్గానే ఉన్నట్లు సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వెల్లడించింది.



గాలి నాణ్యత సూచి సున్నా నుంచి 50 మధ్యలో ఉంటే 'గుడ్' అని, 301 నుంచి 400 మధ్యలో ఉంటే 'వెరీ పూర్' అని అర్థం. ఇక దీపావళి వేళ, దేశ రాజధాని నగరం కాలుష్య కాసారంగా మారుతుంది. చలికాలం సమయంలో కాలుష్య తీవ్రతను తగ్గించేందుకు ప్రభుత్వం ముందస్తుగానే హెచ్చరికలు చేసింది. అయితే వాటితో పెద్దగా ప్రయోజనం లేకపోయింది.

## డర్టీ బాంబు ప్రయోగంపై - రష్యా, ఉక్రెయిన్‌ల పరస్పర ఆరోపణలు

**కీవ్, అక్టోబరు 25:** డర్టీ బాంబుపై రష్యా, ఉక్రెయిన్ మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. డర్టీ బాంబు ప్రయోగానికి సిద్ధమవుతున్నారంటూ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నాయి. డర్టీబాంబు ప్రయోగానికి ఉక్రెయిన్ సిద్ధమైందంటూ రష్యా చేసిన ఆరోపణలను ఉక్రెయిన్ ఖండించింది. దీనిపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మాట్లాడ్తూ.. రష్యా అలాంటి ఆరోపణలు చేసిందంటే, ఆ దేశమే అటువంటి దాడికి ఏర్పాట్లు చేసుకుంటుందని అర్థమవుతోందన్నారు. జపోరోజియా అణుప్లాంట్ రేడియేషన్ విపత్తును చూపించి రష్యా ప్రపంచాన్ని భయపెడుతోందని ఆయన ఆరోపించారు. దక్షిణ ఉక్రెయిన్‌లోని అతిపెద్ద ఆనకట్టను పేల్చివేస్తామని రష్యా బెదిరిస్తోందని జెలెన్‌స్కీ అన్నారు. దీనిపై ప్రపంచం కఠినంగా స్పందించాలని ఆయన కోరారు. జెలెన్‌స్కీకి అమెరికా మద్దతు లభించింది. ఉద్రిక్తతలు పెంచేందుకే రష్యా ఇలాంటి వాదనలు చేస్తోందని అమెరికా రక్షణమంత్రి లాయిడ్ ఆస్టిన్ విమర్శించారు. రష్యా రక్షణమంత్రి సెర్గీ షోయిగుతో ఫోన్లో మాట్లాడ్తూ ఉద్రిక్తతలు రెచ్చగొట్టేందుకు అలాంటి వాదనలు ఉపయోగించొద్దు అని ఆస్టిన్ అన్నారు. రష్యా వాదనను యుకె, ఫ్రాన్స్, అమెరికా విదేశాంగమంత్రులు తిరస్కరించారు. రేడియో ధార్మికతతో రెచ్చగొట్టేందుకు ఉక్రెయిన్ సమాయత్తమవుతోందన్నారు.



# మెగా 154 టైటిల్ వాల్తేరు వీరయ్య

మెగాస్టార్ చిరంజీవి మెగా 154 మేకర్స్ దీపావళికి ముందు విడుదల చేసిన మెగా 154 గ్లింప్స్ ఒక మెరుపులా వచ్చి దీపావళి బ్లాస్ట్ కోసం ప్రతి ఒక్కరూ ఆసక్తిగా ఎదురుచూసేలా చేసింది. సినిమా టైటిల్ టీజర్‌ను విడుదల చేయటంతో ఎదురుచూపులకు తెరపడింది. చిరంజీవి హార్డ్‌కోర్ ఫ్యాన్ బాబీ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రానిక వాల్తేరు వీరయ్య అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారుచేశారు.. చిరంజీవి సినిమాల నుంచి అభిమానులు ఆశించే ఎలిమెంట్స్‌తో ఫుల్ మీల్ ఫీస్ట్ రెడీ చేశారు. చిరంజీవి, బాబీల క్రేజీ కాంబిషన్ కావటంతో ఈచిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. టీజర్ టైటిల్‌ను చూసిన ప్రేక్షకులు వింటేజ్ చిరంజీవి ఈజ్ బ్యాక్ అంటూ చెబుతున్నారు. ఈచిత్రం 2023 సంక్రాంతి కానుకగా విడుదల కానుంది.. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ప్రొడక్షన్ డిజైన్ చాలా ఉన్నతస్థాయిలో ఉంది..చిరంజీవి సరసన శ్రుతిహాసనన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. మైత్రీ మూవీస్ పతాకంపై యెర్నేని నవీన్, వై.రవిశంకర్‌లు భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. జికెమోహన్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# విక్రమ్ పీరియాడిక్ మూవీ తంగలాన్

చియాన్ విక్రమ్ నటిస్తున్న కొత్త చిత్రానికి తంగలాన్ అనే టైటిల్ ఖరారుచేశారు. ఆయనకు ఇది 61వ సినిమా . ప్రముఖ దర్శకుడు షారంజిత్ ఈచిత్రాన్ని రూపొందిస్తున్నారు. పార్వతీ, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో యదార్థ సంఘటల ఆధా



రంగా పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ఈసినిమా రూపొందుతోంది.. షారంజిత్ నీలమ్ ప్రొడక్షన్స్‌తో కలిసి ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ స్టూడియో గ్రీన్ పతాకంపై కెఇ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. వెలుగుల పండుగ దీపాశలి పర్వదినం సందర్భంగా తంగలాన్ టైటిల్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను విడుదల చేశారు. విక్రమ్ రా అండ్ రస్టిక్ లుక్‌లో కన్పిస్తున్నారు. ఆయన గతంలో ఎన్నడూచేయని పాత్రలో కన్పించబోతున్నారు. ఇటీవల ఈచిత్రం ఎపిలోని కడపలో రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభించుకుంది.. పశుపతి, హరికృష్ణన్, అన్బు దురై తదితరులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు

# 'లైక్, షేర్ అండ్ సబ్‌స్క్రైబ్



హీరో సంతోష్ శోభన్, దర్శకుడు మేర్లపాక గాంధీ యూత్‌ఫుల్ లవ్ అండ్ క్రైమ్ ఎంటర్‌టైనర్ లైక్ షేర్ అండ్ సబ్‌స్క్రైబ్.. నవంబర్ 4న విడుదల కానుంది.. సినిమాకు సంబంధించి ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి.. టీజర్, పాటలు సినిమాపై అంచనాలు పెంచేశాయి.. థియేట్రికల్ ట్రైలర్‌ను రెబల్‌స్టార్ ప్రభాస్ లాంచ్ చేశారు.. దర్శకుడు మేర్లపాక కాన్‌ఫ్లిక్ట్‌ను రివీల్ చేయకుండానే చాలా చాకచర్యంగా క్యూరియాసిటీని పెంచుతూ ట్రైలర్‌ను కట్ చేశారు. సంతోష్ శోభన్ ట్రావెల్ బ్లాగంగా తన యూట్యూబ్ ఛానల్ కోసం కొత్తవీడియోను షూట్ చేయటానికి వెళ్లిన ట్రిప్‌లో ఫరియా అబ్దుల్లాను కలవటం , ప్రేమలో పడటం చాలా క్రేజీగా ప్రజెంట్ చేశార. కథాంశం చాలా ఆసక్తికరంగా ఉంది.. సంతోష్ శోభన్ చాలా డైనమిక్‌గా ఉన్నారు.. ఫరియా అబ్దుల్లాతో లవ్‌ట్రాక్ ఆకట్టుకుంది.. బ్రహ్మాజీ టైమ్ బాంబ్ ఎపిసోడ్ నవ్విస్తోంది. మేర్లపాక గాంధీ మాట్లాడుతూ, ఫుల్ ఫన్, నాన్‌స్టాప్ కామెడీ గా ఉంటుందన్నారు. జాతిరత్నాలు తర్వాత ఫరియా అబ్దుల్లా ఈ సినిమా చేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. బ్రహ్మాజీ, సుదర్శన్, మైమ్ గోపీ వంటి చాలా మంది మంచి నటీనటులు ఇందులో నటించారన్నారు. నవంబర్ 4న సినిమా విడుదల అవుతుందని, అందరినీ ఆకట్టుకుంటుందని అన్నారు.



# మేమిద్దరం..మాకిద్దరు

ఇండియాల్లో ఉన్న స్టార్ జంటల్లో నయనతార, విఘ్నేష్ ఉన్నారు. తాజాగా దీపావళి సందర్భంగా తన ట్విన్స్‌తో కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. మేమిద్దం ..మాకిద్దరు. అన్న విధంగా పిలలను ఈ ఎత్తుకుని వారితోపాటు దీపావళి వేడుకల్లో పాల్గొ న్నారు. ఈ ఇద్దరూ వారి కెరీర్‌లో ఎన్న విషయాలు తెలుసుకు న్నారు. వీరిద్దరూ కలిసి వారివారి కెరీర్‌లో మంచి ఫామ్‌లో ఉన్నారు. పెళ్లి తర్వాత వారి కెరీర్‌లోఎలాంటి ఇబ్బంది ఏర్పడకుండా మేసేజ్‌లు చేస్తున్నారు. ఒకవైపు పెళ్లయినతర్వాత కూడా క్రేజ్ ఏమాత్రం తగ్గలేదని చెప్పవచ్చు.. తమిళంతోపాటు తెలుగులో కూడ ఆమెను కోరుకుంటున్నారు. నయన్‌తో సినిమా ఆమెకరు కుదిరినపుడే డేట్స్ అడ్జెస్ట్ చేసి హీరోయిన్‌గా ఫిక్స్‌చేసుకున్నారు. రీసెంట్‌గా గాడ్ ఫాదర్ సినిమాలో నయనతార నటించారు.. తెలుగు సీనియర్ స్టార్ హీరోలకు నయతార ఫస్ట్ ఆప్షన్‌గా కన్పిస్తోంది.. ఆమె దూకుడుచూస్తుంటే మరో ఐదారేళ్లు ఇదేలా కొనసాగించటం ఖాయంగా అన్పిస్తోందని అంటున్నారు. తాజాగా ఆమె మళ్లీ వరుస సినిమాలకు సైన్ చేయటం విశేషం.



మనుషులను కదిలించే కథ వస్తే మళ్లీ తెరపైకి

బాలీవుడ్ స్టార్ భామ అనుష్కశర్మ.. నటిగా, నిర్మాతగా కూడ తనేమిటో ప్రూవ్ చేసుకున్నారు.. విరాట్ కోహ్లీతో పెళ్లి అనంతరం సినిమాల్లో కాస్తంత దూడుకు తగ్గించింది.. అయినా అపుడపుడూ సినిమాలు చేస్తూ అభిమానులను అలరిస్తున్నారు. ఇదిలా ఉంటే పెళ్లి తర్వాత గ్లామర్‌షో చేయను అన్న ఆమె తాజాగా తన హాట్‌లుక్ లుక్స్‌తో ఒకింత షాకిచ్చింది.. తాజాగా దీపావళి పండుగలో భాగంగా మరింత అందంగా రెడీ అయ్యిందీ ముద్దుగుమ్మ.. ప్యారెట్ గ్రీన్ కలర్ శారీలో అలరించింది.. చాన్నాళ్ల తర్వాత ఈఫొటోలకు తెగలైకులు వస్తున్నాయి.. తన గ్లామర్‌తో రెచ్చిపోయిన అనుష్క శర్మ దీపావళి రోజున ఆమె అభిమానులకు మంచి ట్రీట్ అచ్చిందని అంటున్నారు. మనుషులను కదిలించే కథ వస్తే తప్పకుండా మళ్లీ తెరపైకి రావటానికి సిద్ధమని చెప్పిన ఈ భామ నటనకంటే ఒకింత నిర్మాతగానే ఎక్కువ ఆసక్తి ఉన్నట్టు తెలిసింది.

# వచ్చేనెలా నుంచి ప్రమోషన్స్



దళపతి విజయ్ హీరోగా వంశీ పైడిపల్లి దర్శకత్వంలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాతలు దిల్‌రాజు, శిరీష్, పివిపి బ్యానర్‌పై పరమ్ వి.పొట్లూరి, పెరల్ వి.పొట్లూరి సంయుక్తంగా నిర్మిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం వారసుడు, చిత్రం చివరిషెడ్యూల్ మినహా దాదాపు షూటింగ్ పూర్తయింది. వచ్చేనెలా నుంచి సినిమా ప్రమోషన్స్ ప్రారంభం కానున్నాయి. దీపావళి సందర్భంగా 2023 సంక్రాంతికి వారసుడు చిత్రాన్ని విడుదల చేస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. తెలుగు రాష్ట్రాలతోపాటు తమిళనాడులో కూడ సంక్రాంతికి అతిపెద్దపండుగ కావటంతో మేకర్స్ పండుగ సీజన్‌ను సద్వినియోగం చేసుకోవటానికి ఉత్సాహంగా ఉన్నారు. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో విజయ్ బ్లాక్‌అండ్ బ్లాక్ డ్రెస్, ఒక పెద్ద సుత్తిని పట్టుకుని కన్పించారు. యాక్షన్ బ్లాక్‌ను సూచిస్తున్న ఈ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది.. ఈచిత్రంలో రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తోంది.. థమన్ సంగీతం అందిస్తున్నారు. .

# శివరాజ్‌కుమార్ పాన్‌ఇండియా మూవీ



కరుణడ చక్రవర్తి డాక్టర్ శివరాజ్‌కుమార్ పాన్‌ఇండియా ఫిలిం ఘోస్ట్ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. కన్నడ, తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో భారీస్థాయిలో తెరకెక్కుతున్న ఈ యాక్షన్ హైస్ట్ థ్రిల్లర్‌కు కన్నడ బ్లాక్ బస్టర్ బీర్బల్ దర్శకుడు శ్రీని దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ రాజకీయనేత, నిర్మాత సందేశ్ నాగరాజ్ తన సందేశ్ ప్రొడక్షన్స్ బ్యాన్‌పై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ ఈచిత్రం పోస్టర్‌ను విడుదల చేశారు. గాల్లోకి ఎగురుతున్న బుల్లెట్లు మళ్ల గన్‌పట్టుకుని శివరాజ్‌కుమార్ వెనుక ఫైర్, స్మోక్ ఎఫెక్టట బ్యాక్‌డ్రాప్‌లో పోస్టర్ ఆకట్టుకుంటోంది.. భారీ వేడుకగా ప్రారంభమైన ఘోస్ట్ ప్రస్తుతం రూ.6 కోట్ల వ్యయంతో భారీగా వేసిన సెట్‌లో చిత్రీకరణ జరుపుకుంటోంది. ఇక్కడ 24 గంటలపాటు భారీ యాక్షన్ ఎపిసోడ్‌ను షూట్ చేయనున్నారు. నవంబర్ 10కి మొదటి షెడ్యూల్ పూర్తవుతుంది.. డిసెంబర్‌లోరెండో షెడ్యూల్ చిత్రీకరణ ప్రారంభం కానుంది. ఈచిత్రానికి ప్రముఖ టెక్నీషియన్లు పనిచేస్తున్నారు.

# యువ ట్యాలెంట్‌ను ప్రోత్సహించటానికే..

ఇపుడు సోషల్‌మీడియా వాడకం తప్పనిసరైందనే చెప్పాలి. దీని ద్వారా ఎంతో మంది తమ ట్యాలెంట్‌ను నిరూపించుకుంటూ పైకి వస్తున్నారు. మంచి పాపులర్ అవుతున్న సంగతి తెలిసిందే.. కాగా యువ ట్యాలెంట్‌న ప్రోత్సహించటానికి , వారి ప్రతిభ ప్రపంచానికి తెలియజేసే క్రమలో తాజాగా రియోజాన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రైజలి. సంస్థ ఐఎన్‌సి ఎంఇ4 టిక్ టిక్ యాప్ హైదరా



బాద్ విభాగానికి డి.సతీష్‌రెడ్డి సిఇఒగా వ్యవహరిస్తున్నారు.. ఈ యాప్ లాంచ్ ముఖ్యఅతిథులుగా సీనియర్ జర్నలిస్టు వినాయకరావు, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్టు , ఫిల్మ్‌ప్రొడ్యూసర్ సురేష్ కొండేటి, సినీజోష్ సిఇఒ రాంబాబు పర్వతనేని, సీనియర్‌ఫిల్మ్ జర్నలిస్టు , పిఆర్వో ఆర్‌డిఎస్ ప్రకాష్‌ల చేతులమీదుగా లాంచ్ చేయటం జరిగింది. దర్శకుడు జివి కృష్ణన్, నిర్మాతలు శివ కంఠమనేని, శాంతన్‌రెడ్డి, డాక్టర్ సింధురెడ్డి, ప్రముఖ సినిమాటోగ్రాఫర్, డైరెక్టర్ జె.ప్రభాకరరెడ్డి, హీరో నాగ శౌర్య, ప్రియ పాల్ తదితరులు పాల్గొన్నారు.

# రవితేజ 'ధమాకా' రిలీజ్ డేట్

మాస్ మహారాజా రవితేజ , కమర్షి యల్ మేకర్ త్రినాధ రావు నక్కిన మాస్ అండ్ యాక్షన్‌ఎంటర్‌టైనర్ ధమాకా. రవితేజ సరసన బాలీవుడ్ హీరోయిన్ శ్రీలీల హీోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రాన్ని టిజీ విశ్వ ప్రసాద్ భారీగా నిర్మిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అండ్ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకాలపై రూపొందు తున్న ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత... దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ ధమాకా విడుదల తేదీన ప్రకటించారు. డిసెంబర్ 23న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.. ఇప్పటికే విడుదలైన ధమాకా పాటలు, టీజర్ సినిమాపై భారీ అంచనాలు పెంచాయి.. ఇటీవల విడుదలైన మాస్ క్రాకర్‌టీజర్ సినిమా ట్యాగ్‌లైన్‌కు తగ్గట్టు డబుల్ ఇంపాక్ట్ క్రియేట్ చేసింది.



# సంక్రాంతికి అఖిల్ 'ఏజెంట్'

యంగ్ హీరో అఖిల్ అక్కినేని, స్టైలిష్‌మేకర్ సురేందర్‌రెడ్డిల భారీ అంచనాలున్న పాన్‌ఇండియా ప్రాజెక్టు ఏజెంట్.. విడుదలకు సిద్ధమవుతోంది. ఈచిత్రం విడుదల తేదీకి సంబంధించిన అప్‌డేట్‌ను ఇచ్చారు.. ఏజెంట్ చిత్రం వచ్చేఏడాది సంక్రాంతికి విడుదల కానుంది.. విడుదల తేదీని త్వరలో ప్రకటించనున్నారు.. గూఢచారిగా యాక్షన్ ప్యాక్డ్ రోల్‌లో అఖిల్ కన్పించబోతున్నారు. ఆయన



మేకోవర్ అద్భుంగా ఉంది.. రిలీజ్ డేట్ పోస్టర్‌లో అఖిల్ సూట్‌లో స్లిక్ అండ్ మోడరన్‌గా ఆకట్టుకున్నారు. అఖిల్ స్టైలిష్ అండ్ డైనమిక్ రోల్‌లో కన్పించనున్నారు. టీజర్‌కు అద్భుతమైన స్పందన వస్తోంది. సాక్షివైద్య అఖిల్‌కు జోడీగా నటిస్తోంది. మమ్ముట్టి కీలకపాత్రలో కన్పించనున్నారు. హిప్‌హాఫ్ తమిళ సంగీత దర్శకుడిగా పనిచేస్తున్నారు. ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్, సురేందర్2 సినిమా పతాకాలపై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు. అజయ్ సుంకర, దీపారెడ్డి సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రం తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్‌ఇండియా మూవీగా విడుదల కానుంది.

# 'టిల్లు స్క్వేర్'తో రెట్టింపు వినోదం



డిజే టిల్లు సీక్వెల్‌కు టిల్లు స్క్వేర్ అనే టైటిల్‌ను ఖరారుచేశారు.. సిద్దజొన్నలతడ్డ హీరోగా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించి డీజె టిల్లు ఈ ఏడాది ఫిబ్రవరిలో విడుదలై సంచలన విజయం అందుకుంది.. ఈచిత్రం విడుదల సమయంలోనే నిర్మాత సూర్యదేవర నాగవంశీ, సిద్ధతో డీజే టిల్లు సీక్వెల్‌ను చేస్తామని తెలిపారు అలాగే ఇపుడు సీక్వెల్‌ను రూపొందిస్తూ మాట నిలబెట్టుకున్నారు నాగవంశీ.. ఈచిత్రానికి టిల్లు స్క్వేర్ అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌తో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్నఈచిత్రాన్ని దీపావళి సందర్భంగా ప్రకటించారు.. సీక్వెల్‌లో సిద్ధుకు జోడీగా అనుపమ పరమేశ్వరన్ నటిస్తోంది.. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో నాగవంశీ నిర్మిస్తున్న ఈచిత్రానికి మల్లిక్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. టిల్లు స్క్వేర్ షూటింగ్ ఇప్పటికే ప్రారంభమైంది.. బాక్సాఫీసువద్ద డీజే టిల్లు సంచలనం సృష్టించిన ఏడాదికే 2023 మార్చిలో సీక్వెల్ థియేటర్లలో సందడి చేయనుంది.. ఈ సందర్భంగా ప్రత్యేక వీడియోను విడుదల చేశారు. టైటిల్ సాంగ్‌ను రామ్ మిరియాల పాడటం విశేషం.



**ఇదిలా ఉండగా దీపావళి కానుకగా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ రూపొందిస్తున్న రెండు చిత్రాలకు సంబంధించి అప్‌డేట్స్ కూడ వచ్చాయి..** ధనుష్ హీరోగా తెలుగు, తమిళ భాషల్లో రూపొందుతున్న ద్విభాషా చిత్రం సార్... నుంచి తాజాగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. నీలిరంగు చొక్కా ధరించి ఫైట్‌చేస్తున్న ధనుష్ పోస్టర్ ఆకుట్టకుంది.. ఈచిత్రానికి వెంకీ అబ్బూరి దర్శకత్వం వహిస్తున్నారు. సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. మరో చిత్రం బుట్టబొమ్మ పోస్టర్‌ను కూడ విడుదల చేశారు. అనిఖా సురేంద్రన్, సూర్య వశిష్ట, అర్జున్ దాస్ పాత్రల్లో కూడ పోస్టర్ ఆకట్టుకుంటోంది.. ఈచిత్రానికి శౌరి చంద్రశేఖర్ టి.రమేష్ దర్శకుడు.



26-10Pg7exHMNWJQE:Layout 1 10/26/22 12:47 AM Page 1



### ఆకాశంలో అద్భుతం

≫ దేశాల్లో ముందుగా కనిపించిన ఈ సూర్య గ్రహణం భారత్‌లో మాత్రం పాక్షికం గా సూర్యాస్తమవేళ నాలుగు గంటల 29 నిమిషాల నుంచి సాయంత్రం ఆరు గంటల 26 నిమిషాల వరకు ఇది కొనసాగింది. భారత్‌లో మొదట ఢిల్లీతో పాటు జమ్మూ కాశ్మీర్, వారణాసి, అమృత్‌సర్‌లలో కనిపించగా ఆ తరువాత ఇతర రాష్ట్రాలలో కనిపించింది. తెలుగు రాష్ట్రాల్లో కొంత ఆలస్యంగా కనిపించింది. హైదరాబాద్‌లో నాలు గు గంటల 59 నిమిషాలకు, విజయవాడలో నాలుగు గంటల 49 నిమిషాలకు, తిరుపతిలో ఐదు గంటల ఒక నిమిషానికి పాక్షిక సూర్యగ్రహణం మొదలయ్యింది. హై ద రాబాద్‌లో సాయంత్రం ఐదు గంటల 55 నిమిషాలకు ముగియగా ఇతర ప్రాంతాలలో పది నిమిషాల నుంచి పావు గంట తేడాతో ముగిసింది. కాగా గ్రహణ మధ్య కాలం ఐదు గంటల 29 నిమిషాలుగా అధికారులు వెల్లడించారు. పాక్షిక సూర్య గ్రహణం నేపథ్యంలో తెలుగు రాష్ట్రాలలో శ్రీకాళహస్తి మినహా అన్ని దేవాలయాలు మూ సివేయగా గ్రహణం వీడిన తరువాత సంప్రోక్షణల తరువాత తిరిగి తెరుచుకుని దైవ దర్శనాలకు అనుమతులిచ్చారు. మరోవైపు 22 ఏళ్ల తరువాత ఏర్పడ్డ ఈ ఆకాశంలో అద్భుత ఘట్టాన్ని తిలకించేందుకు హైద రాబాద్ సహా తెలుగు రాష్ట్రాలలోని అనేకచోట్ల ఔత్సాహికులు టెలిస్కోప్‌లను ఏర్పాటు చేసుకున్నారు. ఇదే సమయంలో బిర్లా ప్లానిటోరియం సహా పలుచోట్ల కొందరు శాస్త్రవేత్తలు ఔత్సాహికుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు, ఇదే సమయంలో టెలిస్కోప్‌ను భారీ స్క్రీన్‌కు అనుసంధానం చేయడ ం ద్వారా ఎక్కువ మంది ఈ గ్రహణాన్ని వీక్షించేందుకు అవకాశం కల్పించారు. మరికొన్ని చోట్ల నల్ల కళ్లద్దాలతో పలువురు ఈ గ్రహణాన్ని వీక్షించారు.

#### గ్రహణ సమయంలో ముగిసిన తరువాత నదుల వద్ద ప్రత్యేక పూజలు

ఇదిలావుండగా పాక్షిక సూర్య గ్రహణం సమయంలో దేశ వ్యాప్తంగా అనేకచోట్ల నదీ తీరాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రహణం మొదలైన సమయంలో ముగిసిన తరువాత ఈ పూజలు మరింతగా నిర్వహించారు. పలు రాశుల వారు ఈ పూజల్లో పాల్గొన్నారు. గ్రహణం ముగిసిన తరువాత నదీ తీరాల్లో అనేక మంది త మ పితృ దేవతలకు నువ్వులు వదిలి నివాళులు అర్పించారు. ఇక గ్రహణం ముగిసిన అరగంట తరువాత అన్నిచోట్ల ప్రజలు తమ ఇళ్లను కడిగి, ఇళ్లలోని పూజా గదుల ను శుభ్రం చేసుకుని పూజలు చేయడం కనిపించింది. ఇక ఆలయాలలో ఆగమన శాస్త్రానుసారం సంప్రోక్షణలు నిర్వహించి రాత్రి ఏడున్నర నుంచి ఎనిమిది గంటల త రువాత భక్తులకు దర్శనాలకు అనుమతిచ్చారు. గ్రహణం ముగిసిన తరువాత తెలుగు రాష్ట్రాల్లో అన్ని ఆలయాల వద్ద భక్తుల రద్దీ కనిపించింది. గ్రహణం ముగిసిన త రువాత భక్తులు దేవాలయాలకు వెళ్లడం ఆనవాయితీగా వుండడంతో దాదాపు అన్ని ఆలయాల వద్ద రద్దీ బాగా కనిపించింది. కాగా గ్రహణం నేపథ్యంలో దేశ వ్యాప్తం గా చాలా కాలం తరువాత అన్నిచోట్ల ఇళ్లలో పూజాధికాలు నిలిచిపోయాయి. గత ఏడాది ఉదయం వేళ ఏర్పడ్డ సూర్య గ్రహణం నేపథ్యంలో మిట్ట మధ్యాహ్నం పూజా ధికాలను నిర్వహించడం తెలిసిందే. కానీ మంగళవారం నాటి పాక్షిక సూర్య గ్రహణం కారణంగా రాత్రి ఏడు గంటల తరువాత కానీ ఇళ్లలో పూజాధికాలు మొదలు కా లేదు.

## అక్రమ లావాదేవీలపై తక్షణ ఫిర్యాదుతో ఎస్‌బిఐ డబ్బు వాపస్

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** డిజిటల్ మోసాలు, సైబర్ నేరాలు పెరిగిపోతుండటంతో ఎస్‌బిఐ తన ఖాతాదారులను అప్రమత్తం చేసింది. అనధికారిక లావాదేవీలను నిర్వహించినట్లు గుర్తించి వెంటనే దాన్ని తమకు తెలియచేయాలని, ఇందువల్ల మోసానికి గురైన సొమ్మును వాపస్ చేసేందుకు అవకాశం ఉంటుందని స్పష్టం చేసింది. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటనలో సంబంధిత నేరగాళ్ల ఖాతాల్లోని నగదు స్తంభించిపోతుందని వెల్లడించింది. తద్వారా బాధితుని ఖాతా నుండి బదిలీ అయిన నగదును ఇతర ఖాతాలకు బదిలీ అవ్వకుండా చేయవచ్చని పేర్కొంది. నేరం జరిగిన వెంటన తమకు ఫిర్యాదు చేసినట్లయితే పోయిన డబ్బును తిరిగి వచ్చే వీలుందని తెలిపింది. ముఖ్యంగా ప్రస్తుతం పండగ సీజన్ కావడంతో డిజిటల్ లావాదేవీ యాప్‌లు, ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవలను ఉపయోగించుకునే సమయంలో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. అనధికారిక లావాదేవీల నేపథ్యంలో వెంటనే 18001234 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని ఎస్‌బిఐ తెలియచేసింది.

## అక్రమ లావాదేవీలపై తక్షణ ఫిర్యాదుతో ఎస్‌బిఐ డబ్బు వాపస్

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** డిజిటల్ మోసాలు, సైబర్ నేరాలు పెరిగిపోతుండటంతో ఎస్‌బిఐ తన ఖాతాదారులను అప్రమత్తం చేసింది. అనధికారిక లావాదేవీలను నిర్వహించినట్లు గుర్తించి వెంటనే దాన్ని తమకు తెలియచేయాలని, ఇందువల్ల మోసానికి గురైన సొమ్మును వాపస్ చేసేందుకు అవకాశం ఉంటుందని స్పష్టం చేసింది. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటనలో సంబంధిత నేరగాళ్ల ఖాతాల్లోని నగదు స్తంభించిపోతుందని వెల్లడించింది. తద్వారా బాధితుని ఖాతా నుండి బదిలీ అయిన నగదును ఇతర ఖాతాలకు బదిలీ అవ్వకుండా చేయవచ్చని పేర్కొంది. నేరం జరిగిన వెంటన తమకు ఫిర్యాదు చేసినట్లయితే పోయిన డబ్బును తిరిగి వచ్చే వీలుందని తెలిపింది. ముఖ్యంగా ప్రస్తుతం పండగ సీజన్ కావడంతో డిజిటల్ లావాదేవీ యాప్‌లు, ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవలను ఉపయోగించుకునే సమయంలో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. అనధికారిక లావాదేవీల నేపథ్యంలో వెంటనే 18001234 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని ఎస్‌బిఐ తెలియచేసింది.

## భాగ్యలక్ష్మీ మందిరంలో గవర్నర్ తమిళిసై పూజలు

**హైదరాబాద్ (చార్మినార్), అక్టోబరు 25, ప్రభాతవార్త :** దీపావళీ పండుగను పాతబస్తీ ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. చార్‌కమాన్, చార్మినార్, గుల్జా రాహౌస్, పురానాపూల్, అలియాబాద్, గౌలిపుర, దూద్‌బౌలి ప్రాంతాల్లో పండుగ వాతావరణం కనిపించింది. కాగా గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ కుటుంబ సభ్యులతో కలిసి చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీమందిరంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాతనగరానికి గవర్నర్ విచ్చేసిన సందర్భంగా చార్మినార్ పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. జిహెచ్‌ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, జహీరాబాద్ ఎంపి బిబి పాటిల్, మెదక్ ఎంపి ప్రభాకర్ రెడ్డి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీలు జనార్దన్ రెడ్డి, ఎల్.రమణ, మాజీ శాసనసభ్యులు బాబూమోహన్, జహీరాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డితోపాటు పలువురు ప్రము ఖులు భాగ్యలక్ష్మీ మందిరంలో అమ్మవారికి పూజలు జరిపారు. జంట నగరాల్లోని పలు ప్రాంతాలకు చెందిన వేలాదిమంది భక్తులు క్యూలో నిలబడి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు మందిరం కమిటీ తరుపున శ్రీ భాగ్యలక్ష్మీ అమ్మవారి ఖజానా పంపిణీ చేశారు. కాగా మంగళవారం జరిగిన సూర్యగ్రహణం సందర్భంగా పాతబస్తీలోని హిందువులకు సంబంధించిన షాపులు, దుకాణాలను మూసివేశారు. అదే చార్మినార్ చార్మినార్ శ్రీభాగ్యలక్ష్మీ మందిరం, చార్మినార్ శ్రీ మహదేవ్ మందిరం, చార్‌కమాన్ శివ మందిరం, బాలాజీ మందిరంతోపాటు హైదరాబాద్ పాతబస్తీలోని అన్ని దేవాలయాలు, మందిరాలను మూసివేశారు.

### మునుగోడు ఉపఎన్నికతో

## నల్గొండ, యాదాద్రి జిల్లాల్లో ఎస్‌ఎ-1 పరీక్షలు వాయిదా

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 1 నుంచి 10వ తరగతి విద్యార్థులకు నవంబర్ 1 నుంచి సమ్మేటీవ్ అసెస్‌మెంట్(ఎస్‌ఏ)-1 పరీక్షలను నిర్వహించనున్న సంగతి తెలిసిందే. అయితే నల్గొండ జిల్లా మునుగోడు శాసనసభ నియోజకవర్గానికి నవంబర్ 3న ఉపఎన్నిక జరగనున్న నేపథ్యం లో నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో జరగాల్సిన ఎస్‌ఏ-1 పరీక్షలను వాయిదా వేశారు. ఈ రెండు జిల్లాల్లో ఎస్‌ఏ-1 పరీక్షలను నవం బర్ 9 నుంచి 16 వరకు నిర్వహించాలని పాఠశాల విద్య డైరెక్టర్ ఆదేశిస్తూ.. ఇందుకు సంబంధించిన రివైజ్డ్ షెడ్యూల్‌ను విడుదల చేశారు. రాష్ట్రంలో ఎస్‌ఏ-1 పరీక్షను 11 పేపర్లకు నిర్వహించనున్న విషయం తెలిసిందే. ఎస్‌ఏ-2తోపాటు, వార్షిక పరీక్షలను ఇకపై 6 పేపర్లకే నిర్వ హించనున్నారు. మునుగోడు ఉప ఎన్నిక నేపథ్యంలో తమ జిల్లాల్లో ఎస్‌ఏ-1 పరీక్షలను రీషెడ్యూల్ చేయాలని కోరుతూ నల్గొండ, యాదాద్రి జిల్లాల డీఈవోలు పాఠ శాల విద్య డైరెక్టర్‌కు విజ్ఞప్తి చేయగా.. రివైజ్డ్ షెడ్యూల్ స్కూల్ ఎడ్యు కేషన్ డైరెక్టర్ జారీ చేశారు. నవంబర్ 9 నుంచి 16 వరకు జరిగే ఎస్‌ఏ-1 పరీక్షలు 9, 10 తరగతి విద్యార్థులకు ఉదయం 10 గంటల నుంచి 12.45 గంటల వరకు పేపర్-1ను.. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు పేపర్-2ను నిర్వహించాలని సూచిస్తూ ఉత్తర్వులిచ్చారు.

## మునుగోడులో ఎగిరేది కాషాయ జెండానే

### మందు, మాంసం, మనీతో ఎన్నికల్లో గలవాలని ప్రయత్నిస్తున్న టిఆర్ఎస్: బండి సంజయ్

**మునుగోడు, మర్రిగూడ, అక్టోబరు 25, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ వివిధ సందర్భాల్లో ఇచ్చిన హామీలు, వాటిని అమలు చేయకపోవడాన్ని ఎండగడుతూ బిజెపి రాష్ట్ర శాఖ కెసిఆర్ ఝూఠా మాటలు పోస్టర్లను రూపొందించింది. ఝూఠా మాటల కెసిఆర్ ఇదిగో నీ పచ్చి అబద్ధాల చిట్టా అంటూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ కెసిఆర్ ఝూఠా మాటలు పోస్టర్లను మంగళవారం మర్రిగూడలోని బిజెపి క్యాంపు కార్యాలయంలో, నియోజకవర్గ కేంద్రంలో విడుదల చేశారు. బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లు ఇంద్రసేనారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డిలతో కలిసి విడుదల చేసిన అనంతరం వారు మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో కెసిఆర్ మరోసారి పచ్చి అబద్ధాలు, మోసాలు, తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమయ్యారన్నారు. మందు, మాంసం, మనీతో ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారన్నారు. తెలంగాణ ప్రజల భవిష్యత్ మునుగోడు ఎన్నికల ఫలితాలపై ఆధారపడి ఉన్న నేపథ్యంలో కెసిఆర్ ఝూఠా మాటలు పోస్టర్లను ట్విట్టర్, ఫేస్‌బుక్, వాట్సా ప్ తదితర సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చారు. కెసిఆర్ ఝూఠా మాటలు ఒక దళిత నాయకుడిని ముఖ్యమంత్రిని నేను చెప్పిన అంటే తల నరుక్కుంటా గానీ ఆ మాట తప్పనని, ఖచ్చితంగా ఎట్టి పరిస్థితుల్లోనూ రేపటి తెలంగాణ రాష్ట్రానికి దళిత నాయకుడే ముఖ్యమంత్రిగా ఉంటారన్నారు.

# నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసమే మీటర్లు

### రైతులపై ఒక్క రూపాయి భారం పడదు - రూ.1700కోట్లతో ఫీడర్ల ఏర్పాటు

### ఎపి ఎస్పీ డిసిఎల్, ఇపిడిసిఎల్ చైర్మన్ సంతోష్‌రావు

**సచివాలయం. అక్టోబర్ 25. ప్రభాతవార్త.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వ్యవసాయ విదు ్యత్ వినియోగదారులకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయడంతో పాటు విదు ్యత్ పంపిణీ నష్టాల తగ్గింపు, పారదర్శకత కోసమే స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తున్నామని ఏపిఎస్పీడిసియల్ మరియు ఏపీఈపీడీసీఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోషరావు తెలిపారు. మీటర్లు పెట్టడం వలన మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవు, నాణ్యమైన విద్యుత్ వినియోగదారులకు అందుతుందన్నారు. ఎంత విద్యుత్ వాడుతున్నారో కచ్చితంగా తెలియడం వలన దీనికి అవసరమైన కెపాసిటీ ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు పెట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. మీటర్లు ఏర్పాటు వలన రైతులు ఒక ్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ఎన్ని యూనిట్ల కరెంట్ అయితే రైతులు వినియోగిస్తారో దాని కోసం అయ్యే ్య ఛార్జీలను మొత్తం ప్రభుత్వమే నేరుగా రైతులకు చెందిన ప్రత్యేక ఖాతాల్లో జమ చేస్తుందన్నారు. ఆ డ బ్బు నేరుగా రైతుల ద్వారా డిస్కింలకు బదిలీ అవుతుందని, దీని వలన పూర్తి పారదర్శకత ఉంటుందన్నారు. కరెంటు సరఫరా కంపెనీలను ప్రశ్నించే హక్కు రైతులకు లభిస్తుందని, కంపెనీలకు కూడా బాధ్యత పెరుగుతుందన్నారు. రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడానికి సుమారు రూ.1700 కోట్లు ఖర్చు చేసి ఫీడర్లను ఏరా ్పటు చేశామన్నారు. గడిచిన 90 రోజుల్లో కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను మార్చివేసి 48 గంటల్లోపే కొత్తవాటిని ఏర్పాటు చేశామన్నారు. రానున్న రోజుల్లో నూటిని నూరుశాతం 48 గంటల్లోపే మారి ్చ వేయాలని ముఖ్యమ ంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాడానికి అన్ని రకాల చర్యలను విద్యుత్ పంపిణీ సంస్థలు తీసుకుంటున్నాయన్నారు. రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టు కింద ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని శ్రీకాకుళం జిల్లాలో మీటర్లను ఏర్పాటుచేశామన్నారు. మీటర్లు ఏర్పాటు చేసిన తరువాత ప్రయాస్ ఎనర్జీ గ్రూపు (స్వతంత్ర గ్రూపు) సర్వే రిపోర్టు ప్రకారం కూడా నష్టాలు 15-20 శాతానికి తగ్గినట్లు తెలిపారు. ఐఆర్‌డీఏ మీటర్లను మీటరు బోర్డుపై అమర్చడం జరిగిందన్నారు. మీటర్ రీడర్లు ఐఆర్‌డీఏ పోర్టు ద్వారా రీడింగ్ తీయాల్సి ఉందన్నారు. వ్యవసాయ సర్వీసులు దూర దూర ప్రారతాలలో విస్తరించి ఉండటం వలన ఈ పద్ధతిలో రీడింగ్ తీయడం కష్టతరమైందని, అందుకే స్మార్ట్ మీటర్ల ఏర్పాటును విద్యుత్ సంస్థలు సంకల్పించాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 18.58 లక్షల స్మార్ట్ మీటర్ల ద్వారా వ్యవసాయ విదు ్యత్ సర్వీసుకు అనుబంధ పరికరాలను రూ.14455 వ్యవయంతో మీటరు బాక్స్‌తో పాటు పివిపి వైరు, ఎంసిబి, కాపాసిటర్, ఎర్తింగ్ పరికరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందనా ్నరు. ఈ విధంగా ఏర్పాటు చేయడం వలన కేంద్ర ప్రభుత్వ పదకం ఆర్‌డీఎస్‌ఎస్‌లో 60 శాతం గ్రాంట్ రూపంలో డిస్కమ్‌కు సమకూరుతుందన్నారు. ప్రతి ఏటా సగటున 45,098 వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయని, వాటి మరమ్మతు కోసం ఏటా రూ.102 కోట్ల వ్యయాన్ని సంస్థలు భరించాల్సిన వసు ్తందన్నారు. కెపాసిటర్లను అమర్చటం ద్వారా నాణ్యమైన వోల్టేజ్‌తో రైతులకు విద్యుత్ సరఫరా చేయవచ్చునన్నారు. ఒక్కో మీటరుకు కేంద్ర ప్రభుత్వం అంచనా ధర రూ.6000 తో పదేళ్ల కాల పరిమితితో ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు రూపొందించడం జరిగిందని ప్రకటనలో తెలిపారు. ఇటీవల మహారాష్ట్రలోని పట్టణ ప్రాంతాల్లో బెస్ట్ కంపెనీ స్మార్ట్ మీటర్ల కోసం ఆఫర్ చేసిన బిడ్లలో ఒక్కో మీటరుకు నెలకు రూ.200.96 పైసలుగా ఖరారైందని, వీటి కాల వ్యవధి ఏడున్నర సంవత్సరాలుగా పేర్కొనడం జరిగిందన్నారు. వాటిలో 80 శాతం సింగిల్ ఫేజ్ మీటర్లు కాగా 20 శాతం మాత్రమే త్రీ ఫేజ్ మీటర్లు ఉన్నాయన్నారు. అయితే ఆంధ్రప్రదేశ్‌లోని వ్యవసాయ సర్వీసులన్నీ కూడా త్రీ ఫేజ్ మీటర్లేనన్నారు. ఆర్‌డీఎస్‌ఎస్ పథకం కింద స్మార్ట్ మీటర్లకు 22.50 శాతం గ్రాంటు రూపంలో సమకూరుతుందనా ్నరు. విద్యుత్ సంస్థలో డీబీటీ విధానం కొరకు ఐదేళ్ల కాలపరిమితితో టెండర్లను ఆహ్వానించడం జరిగిందన్నారు. మీటర్ల ద్వారా మొదటి రీడింగ్ తీసిన తరువాత కాంట్రాక్టర్‌కు ఒక్కో మీటరుకు కెపెక్స్ కింద రూ.1800 చొప్పున చెల్లించడం జరుగుతుందన్నారు. ఆ తరువాత మిగిలిన మొత్తంతో పాటు ఆపరేషన్ మెయింటెనెన్స్, రీడింగ్ కోసం అయ్యే మొత్తాన్ని నెలవారిగా ఐదేళ్ల కాంట్రాక్ట్ కాల వ్యవధిలో ప్రాజెక్టు వ్యయాన్ని చెల్లంచడం జరుగుతుందన్నారు. వీటికి నెలకు రూ.254 చొప్పున గుత్తేదార్లు టెండర్లను దాఖలు చేయడం జరిగిందన్నారు. ఇవన్నీ గ్రామీణ ప్రాంతాల్లోని త్రీఫేజ్ మీటర్లు మాత్రమే అన్నారు. గతంలో కోవిడ్-19 విపత ్కర పరిస్థితుల్లో ఈ టెండర్ల అంచనాలను రూపొందించడం జరిగిందన్నారు.

ఆ తరువాత ప్రభుత్వం హెచ్చు, తగ్గులను పరిశీలించి టెండర్లు రద్దు చేసిందన్నారు. తదుపరి ప్రస్తుత ధరల ప్రకారం ప్రభుత్వానికి ప్రతిపాదనలను సమర్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పరిపాలన అనుమతులు లభించిన తర్వాతే కొత్తగా టెండర్లు పిలవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 7 వేల మెగావాట్ల సౌర విద్యుత్తు కొనుగోలుకు సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకీ)తో రాష్ట్ర వ్యాప్తంగా ఉన ్న వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు పగటి పూట 9 గంటల నిరంతర విద్యుత్తును సరఫరా చేసేందుకు ఒప్పంద కుదుర్చుకోవడం జరిగిందన్నారు. స్మార్ట్ మీటర్ల ఏరా ్పటుతో లోడ్ సామర్థ్యాన్ని అంచనా వేసుకుంటూ భవిష్యత్ ప్రణాళికను రూపొందించుకునే సౌలభ్యంతో పాటు విద్యుత్ సరఫరా అంతరాయాలను, వోల్టేజ్ హెచ్చు తగ్గులతో పాటు రైతులు, సంస్థ మధ్య పారదర్శకతను పెంపొందించేందుకు అవకాశం ఉంటుందని ఏపిఎస్ ్పడిపియల్ మరియు ఏపీఈపీడీపీఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోషరావు ప్రకటనలో తెలిపారు.

## సంగారెడ్డిలో మరో కీచక ఉపాధ్యాయుడు అరెస్టు

### విద్యార్థినిపై లైంగిక వేధింపులు, ఉపాధ్యాయునిపై కేసు నమోదు, రిమాండ్

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబరు 25, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో నాలుగేళ్ల విద్యార్థినిపై లైంగికదాడి ఘటన మరవకముందే, జిల్లా కేంద్రమైన సంగా రెడ్డిలో తొమ్మిదో తరగతి విద్యార్థినిపై, పాఠశాల ఉపాధ్యాయుడు లైంగిక వేధింపులకు పాల్పడిన సం ఘటన వెలుగుచూసింది. పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలో తొమ్మిడో తరగతి చదువుతున్న విద్యార్థినిపై, ఆదే పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఉపాధ్యాయుడు గత కొన్ని రోజులుగా లైంగిక వేధింపులకు పాల్పడుతుండగా, విద్యార్థిని పాఠశాలో నిర్వహించే, చదువులకు సంబంధించిన పరీక్షలకు కూడ హాజరకాకపోవడంతో, పాఠశాలకు వెళ్లడానికి కూడ ఆసక్తి చూపకపోవడంతో, విద్యా ర్థిని తల్లితండ్రులు ఆరా తీయగా, పాఠశాల ఉపాధ్యాయుడు లైంగిక వేధింపులకు పాల్పడుతున్నట్టు గుర్తించిన, విద్యార్థిని తల్లితండ్రులు పాఠశాల యాజమాన్యంతో చర్చించినప్పటికీ, సరైన స్పందనలేకపోవడంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో అదేరోజు ఉపా ధ్యాయునిపై పోలీసులు పోక్సో కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించారు. విద్యార్థినిపై ఉపాధ్యాయుడి లైంగిక దాడి ఘటనను విద్యార్థి సంఘం ఎస్ ఎఫ్ఐ తీవ్రంగా ఖండించింది.

ఈ సంఘటనకు బాధ్యులపై చర్యలు తీసు కోవడంలో నిర్లక్ష్యం వహించిన డిఇఒ నాంపల్లి రమేష్‌తీరుపై మండిపడింది. మంగళవారం ఎస్‌ఎఫ్ఐ ఆధ్యర్యంలో సంగారెడ్డిలోని జిల్లా విధ్యాదికారి కార్యాలయం ముందు బైటాయించి అందోళన చేశారు.

## రేపు విజయవాడలో 'బిసిల గర్జన' సదస్సు

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** అసెంబ్లీ-పార్లమెంట్ ఎన్నికల్లో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు పెట్టాలని, బిసిలకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, జనగణనలో కులగణన చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27న విజయవాడలో 'బిసిల గర్జన' పేరుతో సదస్సు ను నిర్వహించనున్నట్లు జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంపి ఆర్.కృష్ణయ్య తెలిపారు. ఈ మేరకు మంగళవారం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో బిసిభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయవాడలోని తుమ్మరిపల్లి కళాక్షేత్రంలో నిర్వహించే ఈసభకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన 10మంది మంత్రులు హాజరవుతారని తెలిపారు. ఈసందర్భంగా మంత్రులను సన్మానించడంతపాటు పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టేవిధంగా కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు చేయాల్సి న కార్యాచరణను చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే 8రాష్ట్రాల అసెంబ్లీలు కులగణన జరపాలని తీర్మాణం చేశాయని ..16 రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయని ఆయా పార్టీలు పార్లమెంట్‌ను స్తంబింపజేసి చిత్తశుద్ధి నిరూ పించు కోవాలన్నారు. ఇతర సమస్యలపై పార్లమెంట్‌లో పోరాడుతున్న విధంగానే కులగణనపై కూడా పార్లమెంట్‌లో చర్చ చేయాలని కోరారు. అలాగే కానిస్టేబుల్ అభ్యర్థులను న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

## నాటక రచనపై యువకుల అమితోత్సాహం హర్షణీయం

### ప్రభుత్వ సలహాదారు కె.వి.రమణాచారి

### తెలుగు విశ్వవిద్యాలయంలో రచయితల ఉచిత శిక్షణ శిబిరం



సమావేశంలో ప్రసంగిస్తున్న డా. కె.వి.రమణాచారి, కామేశ్వరరావు, మోహనసేనాపతి తదితర రసరంజని సభ్యులు

**హైదరాబాద్ (నాంపల్లి), అక్టోబరు 25, ప్రభాతవార్త:** నేటి ఆధునిక యాంత్రికయుగంలో సినిమాలు, టీవీ, అంతర్జాల చానల్స్‌పై మక్కుకెక్కువై రంగస్థల రంగంపై అనాశక్తత పెరిగిపోయిన తరుణంలో ప్రముఖ సంస్థ రసరంజని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సమన్వయంతో మొట్టమొదటిసారిగా విశ్వవిద్యాలయంలో నిర్వహించ తలపెట్టిన 'నాటకం రాయడం ఎలా' రచయితల ఉచిత శిక్షణా శిబిరంకు ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన ఔత్సాహికులను ఆహ్వానించగా అత్యధికశాతం యువత నాటక రచనలపై మక్కువతో అమితోత్సాహంతో ముందుకురావడం హర్షదాయకమని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, రసరంజని అధ్యక్షుడు డా. కె.వి.రమణాచారి అన్నారు.

మంగళవారం ఉదయం రెడ్‌హిల్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో రసరంజని కార్యదర్శి ఎం.కామేశ్వరరావు, కోశాధికారి మోహన సేనాపతి, నటరాజ్ తదితర సభ్యులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ నెల 27 నుండి 31వ తేదీవరకు 5రోజులపాటు ఉదయం 10నుండి సాయంత్రం 5గంటల వరకు నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న తెలుగు విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణా శిబిర బ్రోచర్‌ను ఆవిష్కరించి డా. కె.వి.రమణాచారి ప్రసంగిస్తూ రెండు తెలుగురాష్ట్రాల నుండి వచ్చిన దరఖాస్తులలో 25మంది తెలంగాణ, 15 ఆంధ్రప్రదేశ్ మొత్తం 40మందిని శిక్షణకు ఎంపిక చేసినట్లు, అందులో నగరేతరులైన 25మందికి ఉచిత వసతి, భోజన సౌకర్యాలూ కల్పిస్తున్నట్లు వివరించారు. నేటికీ సినీ, టీవీరంగాల్లో అత్యుత్తమ రచయితలుగా పేరొందిన రచయితలు శిక్షణ పొందినవారేనని, ఈ 5రోజుల రసరంజని ఉచిత శిక్షణా శిబిరం నుండి నలుగురైదుగురు ప్రసిద్ధ రచయితలైతే అమితానందమన్నారు. కామేశ్వరరావు శిబిర వివరాలను తెలుపుతూ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో 27 గురువారం ఉదయం 11గంటలకు సారిపల్లి కొండలరావు సభాధ్యక్షతన ప్రారంభ సభాకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డా. కె.వి.రమణాచారి, విశిష్ట అతిథులుగా బొల్లినేని కృష్ణయ్య, సినీదర్శకుడు అల్లాణి శ్రీధర్, సినీరచయితలు యండమూరి వీరేంద్రనాథ్, తనికెళ్ల భరణి, శంకరమంచి పార్థసారథి, బుర్రా సాయిమాధవ్‌లు పాల్గొని ఉచిత శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించినాంతరం రచయితలతోపాటు ప్రేమ్‌రాజ్, డా. డి.విజయభాస్కర్, ఎం.దివాకరబాబు, డా. కోట్ల హనుమంతరావు, తడకమళ్ళ రాచంద్రరావులు కూడా విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు, అవగాహన కోసం ముందుగా

## కూరగాయల రైతుకు అందని ధర

### వినియోగదారుని నెత్తిన భారం

### లాభాలు ఆర్జిస్తున్న దళారులు

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:**కూరగాయల ధరలు మండిపోతుండగా వాటిని పండిస్తున్న రైతులకు మాత్రం పెట్టుబడులు కూడా రావడం లేదు. దీంతో గిట్టుబాటు ధరలు లభించక రైతులు అప్పుల పాలవుతుండగా, మరోపక్క వినియోగదారులు దోపిడీకి గురవుతుండగా, ఇంకోవైపు దళారులు మాత్రం లాభాలపై లాభాలు ఆర్జిస్తున్నారు. రైతుల నుండి కొనుగోలు చేసే రేటుకు, అవే బహిరంగ మార్కెట్‌లోకి వచ్చేసరికి కేజీకి 30 రూపాయల నుండి 40 రూపాయల వరకూ తేడా కనిపిస్తోంది. రైతుల నుండి కొనుగోలు చేసిన కూరగాయలు దళారుల నుండి వ్యాపారుల వరకూ ఒక్కొక్కరూ తమ లాభాలను అధికంగా వేసుకోవడంతో వినియోగదారుల వద్దకు వచ్చేసరికి అవి ఆకాశాన్నంటుతున్నాయి. గత కొన్ని రోజులుగా తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్ మార్కెట్‌లో కూరగాయల ధరలు 50 రూపాయల నుండి 80 రూపాయల వరకూ పలుకుతున్నాయి. దళారులు నేరుగా రైతుల దగ్గరకు వెళ్లి కూరగాయలను కొనుగోలు చేసి వాటిని రెట్టింపు ధరలకు వ్యాపారులకు చేరవేస్తున్నారు. ఇక వ్యాపారులు లాభాలు గడించేందుకు అధిక ధరలకు వాటిని విక్రయిస్తున్నారు. దీంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా రేట్లు నిర్ణయించి వాటిని మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో వాటిని కొనుగోలు చేసే వినియోగదారులు నిలువుదోపిడీకి గురవుతున్నారు. అయితే రైతులకు మాత్రం మద్దతు ధరలు లభించడం లేదు. బహిరంగ మార్కెట్‌లో కూరగాయల ధరలు అధికంగా ఉన్నా తమాకు మాత్రం కనీస ధరలు కూడా లభించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొలంలో రైతులకు లభించే ధర, బహిరంగ మార్కెట్‌కు చేరేటప్పటికి కూరగాయల రేట్లు ఏ విధంగా ఉన్నాయనేది కొన్ని కూరగాయలను పరిశీలిస్తే టమాటా రైతుల నుండి కిలోకు 15 నుండి వరకూ కొనుగోలు చేస్తుండగా, మార్కెట్‌కు వచ్చే సరికి రిటైల్ మార్కెట్‌లో 43 రూపాయల నుండి 47 రూపాయలకు పలుకుతుండగా, మాల్స్‌లో 44 రూపాయల నుండి 63 రూపాయల వరకూ విక్రయిస్తున్నారు.

## ఉపాధి కోసం వెళ్లి.. విగతజీవిగా వచ్చాడు

- సౌదీ అరేబియాలో పెంబి మండలవాసి మృతి
- 19 రోజుల తర్వాత స్వగ్రామం చేరిన మృతదేహం



దాసర్ల సంతోష్ (ఫైల్)

**పెంబి, ప్రభాతవార్త:** అది ఒక నిరుపేద కుటుంబం. రెక్కాడితే కాని డొక్కాడని పరిస్థితి. అప్పులు తీర్చేందుకై గల్ఫ్ దేశమైన సౌదీకి వెళ్లి గుండెపోటుతో మరణించాడు ఆ యువకుడు. వివరాల్లోకి వెళితే... నిర్మల్ జిల్లా పెంబి మండలం గుమ్మెన ఎంగ్లాపూర్ గ్రామానికి చెందిన దాసర్ల సంతోష్ (39) అలియాస్ దండ్ల రమేశ్ బతుకుదెరువు కోసం ఉపాధికై హౌస్ డ్రైవర్‌గా పని చేయుటకు నాలుగునెలల క్రితం సౌదీకి వెళ్లాడు. ఈ నెల 6న గుండెపోటుతో అక్కడ మృతిచెందాడు.

#### ఎమ్మెల్యే రేఖానాయక్ కృషితో స్వగ్రామం చేరిన మృతదేహం

సౌదీలో ఉన్న మృతదేహాన్ని రప్పించడానికి స్థానిక నాయకుడు పుప్పాల శంకర్ ద్వారా కుటుంబసభ్యులు ఎమ్మెల్యే రేఖానాయక్‌ను సంప్రదించారు. స్పం దించిన ఎమ్మెల్యే గల్ఫ్ జెఎసి ఉపాధ్యక్షుడు గంగుల మురళీధర్‌రెడ్డి ద్వారా మృతదేహాన్ని రప్పించగలిగారు. అయితే మృతదేహం ఏయిర్‌పోర్ట్ నుండి ఇంటికి చేరడానికి ప్రభుత్వం తర పున అధికారి చిట్టిబాబు ఉచిత అంబులెన్స్ సౌకర్యాన్ని కల్పిం చారు. అప్పులు తీరుస్తానని వెళ్లి మృత్యువు ఒడికి చేరిన రమేష్ మృతితో కుటుంబసభ్యుల రోదన లు మిన్నంటాయి. మృతుడు రమేశ్‌కు భార్య వందన, కుమారుడు రిషి, తల్లి లక్ష్మి ఉండగా భార్య గర్భిణి.

#### ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపు

రమేశ్ మృతితో కుటుంబసభ్యులు జీవన ఆధారాన్ని కోల్పోయారు. వారికి పెద్ద మొత్తంలో అప్పులు ఉండడంతో ప్రభుత్వం ఆదుకోవాలని, దాతలు ఆర్థిక సహాయంచేసి ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## మహారాష్ట్ర బయో ఫెర్టిలైజర్స్ గ్లైఫోసేట్‌పై నిషేధం

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** మెసర్స్ మహారాష్ట్ర బయో ఫెర్టిలైజర్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్‌కు చెందిన గ్లైఫోసేట్ అనే క్రిమి సంహారిక పురుగు మందుపై నిషేధం విధించినట్లు తెలంగాణ వ్యవసాయ శాఖ వెల్లడించింది. దీనికి సంబంధించి వ్యవసాయ శాఖ మంగళవారం ఒక ప్రకటనలో మహారాష్ట్ర బయో ఫెర్టిలైజర్స్ ఉత్పత్తి చేస్తున్న బ్యాచ్ నెంబర్ ఒబిఒ2కు చెందిన గ్లైఫోసేట్ హైదరాబాద్ రాజేంద్రనగర్ పరీక్షా కేంద్రంలో నాసిరకంగా తేలిందని తెలిపింది.

ఈ నేపథ్యంలో ఈ కంపెనీకి చెందిన ఒబిఒ 2 బ్యాచ్ నెంబరు కలిగిన గ్లైఫోసేట్ ను నిల్వ చేయడం, విక్రయించడం, వినియోగించడంపై నిషేధం విధించినట్లు పేర్కొంది.

# లంకపై ఆసీస్ ఘన విజయం



## టి20 వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియాను ఒంటిచేత్తో గెలిపించిన స్టొయినిస్

**పెర్త్, అక్టోబరు 25:** టీ20 వరల్డ్‌కప్ 2022లో డిఫెండింగ్ ఛాంపియన్స్ ఆస్ట్రేలియా బోణీ కొట్టారు. ఫస్ట్ విక్టరీని నమోదు చేసింది. పెర్త్ వేదికగా జరిగిన టీ20 మ్యాచ్‌లో శ్రీలంకను ఓడించి పాయింట్ల పట్టికలో ఖాతా తెరిచింది. శ్రీలంక సెట్ చేసిన 158 పరుగుల టార్గెట్‌ను మూడు వికెట్లు కోల్పో యి 16.3 ఓవర్లలో చేస్ చేసింది. పెర్త్ వేది కగా జరిగిన టీ20 మ్యాచ్‌లో శ్రీలంకను ఓడించి పాయింట్ల పట్టి కలో ఖాతా తెరిచింది. శ్రీలంక సెట్ చేసిన 158 పరుగుల టార్గె ట్‌ను మూడు వికెట్లు కోల్పోయి 16.3 ఓవర్లలో చేస్ చేసింది. దీంతో ఏడు వికెట్ల తేడాతో మ్యాచ్ గెలిచింది. మరో 21 బంతులు మిగిలుండగానే లక్ష్యాన్ని అందుకుంది. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌లో మార్స్ స్టొయినిస్ ఇన్నింగ్సే హైలెట్. ఒంటిచేత్తో ఆసీస్‌కు సూపర్ విక్టరీఅందించాడు. కేవలం 17 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించి ఆస్ట్రేలియా తరపున ఫాసెస్ట్ హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. స్టొయినిస్ 18 బంతుల్లో 59 పరు గులు చేశాడు. మ్యాక్స్‌వెల్ 12 బంతుల్లో 23 పరుగులతో మెరు పులు మెరిపించాడు. అయితే ఆసీస్ కెప్టెన్ 42 బంతుల్లో కేవలం 31 పరుగులు మాత్రమే చేసి టెస్ట్ ఇన్నింగ్స్‌ను తలపించాడు. 158 పరుగుల టార్గెట్‌ను ఆస్ట్రేలియా ఓపెనర్లు చాలా నిదానంగా ప్రారం భించారు.అయితే శ్రీలంక జట్టుకు ఆసీస్ ఇన్నింగ్స్ ఆరంభంలో షాక్ తగిలింది. ఆ జట్టు లెఫ్టార్మ్ బౌలర్ బినుర ఫెర్నాండో గాయంతో వెనుదిరిగాడు. అతడు కేవలం అయిదు బంతులు మాత్రమే వేశాడు. ఫెర్నాండో గాయంతోవెనుదిరిగాడు. మిగతా ఫాస్ట్‌బౌలర్లు కట్టుదిట్టం గా బౌలింగ్‌వేయడంతో ఆసీస్ ఓపెనర్లు దూకుడుగా ఆడలేకపోయా రు. ఈ క్రమంలో ఆసీస్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ మహీశ్ తీక్షణ బౌలింగ్‌లో 10 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద షనకకి క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. దీంతో 26 పరుగులు వద్ద తొలి వికెట్ కోల్పోయింది. ఆతర్వాత వచ్చిన మిచెల్ మార్ష్ కూడా పరుగులు తీయడానికి నానా తంటాలు పడ్డాడు. టాస్ ఓడిపోయి బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక నిర్ణీత 20ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 157 పరుగులు చేసింది.

# రోహిత్ శర్మ నిర్ణయం సూపర్



### భారత్ మాజీలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** టి20 ప్రపంచక ప్‌లో అత్యంత ఆసక్తికరంగా పోరు భారత్,పాకిస్థాన్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్. చివరి బంతి వరకు ఉత్కంఠభరి తంగా సాగిన మ్యాచ్‌లో విరాట్ సూపర్ ఇన్నింగ్స్‌తో టీమిండియా విజయం సాధించింది. విరాట్‌పై సర్వత్రా ప్రశంసలు వచ్చాయి. అయితే భారత్ జట్టును నడిపించిన రోహిత్ శర్మ కెప్టెన్సీని మాజీ క్రికెటర్ మదన్‌లాల్ అభినందించాడు. అక్షర్ పటేల్ కేవలం ఒక్క ఓవర్‌కే పరిమితం కాగా రవిచంద్రన్ అశ్విన్‌ను రెండో స్పిన్నర్‌గా తీసుకోవడంతోపాటు మూడు ఓవర్లు వేయించి మంచి నిర్ణయం తీసుకున్నాడని పేర్కొన్నాడు. మదన్‌లాల్ వ్యాఖ్యలకు మాజీ బ్యాటర్ సురేశ్ రైనా మద్దతుగా నిలిచాడు. రోహిత్ శర్మ సారథ్యం చాలా బాగుంది. అక్షర్ పటేల్ తన తొలి ఓవర్‌లో భారీగా పరుగులు సమర్పించాడు. దీంతో మరో స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ చేతికి బంతినిచ్చాడు. అశ్విన్‌ను ఎంచుకోవడం మంచి నిర్ణయం. మూడు ఓవర్లు వేసిన అశ్విన్ వికెట్ తీయకపోయినా పరుగులు భారీగా ఇవ్వలేదు. అందుకే పాక్‌తో మ్యాచ్‌లో రోహిత్ కెప్టెన్సీలో ఇదొక మంచి ఎత్తుగడ. లేకపోతే అక్షర్‌పటేల్ ఆత్మవిశ్వాసం దెబ్బతినే అవకాశం ఉండేదని మదన్‌లాల్ అన్నాడు. ఇక సురేశా రైనా మాట్లాడుతూ జట్టులో అత్యంత గౌరవనీయమైన ఆటగాళ్లలో రోహిత్ ఒకడు. డ్రెస్సింగ్ రూమ్‌లో ప్లేయర్ల మధ్య కమ్యూనికేషన్ బాగుంది. అతడు ఇప్పుడు టీమిండియా కెప్టెన్. ఆటగాళ్లతో మంచి సంబంధాలు కలిగి ఉంటాడు. అలాగే వారి నుంచి గౌరవం పొందుతాడు అంటూ వ్యాఖ్యానించాడు.

# నన్ను కాపాడినందుకు..

**మెల్‌బోర్న్, అక్టోబరు25:** పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ అద్భుత విజయం సాధించింది. ఒత్తిడిని తట్టుకుని విరాట్ కోహ్లి వీరోచిత ఇన్నింగ్స్‌లో జట్టును గట్టెక్కించాడు. కోహ్లితో పాటు క్రీజులో ఉన్న రవిచంద్రన్ అశ్విన్ విన్నింగ్ షాట్ ఆడి గెలిపించాడు. ఈ నేపథ్యంలో నన్ను కాపాడినం దుకు ధన్యవాదాలు అంటూ అశ్విన్‌తో కార్తీక్ చెప్పిన మాటలు చర్చనీయాంశంగా మారాయి. వీటిపై అంతా చర్చిస్తున్నారు. ఈ మ్యాచ్ చివరి ఓవర్లో నాటకీయ పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. మహ్మద్ నవాజ్ వేసిన ఆ ఓవర్లో హార్దిక్ పాండ్య, ఆపై వచ్చిన దినేశ్ కార్తీక్ వెనువెంటనే ఔటైపోవడంతో అంతా టెన్షన్ నెలకొంది.

## చివరి 3 ఓవర్లు చూసి మళ్లీ

# దీపావళి చేసుకున్నా

### గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్



**న్యూఢిల్లీ, అక్టోబరు25:** నరాలు తెగే ఉత్కంఠను మించి జరిగిన భారత్, పాక్ మ్యాచ్‌లో ఇండియా విజయం సాధించడంతో భారతీయ క్రికెట్ ఫ్యాన్స్ సంబరాల్లో మునిగిపోయారు. ఒకరోజు ముందుగానే దీపావళి సెలబ్రేట్ చేసుకున్నారు. సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకు అందరూ ఈ చిరస్మరణీయ గెలుపును ఆస్వాదించారు. భారత సంతతి వ్యక్తి, గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్ కూడా ఈ ఆనందంలో భాగమయ్యారు. టి20 వరల్డ్‌కప్2022లో భాగంగా ఇండియా వర్సెస్ పాకిస్తాన్ మధ్య జరిగిన భారత్, పాక్ మ్యాచ్ క్రికెట్ ఫ్యాన్స్‌ను మాత్రమే కాకుండా యావత్ క్రికెట్ ప్రపంచాన్ని అలరించింది. మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ ప్రత్యక్షంగా 90 వేల మంది వీక్షించగా కోట్లాది మంది టీవిల్లో చూసి ఎంజాయ్ చేశారు. నరాలు తెగే ఉత్కంఠను మించి జరిగిన ఈ మ్యాచ్‌లో ఇండియా విజయం సాధించడంతో భారతీయ క్రికెట్ ఫ్యాన్స్ సంబరాల్లో మునిగిపోయారు. ఒక రోజు ముందుగానే దీపావళి సెలబ్రేట్ చేసుకున్నారు. సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకు అందరూ ఈ చిరస్మరణీయ గెలుపును ఆస్వాదించారు. భారత సంతతి వ్యక్తి, గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్ కూడా ఇందుకు మినహాయింపేమీ కాదనిపించారు. టివిలో మ్యాచ్ చూసి ఎంజాయ్ చేసిన ఆయన దీపావళి రోజు ట్విటర్ వేదికగా వెల్లడించారు. మ్యాచ్ చివరి మూడు ఓవర్లను ఈ రోజు మళ్లీ చూసి దీపావళి సెలబ్రేట్ చేసుకున్నానని ఆయన చెప్పారు. అసలు అదిరిపోయే మ్యాచ్, ప్రదర్శన అని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా అందరికీ దీపావళి శుభాకాంక్షలు చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబసభ్యులు, స్నేహితులతో ఉమ్మడిగా దీపావళి సంబరాలు చేసుకుంటారని భావిస్తున్నాని ట్వీట్‌లో పేర్కొన్నారు. సుందర్ పిచాయ్ ట్వీట్‌పై పాక్ క్రికెట్ ఫ్యాన్స్ అసహనం వ్యక్తం చేశారు. ఓ పాక్ నెటిజన్ స్పందిస్తూ మీరు మొదటి మూడు ఓవర్లు చూడాల్సింది అంటూ ఆరంభంలో టీమిండియా వికెట్లు కోల్పోయిన సందర్భాన్ని ప్రస్తావించాడు. ఈ ట్వీట్‌కు సుందర్ పిచాయ్ అదిరిపోయే గట్టి కౌంటర్ ఇచ్చారు. అది కూడా చూశా భువీ, అర్షదీప్ నుంచి అద్భుతమైన బౌలింగ్ స్పెల్ అంటూ రిప్లై ఇచ్చి నెటిజన్ నోరు మూయించారు. తాను టీమిండియా ఇన్నింగ్స్‌ను గురించి చెబుతున్నానంటూ నెటిజన్ రిప్లై ఇచ్చాడు. అయినప్పటికీ నెటిజన్లు సుందర్ పిచాయ్‌కి మద్దతుగా నిలిచారు.

# ప్రొడక్షన్ హౌస్ ప్రారంభించిన ధోనీ

### తొలి సినిమా తమిళ చిత్రం

**ముంబయి, అక్టోబరు 25**

టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోని ఎట్టకేలకు సినీ నిర్మాణ రంగంలోకి అడు గుపెట్టాడు. దీపావళి పర్వదినాన భార్యసాక్షి సింగ్ ధోనితో కలిసి ధోని ఎంటర్‌టైన్‌మెంట్ పేరిట నిర్మాణ సంస్థను ప్రారం భించాడు. ఈ సంస్థకు సాక్షి సింగ్ ధోని మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. తమ నిర్మాణ సంస్థ నుంచి తొలుత తమిళ చిత్రాన్ని నిర్మించబోతున్నట్లు ధోని ఎంటర్‌టైన్‌మెంట్ ప్రతినిధులు తెలిపారు. తమ సంస్థ నిర్మించబోయే తొలి చిత్రానికి రమేశ్ తమిళ్‌మణి దర్శకత్వం వహించనున్నట్లు వారు ప్రకటించనున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర చిత్ర వివరాలు త్వరలోనే ప్రకటిస్తామని వారు వెల్లడించారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కబోయే ఈ చిత్రానికి సాక్షి సింగ్ ధోనినే కథ సమకూర్చినట్లు తెలుస్తోంది. కాగా ధోని తమిళసూపర్‌స్టార్, ఇళయదళపతి విజయ్‌తో కలిసి త్వరలోనే సినిమా చేయబోతు న్నాడని గత కొద్దిరోజులుగా కోలీవుడ్‌లో ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిం దే. ఈ విషయంపై కూడాధోని ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ ప్రతినిధులు స్పందించారు. ధోనికి తమిళ నాట విపరీతమైన క్రేజ్‌ఉండటంతో ధోనిఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వరుస తమిళ సినిమాలు వచ్చే అవకాశాలు లేకపోలేదని పేర్కొన్నారు. ధోని ఎంటర్‌టైన్‌మెంట్ తమిళంతోపాటు తెలుగు, కన్నడ, హిందీ భాషల్లో సినిమాలు నిర్మించే ఆలోచన ఉన్నట్లు పరోక్ష సంకేతాలు ఇచ్చారు.


శ్రద్ధాంజలి

కీ॥శే॥ మత్స్యరాస నాగులమ్మ గారు

భర్త : (లేటు) నారాయణరాజు (మాజీ సమితి అధ్యక్షులు)




తేది 16-10-2022న ఆదివారం స్వర్గస్తులైనారని తెలియజేయుటకు చింతిస్తున్నాము. తేది 26-10-2022 అనగా బుధవారం జి.మాడుగుల గ్రామంలో మాస్వగృహమందు పెద్దకర్మ జేయుటకు పెద్దలు నిర్ణయించడమైనది. కావున మీకు తెలియజేయడమైనది.

ఇట్లు : కుమారులు - మత్స్యరాస వరహాలరాజు, విశ్వేశ్వరరాజు (బుజ్జి), మనుమల్లు - మత్స్యరాస గౌతం రాజు, హేమంత్ రాజు & కుటుంబ సభ్యులు

కీ॥శే॥ మత్స్యరాస నాగులమ్మ గారు Ex-MPTC జి.మాడుగుల గ్రామం & మండలం-అల్లూరి జిల్లా


భర్త : (లేటు) నారాయణరాజు (మాజీ సమితి అధ్యక్షులు)


# సర్వర్ డౌన్‌తో వాట్సప్ సేవలకు బ్రేక్




**ముంబై, అక్టోబరు 25:** దేశంలో పాటు ప్రపంచ వ్యాప్తంగా వాట్సాప్ సర్వీసులు నిలిచిపోయాయి. సర్వర్ డౌన్ కావడంతో వాట్సాప్ సేవలకు అంతరాయం కలి గింది. సాంకేతిక సమస్యలతో యూజర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మెసేజ్ డెలివరీ స్టేటస్‌ను వాట్సాప్ చూపించక పోవడంతో వినియోగదారులు ఆందోళన పడుతున్నారు. వాట్సాప్లఓ డబుల్ టిక్, బ్లూటిక్ మార్కులు చూపించడం లేదు. దీంతో యూజర్లు మేటా కంపెనీకి ఫిర్యాదులు చేస్తున్నారు. వాట్సాప్‌కు మెసేజ్‌లు రావడం లేదు, బయట నుంచి కూడా రావడం లేదు. గతంలో కూడా వాట్సాప్ సర్వర్ పలుమార్లు డౌన్ అయింది. భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా వాట్సాప్ నెట్‌వర్క్ మధ్యాహ్నం 12.30 నుంచి కుప్ప కూలింది. వినియోగ దారులు గ్రూప్ చాట్‌లకు సందేశాలను పంపలేక పోతుండడం, వ్యక్తులకు పంపిన సందేశాలకు ఒక టిక్ మాత్రమే చూపిస్తుండడంతో ప్రపంచ వ్యాప్తంగా వ్యాట్సప్ నెట్‌వర్క్‌లో సమస్యలను ఎదుర్కొంటున్నట్లు వినియోగదారులు నివేదించారు. అయితే వాట్సప్, ఫేస్‌బుక్‌ల మాతృ సంస్థ అయిన మెటా నుంచి మాత్రం ఇంతవరకు అధికారిక స్పందన రాలేదు. స్మార్ట్‌ఫోన్ వినియోగదారులే కాదు, వాట్సాప్ వెబ్, వాట్సప్ డెస్క్‌టాప్ యాప్‌లు కూడా పనిచేయడం లేదు. వాట్సప్ సాధారణ స్థితికి రావడానికి ఎంత సమయం పడుతుందో కూడా స్పష్టం కాకపోవడంతో ఆందోళన నెలకొంది.

## మళ్లీ పెరగనున్న స్టీల్ ధరలు: జెఎస్‌డబ్ల్యూ!



**కోల్‌కతా, అక్టోబరు 25:** దేశీయంగా స్టీల్‌ధరలు కనిష్టస్థాయికి చేరుకున్నాయని, ప్రపంచవ్యాప్తంగా సరఫరా వ్యవస్థ మెరుగుపడితే ధరలు ప్రస్తుత స్థాయి నుంచి పెరిగే అవకాశాలున్నాయని జెఎస్‌డబ్ల్యూ స్టీల్ ఉన్నతాధికారి ఒకరు చెప్పారు. దేశీయ మార్కెట్లో ప్రస్తుత స్టీల్ ధరలు గరిష్ట స్థాయి నుంచి 40శాతం తగ్గి టన్నుకు 55 వేల రూపా యల నుంచి 57వేల రూపా యలకు చేరుకున్నాయి. ఈయేడాది ఏప్రిల్ నుంచి స్టీల్ ధరలు తగ్గు ముఖం పడుతున్నాయి. స్టీల్ ధరలు మరింత తగ్గే సూచనలు కనిపించడం లేదు. ప్రపంచవ్యాప్తంగా 6.2 కోట్ల టన్నుల ఉత్పత్తి సామర్థ్యం తక్కువగా ఉంది. అంతేకాకుండా చైనా స్టీల్ సామర్థ్యంలో 29శాతం దివాలా తీసింది. అంతర్జాతీయంగా సరఫరా మెరుగుపడి, దేశీయంగా ఉక్కు వినియోగం పెరగడం ద్వారా ధరలు పెరిగేందుకు దోహదపడనున్నాయని జెఎస్‌డబ్ల్యూ స్టీల్ డైరెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.

## రికార్డుస్థాయిలో బంగారం విక్రయాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 25: దేశంలో ప్రజలు దీపావళికి బంగారు ఆభర ణాలను ఎక్కు వగా కొంటుం టారు. ఇందులో భాగంగా అక్టోబరు 22, 23 తేదీల్లో పసిడి విక్రయా లు రూ.25 వేల కోట్లు దాటినట్లు సమాచారం. ఈ రెండు రోజుల్లో ఆటోమొబైల్స్, కంప్యూటర్లు, కంప్యూటర్ సంబంధిత ఉత్పత్తులు, ఇల్లు, ఆఫీసు అలంకరణ వస్తువులు, స్వీట్ స్నాక్స్, వంట సామాగ్రి అమ్మకాలు ఏకంగా రూ.20వేల కోట్లుగా నమోదయింది. ముఖ్యంగా బంగారం నాణేలు ఎక్కువగా అమ్ముడయ్యాయని అఖిల భారత వాణిజ్య సమాఖ్య తెలిపింది. కరోనా తర్వా త గోల్డ్ పరిశ్రమ కోలుకుందని, భారత్‌లో బంగారానికి డిమాండ్ గరిష్టస్థాయిలో ఉన్నందున, భారతీయ బంగా రు పరిశ్రమ పూర్తిగా కోలుకుందని భావిస్తున్నట్లు ఆల్ ఇండియా జ్యుయెల్లర్స్ అండ్ గోల్డ్ స్మిత్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు పంకజ్ అరోరా తెలిపారు. కొద్ది రోజు లుగా పండుగ పరుగులు తీస్తున్న బంగారం, ప్రస్తుతం స్థిరం గా కొనసాగుతోంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.51,290 వద్ద ఉంది. ఇదే సమయంలో 22 క్యారెట్లు రూ.47,010గా కొన సాగుతోంది. ఇక వెండి ధర రూ.63,200వద్ద లభిస్తోంది. విజయ వాడలో 22 క్యారెట్ల ధర 47,010 రూపాయలుగా ఉండగా, 24 క్యారెట్ల ధర 50,680 రూపాయలుగా ఉంది. వెండి కిలో ఢిల్లీ, ముంబైలలో 57,700 రూపాయలుగా ఉంది.



## ఉద్యోగులకు ఫిలిప్స్ ఉద్వాసన

**ముంబై, అక్టోబరు 25:** సాధారణంగా మనందరికీ ఫిలిప్స్ గృహోపకర ణాలు, ఎలక్ట్రికల్స్, లైటింగ్ వంటి వస్తువులను అమ్ముతుందని తెలుసు. అయితే ఈ కంపెనీ ఎక్కువగా వైద్యపరికరాలను తయారు చేయడంలో దిట్టా. అయితే ప్రస్తుతం కంపెనీ 4వేల మంది ఉద్యో గులను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. కంపెనీకి భారీగా నష్టాలు రావడం తో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రపంచవ్యా ప్తంగా 100 దేశాల్లో వ్యాపారం చేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 80 వేల మంది ఉద్యోగులు ఉన్నారు. స్లీప్ అప్నియా ఉన్న వినియో గదారుల కోసం స్లీప్ రెస్పిరేటర్లను తయారచేసింది. అయితే ఈ పరికరాలు లోపభూయిష్టంగా ఉండడం వల్ల కంపెనీ దాదాపు 1.3 బిలియన్ యూరోల నష్టాన్ని చవిచూడాల్సి వచ్చినట్లు ఒక ప్రకటనలో వెల్లడించింది. ఇది కంపెనీకి భారీ ఆర్థిక నష్టం అని చెప్పుకోవాలి. ప్రస్తుతం కంపెనీ పనితీరును మెరుగుపరచడం తన ముందు ఉన్న ప్రధమ కర్తవ్యమని కొత్త చీఫ్ ఎగ్జిక్యూటివ్ రాయ్ జాకోబ్స్ అన్నారు. దీనివల్ల తాము వేగంగా రోగులు, వినియోగ దారులు, కస్టమర్లతో పాటు ఇతర వాటాదారుల నమ్మ కాన్ని పునర్నిర్మించడం ప్రారంభించగల మని చెప్పారు. వాటాదారులందరికీ విలువ సృష్టించేందుకు అనుగుణంగా కంపెనీ పనితీరును మార్చడానికి, లాభదాయకతను పెంచడానికి తాను కృషి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఫిలిప్స్ గత యేడాది మూడవ త్రైమాసి కంలో మూడు బిలియన్ యకూరోల నికర లాభాన్ని నమోదు చేసింది. అయితే ప్రస్తుతం అమ్మ కాలు తగ్గడానికి సరఫరా గొలుసు వ్యవస్థలో సమస్యలు కారణమని కంపెనీ తెలిపింది. దీనికి తోడు అంతర్జాతీయంగా ఉన్న ఒత్తిళ్లు, రాజకీయ పరిణామాలు, ఆర్థిక మందగమనం వ్యాపారాన్ని ప్రభావితం చేస్తున్నాయని కంపెనీ వెల్ల డించింది. అందువల్లే మొత్తం ఉద్యోగుల్లో 5శాతం మందిని తొల గించాల్సి వచ్చినట్లు స్పష్టం చేసింది.


Azadi Ka Amrit Mahotsav

జనహితానికై జారీ చేయునది
భారతీయ రిజర్వ్ బ్యాంక్
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI)
కార్డ్ హోల్డర్లు తమ కార్డులను టోకనైజ్ చేయమని ప్రోత్సహిస్తుంది

కార్డ్ హోల్డర్ల ప్రయోజనాలను కాపాడేందుకు, అక్టోబరు 1, 2022 నుండి అమలులోకి వచ్చేలా, కార్డ్ నెట్‌వర్క్‌లు మరియు కార్డ్ జారీచేసేవారు కాకుండా ఇతర సంస్థలు కార్డ్ నంబర్, గడువు తేదీ మొదలైన కార్డ్ డేటాను నిల్వ చేయరాదని RBI ఆదేశించింది (కార్డ్-ఆన్-ఫైల్ CoF). అదే సమయంలో, కార్డ్ హోల్డర్లకు అసౌకర్యం కలగకుండా చూసేందుకు, RBI CoF Tokenisationని ప్రవేశపెట్టింది. టోకెనైజేషన్ చేయబడింది, తద్వారా కార్డ్ హోల్డర్ ప్రతి లావాదేవీకి కార్డ్ వివరాలను నమోదు చేయకుండా ఈ సౌలభ్యాన్ని ఆస్వాదిస్తూనే ఉంటారు; అదే సమయంలో వ్యాపారి కార్డ్ వివరాలను నిల్వ చేయడు లేదా ఉపయోగించడు, ఇది కార్డ్ వివరాలను కోల్పోకుండా మరియు సంబంధిత దుర్వినియోగాన్ని నిరోధిస్తుంది. టోకెన్ల ఉపయోగం కార్డ్ లావాదేవీల భద్రత మరియు సౌలభ్యాన్ని పెంపొందిస్తుంది మరియు కార్డ్ హోల్డర్ల ఆసక్తిని కలిగి ఉంటుంది.

టోకనైజేషన్ లేదా కార్డ్-ఆన్-ఫైల్ (CoF) టోకనైజేషన్ అంటే ఏమిటి?

1. టోకనైజేషన్ (లేదా CoF Tokenisation) మీకు సౌలభ్యం ఉన్న ఏ సమయంలోనైనా చేయవచ్చు.
2. టోకనైజేషన్ అనేది డెబిట్ లేదా క్రెడిట్ కార్డ్ వివరాలను టోకెన్ అని పిలిచే ప్రత్యేకమైన ప్రత్యామ్నాయ కోడ్‌తో భర్తీ చేసే ప్రక్రియ.
3. టోకనైజేషన్ అనేది ఆన్‌లైన్/ఇ-కామర్స్ లావాదేవీలకు మాత్రమే సూచించబడుతుంది మరియు ముఖాముఖి లేదా పాయింట్ ఆఫ్ సేల్ (PoS) లావాదేవీలకు కాదు.
4. ప్రతి కార్డుకు మరియు ప్రతి ఆన్‌లైన్/ఇ-కామర్స్ వ్యాపారి వద్ద టోకనైజేషన్ ఒక్కసారి మాత్రమే చేయాలి. ప్రతి టోకెన్ ప్రత్యేక కార్డ్ మరియు ప్రత్యేక ఆన్‌లైన్/ఇ-కామర్స్ వ్యాపారికి ప్రత్యేకంగా ఉంటుంది. కార్డ్ హోల్డర్ ఎన్ని ఆన్‌లైన్/ఇ-కామర్స్ వ్యాపారుల వద్ద అయినా కార్డ్‌ను టోకనైజ్ చేయవచ్చు.
5. టోకెన్ సృష్టించబడిన వ్యాపారికి కాకుండా మరే ఇతర వ్యాపారికి చెల్లింపు కోసం ఉపయోగించబడదు.
6. ఒకసారి టోకెన్ సృష్టించబడిన తర్వాత, భవిష్యత్తులో లావాదేవీలు చేపట్టడానికి కార్డ్ హోల్డర్ టోకెన్ వివరాలను నమోదు చేయనవసరం లేదా గుర్తుంచుకోవాల్సిన అవసరం లేదు. టోకనైజ్ చేయబడిన కార్డ్‌ని గుర్తించడం కోసం, చెక్అవుట్ ప్రాసెస్ సమయంలో కార్డ్‌ని చివరి నాలుగు అంకెలు ప్రదర్శించబడతాయి.
7. కార్డ్ హోల్డర్లు వారి స్వంత ఎంపిక ప్రకారం వారి టోకెన్‌లను డి-రిజిస్టర్ చేసుకోవడానికి కూడా ఒక ఎంపికను కలిగి ఉంటారు.

కార్డును టోకనైజ్ చేయడం ఎలా?

1. టోకనైజేషన్ని ఎంచుకోవడానికి, కార్డ్ హోల్డర్ వ్యాపారి వెబ్‌సైట్/అప్లికేషన్‌లో వన్-టైమ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేయించుకోవాలి.
2. నమోదు చేసుకోవడానికి, కార్డ్ హోల్డర్ కార్డు వివరాలను నమోదు చేసి సమ్మతిని అందించాలి. కార్డ్ జారీచేసేవారు OTP వంటి అదనపు ప్రమాణీకరణ కారకం ద్వారా సమ్మతిని ధృవీకరిస్తారు.

కార్డ్ హోల్డర్లు తమ కార్డ్‌ను సురక్షితమైన, అతుకులు లేని మరియు అనుకూలమైన అనుభవాన్ని పొందేందుకు టోకనైజ్ చేయమని ప్రోత్సహిస్తారు.

ఈ సలహా సమాచారం మరియు సాధారణ మార్గదర్శక ప్రయోజనం కోసం మాత్రమే RBI ద్వారా జారీ చేయబడింది. స్పష్టీకరణ లేదా వివరణ కోసం, ఏదైనా ఉంటే, RBI జారీ చేసిన సంబంధిత సర్క్యులర్‌లు మరియు నోటిఫికేషన్‌ల ద్వారా ఒకరు మార్గనిర్దేశం చేయబడవచ్చు.


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14 Air Surcharge: Delhi : 40 Ps.